సంపుటము V
నెం. 3

9 సెప్టెంబరు, 1992,
బుధవారము,
(శక సం. 1914,
భాద్ర-18)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయసూచిక


| | | పేజీ. నెం. |
|---|---|---|
| 1. | వివరణ నిమిత్తం కోరిన అంశం: కులం పేరుతో దూషణపై విశేషాధికారముల కమిటీకి నివేదన గురించి. | 225 |
| 2. | ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు | 231 |
| 3. | సంతాప ప్రతిపాదన: – ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యులు శ్రీ [illegible] జగ్గరాజుగారి మృతిపట్ల సంతాపము. | 246 |
| 4. | సభా కార్యక్రమము. | 247 |
| 5. | ప్రకటన: – సభా సమక్షములో వుంచిన పత్రము. | 247 |
| 6. | ప్రభుత్వ బిల్లులు: (1) 1992, ఆంధ్రప్రదేశ్ ప్రజాభద్రత బిల్లు. (ప్రవేశపెట్టబడినది) | 247 |


(తరువాయి 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1992.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | : | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ కె. ప్రభాకరరావు |
| | : | శ్రీ సిహెచ్. హరరామజోగయ్య |
| | : | శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ |
| | : | శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : | శ్రీ మహమ్మద్ రజబ్ అలీ |
| కార్యదర్శి .. | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ జి. రంగారెడ్డి |
| | : | శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| | : | శ్రీ టి.ఎస్. రామచంద్రరావు |
| | : | శ్రీ ఎ. వెంకట్రావు |
| | : | శ్రీ ఎస్. స్టెలాస్ |
| | : | శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| | : | శ్రీ బి. సుబ్బారావు |
| | : | శ్రీ హెచ్. మణిభూషణాచారి |
| | : | కుమారి ఓ. ఇందిరాదేవి |
| | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టరు | : | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(ఏడవ సమావేశము : పన్నెండవ రోజు)

---

బుధవారము, సెప్టెంబరు 9, 1992

---

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది,

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

<u>వివరణ నిమిత్తం కోరిన అంశం</u>

### కులం పేరుతో దూషణపై విశేషాధికారముల కమిటీకి నివేదన గురించి

(శ్రీమతి కె. ప్రతిభా భారతి, సర్వశ్రీ ఎం. వెంకటేశ్వరరావు, పి. కనక సుందరరావు, డి. సత్యనారాయణ మూర్తి, మొదలైనవారు పోడియం ఎదుట కూర్చున్నారు)

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- అధ్యక్షా, సభ సరిగా లేదు సర్ The House is not in order.

Mr. Speaker:- There will not be order of the House at any time. I gave ruling yesterday. Every opposition party appreciated the ruling. 'We cannot go against it', it is said. శాసనసభ సభ్యత్వం తీసుకొని సభలో కూర్చోవాలంటేనే అన్ రూల్ అయిపోయింది. నేను అంతకంటే ఎక్కువ ఏమి చెప్పాలి? When you want to regard the Speaker's ruling, regard it. Before Question Hour, I am not allowing anybody to say. దానికి కూడా మేము ధిక్కరిస్తామంటే, దానికి కూడా మేము ధిక్కరిస్తాము, బిజినెస్ అడ్వైజరీ కమిటీ ధిక్కరిస్తే ఏమి? మనకి మనం ధిక్కరిస్తే ఏమి? అనుకుంటే - రైట్ - రైట్, టెల్ మి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ధిక్కరించే సమస్య లేదు. హౌస్ యొక్క రూలింగుతోను, ఛైర్మన్‌గారి రూలింగుతోను, మేము అంగీకరిస్తాము. We will abide by it. ఏమైనా బాధకలిగితే మీతోనే చెప్పుకుంటామండి. అంతే తప్ప ఏమీలేదు సర్. హౌస్ ఆర్డర్‌లోకి రావడం కోసం ప్రయత్నం చేయమని కోరుతున్నాను.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, మీరన్నా, రూలింగు అన్నా, ఈ ఛైయిర్ అన్నా, మాకు గౌరవం ఉంది. కాని వారి మనసులో కలిగిన బాధను తొలగించడానికి వారు బాధపడుతున్నారు, మధనపడుతున్నారు. నాకు న్యాయం జరుగలేదు అనే అభిప్రాయం వారిలో కలిగింది. కాని నేను మీకు రిక్వెస్టు చేసేదేమంటే, ముఖ్యంగా ప్రతిభా భారతిగారికి వారి బాధ తెలియజేసుకోవడానికి రెండు నిమిషాలు టైము ఇవ్వవలసిందిగా కోరుతూ, మా మెంబర్లు అందరినీ తమ తమ సీట్లలో కూర్చోవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

Mr. Speaker:- I appeal also... Once again I appeal to take their seats.

(పోడియం వద్ద నుంచి గౌ. సభ్యులందరు తమ తమ స్థానముల వద్దకు వెళ్ళి కూర్చున్నారు)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (వినుకొండ):- అధ్యక్షా, రోజూ వాళ్ళు మాట్లాడుతున్నారు, దయచేసి మాకు కూడా అవకాశం ఇవ్వండి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఎచ్చెర్ల):- అధ్యక్షా, తిట్టినామె గురించి చెప్పకపోతే ఎట్లా సర్.....

(Interruptions)

మిస్టర్ స్పీకర్:- మీ అలవాట్లను విడిచిపెట్టండి. కూర్చోండి... Nothing will go on record... I have allowed for one thing...

(Interruption)

నేను బాగా చెపుతున్నాను, సిగ్గు అన్నమాట గాని, అన్‌పార్లమెంటరీ అయినటువంటివి బాధ అయిన మాట వాడినా కూడా, ఎక్స్‌పంజ్ అవుతుంది. జస్టు ఎ మినిట్..... I have to adjourn the House even before taking up the Question Hour. అమ్మా, ఎస్, జస్టు ఎవరి పేరు తియ్యకుండా మీ బాధని మీరు చెప్పండి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా, ఇప్పటికే నేను హ్యుమిలియేషన్‌తో చచ్చిపోతున్నాను సర్. ఇంకా నేను ఎందుకు సార్, ఎవరి పేరో మెన్షన్ చేయడం! తమరికి నేను ఒక్కటి విన్నవించుకుంటాను అధ్యక్షా. మీకు విన్నవించుకోకపోతే, ఒక శాసన సభ్యురాలిగా ఎవరికి విన్నవించుకోవాలి సర్! అందుకే మీకు విన్నవించుకొంటున్నాను సార్. తమరు రూలింగు ఇచ్చారు అధ్యక్షా నిన్న. మీ రూలింగుకు నేను ఎటువంటి అభ్యంతరం చెప్పడం లేదు. మీకు వ్యతిరేకంగా... మీరు ఇచ్చిన రూలింగుకు వ్యతిరేకంగా ఏమీ లేదు సర్. కాని నేను తమకు ఒక్కటే మనవిచేస్తున్నాను సర్. నేను మొదటి నుంచి, నాలుగు అయిదు రోజుల నుంచి నేను బాధపడేది ఏమిటంటే, నా పైన, నా కులాన్ని తిడుతూ,

'నన్ను తంతాను, తన్నిస్తాను' అని చెప్పి, ప్రభుత్వ ప్రతినిధిగా ఉన్నటువంటి ఒక చీఫ్ విప్ నన్ను తిట్టడం, ఆ విధంగా బాధాకరమైనటువంటి మాటలు అంటే కూడా, మరి ఏమీ చేయలలేనటువంటి నిస్సహాయ స్థితిలో ఉండడం, మీరు ప్రైమా ఫేసీగా కేవలం ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేస్తామన్నారు. ఏమీ చేయలేనటువంటి నిస్సహాయ స్థితిలో మీరే ఉంటే, మాకు ఇంక దిక్కు ఎవరు సర్? మేము దిక్కులేనటువంటి పరిస్థితుల్లో ఉన్నామని చెప్పి మాకు అర్థమైపోయింది సర్. అదే నేను నా బాధను వ్యక్తపరుచుకుంటున్నాను సార్. నాలుగైదు రోజుల నుంచి మీరు ఎంత ప్రయత్నం చేసినా కూడా, ఈ గవర్నమెంటులో ఉన్నటువంటి, ఈ హౌస్‌కు సంబంధించినటువంటి లీడరుగారు, ముఖ్యమంత్రిగారు ఉండి, కనీసం, ఈ గవర్నమెంటు చీఫ్ విప్ ఈ విధంగా ఎందుకు అందని చెప్పి ఆలోచించకుండా, వారైనా సరే ఆమె మీద ఏక్షన్ తీసుకోకపోవడం, నేను తీవ్రంగా గర్హిస్తూ, నేను నిరసిస్తూ, తెలియచేస్తున్నాను, సర్.

ఓట్లు వేస్తానంటే ఎవరైనా వేస్తారు సర్. నాలుగు చెప్పుతో కొట్టి ఓట్లు వేస్తామంటే ఎవరైనా సరే ఒప్పుకుంటారా సర్?

(Interruptions)

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, ఒక మహిళా శాసనసభ్యురాలు, హరిజన శాసన సభ్యురాలు తనను వ్యక్తిగతంగా ఒక ఉన్నత వర్గానికి చెందిన ప్రభుత్వ చీఫ్ విప్ - ఇప్పుడు ఆ మాటలు రిపీట్ చేయదలచుకోలేదు - కులం పేరుతో నానా దుర్భాషలాడి, తంతాను అనే స్టేజికి వచ్చినా కూడా, ఈ హౌస్‌లో న్యాయం జరుగుతుందని మేము ఆశించాము. తమ రూలింగును మేము క్వశ్చన్ చేయడం లేదు, తమ రూలింగుకు మేము ఎబైడ్ అయి ఉంటాము కాని ఆమె పైన ఏమీ చర్య తీసుకోకపోవడం, ఈ ప్రభుత్వం కాని, ఈ సభానాయకుడుగాని, ముఖ్యమంత్రి అయినా, ఒక ప్రభుత్వ చీఫ్ విప్‌గా ఉన్నటువంటి వ్యక్తిగాని, ఈ విధంగా మాట్లాడడం నేను చెప్పడం లేదు - ప్రెస్ వ్రాసింది. ఇంత వచ్చినా కూడా, ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంటే, ముఖ్యమంత్రిగారు కేవలం తమ వాళ్లను కాపాడుకోవడం కోసం మా వాళ్లు ఎదుటి వారిని ఏమన్నా సరే, కాపాడుతుంది ఈ ప్రభుత్వం, ఇది ఏ విధంగా వ్యవహరిస్తుందో, దీనికి ఇక్కడ ఈ హౌస్‌లో సభ్యులైన వారికి, హరిజనులకు, ముఖ్యంగా మహిళలకు భద్రత, రక్షణ, మీ ప్రెమిసెస్ లోనే లేకుండా, కొంతమంది అగ్రవర్ణాలకు చెందినవాళ్లు ప్రభుత్వంలో అధికారంలో ఉన్నటువంటి వాళ్లు, అధికార మధాంధముతో ఎదుటి వారిని కించపరిచే విధంగా మాట్లాడితే ఏమీ చర్య తీసుకోనటువంటి దానికి నేను నా పార్టీ తరఫున ముఖ్యమంత్రిగారిని ఇప్పటికి అయినా మీద్వారా ముఖ్యమంత్రిగారిని డిమాండు చేస్తున్నాను. You must sack her. She is unfit to be a Government Chief Whip. I request the Leader of the House, through you, and I demand the Leader of the House to sack her..... కాబట్టి, దీనికి నిరసనగా, ఒక హరిజన మహిళకు జరిగిన అన్యాయానికి నిరసనగా నేను మా పార్టీ తరఫున ఈ హౌస్‌కు మా యొక్క ప్రొటెస్ట్ తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాము సర్.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ. సభ్యులు వాకౌట్ చేశారు)

మిస్టర్ స్పీకర్:- అందరికి అవకాశం ఇచ్చి క్వశ్చన్ అవర్ పోస్ట్‌పోన్ చేస్తాను, తెలంగాణా ఇష్యూ కూడా పోస్ట్‌పోన్ చేస్తాను.

(అంతరాయం)

వాళ్లను పిలిచి ఏక్షన్ తీసుకోమని చెప్పాను. How can you take action if you are not... నేను ఇచ్చినాను, ఇస్తున్నాను అంటే కూడా అధ్యక్షా ఇమ్మంటే, యు అర్ సేయింగ్ ఎగ్జైన్ లైక్ దట్. చాలా సబ్జెక్ట్స్ తీసుకొని, క్వశ్చన్ అవర్ పోస్ట్‌పోన్ చేసుకొని మాట్లాడితే, వాకౌట్ చెయ్యకుండా ఇచ్చే దానికి అవకాశం ఇచ్చే అవకాశం నాకు లేదు

శ్రీ ఎం. నరసింహులు (ఆలేరు):- అధ్యక్షా, ఇప్పుడు హౌస్‌లో కూడా చంపుతాను, బయట కూడా చంపుతామనే పద్ధతిలో హరిజన శాసనసభ్యులకు భద్రత లేదు, బయట హరిజనులకు భద్రత లేదు. హరిజన శాసనసభ్యులను సభలో తంతామనడం, బయట తంతా మనడం అనే పద్ధతిలో కాని ముఖ్యమంత్రిగారైన పెద్దవారు ఉన్నారు కూడా, కాబట్టి వారి చేత క్షమాపణ చెప్పిస్తే, మానసిక పరివర్తన రాకుండా అధ్యక్షా, కనీసం, జరిగిన దానికి క్షమాపణ చెబితే సరిపోతుంది. అధ్యక్షా, మీరు చట్టపరమైన చర్య కూడా తీసుకోలేదు కాబట్టి ఈ ప్రభుత్వం యొక్క పద్ధతికి నిరసన తెలియజేస్తూ మేము వాకౌట్ చేస్తున్నాము.

(వాకౌట్ చేశారు)

(ఇంటరప్షన్)

(తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులు సభలోనికి తిరిగి ప్రవేశించారు)

8.40 ఉ. శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- అధ్యక్షా, మీరు అవకాశం ఇచ్చినందుకు చాలా సంతోషం. నేనెందుకు రోశయ్యగారిని మాట్లాడమని అన్నానంటే, రఘుమారెడ్డి మాట్లాడారు, ప్రతిభా భారతి మాట్లాడింది, నర్సింహులు మాట్లాడారు, ముగ్గురూ మాట్లాడిన తరువాత మా తరపున మాట్లాడటానికి మీరు అవకాశం ఇవ్వండి అని అడుగుతున్నాను. దయచేసి మీరు ఈ గత ఐదు రోజుల నుంచీ అసలు ఆ సందర్భం ఎందుకు వచ్చిందో, అసలు నేను తిట్టానూ అన్నమాట వాళ్ళు ఎందుకు అంటున్నారో మీరు ఎవరూ కూడా ఇవతలి నుంచి నన్ను మాట్లాడనివ్వలేదు. నన్ను చెప్పనివ్వలేదు. అందుకే ఎవరయితే మా ముఖ్యమంత్రిగారి మీద ఇక్కడున్న అధికారుల మీద అభాండాలు వేసారో, ఒక రకంగా మా ముఖ్యమంత్రిగారు, నాతోటి నా సహచరులు వాళ్ళంతా కూడా నువ్వు మాట్లాడమాకా, స్పీకర్‌గారు న్యాయం చెబుతారు, జరిగినదేమిటో విందామని నా నోరు నొక్కారు. నన్ను కూడా మాట్లాడనివ్వలేదు. నాలుగు రోజుల నుంచీ నా పేరు ప్రస్తావించి పత్రికలకు ఎక్కించి నా పేరుతో దిష్టిబొమ్మలు దగ్ధం చేయించి కేవలం తెలుగుదేశం పార్టీ కార్య కర్తలు కేవలం నా జండాలు పట్టుకొని పేపర్లలో ఫోటోలతో సహా మీరు చూసారు. ఈ రాష్ట్రంలో ఎక్కడ నుంచి హరిజన లీడర్స్‌గానీ, హరిజన నాయకులుగానీ, ఏ జిల్లా నుంచి గానీ నా కాన్‌స్టిట్యూయన్సీ నుంచిగానీ ఎవరూగానీ నాకు వ్యతిరేకంగా స్టేట్‌మెంట్స్ ఇవ్వక పోగా; రాజకుమారి నువ్వు బాధపడమాక నువ్వు అని వుండవని మాకు తెలుసు, నీకు

హరిజనుల అభిమానం ఉందని వారంతా నాకు ధైర్యం చెప్పారు. ఇవాళ నా ఇంట్లో ఉన్న సిబ్బంది దగ్గర నుండే నా దగ్గర ఉన్నవాళ్ళు కూడా ఒక గన్‌మాన్ నుంచే, ఒక అటెండర్ దగ్గర నుంచే, డ్రైవర్ కూడా హరిజనులు. వారు కూడా నన్ను ఓదార్చారు అన్న సంగతి గుర్తు చేస్తున్నా. అంతే కాదు నాలుగు రోజుల నుంచే ఆమె ఏమి అన్నదో మీరు అర్థము చేసుకోవడం లేదు. ఆమె ఎంత అసభ్యంగా మాట్లాడిందో. వ్యక్తిగతంగా నా కారెక్టర్ గురించి ఏం మాట్లాడింది, ఎందుకు ఆ మాట అన్నానో మీకు తెలీదు. కానీ నేను భగ వంతుని మీద, నా బిడ్డల మీద, తల్లిదండ్రుల మీద ప్రమాణము చేసి కులము పేరు ఎత్తి అనలేదని అన్నాను. కానీ విడిగా నేను ఆవేశపడ్డ మాట వాస్తవం. విడిగా ఆమెను నేనూ, ఆమె నన్నూ అనుకోవడం వాస్తవమని చెప్పాను కానీ కులము పేరుతో మాత్రం కాదని ప్రమాణం చేసాను కానీ కులము జోడించకుండా ఆమెది అనుకున్న కులము ఏ కులమో ఆ కులం అక్షరాలు చేర్చి ఈ కులంతో నన్ను దూషించావు అని చెప్పి, ఆమె బిడ్డల మీద, ఆమె తల్లిదండ్రుల మీద, దైవం మీద ప్రమాణము చేయమనండి నేను కూడా సమాధానము చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. దయచేసి వినండి, ఆ రోజు ఈ హౌస్‌లో నేను ఏమీ అనలేదు. బయట చంద్రబాబునాయుడు సెక్రటరీగారి కుర్చీలో కూర్చున్నప్పుడు, ఎందుకు కూర్చోవాల్సి వచ్చిందని నేనన్నప్పుడు డి. వెంకటేశ్వరరావుగారు ఇతరులను తీసుకువచ్చి ప్రెస్ స్టేట్‌మెంట్ పెట్టినప్పుడు ఎందుకు ఇలా జరిగిందీ అన్నప్పుడు ఆమె వచ్చి ఏమి మాట్లాడిందో మీరు వినలేదు. అసభ్యంగా మాట్లాడింది. నాకూ కన్నీళ్ళు ఉన్నాయి, నేనూ ఆడదాన్నే, అధ్యక్షా, చెప్పమంటారా? ఆమె ఏమి అన్నదో చెప్పమంటారా?

Mr. Speaker:- That is all. You must close the subject.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- దయచేసి ఆమె ఏమి అన్నదో అర్థం చేసుకోండి, ఎవరూ ఈ సభలో ఆమె ఏమి మాట్లాడిందని అడుగుతున్నారా? వాళ్ళు దౌర్జన్యం చేయ గలరూ, మీదకు రాగలరూ, ఏమయినా చేయగలుగుతారు.

శ్రీమతి ప్రతిభా భారతి:- నేను ప్రమాణం చేస్తాను, క్షమాపణ చెబుతుందా......

(అంతరాయం)

(శ్రీమతి కె. ప్రతిభా భారతి మరి కొందరు తెలుగుదేశం సభ్యులు సభాపతి స్థానము వద్దకు చొచ్చుకుని వచ్చారు)

Mr. Speaker:- Please go to your seats.

(తిరిగి తెలుగుదేశం గౌ. సభ్యులు సభాపతి స్థానము వద్ద నుంచి వారి వారి స్థానములకు చేరుకున్నారు)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- బెదిరించి నోటితో బ్రతకాలని అనుకుంటున్నారేమో, అధికారం ఉన్నదని కూడా, మాకు అహంకారం ఉందనీ కండకావరం అని పత్రికలకు ఇచ్చారు. ఆ పదాలకు ఎవరు క్షమాపణ చెబుతారు?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- నేను ఒక్కమాట చెబుతున్నాను, మీరు మాట్లాడే కంటే ప్రమాణం చేస్తే రాజీనామా అని అనలేదు. మీరు కూర్చోండి.

'(Interruptions)

She also does not know. ఎక్కడా రూల్స్ లేనిది మొదలు పెట్టకండి. I have heard both sides. I have tried my level best. Now let us go to the question hour. నేను ఈ కమిటీ దాని మీద ఇచ్చిన తరువాత చేసిన తరువాతనే ప్రివిలేజ్ కమిటీకి...

(అంతరాయం)

జస్ట్ వన్ మినిట్, ఇంతకంటే మీ ఓపిక. నేను చెప్పిన దానిలో, ఇద్దరి దిక్కూ విన్న తరువాత, అందరూ కల్సి ప్రయత్నం చేసి మీ అందరితో బాధపడి నిరసన కూడా మీరు వ్యక్తం చేస్తున్నారు. నేను నిరసన చెప్పలేదు, కనుక విచారణ వ్యక్తం చేసిననూ, రెండూ దిక్కులయ్యాక మీ ప్రమాణం మీద కాకుండా కూడా అయితే – ప్రమాణం మీద రాజీనామా లేదు. ఈ ఇష్యూని విడిచిపెట్టి లెట్ అజ్ గో టుది క్వశ్చన్, లేకపోతే మొత్తం ప్రొసీడింగ్స్ వెళ్లిపోతాయి.

(శ్రీ ఎం. నర్సింహులు మరికొందరు గౌ. సభ్యులు సభాపతి స్థానము వద్దకు వచ్చారు)

శ్రీ ఎం. నర్సింహులు:- ఆమె ప్రమాణము చేస్తా అన్నది కదా.....

(Interruptions)

మిస్టర్ స్పీకర్:- నర్సింహులూ, మీకు మాట్లాడే అధికారం ఉన్నదని మాట్లాడుతున్నారు కానీ అన్‌రూలీ, అన్‌రూలీ, అన్‌రూలీ. నేననేది ఒక్కటి. ప్రమాణము చేసిన లెక్కన మీ సీట్లోకి పొయ్యి మాట్లాడాలి, ఇక్కడ లేదు మీరు అక్కడ మాట్లాడండి.

(Interruptions)

What is this? What can I do then? How much time you take?

(Interruptions)

నేను నా డెసిషన్‌ని వాపసు తీసుకుంటానుగానీ, వాట్ ఈజ్ దిస్, అన్‌రూల్‌ని నడపనివ్వను. ఏముందని మీరు మాట్లాడే హక్కు కూడానా? నేను నా డెసిషన్‌ని వాపసు తీసుకుంటానుకానీ, అన్‌రూల్‌ని నడపనివ్వను.

(Interruptions)

(T.D.P. Hon. Members are on their legs)

Mr. Speaker:- Please take your seats.

Mr. Speaker:- Please take your seats. కూర్చోండి. మీ చీఫ్ విప్ మీద రూల్ చేయలేక, వాళ్ళ మీద రూల్ చేయలేకపోతే నేనేమి చేస్తాను.

(Interruptions)

Nageswara Rao Garu.....

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఈ హౌస్‌లో ఎవరికయితే బాధ కలిగినా నివారించాల్సిన వారు మీరు. మీకు బాధ కలగకూడదు. మీరు ఆందోళన చెందకూడదు. మా కోర్కె. ఈ హౌస్‌ని నడిపించాలని, ప్రభుత్వ పక్షాన్ని, ప్రతిపక్షాన్ని కూడా అడిగాము. నిన్నటితో ఈ మాటర్ అయిపోయింది. ఏదో బాధ ఉందని చెప్పుకున్నారు. The matter is closed yesterday. వాళ్ళకే కాదు, మాకూ కోపాలు ఉన్నాయి.

(Interruptions)

Mr. Speaker:- I am allowing Sri Nageswara Rao, Opposition Leader only.

Sri P. Nageswara Rao:- I request both the ruling and the opposition parties to conduct business the House and to proceed with the business.

మిస్టర్ స్పీకర్:- ఈ అప్పీల్‌ని ఎవరు వినాలి, వినలేదనుకోండి.....

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేము మీ ద్వారా అప్పీల్ చేస్తున్నాము. I am again appealing to both sides to keep decorum of this House and conduct the proceedings.

(Interruptions)

ఇంకనూ, వినాలనుకుంటే, మేము మీ ద్వారా అప్పీల్ చేస్తున్నాము. మా సహాయానికి, ఓర్పుకే, బయటి ప్రజల స్పందనా అన్నీ అర్థము అవుతున్నాయి. ఇంతకన్నా మా బాధ ఏమిటో మేము ఆలోచిస్తాము, మేము అపీల్ చేస్తున్నాము.

(అంతరాయం)

Mr. Speaker:- I am appealing to both sides to proceed with the question hour.

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### తాటిచెట్ల వాడిపోవుట

131-

*6550- సర్వశ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి), జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్‌లోని పలుప్రాంతాలలో ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట, కొక్కెరకుంట, పాటిపల్లి, హుస్నాబాద్, హుజూరాబాద్ మండలాలలో క్రిములవల్ల తాటి చెట్లు ఎండిపోయి, కల్లుగీత కార్మికుల సంఘాలకు తీవ్ర నష్టాలు కల్గుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దెబ్బతిన్న గీత కార్మికులకు, సంఘాలకు నష్టపరిహారం చెల్లించుటకు ప్రతిపాదన ఏదైనా కలదా;

(ఇ) మన్నెంపల్లి, తిమ్మాపూర్, గోపాలపురం, భీందేవరపల్లి, కోతుల నడుమ మండలాలలో భూస్వాములు క్రొత్తగా నంబర్లు వేయబడిన కల్లు లభించే చెట్లను నరికి వేయుచున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయినచో, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమి?

ముఖ్యమంత్రి తరఫున వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి (శ్రీ కె. రోశయ్య):– (అ) అవునండీ. అయినప్పటికీ, గీత పనివారల రేషన్‌కు ఎట్టి నష్టం వాటిల్లలేదు. అందు చేత వారికి ఎటువంటి నష్టం లేదు.

(ఆ) గీత పనివారలకు ఎటువంటి నష్టం వాటిల్లనందున ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) గోపాలపురం, మన్నంపల్లి గ్రామాలలో మాత్రమే, భూస్వాములు తాటిచెట్లను నరికివేస్తున్నట్లు గీత పనివారలు విన్నపం చేసుకున్నారు.

(ఈ) (i) గోపాలపురంలో, నిందితునిపై పోలీసులు హుజూరాబాద్ మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టులో ఒక కేసును నమోదు చేశారు. కోర్టు నిందితునికి రూ. 100/–ల జరిమానా విధించింది. అబ్కారీ చట్టాన్ని అనుసరించి శాఖేయ చర్యను కూడా తీసుకోవడం జరుగుతున్నది.

(ii) మన్నంపల్లిలో, తాటిచెట్టు అసౌకర్యాన్ని కలుగజేస్తున్నందున ఆ చెట్టుని కొట్టివేయడానికి పట్టాదారు కరీంనగర్ కలెక్టరు నుండి అనుమతిని పొందారు.

3.50 ప. శ్రీ డి. చినమల్లయ్య:– అధ్యక్షా, గౌరవమంత్రిగారు ఈ చెట్లు ఎండిపోతున్నాయి పురుగులు పడి చనిపోతున్నవి. తరువాత నరుకుతున్నారన్న విషయము అంగీకరించారు. ఇది అంగీకరిస్తూనే గీత కార్మికులకు ఎటువంటి నష్టము వాటిల్లలేదని చెప్పారు. నష్టము వాటిల్లలేదు అంటే చెట్లకు నెంబర్లు వేయబడి గీయబడిన చేవా చెట్లు పురుగులు పడి ఎండి పోతావుండ్ లేదా నరికి వేయబడుతా ఉంటే అవి పారేటటువంటి కల్లు తిరిగి వాళ్ళకు ఆ కల్లు రాక క్రియ విక్రియాలలో వచ్చే నష్టము వాటిల్లుతోందా, లేదా? అది వాటిల్లినప్పుడు దీనికి నష్టపరిహారము చెల్లించవలసిన బాధ్యత ప్రభుత్వముపై ఉందా, లేదా? ఆల్టర్‌నేటీవ్ చెట్లు అయినా ఇవ్వాలి. లేకపోతే వాటికి సరిపోయిన నష్టపరిహారమైనా ఇవ్వాలి అధ్యక్షా. ఈ పర్యావరణ రక్షణ పేరుతో కూడా జాతీయ రక్షణ పేరుతో కూడా ఈ చెట్లను పురుగులు పడి ఎండిపోకుండా కాపాడడానికి ప్రభుత్వం తీసుకొంటున్న చర్య ఏమిటి? వాటి మీద ఇంత వరకు మీరు పరిశోధించినా, ఆ పరిశోధనల ఫలితాలు ఏమిటి? ఇవి అన్నీ కూడా వివరించాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ఈ తాటి చెట్లు ఒక్కొక్క కాంట్రాక్టర్‌కి, ఉదాహరణకు ఒక వెయ్యి చెట్లు ఇచ్చారు అనుకోండి. ఆ వెయ్యి – నంబరుకు తగ్గితే రేషన్ తగ్గినట్టు ఆ నష్ట పరిహారము చెల్లించవలసిన అవసరం ఉంది. అలా జరగడం లేదు. నా దగ్గర సమాచారం ఉంది. నేను మనవిచేశాను. ఏ కాంట్రాక్టర్‌కు ఎన్ని చెట్లు ఇవ్వాలో ఒక చెట్టు పోతే మరొకటి అయినా ఇచ్చి ఆ నెంబరు వరకు మెయిన్‌టెయిన్ చేస్తున్నారు. ఇది కాకుండా అతనికి ఇచ్చిన రేషన్ కాకుండా అదనంగా చెట్లు కావాలంటే బహుశా ఈ జబ్బు వచ్చి పడిపోతున్నందువల్ల కొంత నష్టము జరిగితే జరగవచ్చు కాని డైరెక్టుగా కాదు. రెండవది అధ్యక్షా, దీనికి సంబంధించినంతవరకు జాయింటు డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, కరీంనగర్ – వారిని ఎక్సయిజు సూపరింటెండెంట్ ఒక ఉత్తరం ద్వారా కోరారు. ఈ చెట్లు ఇలా పడిపోతున్నాయి, ఎండి పోతున్నాయి. వీటికి ఏవైనా పెస్టిసైడ్స్ స్ప్రే చేయాలని తగినటువంటి నివారణ చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అంతే కాకుండా చెట్లు ఆ ప్రాంతాలలో కొన్ని గ్రామాల్లో పడిపోతున్న దృష్ట్యా ఎక్సయిజ్ డిపార్టుమెంట్‌లో ఉన్నటువంటి ఆలోచన ఏమిటి అంటే, చెట్లు నాటే కార్యక్రమం రాయితీ ఏమంటే, చెట్లు నాటే కార్యక్రమం ముమ్మరంగా, వన మహోత్సవాలు జరుగుతున్నాయి. అటవీ శాఖ వారితో మాట్లాడి ఇప్పుడు రెండు మీటింగ్స్ పెట్టుకొన్నారు. సెక్రెటరీ రెవెన్యూ 1993–94 నాటికి తాటిచెట్లు ముమ్మరంగా పెంచడానికి కావలసిన ఆలోచన చేస్తున్నాము.

శ్రీ జి. యాదగిరిరెడ్డి:– అధ్యక్షా, ఇది రాష్ట్ర వ్యాపితముగా ఈ వ్యాధి సోకి చెట్లు ఎండి చస్తున్నవి. రాష్ట్రములో 60 లక్షల మంది గీత కార్మికులు ఈ వృత్తిపై జీవిస్తున్నారు. అది వాస్తవమే కదా. ప్రభుత్వానికి తెలుసు సంవత్సరానికి 120 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం ఇస్తున్న ఎక్సయిజ్ వృత్తి గీత పనివారల నుండి పెద్ద ఎత్తున నష్టపోతున్న విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదా? చెట్టు నరికి నందుకు నష్టము వాటిల్లలేదని గౌరవమంత్రిగారు చెపుతున్నారు. ఒక చెట్టు నుంచి మొదటి బాడిగ పట్టుకొంటారు. ప్రభుత్వానికి తెలుసా, లేదా, మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఆ మొదటి తాటి చెట్టు 15 రూపాయల నుండి 20 రూపాయల ద్వారా గీత కార్మికునికి ఆదాయం వస్తుంది. పట్టాదారు కనుక మొదటి చెట్టు నరికినట్లయికతే గీత కార్మికునికి ఆ సంవత్సర ఆదాయం దెబ్బతింటుందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం చట్టంలో ఏదైనా మార్పు తీసు 9.00 కొని వస్తుందా; చెట్టు పెంచడానికి ప్రభుత్వం ద్వారా గీత కార్మికులకు భూమిని కేటా ఉ. యించి చెట్లు పోషించడానికి రక్షణ కల్పించడానికి ప్రభుత్వం చట్టంలో ఏమైనా మార్పులు తీసుకువస్తుందా?

శ్రీ కె. రోశయ్య:– నేను చాలా స్పష్టంగా చెప్పినాను, కాంట్రాక్టర్లకు ఎవరికైనా– అతనికి యిచ్చినటువంటి సంఖ్య తగ్గకుండా బాధ్యత ప్రభుత్వం తీసుకొంటుంది. కనుక చెట్లు ఎండిపోవడం, నష్టపోవడం జరగదు. మరొక చెట్టు యివ్వడం ద్వారా భర్తీ చేస్తున్నాము. రెండు ఇవి అన్నీ ప్రైవేటు యాజమాన్యంలో ఉన్నటువంటి తాటిచెట్లు. తాటి చెట్టు ఏదైనా రోగం వచ్చి ఎండిపోతూ ఉంటే, ఎక్సయిజు డిపార్టుమెంటు వారు వాటిని రక్షించేదానికి కార్యక్రమం తీసుకొన్నారు. అటవీశాఖ వారితో మాట్లాడి చేయగల్గుతున్నారు నేరుగా వారు చేయడం సాధ్యం కాదు. రెవెన్యూ సెక్రటరీ ఇప్పటికే రెండుసార్లు ఫారెస్టు డిపార్టుమెంటు వాళ్ళతో మీటింగు పెట్టడం జరిగింది. ఎక్సయిజ్ డిపార్టుమెంటు వారు తాటిచెట్లను ముమ్మరంగా నాటించి, గీత పనివారికి తోడ్పడే నిమిత్తం ఆలోచిస్తున్నారు. ఈ కార్యక్రమం 1993–94లో తప్పకుండా తీసుకొని పెద్ద ఎత్తున ఈ తాటి చెట్లను నాటే

కార్యక్రమం తీసుకొనే ఆలోచన చేస్తున్నామని తద్వారా కొంత ఉపయోగం కలుగుతుందని మనవిచేస్తున్నాను.

### ఎం.సి.హెచ్.లలో రోడ్లను శుభ్రంచేయడానికి గుత్త కూలీలు

132-

*6957- సర్వశ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల), డి. కిరణ్ కుమార్ (అచ్చంపేట):- పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు నగర పాలక సంస్థలో రోడ్లను ఊడ్చటానికి గుత్త కూలీలను నియోగించుటకు ఏదైనా ప్రతిపాదన ప్రభుత్వ సమక్షంలో ఉన్నదా;

(ఆ) అయినచో, ఎప్పుడు?

పురపాలక శాఖా మంత్రి (శ్రీ ఎం. నరసింహారెడ్డి):- (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

شری محمد امان اللہ خان :- جناب اسپیکر صاحب میونسپل کارپوریشن میں ۵۰ سال سے جھاڑو دینے والے اور کلاس فورتھ ملازمین کے تقررات نہیں ہو رہے ہیں۔ بستی میں آبادی اب ۴۰ لاکھ کی ہو گئی ہے۔ نئے نئے کالونیاں قائم ہو رہی ہیں۔ جھاڑو دینے والے اور کلاس فورتھ ملازمین جو ڈرینج اور صاف صفائی کا کام کرنے والے نہیں ہونے کی وجہ سے شہر میں بائی جینک پھیل رہا ہے۔ جو ملازمین وظیفہ پر ہٹ رہے ہیں اور جو ملازمین مر چکے ہیں انکی جائیدادوں پر تقررات نہیں ہو رہے ہیں۔ آج تقریباً کم سے کم ۲۰ ہزار ملازمین کا تقرر کرنا ضروری ہو گیا ہے۔ اس پر غور کرنے کیلئے منسٹر صاحب کیا کرنیوالے ہیں۔

شری ایم۔ نرسمہا ریڈی :- یہ کام کرنے کیلئے ہم گتہ پے (کنٹراکٹ) لیبر سے کام لے رہے ہیں۔ کنٹراکٹ لیبر استعمال کر رہے ہیں۔ سوال کا جواب یہ ہے کہ اب کنٹراکٹ لیبر استعمال نہیں کر رہے ہیں۔ جہاں پر بھی ضرورت ہو زائد لیبر استعمال کر رہے ہیں۔ ان لوگوں سے صاف صفائی کا کام لیا جا رہا ہے۔ آپ نے جو سوال کیا ہے این آئی جی ای ناگپور ٹامس کے مطابق ۹۹۰۰ کامائی صفائی کا کام کرنے والوں کی ضرورت ہے لیکن یہاں صرف ۵۲۱۴ کامائی کام کر رہے ہیں۔ صفائی کا کام کرنیکے لئے زیادہ لیبر کو استعمال کیا جا رہا ہے۔ روزآنہ کچرا اٹھانے کیلئے ہمارے پاس کی گاڑیاں استعمال کر رہے ہیں۔ اسکے باوجود پرائیویٹ گاڑیاں بھی استعمال کئے جا رہے ہیں۔ ہمارے پاس روزآنہ کچرا وغیرہ ۱۵ سو ٹن نکلتا ہے جسمیں سے ہماری گاڑیاں ۱۳ سو ٹن کچرا اٹھاتی ہیں باقی دو سو ٹن کچرا کیلئے خانگی گاڑیاں استعمال کر رہے ہیں۔

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- అధ్యక్షా, మంత్రిగారు ఒప్పుకొంటున్నారు. 9,900 మంది అవసరం ఉంటే, 5 వేల మంది పనిచేస్తున్నారని మీ దృష్టికి నేను తెస్తున్నాను. హైదరాబాద్ సిటీలో ముఖ్యంగా పాత నగరంలో ఏరకంగా రోడ్లు ఉంటున్నాయి అంటే మురికి కుప్పలతోను, పెంట కుప్పలతోను గుట్టలు గుట్టలుగా పెరిగిపోతున్నాయి.

ఎవరూ కూడా సాఫ్ చేయడం లేదు, ఊడ్చడం లేదు. ముఖ్యంగా ఈ యొక్క కార్పొరేషన్ సిబ్బంది లేకపోవడం చేత ఇక్కడ కామాటీసు క్లీన్ చేయాలి. దీంట్లో ఉన్న సిల్ట్ తీయాలి. ఆ సిల్ట్ తీసినటువంటి దాన్ని రోడ్డు మీదనే వేస్తున్నారు. మరి ఎత్తేవాడు – దిక్కులేదు. మంత్రిగారు చెబుతూ, ఏమంటే ప్రైవేటు లారీలు, మా లారీలు ఎంతో చేస్తున్నా రోజుకు 150 టన్నులు, 200 టన్నులు బయట లారీలు తీస్తున్నాయి అన్నారు. బయట నుంచి వచ్చే లారీలు ఈ యొక్క ట్రాన్స్‌పోర్టులో చాలా అవనీతి పెరుగుతున్నది. లెక్కలు మాత్రమే చెబుతున్నారు. కానీ, సక్రమంగా పనిచేయకపోవడం వల్ల రోజు రోజుకి మురికి కుప్పలు ఎత్తలేక ముఖ్యంగా 15, 20 సంవత్సరాల నుంచి ఈ యొక్క స్వీపర్సు కామాటీస్‌ను భర్తీ చేయలేకపోతున్నాము. అవి ఎప్పటిలోగా భర్తీ చేస్తారని అడుగుతున్నాను. ఈవేళ రోజు 9.10 రోజుకు కొత్త కాలనీలు వస్తున్నాయి. అక్కడ సంవత్సరానికి ఒక్కసారి కూడా ఊడ్చే గతి ఉ. లేదు. వారు బెటర్‌మెంటు ఛార్జీలు, టాక్సులు కడుతున్నారు. అయినా అక్కడ పారిశుధ్య కార్యక్రమం చేయుటకు స్వీపర్సును నియమించుట లేదు. అందువల్ల ఆ 5 వేల స్వీపర్సును, కామాటీస్‌ను ఎప్పుడు అప్పాయింటు చేస్తారు?

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:– ఇప్పటికే మునిసిపల్ కార్పొరేషన్‌కు నెలకు 2 కోట్ల రూపాయలు జీతభత్యాల క్రింద భారం పడుతున్నది. ఉన్నవారే సరిగా పనిచేయడం లేదని ఇప్పుడు గౌరవసభ్యులే చెబుతున్నారు. అందువల్ల మేము ఆలోచిస్తున్నాము. ప్రభుత్వ ఆలోచనలో ఒకటి ఉంది. ఉన్నవారిని కొన్ని వార్డులకు పరిమితం చేసి మిగిలిన వాటికి కాంట్రాక్టు లేబరు ప్రకారంగా ప్రయివేటైజేషను చేసి పారిశుధ్యానికి వీలు కలుగజేస్తాము. ప్రస్తుతానికి, ఇప్పటివరకు ఎక్కడైతే పారిశుధ్యం లేదో అక్కడ ప్రయివేటు లేబరును ఎంప్లాయి చేసి, ప్రయివేటు వెహికిల్సును ఎంప్లాయిచేసి ఆ చెత్త కుప్పలను ఎత్తివేయడం జరుగుతుంది.

## ఉస్మాన్‌సాగర్ పరివాహక ప్రాంతంలో చేరియున్న చేవెళ్ల, పరిగి, వికారాబాద్‌లు

134–

*5613– సర్వశ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ల), ఏ. చంద్రశేఖర్ (వికారాబాద్):– పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రంగారెడ్డి జిల్లాకు చెందిన చేవెళ్ల, పరిగి, వికారాబాదు నియోజకవర్గాలలో చేరియున్న ప్రాంతాలు హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌ల పరివాహక ప్రాంతాలను విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు ప్రాంతంలోని రైతులు తమ పొలాలకు జలాలను వినియోగించుకొనుటకై విధించిన నిర్బంధముల కారణంగా వ్యవసాయ కూలీలు యితర ప్రాంతాలకు వలసపోతున్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, రైతుల ఆర్థిక సముద్ధరణకై నిధులు కేటాయించి అభివృద్ధి చేయు నిమిత్తం సదరు ప్రాంతాన్ని ప్రత్యేక ప్రాంతంగా ప్రకటించెదరా?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– (అ) అవునండీ.

(ఆ) హైదరాబాదు నగరానికి మంచినీటి సరఫరా కోసం ఉద్దేశించిన రిజర్వాయర్ల లోనికి నీరు ఆటంకం లేకుండా వచ్చి చేరడానికి వీలుగా ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్, ఆరగాణి ప్రాంతాలకు వ్యవసాయ పనులకోసం నీటిని వినియోగించడం పైన నిషేధాలను విధిస్తూ ప్రభుత్వం 20.1.1989 తేదీ మునిసిపల్ పరిపాలన శాఖ ఎం.ఎస్. నెం. 50 జి.ఓ.లో ఉత్తరువులను జారీ చేసిన విషయం వాస్తవమే. వ్యవసాయ కూలీలు వలస పోయే ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) ప్రస్తుతానికి అట్టి ప్రతిపాదనలు ఏమీ లేవు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– అధ్యక్షా, రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల, పరిగి, వికారాబాద్ నియోజకవర్గాలలో ఉన్నటువంటి ప్రాంతాలను పరివాహక ప్రాంతాలుగా ప్రకటించిన విషయం వాస్తవమేనని మంత్రిగారు తమ సమాధానంలో చెప్పడం జరిగింది. హైదరాబాదు నగర ప్రజల నీటి దప్పికను తీర్చడంకోసం రంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి సుమారు 6 లక్షల కుటుంబాలు నివసిస్తున్నటువంటి మూడు నియోజకవర్గాల నుంచి రమారమి 3 1/2 టి.ఎమ్.సి.ల నీరు – ఉస్మాన్‌సాగర్‌కు 2 టి.ఎమ్.సి.లు, హిమాయత్‌సాగర్‌కు 1 1/2 టి.ఎమ్.సి.ల నీళ్ళు తీసుకొనిపోవడం జరుగుతున్నది. గతంలో శ్రీ ఎన్.టి.రామా రావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శాసనసభ్యులమందరం వారికి మనవిచేస్తే పరివాహక ప్రాంతాలుగా ప్రకటించినటువంటి ప్రాంతాలకు ప్రత్యేకమైన ఆర్థికవనరులు విడుదల చేసి రైతులను ఆదుకోవడం జరిగింది. సర్ఫేస్ బోర్‌వెల్సు కాని, ఓపెన్ వెల్సు త్రవ్వే కార్య క్రమం కానీ, సెల్ఫు ఎంప్లాయిమెంటు కార్యక్రమం కానీ చేపట్టడం జరిగింది ఈ ప్రాంతా లలో. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ మూడు సంవత్సరాలలో ఏ ఒక్క కార్యక్రమం కూడా ఈ పరివాహక ప్రాంతాలలో చేపట్టకపోవడం వల్ల అక్కడి రైతాంగం వలసపోయే పరిస్థితి ఉందని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఆ ప్రాంతాలకు ప్రత్యేకమైన వనరులు కేటాయించాలి, రైతులకు రాయితీలు ఇవ్వాలి. అక్కడ పరివాహక ప్రాంతంలోని రైతులను ఆదుకోవడం కోసం రైతుల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం కోసం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– అధ్యక్షా, 1984–85, 1985–86, 1986–87 సంవత్స రాలలో ఉన్న నీటి ఎద్దడిని బట్టి ఇన్‌ఫ్లోస్‌కు అడ్డంగా ఏవైతే అన్‌ఆథరైజుడ్ చెక్‌డామ్సు కట్టారో ఉస్మాన్‌సాగర్‌కు కానీ హిమాయత్‌సాగర్‌కు కానీ, పైనుంచి ఏ నీళ్ళు అయితే రావలసి ఉన్నాయో దానికి అడ్డంగా అనాథరైజ్డ్ చెక్‌డామ్సు ఏవైతే కట్టారో, ఇల్లీగల్ టాపింగ్ ఆఫ్ వాటర్ ఏదైతే చేస్తున్నారో దానిని గురించి జి.ఓ. ఇష్యూ చేసి దాని ప్రకారంగా దానిని ఆపడం జరిగింది అప్పటి నీటి ఎద్దడిని పట్టి. అన్‌ఆథరైజుడ్ చెక్‌డామ్సు, అన్‌ఆథరైజుడ్ టాపింగ్ ఆఫ్ వాటర్ కనుక దానికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇవ్వడం వీలుపడదని మనవిచేస్తున్నాను.

## ఉస్మాన్‌సాగర్ జలాశయం కలుషితమగుట

135–

*7230– సర్వశ్రీ జె. రత్నాకరరావు (బుగ్గారం), సి. నర్సిరెడ్డి (మఖ్తల్), టి. పురుషోత్తమరావు (వరంగల్లు), జి. ముకుందరెడ్డి (పెద్దపల్లి):– పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) భారతదేశం ప్రముఖపాత్ర వహించినట్టి, పర్యావరణంపై చేసిన రియో–ప్రకటన యున్నప్పటికినీ ఉస్మాన్‌సాగర్ జలాశయంలో స్నానాలు చేయటం, ఈదులాడటం ద్వారా త్రాగునీటిని కలుషితమొనర్చు దూష్యకార్యము కొనసాగుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, హైదరాబాద్ నగర ప్రజలను కాపాడుటకై సదరు జలాశయంలో స్నానాలు చేయుట, ఈదులాడుటలను అంతమొందించుటకై గైకొన్న చర్యలెవ్వి?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– (అ), (ఆ) చెరువు నీటిలో స్నానం చేయటాన్ని నిషేధించటం జరిగింది. ఈ నిషేధాన్ని గట్టిగా అమలు జరపటానికి మహానగర నీటి సరఫరా, మురుగునీటి పారుదల మండలి ఈ క్రింది చర్యలను ప్రతిపాదిస్తున్నది:

1. రిజర్వాయరు ఒడ్డు వెంబడి కంచె వేయడం. కొంత భాగానికి కంచె వేయటం ఇప్పటికే పూర్తయింది.

2. నీటి కాలుష్యానికి గల కారణాలు, దానివల్ల ఏర్పడే దుష్పరిణామాల గురించి ప్రజలకు తెలియపరచటానికిగాను ఉస్మాన్‌సాగర్ వద్ద కొన్ని ఎంపిక చేసిన స్థలాలలో హోర్డింగులు, నోటీసులు మున్నగువాటిని ఏర్పాటు చేయటం.

3. హెచ్చరికలను నిర్లక్ష్య పరచి స్నానాలు చేసేవారికి, ఈదేవారికి జరిమానాలు విధించుట.

4. ప్రజలు చెరువులో స్నానాలు చేయకుండా లేదా ఈదకుండా నిషేధించటానికి పోలీసు శాఖను సంప్రదించి, ఉస్మాన్‌సాగర్ చుట్టూ పోలీసు గార్డులను వుంచటం.

శ్రీ జె. రత్నాకరరావు:– అధ్యక్షా, ఉస్మాన్‌సాగర్‌లోకి కలుషితమైన నీరు రావడం, దానిలో ప్రజలు స్నానాలు చేయడం, పశువులను ఉస్మాన్‌సాగర్‌లోకి తోలడం జరుగుతున్నది. కనుక ప్రభుత్వపరంగా ఏదో పోలీసు సహకారం తీసుకోవాలనే మాట చెబుతున్నారు. కాని అక్కడ పోలీసు సహకారం తీసుకోవడం లేదు. సిటీ నీటి పారుదలకు సంబంధించినవారు ఎటెన్షను కూడా లేదు. కనుక ప్రభుత్వపరంగా తగిన శ్రద్ధ తీసుకొని ముళ్ళ కంచె వేయుట పూర్తి చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– అది ప్రోహిబిటెడ్ ఏరియా. దానికి నియమనిబంధనలను కూడా ఏర్పాటు చేశాము. దాని ఫెన్సింగు కూడా కొంత వరకు చేయడం జరిగింది. మిగిలిన ఫెన్సింగు కూడా చేసి అటువంటి కలుషితం కాకుండా చూడడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తమకు వాగ్దానం చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, ఏదైనా ఒక కార్యక్రమాన్ని నిషేధించేప్పుడు, నిషేధించక ముందు ఈ నిషేధం అమలు జరిగేలాగ చూసే బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది. ఇప్పుడు ఇది ఒక పిక్నిక్ స్పాట్. హైదరాబాద్‌కు దగ్గరలో ఉన్నటువంటి పిక్నిక్ స్పాట్. కనుక హైదరాబాద్ నుంచి అక్కడికి చాలామంది వెళుతూ ఉంటారు. వెళ్ళి అక్కడ స్నానాలు చేయడం ఉంటుంది, ఇతరత్రా కోలాహాలు ఏవో ఉంటాయి. దీనిని నిషేధించినప్పుడు

(అ) భారతదేశం ప్రముఖపాత్ర వహించినట్టి, పర్యావరణంపై చేసిన రియో-ప్రకటన యున్నప్పటికినీ ఉస్మాన్‌సాగర్ జలాశయంలో స్నానాలు చేయటం, ఈదులాడటం ద్వారా త్రాగునీటిని కలుషితమొనర్చు దూష్యకార్యము కొనసాగుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, హైదరాబాద్ నగర ప్రజలను కాపాడుటకై సదరు జలాశయంలో స్నానాలు చేయుట, ఈదులాడుటలను అంతమొందించుటకై గైకొన్న చర్యలెవ్వి?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- (అ), (ఆ) చెరువు నీటిలో స్నానం చేయటాన్ని నిషేధించటం జరిగింది. ఈ నిషేధాన్ని గట్టిగా అమలు జరపటానికి మహానగర నీటి సరఫరా, మురుగునీటి పారుదల మండలి ఈ క్రింది చర్యలను ప్రతిపాదిస్తున్నది:

1. రిజర్వాయరు ఒడ్డు వెంబడి కంచె వేయడం. కొంత భాగానికి కంచె వేయటం ఇప్పటికే పూర్తయింది.

2. నీటి కాలుష్యానికి గల కారణాలు, దానివల్ల ఏర్పడే దుష్పరిణామాల గురించి ప్రజలకు తెలియపరచటానికిగాను ఉస్మాన్‌సాగర్ వద్ద కొన్ని ఎంపిక చేసిన స్థలాలలో హోర్డింగులు, నోటీసులు మున్నగువాటిని ఏర్పాటు చేయటం.

3. హెచ్చరికలను నిర్లక్ష్య పరచి స్నానాలు చేసేవారికి, ఈదేవారికి జరిమానాలు విధించుట.

4. ప్రజలు చెరువులో స్నానాలు చేయకుండా లేదా ఈదకుండా నిషేధించటానికి పోలీసు శాఖను సంప్రదించి, ఉస్మాన్‌సాగర్ చుట్టూ పోలీసు గార్డులను వుంచటం.

శ్రీ జె. రత్నాకరరావు:- అధ్యక్షా, ఉస్మాన్‌సాగర్‌లోకి కలుషితమైన నీరు రావడం, దానిలో ప్రజలు స్నానాలు చేయడం, పశువులను ఉస్మాన్‌సాగర్‌లోకి తోలడం జరుగుతున్నది. కనుక ప్రభుత్వపరంగా ఏదో పోలీసు సహకారం తీసుకోవాలనే మాట చెబుతున్నారు. కాని అక్కడ పోలీసు సహకారం తీసుకోవడం లేదు. సిటీ నీటి పారుదలకు సంబంధించినవారు ఎటెన్షను కూడా లేదు. కనుక ప్రభుత్వపరంగా తగిన శ్రద్ధ తీసుకొని ముళ్ల కంచె వేయుట పూర్తి చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- అది ప్రొహిబిటెడ్ ఏరియా. దానికి నియమనిబంధనలను కూడా ఏర్పాటు చేశాము. దాని ఫెన్సింగు కూడా కొంత వరకు చేయడం జరిగింది. మిగిలిన ఫెన్సింగు కూడా చేసి అటువంటి కలుషితం కాకుండా చూడడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తమకు వాగ్దానం చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఏదైనా ఒక కార్యక్రమాన్ని నిషేధించేప్పుడు, నిషేధించక ముందు ఈ నిషేధం అమలు జరిగేలాగ చూసే బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది. ఇప్పుడు ఇది ఒక పిక్నిక్ స్పాట్. హైదరాబాద్‌కు దగ్గరలో ఉన్నటువంటి పిక్నిక్ స్పాట్. కనుక హైదరాబాద్ నుంచి అక్కడికి చాలామంది వెళుతూ ఉంటారు. వెళ్లి అక్కడ స్నానాలు చేయడం ఉంటుంది, ఇతరత్రా కోలాహాలు ఏవో ఉంటాయి. దీనిని నిషేధించినప్పుడు

ప్రత్యామ్నాయంగా స్విమ్మింగ్‌పూల్సు కట్టడమో, వారికి అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడమో జరగాలి కదా. ఆ వాతావరణాన్ని ఏర్పాటు చేసిన తరువాత దానిని నిషేధిస్తే న్యాయంగా ఉంటుంది. అవి ఏమీ ఏర్పాట్లు చేయకుండా కేవలం నిషేధించి చట్టాన్ని అమలు చేస్తామంటే ఆ చట్టం అమలులోకి రాదనే విషయాన్ని ప్రభుత్వం గమనిస్తుందా? ఈ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు – స్విమ్మింగ్‌పూల్ కట్టి, ప్రజలకు అనుకూలమైన వాతావరణాన్ని అక్కడ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– అది కూడా కన్సిడరేషనులో ఉంది. అది ప్రోహిబిటెడ్ ఏరియాగా డిక్లేర్‌చేసి మొదట అక్కడ చుట్టూ ఫెన్సింగుచేసి బర్రెలు దానిలోకి పోకుండా, స్నానాలు చేయకుండా, బట్టలు ఉతకకుండా చేస్తున్నాము. అది పిక్నిక్ స్పాట్ కనుక పిక్నిక్‌కు వచ్చేవారికి సౌకర్యాలు కలిగించేదానికి మేము ఎస్టిమేట్సు కూడా వేయించాము.

9.20 ఉ. శ్రీ జె. రత్నాకరరావు:– మూడు నెలలలోపల పూర్తి చేస్తారా? ఎప్పుడు పూర్తి చేస్తారు? ఆ విషయం మంత్రిగారు తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– నాబిదులు – సభ్యులే సమాధానం చెబుతున్నారు.....

శ్రీ టి. పురుషోత్తమరావు:– గండిపేటలోని ప్రతిపక్ష నాయకులు శ్రీ ఎన్.టి. రామారావుగారి నివాసము నుంచి డ్రైనేజ్ వాటరు గండిపేటలోకి పోయి కలుస్తున్నదని మంత్రిగారి దృష్టికి వచ్చిందా? దాని మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– తమరు చెప్పింది వాస్తవమే కానీ, ఈ ప్రశ్నకు సమాధానం తమరికి బయట యిస్తాను.

శ్రీ జి. ముకుందరెడ్డి:– హుసేన్‌సాగర్‌లో గణేష్ నిమజ్జన కార్యక్రమం జరగడం వలన మట్టి పూడిక పోయింది. ఆ పూడిక తీయడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటున్నదా?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– ఈ ప్రశ్న ఉస్మాన్‌సాగర్‌కు సంబంధించినటువంటిది. హుసేన్‌సాగర్‌కు సంబంధించినటువంటిది కాదు.

## మిరప, బెల్లం మున్నగువాటిపై ఎస్.టి. తగ్గింపు

136–

*6620(వి)– శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (కోవూరు):– వాణిజ్య పన్నుల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మిరప, బెల్లం, ఖాద్య తైలాలు, కొబ్బరి నూనె మున్నగువాటిపై అమ్మకపు పన్నును తగ్గించటానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదా; అయినచో, ఆ నిర్ణయపు వివరాలేమి;

(ఆ) అది ఎప్పటిలోగా అమలులోకి వస్తుంది;

(ఇ) కాంట్రాక్టర్లు (ప్రభుత్వ మరియు ప్రైవేటు కాంట్రాక్టులకు) పూర్తి చేసిన పనులకు బిల్లులను సమర్పించినపుడు కాంట్రాక్టర్ల నుండి నేరుగా రెండు శాతం అమ్మకపు పన్నును మూలం వద్దనే తగ్గించుటకు కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని తీసుకున్నదా;

(ఈ) అయినచో, అది ఎప్పుడు అమలులోకి వస్తుంది?

వాణిజ్య పన్నుల శాఖామంత్రి (శ్రీ కె. బాపిరాజు):- (అ) లేదండీ. అయితే కొన్ని ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి.

(ఆ) ఆ ప్రతిపాదనలు చురుకుగా పరిశీలించటం జరుగుతున్నది.

(ఇ) లేదండీ.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- బాపిరాజుగారి ప్రకటన పత్రికలలో చూసిన తరువాతనే నేను యీ ప్రశ్న పంపినాను. మంత్రిగారు యిచ్చిన సమాధానంలో యింకా నిర్ణయం తీసుకోలేదు, పరిశీలనలో ఉందని చెప్పారు. ఏ అంశాలు పరిశీలనలో ఉన్నాయి? ఖచ్చితంగా ఉన్న అంశాలు ఏమిటి? కంట్రాక్టర్సుకు సంబంధించిన బిల్లులో రెండు శాతము పట్టుకుంటామని వారు ప్రకటించారు. బెల్లము, మిర్చి వగైరాల మీద కొంత శాతము తగ్గిస్తామని చెప్పారు. యిది రైతులకు ఉపయోగంగా ఉంటుందని అనుకుంటున్నారు అని అన్నారు. పరిశీలనలో ఉన్న అంశాలు కృష్ణంగా ఎప్పటి దాకా పరిశీలిస్తారు? సంవత్సరం క్రింద ప్రకటన చేసినా, యింకా పరిశీలన చేస్తూనే ఉన్నామని చెబుతున్నారు. గోవిందా, అని చాలాకాలముగా డికేడ్సు కొద్దీ పరిశీలన చేస్తూనే ఉంటారా?

శ్రీ కె. బాపిరాజు:- శ్రీనివాసులురెడ్డిగారు అడగవలసిన ప్రశ్నే అడుగుతున్నారు. ఆయన కూడా యిదివరకు మంత్రి పదవిలోనే ఉన్నారు. వారు అడగవలసినది - అడగకుండానే చెబుతున్నాను... మిరపకాయలు, బెల్లం, కొబ్బరినూనె మొదలైన సరుకులు మీద సెమినారులో ఈ విషయం రావడం జరిగింది. అందువల్లనే ఆ ప్రపోజల్సు అండర్ ఏక్టీవ్ కన్సిడరేషను అని చెప్పడం జరిగింది. మహారాష్ట్రలో బెల్లం, మిర్చి వగైరాల మీద టాక్సు ఎగ్జంప్షను యిస్తున్నారు. కర్నాటకలో బెల్లం, మిర్చి వగైరాల మీద 2 పర్సెంటు టాక్సు, బిల్సు మీద 3 పర్సెంటు టాక్సు ఉంది. నైబరింగు స్టేట్సులో ఈ విధముగా ఉండడము వలన వ్యాపారులు టెమ్ట్ అయ్యే అవకాశం ఉంది. ఈక్విల్ టాక్స్ వేస్తే బాగుంటుందని సెమినారులో సజెషన్సు యివ్వడం జరిగింది. యిది కృష్ణంగా పరిశీలించడం జరిగింది. ఫైనాన్స్, లా డిపార్టుమెంట్సుతో డిస్కస్ చేసి ఉంది. అందువల్లనే ఏక్టీవ్ కన్సిడరేషను అని చెప్పారు. నా చురుకుతనం పరిశీలించుతున్నారు. ఏ అంశాలు అనేవి, We are trying to consider. We are sympathetic towards that - చెప్పడం జరిగింది. రెవ్యూ జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. కంట్రాక్టర్సు గురించి చెప్పడం జరిగింది. It is pending before the Supreme Court.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– ట్రై టు కన్సిడరేషను అని – యిటువంటి సమాధానాలు చెప్పలేదు. ఉంటే కన్సిడరేషను చేయవచ్చు. కన్సిడరేషనులో ఉంటే పరిశీలించడానికి ప్రయత్నం చేస్తాను అని చెప్పలేదు.....

శ్రీ కె. బాపిరాజు:– నేను కొంచెము జాగ్రత్తగా చెప్పాను.

---

## గుంటూరు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి, వార్డెన్లపై ఆరోపణలు

137–

*7236– సర్వశ్రీ జి. ముకుందరెడ్డి, జె. రత్నాకరరావు, టి. పురుషోత్తమరావు:– సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గుంటూరు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి మరియు వార్డన్లపై విద్యార్థి వేతనాల స్కాంలో ఆరోపణలను లోకాయుక్త నిర్ధారించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ స్కాంకు సంబంధించిన మొత్తమెంత; జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిపై, వార్డెన్లపై మరియు దానితో సంబంధమున్న సంస్థల ప్రధానాధికారులపై తీసుకున్న శాఖాపరమైన మరియు క్రిమినల్ చర్యలేమి?

సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి (శ్రీమతి ఎం. లక్ష్మీదేవి):– (అ) అవునండి.

(ఆ) స్కాలర్‌షిప్‌ల నిమిత్తం రూ. 13.00 లక్షల మొత్తాన్ని డ్రా చేసి, ఆ మొత్తాన్ని చెల్లించాల్సిన వ్యక్తులకు చెల్లించలేదని లోకాయుక్త సూచించారు. సంబంధిత సిబ్బందిపై క్రమశిక్షణ చర్య తీసుకోవలసిందిగా గుంటూరు కలెక్టరును కోరడమయింది. తదుపరి చర్య తీసుకోడానికిగాను ఆడిటు నివేదిక ప్రతి నొకదానిని పంపవలసిందిగా అకౌంటెంట్ జనరలును కూడా కోరడమయింది. సి.సి.ఏ. నియమావళి క్రింద పై ఛార్జీలను గురించి విచారణ జరపడానికి ప్రభుత్వం గుంటూరు జాయింటు కలెక్టరును విచారణాధికారిగా నియమించింది.

శ్రీ జి. ముకుందరెడ్డి:– గుంటూరు జిల్లాలలోని సాంఘిక సంక్షేమ హాస్టల్సులో అవినీతి జరిగినట్లు వారి సమాధానంలో చెప్పారు. అవినీతి జరిగినటువంటి హాస్టల్సు ప్రయివేటు యాజమాన్యంలో ఉన్నాయా? ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నాయా? ఈ అవినీతికి పాల్పడ్డ జిల్లా సాంఘిక సంక్షేమాధికారి పేరు ఏమిటి? 1988 సంవత్సరములో అవినీతి జరిగితే యింతవరకు వారి మీద ఎందుకు చర్యలు తీసుకోలేదు? 13 లక్షల రూపాయలు విద్యార్థులకు చెల్లించబడినాయా, లేదా?

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:– జిల్లా సాంఘిక సంక్షేమాధికారిపైన, హాస్టల్సు వార్డెన్సుపైన, వచ్చిన ఛార్జీలపైన విచారణ జరపడానికి ప్రభుత్వం గుంటూరు జాయింటు కలెక్టరును విచారణాధికారిగా నియమించింది. స్కాలరుషిప్సు విషయంలో అవినీతి జరిగిందా లేదా అనే విషయంలో అతి తొందరగా చర్యలు తీసుకోవడానికి ఎంక్వయిరీ చేయడానికి జాయింటు కలెక్టరును నియమించడం జరిగింది.

శ్రీ జి. ముకుందరెడ్డి:– చాలా వివరంగా చెప్పడం జరిగింది. 13 లక్షల రూపాయలు అవినీతి జరిగిందని చెప్పారు. ఆ 13 లక్షల రూపాయలు ఆ విద్యార్థులకు స్కాలర్ షిప్స్ క్రింద అందచేశారా, లేదా? 1988 సంవత్సరంలో జరిగితే యింత వరకు చర్యలు తీసుకొనకపోవడానికి కారణాలు ఏమిటి? అవినీతికి పాల్పడ్డ ఆ అధికారి పేరు తెలియజేస్తారా?

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:– నేను ఆన్సరులో చెప్పాను. అవినీతి జరిగిందని చెప్పాను. యివ్వవలసిన వారికి యివ్వలేదు. చర్యలు తీసుకోవడానికి జాయింటు కలెక్టరును నియమించడం జరిగింది.

శ్రీ జె. రత్నాకరరావు:– లోకాయుక్త 13 లక్షల రూపాయలు చెల్లించలేదని సూచించినప్పుడు దానిమీద ఎంక్వైరీ చేయడానికి మీరు జాయింటు కలెక్టరును నియమించడం జరిగింది. అందుకు యిన్ని సంవత్సరాలు పట్టింది. ఆ అధికారి పేరు చెప్పడానికి మంత్రిగారు ఎందుకు సందేహిస్తున్నారు. ఆయన మీద చర్యలు తీసుకోకపోవడానికి కారణాలు ఏమిటి? ఎంత కాలము లోపల చర్యలు తీసుకొంటారో మంత్రిగారు దయచేసి తెలియజేస్తారా?

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:– 16-4-1991వ తేదీన శ్రీ వెంకటేశ్వర్లు అనే ఆయన ఒక పిటీషను లోకాయుక్తకు పెట్టారు. లోకాయుక్త నుంచి వచ్చిన తరువాత జాయింటు డైరెక్టరు ఎంక్వైరీ రిపోర్టు పైన గైడులైన్సు ప్రకారం జాయింటు కలెక్టరు జిల్లాలో హాస్టలు ఇన్వెస్టిగేట్ చేసి రికార్డ్సు చూసి రిపోర్టు యివ్వమని అడగడం జరిగింది. అది రాగానే దాని మీద చర్యలు తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– లోకాయుక్త డైరక్షన్సు యిచ్చిన తరువాత – In the question: 'If so, the amount involved in the scam and the departmental and criminal action taken against the District Social Welfare Officer' అని ఉంది. డిపార్టుమెంటల్ ఏక్షను గురించి మంత్రిగారు చెబుతున్నారు. క్రిమినల్ ఏక్షను గురించి చెప్పడం లేదు. సంబంధిత అధికారిని మంత్రిగారు సేవ్ చేయదలచుకున్నారా? లోకాయుక్త సంబంధిత అధికారి మీద జరిగినట్లుగా నిర్ధారించిన తరువాత యింకా చర్యలు తీసుకోకపోవడానికి కారణాలు ఏమిటి? లోకాయుక్త చెబుతుంది – అంతేగాని కరవడానికి లోకాయుక్తకు పన్నులు లేవు. చర్యలు తీసుకోకపోతే – యిక లోకాయుక్త అవసరం ఏమి ఉంది. లోకాయుక్త చెబుతుంది కాని – వారికి పవర్సు లేవు. లోకాయుక్త 13 లక్షల రూపాయలు స్కేమ్ ఉందని రిపోర్టు యిచ్చినప్పుడు క్రిమినల్ కేసు గురించి మంత్రిగారు జవాబులో చెప్పకపోవడం ఏమిటి? వారిని సస్పెండు చేయండి. వారి మీద క్రిమినల్ కేసు పెట్టండి. లేకపోతే ఆ అధికారిని రక్షించడానికి చేస్తున్నారనే అపవాదు కలుగుతుంది.

శ్రీ ఎం. లక్ష్మీదేవి:– లోకాయుక్తకు రిప్రజెంటేషన్ ఇచ్చిన మాట వాస్తవమే. లోకాయుక్త డైరెక్టుగా యాక్షన్ తీసుకొమ్మని వారు ఇండికేట్ చేయలేదు. అవినీతికి పాల్పడిన ఉ. త్యాగరాజు నుండి ఎమౌంటును రికవరీ చేయమని అనడం జరిగింది. కానీ 13 లక్షలు ఏదయితే వుందో దానిపైన సీరియస్‌గా యాక్షన్ తీసుకొమ్మని లోకాయుక్తనే డైరెక్షన్ 9.30

ఇచ్చింది. జాయింట్ కలెక్టరుచేత తిరిగి ఇన్వెస్టిగేషన్ చేయించి, తగిన రిపోర్టు వచ్చిన తరువాత పనిష్మెంట్ ఇమ్మని డైరెక్షన్ ఇచ్చిన తరువాతనే జాయింట్ కలెక్టరును ఎపాయింట్ చేయడం జరిగింది.

## బూటకపు గజిటు ప్రచురణ ఆధారంగా ప్రభుత్వ భూముల అమ్మకం

138–

*5865– సర్వశ్రీ పి. అశోకగజపతిరాజు (విజయనగరం), బి. గోపాలకృష్ణారెడ్డి (శ్రీకాళహస్తి):– రెవిన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) జిల్లా కలెక్టరుచే జారీచేయబడినట్లుగా సృష్టించబడి, 21–8–1991 తేదీగల బూటకపు 94 నెం. ఆంధ్రప్రదేశ్ అసాధారణ గజిటు 1వ భాగంలో ప్రచురించిన ప్రచురణను ఆధారంగా హైదరాబాదు జిల్లా, గోల్కొండ మండలం, షేక్‌పేట గ్రామంలో ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులమ్మజూపిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు బాధ్యులైన వ్యక్తులపైన మరియు ప్రభుత్వ ఆస్తిని రక్షించుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమి?

రెవిన్యూ శాఖ మంత్రి (డా॥ డి.ఎల్. రవీంద్రారెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) కలెక్టరు, నేర విభాగం పోలీసు డిప్యూటీ కమీషనరుకు ఒక ఫిర్యాదు నిచ్చారు. ఈ విషయంలో ఒక కేసును నమోదుచేసి, నకిలీ గెజిటు ప్రచురణపై దర్యాప్తు జరిపించవలసిందిగా కలెక్టరు అందులో కోరారు. తదనుసారంగా, పోలీసు డిప్యూటీ కమీషనరు దర్యాప్తు జరిపించి అది నకిలీ గెజిటు ప్రకటన అని ఖాయపరిచారు. రూపుమాపిన జిరాక్సు కాపీలతో మూల విషయాన్ని ఆచూకీ తీయడం సాధ్యం కానందువల్ల కేసును "కనగొనడానికి వీలులేనిది"గా ముగించడమయినది.

Sri P. Ashoka Gajapathi Raju:- Mr. Speaker, Sir, this is a fraud on ownership. It is a very expensive fraud on the Government Property. I have a few questions.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అది ఫేక్ గజిట్ అని ముందే చెప్పడం జరిగింది. ఆ ఫేక్ గజిట్‌లో క్రింద కలెక్టరు, జె.ఆర్. ఆనంద్ అని వ్రాయబడి వుంది. అంతే తప్ప ఏమీ లేదు. సర్వే నెంబర్సు ఎగ్జిస్టింగ్‌లో లేవు ఆ ఫేక్ గజిట్‌లో.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, this is a fraud on ownership. A very expensive fraud on the Government. My questions to the Minister are a few. Upto the last point I would like the Minister to answer. What is the existing status of the land? Is it in Government possession or is it

under those people who have done the fraud? What is the value of the land as per your registers and what is the extent of land? During whose tenure of Collector did this incident take place? Because High-level oficers and politicians are involved it is un-detectable. During whose tenure did this scandal take place? What is the action taken by the Government on those at higher levels for defrauding the said valuable land?

Mr. Speaker:- Your question is nearing 9.30

Sri P. Ashoka Gajapathi Raju:- Let the Minister answer to my questions. People can walk for Government land right under the nose of the Government. Sir, I want to draw your attention. The Government to my first question 'whether it is a fact that the Government land was sought to be sold by private parties...' said 'Yes, Sir.' What is the extent and value of the land as per the Government registers? The Minister has not answered this. Mine is a relevant supplementary. I am appealing to you, Sir. There is nothing in that.

Mr. Speaker:- You should not have the supplementary.

Sri P. Ashoka Gajapathi Raju:- Let the Minister answer my questions.

Mr. Speaker:- Supplementary?

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, let the Minister answer my questions. What is the extent of the land? What is the value of the total land? దయచేసి మీరే ప్రభుత్వానికి డైరెక్షన్ యివ్వండి సార్. ప్రజా ధనము దుర్వినియోగం కాకుండా ఆ పని చేయండి.

Dr. D.L. Ravindra Reddy:- The rough value of the land is one crore of rupees and the total extent of the land is two acres and 38 kuntas.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, an extent of two acres and 30 cents of land worth about one crore of rupees goes undetected. Is it an incentive for unscrupulous to work?

Dr. D.L. Ravindra Reddy:- I share the feelings of Ashoka Gajapathi Raju. We will definitely re-open the case and once again direct the Police.

## స్వాతంత్య్ర సమరయోధులకు పింఛను

139–

*4145– శ్రీ టి. పురుషోత్తమరావు:– రెవిన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) స్వాతంత్య్ర సమరయోధుల పింఛనును పొందుటకు స్వాతంత్య్ర సమరంలో కారాగారవాసము తప్పనిసరిగా చేసియుండవలెనను విషయం వాస్తవమేనా; అయినచో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం నుండి మరియు రాష్ట్ర ప్రభుత్వం నుండి పింఛనును పొందుతున్న వ్యక్తుల సంఖ్య విడివిడిగా ఎంత;

(ఆ) బూటకపు స్వాతంత్య్ర సమరయోధులను కనుగొనుటకు కమిటీని ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా; అయినచో, ఆ కమిటీ కనుకొన్న విషయాలేమి, అందుపై తీసుకున్న చర్యయేమి;

(ఇ) పింఛనును పొందుతున్న మాజీ శాసనసభ్యులకు, మాజీ ఎం.పి.లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్వాతంత్య్ర సమరయోధుల పింఛనును ఇచ్చినారా; అయినచో, అందుకు కారణాలేమి?

డా॥ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– (అ) స్వాతంత్య్ర సమర పోరాటంలో పాల్గొన్నందుకు గాను విచారణలో వుండి, 7 రోజులకు తక్కువ కాని కాలంపాటు కారాగార శిక్ష అనుభవించిన వ్యక్తి రాష్ట్ర పథకం క్రింద, స్వాతంత్య్ర సమర యోధుల పింఛనుకు అర్హులు. ఆరు నెలల కాలంపాటు కనీస కారాగార శిక్ష అనుభవించిన వ్యక్తి కేంద్ర పథకం క్రింద స్వాతంత్య్ర సమరయోధుల కేంద్ర పింఛనుకు అర్హులు. రాష్ట్ర పథకం క్రింద 7,880 మంది స్వాతంత్య్ర సమరయోధులకు, కేంద్ర పథకం క్రింద 4,303 మంది స్వాతంత్య్ర సమరయోధులకు పింఛనును మంజూరు చేయడమయింది.

(ఆ) అవునండి. నకిలీ స్వాతంత్య్ర సమరయోధుల కేసులను కనుగొనడానికి ఒక కమిటీని నియమించారు. కమిటీ తమ నివేదికను సమర్పించలేదు. దాని కాలపరిమితి ముగిసి పోయింది.

(ఇ) మాజీ శాసనసభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు, రాజకీయ పింఛను పొందుతున్నప్పటికీ, వారిలో కేంద్ర/రాష్ట్ర స్వాతంత్య్ర సమరయోధుల పింఛను పథకం క్రింద నిర్ణయించిన షరతులను నెరవేర్చినట్టి వారికి కేంద్ర/రాష్ట్ర పథకం క్రింద స్వాతంత్య్ర సమరయోధుల పింఛను ఇవ్వడమవుతున్నది

శ్రీ టి. పురుషోత్తమరావు:– (ఆ)కు సమాధానమిస్తూ, ఒక కమిటీని నకిలీ స్వాతంత్య్ర సమర యోధులను గుర్తించడానికి వేయడం జరిగిందని అన్నారు. ఆ కమిటీని ఎప్పుడు వేశారు? ఆ కమిటీ టరమ్ అయిన తరువాత, దాన్ని గురించి ఏమి చేశారు? కమిటీ ఎక్స్పయిరీ అయిన తరువాత కమిటీ రిపోర్టు లేకుండా, వున్నటువంటి వారు ఎవరినయినా గుర్తించారా? కమిటీ లేనటువంటి పరిస్థితులలో, ఇప్పటి వరకు మీరు ఎన్ని బోగస్ నకిలీ

స్వాతంత్ర్య సమర యోధులను గుర్తించారు? గుర్తించినట్లయితే, ఎంత మందిని గుర్తించారు? ఎంత మందిని శిక్షించారు? గుర్తించడానికి ఆదేశాలేమైనా ఇచ్చారా?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- కరీంనగర్ జిల్లాకు ప్రొయిడ్ జి.ఓ.ఎం.ఎస్. నెం. 1165, తేదీ. 11-12-1987న జిల్లా కలెక్టరు డి. వెంకటరావు, వి. సాంబయ్య గారలను కమిటీ మెంబర్లుగా వేశాము. మూడు కమిటీలను వేశాము. దాన్ని ప్రభుత్వము మూడు జిల్లాలకే కాకుండా, The Government also constituted a high-level committee to supervise the work at the district level with the following Members in G.O.Ms.No. 311, Revenue Department dated 24.11.1988 with D. Venkata Rao, M.L.A. as Chairman M. Rajaiah, M.L.A. and Koneru Nageswara Rao, M.L.A. were the Members of the Committee. వారు రిపోర్టు సబ్మిట్ చేయలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అక్కడ ఛైర్మన్ చనిపోయారు?

మిస్టర్ స్పీకర్:- కమిటీని వేయలేదు. అప్పుడు మెంబరుగా వున్నారని అంటున్నారు.

## రక్షణశాఖ ఫైరింగ్ రేంజి కొరకు భూముల సేకరణ

140-

*6621(ఎఫ్)- శ్రీ ఎం. రఘుమారెడ్డి:- రెవిన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నల్గొండ మండలంలోని రాచకొండ, నారాయణపూర్, జగం, వెల్లపల్లి, మహ్మదాబాదు, నారాయణపురం గ్రామాలు మరియు మంచాల్ మండలంలోని తిప్పాయి గూడెం, ఆరుట్ల గ్రామాలలోని పేద రైతుల వ్యవసాయ భూములు కొన్నింటిని రక్షణశాఖ వారు ఫైరింగ్ రేంజి కోసం సేకరించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, గ్రామాల వివరాలేమి; సేద్యయోగ్యమైన భూముల విస్తీర్ణమెంత; ఫైరింగ్ రేంజికి కావలసిన ప్రాంతపు మొత్తం విస్తీర్ణమెంత;

(ఇ) వారికి నష్టపరిహారం ఏమైనా చెల్లించారా; అందుకు సంబంధించిన వివరాలేమి?

డా॥ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- నేను చాలా తీవ్రమైన ఇష్యూను ప్రస్తావిస్తున్నాను. ఆ ప్రాంత ప్రజలను భయభ్రాంతులను చేస్తున్న ఇష్యూ ఇది. మంత్రిగారికి పూర్తిగా

ఇన్‌ఫర్మేషన్ పోస్ట్ అయిందో లేదో అన్నది నాకు ఈ ప్రశ్నకు ఆన్సర్ చదివిన తరువాత అనుమానము వేస్తున్నది. అక్కడ ప్రజల పరిస్థితి రాచకొండ మండల్, నారాయణపురం, జగం, మహ్మదాబాదు ఇవి నల్గొండ జిల్లావి. అదేవిధంగా తిప్పాయిగూడెం, ఆరుట్ల ఇవి రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహింపట్టణం, మంచాలి ప్రాంతానికి సంబంధించినవి. ఈ గ్రామాలలో మిల్ట్రి బౌండరీస్ ఫిక్స్ అయ్యాయని ఆఫీసర్లు వస్తున్నారు. (సబ్జెక్ట్ టు కరెక్షన్) 1988లో నేను పార్లమెంటులో క్వశ్చన్ వేస్తే, It is under consideration. We are taking action. అని అప్పుడు నాకు సమాధానము వచ్చింది. ఎవరో రాంగ్‌గా టీచ్ చేశారని నాకు అనుమానంగా వుంది. ఆ ప్రాంతములో మిల్ట్రివాళ్ళు వెళ్ళుతున్నారని ఎవరూ బావులను త్రవ్వడం లేదు. వీకర్ సెక్షన్ హౌసింగ్ కాలనీని కట్టడంలో నానా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మంత్రిగారి దగ్గర సరియైన ఆన్సర్ లేకపోతే, దీన్ని పోస్ట్‌పోన్ చేసి, పూర్తి ఇన్‌ఫర్మేషన్ తెప్పించి, ఆ ప్రాంత ప్రజలకు ఆందోళనను తొలగించే విధంగా మంత్రిగారు ఆన్సర్ ఇవ్వాలని కోరుతున్నాను.

9.40 ఉ. డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, ప్రశ్న గ్రామాలకు చెందిన పేద రైతుల వ్యవసాయ భూములు కొన్నింటిని రక్షణశాఖ వారు ఫైరింగు రేంజి కోసం స్వాధీనపరచుకున్న విషయం వాస్తవమేనా అంటే స్వాధీనపరచుకోలేదు అని చెప్పాము. But the Collector, Nalgonda has stated that on a reference received from the Commander, Andhra Sub-Area, Secunderabad, through a letter, dt. 9-9-1991 the Government in General Administration Department have requested him to conduct joint inspection of the impact area proposed for field firing range with Forest Department and workout the details of the land other than forest together with the compensation details.

మిస్టర్ స్పీకర్:- ప్రశ్నలు - సమాధానములు ముగిసినవి.

## సంతాప ప్రతిపాదన

### ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ వాడ్రేవు జగ్గరాజుగారి మృతిపట్ల సంతాపము

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు సంతాప ప్రతిపాదన. ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ వాడ్రేవు జగ్గరాజుగారి మరణంపట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీ జగ్గరాజుగారు తొలిసారిగా అమలాపురం నియోజకవర్గం నుంచి 1951లో జరిగిన ఎన్నికలలో ఎం.ఎల్.ఏ.గా ఎన్నిక అయినారు. వారు ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు, గాంధేయవాది. కాంగ్రెస్ అభ్యున్నతికోసం అహర్నిశలు కృషిచేసే వారు. గాంధీజీ బాటలో నడిచి పాదరక్షలు త్యజించిన దీక్షాపరుడు. వారు గత కొద్ది కాలంగా అస్వస్థతతో బాధపడుతూ 5-9-1992 నాడు రాత్రి స్వగ్రామం తూర్పు గోదావరి జిల్లా గంగలకుర్రులో

మరణించారు. వారి వయస్సు 98 సంవత్సరములు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషములు మవునము పాటించాలని సభ్యులను కోరుతున్నాను.

(గౌ. సభ్యులు నిలబడి రెండు నిముషములు మౌనముగా సంతాపము పాటించారు)

## సభా కార్యక్రమము

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- నేను ప్రివిలేజి మోషన్ ఇచ్చాను.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ లేదు. ఈ రోజు కూడా జీరో అవర్ లేదు. ఇప్పుడు తెలంగాణా ఇష్యూ.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- నేను ప్రివిలేజి మోషన్ ఇచ్చాను.

Mr. Speaker:- Yes, I have received it. It is under consideration. I have to see it.....

## ప్రకటన

### సభా సమక్షములో వుంచిన పత్రము

Mr. Speaker:- All the papers to be laid on the Table of the House are deemed to have been laid.

"A copy of the Annual Report of Andhra Pradesh State Minorities Finance Corporation Limited, for the period ended 31-3-1988, together with the Audit Report and the comments of the Comptroller and Auditor General of India thereon, in compliance with Section 619 (A) (3) of the Companies Act, 1956."

## ప్రభుత్వ బిల్లులు

### (1) 1992, ఆంధ్రప్రదేశ్ ప్రజా భద్రత బిల్లు

Mr. Speaker:- Now I request the Chief Minister to move for leave to introduce the Andhra Pradesh Public Security Bill, 1992.

Sri K. Rosaiah:- With your permission, on behalf of Chief Minister, I beg to move for leave to introduce "the Andhra Pradesh Public Security Bill, 1992."

Mr. Speaker:- Motion moved.

Now the question is:
"Leave be granted to introduce the Andhra Pradesh Public Security Bill, 1992."

(Pause)

Mr. Speaker:- The motion is adopted and the Bill is introduced.

(2) 1992, ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు (సవరణ) బిల్లు

Sri K. Rosaiah:- Sir, with your permission, I beg to move for leave to introduce the Andhra Pradesh Vaidya Vidhana Parishad (Amendment) Bill, 1992.

Mr. Speaker:- Motion moved.

Now the question is:
"Leave be granted to introduce the Andhra Pradesh Vaidya Vidhana Parishad (Amendment) Bill, 1992."

(Pause)

Mr. Speaker:- The motion is adopted and the Bill is introduced.

1992-93 సం·నకు బడ్జెటు గ్రాంట్ల కొరకు అభ్యర్థన

(1) అభ్యర్థన నెం· XII – పోలీసు పరిపాలన
అభ్యర్థన నెం· XIII – జైళ్ల నిర్వహణ
అభ్యర్థన నెం· XVI – అగ్నిమాపక శాఖ

Minister for Home (Dr. M.V. Mysoora Reddy):- Speaker, Sir, with your permission, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 310,94,62,000 under Demand No. XII - Police Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 16,12,56,000 under Demand No. XIII - Jails Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 12,26,95,000 under Demand No. XVI - Fire Services."

(2) అభ్యర్థన నెం. III - న్యాయ పరిపాలన

Sri K. Rosaiah:- Sir, on behalf of Minister for Law and Justice, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 42,58,98,000/- under Demand No. III - Administration of Justice."

(3) అభ్యర్థన నెం. X - ట్రెజరీ లెక్కలు, యితర ఆర్థిక సర్వీసులు
అభ్యర్థన నెం. XVII - పింఛనులు
అభ్యర్థన నెం. L - ప్రభుత్వ ఉద్యోగులకు రుణాలు, యితర వివిధ రుణాలు

Minister for Finance (Śri S. Santosh Reddy):- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 38,62,96,000/- under Demand No. X - Treasury, Accounts and other Fiscal Services."

"That the Government be granted a sum not exceeding Rs. 448,38,13,000/- under Demand No. XVII - Pensions."

"That the Government be granted a sum not exceeding Rs. 55,89,40,000/- under Demand No. L - Loans to Government Servants and other Miscellaneous Loans."

(4) అభ్యర్థన నెం. XIV - ముద్రణ, స్టేషనరీ

Minister for Horticulture, Printing and Stationery (Sri M. Bala Raju):- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 24,96,45,000/- under Demand No. XIV - Stationery and Printing Department."

Mr. Speaker:- Demands moved. All the cut motions are deemed to have been moved.

DEMAND NO. III - ADMINISTRATION OF JUSTICE: Rs. 42,58,98,000/-

Sri D. Raja Gopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.42,58,98,000/- for Administration of Justice by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంలో అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్టు స్థాపించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.42,58,98,000/- for Administration of Justice by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో సబ్‌కోర్టు స్థాపించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.42,58,98,000/- for Administration of Justice by Rs. 100/-

విశాఖపట్నం జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించుటకు కలక్టరు పంపిన పేనల్‌లో ఎస్. సుధాకర్‌ను (షెడ్యూలు కులము) రికమండ్ చేయగా 'కాపుకులమనే' ఉద్దేశ్యంతో ఒక స్త్రీని ఎంపికచేసి రిజర్వేషన్ కాండేట్‌కు అన్యాయము చేసినందుకు నిరసనగా.

Smt. K. Prathibha Bharathi:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.42,58,98,000/- for Administration of Justice by Re. 1/-

For not reducing the pendency of cases both criminal and civil in the various courts of the state.

To reduce the allotment of Rs.42,58,98,000/- for Administration of Justice by Re. 1/-

For not speedily bringing to book those who have offended the law under the NARCOTIC DRUGS & PSYCHOTROPIC SUBSTANCES ACT in the State of Andhra Pradesh.

Sri D. Chinna Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.42,58,98,000/- for Administration of Justice by Re. 1/-

హుస్నాబాద్‌లో మున్సిఫ్ కోర్టు మంజూరి చేయగలమని గత ఇరువురు న్యాయశాఖ మంత్రులు యిచ్చిన వాగ్దానం ఈ నాటికి అమలుకానందుకు నిరసనగా.

DEMAND NO. X - TREASURY, ACCOUNTS AND OTHER FISCAL SERVICES Rs. 38,62,96,000/-

Sri C. Vittal Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 38,62,96,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs. 100/-

రాష్ట్ర ప్రెస్ అకాడమీ అవసరమైన నిధులను కేటాయించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 38,62,96,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs. 100/-

తెలంగాణా, రాయలసీమ, ఉత్తర కోస్తా ఆంధ్రాలో ప్రభుత్వం వైపు నిధుల నుండి మెడికల్ కాలేజెస్ ప్రారంభించనందుకు నిరసనగా·

Sri D. Chinna Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 38,62,96,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs. 100/-

ట్రెజరరీ కార్యక్రమాలను అనగా వ్యవసాయ కార్మిక మరియు వృద్ధాప్య మరియు విధవరాండ్ర మరియు తదితర పింఛనుల డబ్బులను అందించుటకు సరిపడే డబ్బులు కేటాయించడంలో మరియు వాటినందించే ఉద్యోగుల నియామకంలో వైఫల్యం చెందుతున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా·

To reduce the allotment of Rs. 38,62,96,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs. 100/-

హుస్నాబాద్ సెంటర్లో స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదును నియమించకపోవడానికి నిరసనగా·

To reduce the allotment of Rs. 38,62,96,000/- for Treasury, Accounts and other Fiscal Services by Rs. 100/-

బిలో పవారిటీ పేదలకు డి·ఆర్·డి·ఏ·, ఐ·ఆర్·డి·పి· గ్రామోదయ యితర కుటీర పరిశ్రమలకు బ్యాంకు మేనేజర్లు లోన్సు అందించడంలో వైఫల్యం చెందుతున్నందుకు నిరసనగా·

DEMAND NO. XII - POLICE ADMINISTRATION: Rs. 310,94,62,000/-

Sri P. Nageshwar Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

రాష్ట్రంలో పోలీసు వ్యవస్థలో అవినీతిని అరికట్టడంలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

సంఘ విద్రోహ శక్తులను అరికట్టుటలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

రాజధాని అయిన హైదరాబాదులో దొంగల స్వైర విహారము అరికట్టడంలో విఫలమయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

స్త్రీల రక్షణ సెల్ శాఖలో వేల సంఖ్యలో కేసులు అపరిష్కరించకుండా పేరుకుపోయిన దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

రాష్ట్రంలో స్త్రీలపైన జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడములో సంపూర్ణంగా విఫలమయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

పోలీసు శాఖను బలమైన శక్తిగా రూపొందించుటలో విఫలమైనందుకు నిరసనగా.

Sri C. Vittal Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

మెదక్, కొడిపల్లి పోలీసు స్టేషనులో పనిచేస్తూ వున్న హెడ్ కానిస్టేబుల్‌గారు స్త్రీల మెడలలో వున్న బంగారు గుండ్లు లాగివున్నందున క్రిమినల్ కేసు పెట్టి అరెస్టు చేసిన తదుపరి బంగారు గుండ్లు యింతవరకు బరామతు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

మెదక్ జిల్లా మండల నర్సాపూర్ గ్రామం రుస్తుంపేట పేద ప్రజలపైన నర్సాపూర్ పోలీసు స్టేషన్ సి.ఐ.గారు తప్పుడు కేసులు పెట్టినప్పటికిని యింతవరకు కేసుల ఎడల చర్య తీసుకోనందుకు నిరసనగా.

Sri Ravindranath Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

బందిపోటు దొంగతనాలలో నష్టపోయిన వారికి ప్రభుత్వం సహాయమందించక పోవడానికి నిరసనగా.

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

చార్మినార్ వద్ద పోలీసు కంట్రోల్ రూమ్ నిర్మించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

హైదరాబాదు పాత నగరంలో అమాయకులపై పోలీసులు అక్రమ కేసులు బనాయించి రౌడీ షీటర్లుగా నమోదు చేసి వేధిస్తున్నందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.109,72,09,000/- for Police Administration by Rs. 100/-

For harassing the party workers in the city on flimory grounds.

To reduce the allotment of Rs.109,72,09,000/- for Police Administration by Rs. 100/-

For not maintaining Law and Order particularly during Election Time.

To reduce the allotment of Rs.109,72,09,000/- for Police Administration by Rs. 100/-

Harassment of innocent people by the Police on the protest of naxalation.

To reduce the allotment of Rs.109,72,09,000/- for Police Administration by Rs. 100/-

For not providing necessary fund to procure modern amunation by Police Department to face Dacoits and Extremists.

To reduce the allotment of Rs. 1,85,34,000/- for Police Administration by Rs. 100/-

For not increasing the daily wages of Home Guards to Rs. 35/- per day as already agreed by Government.

To reduce the allotment of Rs. 1,85,34,000/- for Police Administration by Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గంలోని ధూళ్పేట కళాకారులను పోలీసులు వేధింపులకు గురి చేయడం, పౌర హక్కులకు భంగం కలిగించడం నిరసిస్తున్నాను.

To reduce the allotment of Rs. 1,85,34,000/- for Police Administration by Rs. 100/-

పోలీసు స్టేషన్లలో లాకప్ డెత్‌లకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1,85,34,000/- for Police Administration by Rs. 100/-

For not opening of Police Circle Offices in Kolhapur and Alanpur Constituency in Mahabubnagar District.

To reduce the allotment of Rs. 1,85,34,000/- for Police Administration by Rs. 100/-

కార్వాన్ అసెంబ్లీ నియోజక వర్గములోని ఆలపాటి నగర్‌లో పోలీసు ఔట్ పోస్టు, పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1,85,34,000/- for Police Administration by Rs. 100/-

కార్వాన్ నియోజకవర్గంలో జిర్రా వద్ద కిషన్ నగర్ సమీపంలో పోలీసు ఔట్ పోస్టు పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Sri B. Bal Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,85,34,000/- for Police Administration by Rs. 100/-

హైదరాబాదులోని కాటేదాన్ పారిశ్రామికవాడలో యింత వరకు పోలీసు స్టేషన్ నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

హైదరాబాద్ నగరంలోనూ, శివారు ప్రాంతాలలోనూ బందిపోటు దొంగతనాలను అరికట్టడంలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా.

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

కొన్ని మండల కేంద్రాలలో పోలీసు స్టేషన్లను పెట్టి, మరికొన్ని మండలాలలో పెట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

నేర పరిశోధనల పేర నియమ, నిబంధనలు మరచి చిత్రహింసలను పెట్టి, వారాల తరబడి బంధించి కొన్ని సందర్భాలలో లాకర్ మరణాలు సంభవించినా అరికట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

రాష్ట్రంలో హత్యలు, దోపిడీలు, మానభంగాలు తదితర నేరాలు, వరకట్న మరణాలు దినదినం పెరుగుతున్న వాటిని అరికట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

పోలీసులను ఆర్డర్లీలుగా పనిచేయించుకోవద్దని వున్న ఆదేశాలకు విరుద్ధంగా, ప్రతి ఆఫీసరు, కానిస్టేబుల్లను యిండ్లలో పని చేయించుకోవటాన్ని అరికట్టనందుకు నిరసనగా.

Sri K. Bojji:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

ఖమ్మం జిల్లా, చింతూరు మండలం, ఉలుమూరు గ్రామంలో కారం రాయశెట్టి, కారం సూరయ్య, కారం రాజయ్య వగైరాల మొత్తం ఏడుగురిని 1992, ఫిబ్రవరి 1వ తేది నుండి 5వ తేదీ వరకు చింతూరు పోలీసు స్టేషనులో భద్రాచలం డి.ఎస్.పి. బాలయ్య నాయకత్వాన చిత్రహింసలు పెట్టి, కరెంటు షాకు యిచ్చినందుకు, గిరిజన కారం రాయశెట్టి చనిపోయిన ఎక్స్‌గ్రేషియా మరియు డి.ఎస్.పి.పై చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

మన నగరంలో "అమీనా" లాంటి మైనర్ బాలికల అమ్మకం జరుగుచున్నప్పటికీ ప్రభుత్వం వాటిని అరికట్టుటలో విఫలమైనందులకు నిరసనగా·

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

కృష్ణా జిల్లాలో గత 6 నెలల నుండి విపరీతంగా హత్యలు జరుగుచున్నప్పటికి ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోనందులకు నిరసనగా·

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

రుద్రారం ప్రజలపై పోలీసులు జరిపిన అమానుష చర్యలకు ప్రభుత్వం స్పందించ నందులకు నిరసనగా·

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

గుంటూరు జిల్లాలో గల పాత నాగిరెడ్డిపల్లిలో పోలీసులు గ్రామస్థులపై అమాను షంగా కాల్పులు జరిపి ఇద్దరి వ్యక్తుల మరణానికి కారణమైననూ ప్రభుత్వం వారిపై కఠిన చర్యలు తీసుకోనందులకు నిరసనగా·

Smt. K. Prathibha Bharathi:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

నగరంలోని ఫలక్‌నుమా ప్యాలెస్ నుండి అపురూపమైన ప్రాచీన కళాఖండాలను స్మగ్లింగ్ చేస్తున్ననూ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోనందులకు నిరసనగా·

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

మందూరు మారణకాండకు గల బాధ్యులను, హంతకులను గుర్తించుటలో ప్రభుత్వం విఫలమైనందులకు నిరసనగా·

Sri N. Yethiraja Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

We protest against increase in Road Accidents in State for not taking proper steps by the Government to minimise accidents.

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

We protest aganist increase in dacoitees in and around Hyderabad City and in State, for not taking any steps by the Government of Andhra Pradesh.

Sri K. Mohan Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వం అధికార పార్టీ ప్రాబల్యంతో ప్రతిపక్ష పార్టీ శాసనసభ్యులు, నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

రాష్ట్ర రాజధాని పరిసర ప్రాంతాలలో బందిపోటు దొంగలు స్వైర విహారం చేస్తూ దోపిడీలు చేస్తున్నప్పటికీ, అరికట్టుటకు సరైన చర్యలు గైకొననందుకు నిరసనగా.

Sri R.S.D.P.A.N. Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

రాష్ట్రంలో వివిధ చిట్‌ఫండ్ కంపెనీలు ప్రజలను మోసపుచ్చి కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నను చర్యలు గైకొననందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

రాష్ట్రంలో మైనర్ బాలికలపై అత్యాచారాలు పెక్కు పెరుగుచున్ననూ వాటిని అరికట్టుటలో తగిన శ్రద్ధ ప్రభుత్వం చూపించనందులకు నిరసనగా.

Sri A. Sudharshan:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

చేమకుర్తిలో గల ఒక క్వారీలో ముగ్గురు హరిజన యువతులు 26-4-1992న దారుణంగా అత్యాచారానికి గురై హత్యకాబడినను, ప్రభుత్వం దోషులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించనందులకు నిరసనగా.

Sri V. Chander Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

For not reducing the dowry deaths in our State.

Sri Yarra Krishna Murthy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

Unable to prevent the growth of dacoits in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

For not preventing Bank Roberries in the State.

Sri C. Ramachandra Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

ఆత్మరక్షణకు ఆయుధ లైసెన్సుల పేరుతో అనేక మంది కాంగ్రెస్ గుండాలకు అక్రమంగా ఆయుధ లైసెన్సులు యిచ్చి అధికార దుర్వినియోగానికి పాల్పడినందుకు నిరసనగా.

Sri G. Rama Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

జూన్ 19వ తేదీ నెల్లూరులో ఆర్.టి.సి. కార్మికులపై పోలీసులు జరిపిన కాల్పులలో అమాయకులు తమ విలువైన ప్రాణాలను కోల్పోయినను పోలీసులపై తగిన చర్య తీసుకోనందుకు నిరసనగా.

Sri T. Penchalaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

తరచూ మన రాష్ట్రంలో పెచ్చు పెరుగుతున్న లాకప్ మరణాలకు నిరసనగా॰

Sri A. Chandra Sekhar:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

సంఘ విద్రోహ కార్యకలాపాలకు పాల్పడిన కాంగ్రెస్ కార్యకర్తలపై బనాయించిన వేలాది కేసులు ఏకపక్షంగా ఉపసంహరించినందుకు నిరసనగా॰

Sri Pasala Kanaka Sundara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

We regret for the failure of the Government in maintaining Law and Order in the State.

Sri L.B. Dukku:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

For not properly utilising the Home Guards in the State of Andhra Pradesh.

Sri D. Siva Rama Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

రాష్ట్రంలో హరిజనులు, గిరిజనులు, బలహీన వర్గాలు యింకా మహిళలపై అత్యాచారాలు, దాడులు, హత్యలు పెచ్చు పెరిగినందుకు నిరసనగా॰

Dr. S. Venugopala Chary:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

Harassment of farmers in Girijan Area could not be avoided.

Sri D. Chinna Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

హుస్నాబాద్ పోలీసు స్టేషను మరియు పోలీసు క్వార్టర్సు నిర్మాణం చేయబడనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

ఒకే క్యాటగిరీలో పోలీసు అధికారులలో ర్యాంకులు వేరుగా యివ్వబడు వ్యత్యాసాలకు నిరసనగా.

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

పోలీసు స్టేషన్ల సాధరా ఖర్చుకు బడ్జెట్ యివ్వబడడం లేదు అనడానికి నిరసనగా.

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

పోలీసుల అవినీతి, అరాచకాలు సరిచేయబడనందుకు నిరసనగా.

Sri G. Venkateshwara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

నగరంలో గల ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో జూన్ నెలలో డాక్టర్లపై పోలీసులు రౌడీ షీటర్లు దౌర్జన్యం చేసిననూ వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఆర్మ్‌డ్, హెడ్ కానిస్టేబుల్స్ ప్రమోషన్ కోసం నిర్వహించిన పరీక్షలలో అవకతవకలు జరిగినను తగిన చర్యలు తీసుకోనందులకు నిరసనగా.

Sri B. Bal Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

హైదరాబాదులోని టప్పాచబుత్రా పోలీసు స్టేషను అంబేద్కర్‌నగర్ కాలనీలో యింత వరకు స్టేషన్ పని నిర్మాణం (భవనం) ప్రారంభించనందులకు నిరసన తెలుపుచున్నాము.

Sri N.V. Krishnaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.310,94,62,000/- for Police Administration by Rs. 100/-

To relieve the people from tortures.

DEMAND NO. XIII - JAILS ADMINISTRATION: Rs. 16,12,56,000/-

Sri R. Ravindranath Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 16,12,56,000/- for Jails Administration by Rs. 100/-

నేరస్థులను మరింత నేరస్థులుగా మారుస్తున్న జైళ్ల పద్ధతికి నిరసనగా.

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 16,12,56,000/- for Jails Administration by Rs. 100/-

జైళ్లలోవున్న ఖైదీలకు ఆహారం వసతులు సక్రమంగా కల్పించి వారిని సంస్కరించుట కొరకు తగిన చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

Sri D. Chinna Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 16,12,56,000/- for Jails Administration by Rs. 100/-

జైళ్లలో నేరస్థుల తప్పులను సవరించుటకు కావలసిన ఆదర్శ సూత్రాలను బోధించ బడుట లేనందుకు అదేవిధంగా వృత్తి విద్యా కోర్సుల తర్ఫీదులు యిచ్చే నిజ జీవితాలు కల్పించుటలో వైఫల్యం చెందినందుకు నిరసనగా.

DEMAND NO. XIV - STATIONERY AND PRINTING DEPARTMENT: Rs. 24,96,45,000/-

Sri D. Chinna Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.24,96,45,000/- for Stationery and Printing Department by Rs. 100/-

విద్యార్థుల పాఠ్యాంశాలను, నోట్ బుక్కులను సమయానికి అందించబడుట లేనందుకు నిరసనగా.

DEMAND NO. XVI - FIRE SERVICES: Rs. 12,26,95,000/-

Sri D. Raja Gopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 12,26,95,000/- for Fire Services by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలో ఫైరు స్టేషను స్థాపించనందుకు నిరసనగా.

Sri D. Siva Rama Murthy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 12,26,95,000/- for Fire Services by Rs. 100/-

For not preventing the unusual number of fire accidents in the State.

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.12,26,95,000/- for Fire Services by Rs. 100/-

కనీసం, 2, 3 మండలాలకు ఒక్కటైనా ఫైరు స్టేషన్లు పెట్టనిదానికి నిరసనగా.

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 12,26,95,000/- for Fire Services by Rs. 100/-

హుస్నాబాద్‌లో ఫైరు సర్వీసు సబ్-సెంటరు నిర్మాణం మంజూరి యివ్వనందులకు నిరసనగా.

DEMAND NO. XVII PENSIONS Rs.448,38,13,000/-.

Sri R. Ravindranath Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 448,38,13,000/- for Pensions by Rs. 100/-

వృద్ధాప్య వితంతు పెన్షనులు అర్హతగల వారందరికి యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.448,38,13,000/- for Pensions by Rs. 100/-

వృద్ధాప్య పింఛనులు సక్రమముగా యివ్వనందుకు కొత్తవారి పేర్లు నమోదు చేయనందులకు, వారికి యివ్వనందులకు నిరసన తెలియజేస్తున్నాను.

Sri D. Raja Gopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 448,38,13,000/- for Pensions by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలం పండితవిల్లూరు గ్రామపంచాయితీ శ్రీమతి బలుసు సూర్యకాంతం వెకటరావు వ్యవసాయ కార్మిక పింఛను మంజూరు కాబడి నప్పటికి యింతవరకు ఎటువంటి పింఛను వ్యయము విడుదల కానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 448,38,13,000/- for Pensions by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా పాడూరు మండలం పండితవిల్లూరు గ్రామం పెద్ద హరిజన పేట శ్రీమతి నాగవల్లి గనికమ్మ సామ్యూల్‌కు వ్యవసాయ కార్మిక పింఛను మంజూరు కానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 448,38,13,000/- for Pensions by Rs. 100/-

రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులకు వృద్ధాప్య వ్యవసాయ కూలీ, విడో పింఛన్లు అతి తక్కువ మంజూరు చేయడం, బడ్జెట్‌లో కేటాయింపులు లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.448,38,13,000/- for Pensions by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా వీరవాశర మండలం ప్రజాపరిషత్తులో పనిచేసి రిటైరు అయిన శ్రీ అలరాజు పింఛను యింతవరకు మంజూరుకాబటి, రానందుకు నిరసనగా.

Sri K. Ramulu:- Sir, I beg to move.

To reduce the allotment of Rs.448,38,13,000/- for Pensions by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో వృద్ధాప్య పింఛనులు, వితవరాండ్ర పింఛనులు, వ్యవసాయ కార్మిక పింఛన్లు 3 సంవత్సరాలుగా పంపించనందుకు నిరసనగా.

Sri D. Chinna Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.448,38,13,000/- for Pensions by Rs. 100/-

గ్రామీణ పేదలు, వితవరాండ్ర, వృద్ధుల, వ్యవసాయ కార్మికుల, వికలాంగుల పింఛనుల మంజూరిలో క్రొత్తగా చేర్చుకోలేక పోవడంకు నిరసనగా.

## సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు షార్టు డిస్కషన్ -

(ఇంటరప్షన్స్)

శ్రీమతి జి. అరుణ (చంద్రగిరి):- అధ్యక్షా, మొన్న నేను మీకు ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను. ఇటీవల చిత్తూరుజిల్లాలో అంబేద్కర్ కాలనీలో చాల దారుణంగా మహిళలపై మూకుమ్మడి మానభంగాలు మరెన్నో అత్యాచారాలు జరిగాయి అధ్యక్షా. నేరస్థులపై—

Mr. Speaker:- Yes, Yes, I have received it. It will be considered.

శ్రీమతి జి. అరుణ:- సర్, నన్ను చెప్పనివ్వండి. స్థానిక డి.ఎస్.పి.గారు ఏమీ చర్యలు తీసుకోకపోగా నేను ఆ నేరాలు గురించి ఎస్.పి. గారికి కలెక్టరుగారికి రిప్రజెంటు

చేశాను. వారు స్పందించి ఎస్.పి.గారు కలెక్టరుగారు చర్యలు తీసుకున్నారు. కాని డి.ఎస్.పి. శ్రీ ఏ.ఆర్.కె. రెడ్డిగారు ఏవిధమైన చర్యలు తీసుకోకపోగా అక్కడ ఉండే రౌడీలతో గూండాలతో లాలూచీపడి అనవసరంగా ఒక సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయములో పత్రికావిలేఖరుల సమావేశముపెట్టి, నాపైన ఒక శాసనసభ్యురాలును కించపరిచేవిధంగా నన్ను చాల డేమేజీచేసే విధంగా చేశాడు అధ్యక్షా. నిజంగా మరి ఇది ఏ రాజ్యాంగపట్టములోగాని ఈ ప్రజాస్వామ్యంలో శాసనసభ్యురాలిపై ఈ విధంగా పోలీసు అధికారులు అంతా కూడ స్టేట్‌మెంట్‌ను ఇస్తే మేము ఏమి అయిపోవాలి అధ్యక్షా. ఈ అవినీతిపరుడైన డి.ఎస్.పి. ఏ.ఆర్.కె. రెడ్డిని సస్పెండు చేయాలి అధ్యక్షా, అధ్యక్షా, మీరు వినకుండా ఎట్లా?

(ఇంటరప్షన్స్)

మిస్టర స్పీకర్:- దీనిమీద ప్రివిలేజ్‌మోషన్ ఉంది. ఆమె ఇచ్చారు.

శ్రీమతి జి. అరుణ:- తప్పకుండా ఈ డి.ఎస్.పి.ని. సస్పెండు చేయాలి అధ్యక్షా. లేకపోతే మేము అంతా తిరిగే అవకాశం లేదు అధ్యక్షా.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, పిటిషను.

మిస్టర్ స్పీకర్:- నాకు పంపండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. మాధవరెడ్డి;- ఇది నెల్లూరుజిల్లాకి సంబంధించింది. నెల్లూరుజిల్లాకు సంబంధించిన పట్టణ ప్రజలు అందరు కూడ ఒక పిటిషన్‌ద్వారా మీ దగ్గరికి పంపించారు. ***

Mr. Speaker:- Send the petition... It does not go on record... I have not allowed anybody... I asked you to send the Petition.... I have allowed short discussion...

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా, నాకు ఒక అవకాశం ఇవ్వండి. నాకు అర నిమిషం ఇవ్వండి సార్.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, ఆమెకు ఒక అవకాశము ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- యూ ఆస్క్ హిమ్ టు సిట్ ఫస్టు - సార్ లేదు కాదు లేదు.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా, నేను తమకు ఒకటి మనవి చేసుకొంటున్నాను. నేను అధ్యక్షా నా బాధ తమతో తెలియజెప్పి, హౌస్‌లో తెలియజెప్పి మా పార్టీ తరఫునుండి మేము వాకౌట్ చేసి వెళ్ళిపోయినాము.. తరువాత గవర్నమెంటు చీఫ్ విప్ మాట్లాడుతూ ఛాలెంజ్ చేశారు. నేను తల్లిదండ్రులమీద. బిడ్డలమీద ఒట్టు పెట్టుకున్నాను మరి ఆమె ఆ విధముగా ఒట్టు వేస్తుంటా అన్నారు సార్. నేను ఒట్టు వేయడానికి సిద్ధముగా ఉన్నాను. నా భర్తమీద, బిడ్డలమీద, నా కుటుంబ సభ్యులమీద ఒట్టు క్షమించమని

---

*** Expunged as ordered by the chair.

అడుగుతుందా సార్ చెప్పండి సార్. తెలంగాణాలో డెవలప్‌మెంటు ఏక్టివిటీస్ మీద డిస్కషన్, శ్రీ జానారెడ్డి ..... 9.50 ఉ.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- నాకు కూడా చాలా విచారం ఉంది. తెలంగాణా ఇస్యూ వద్దా? I have allowed only short discussion on Telangana. I do not allow any other discussion.

శ్రీమతి జి. అరుణ:- అధ్యక్షా,

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. సీతారామ్:- ఆవిడకి ఛాన్స్ ఇవ్వండి.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- శాసనసభ్యురాలికి ఇంత అవమానం జరిగితే.....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మీకు ప్రొసీజర్ తెలియకపోతే నేను ఏమి చేసేది?

శ్రీ టి. సీతారామ్:- ఆవిడకి అవకాశం ఇవ్వండి.

Mr. Speaker:- You need not recommend anybody.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- శాసనసభ్యురాలి ఆవేదన అర్థం చేసుకోండి సార్.

(ఇంటరప్షన్)

**లఘుచర్చ:**

**తెలంగాణాలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ.**

శ్రీ కె. జానారెడ్డి (చలకుర్తి):- అధ్యక్షా, తెలంగాణా సమస్యలమీద ఒకరోజు కేటాయించి చర్చకు అవకాశం ఇచ్చినందుకు సభకు నా ధన్యవాదాలు. కాని వెనుకపడ్డ ప్రాంతాల సమస్యలు చర్చించడానికి చర్చ వెనక్కి వెనక్కి పోతూ వస్తున్నది తెలంగాణా ప్రాంతములో వెనుకబడ్డ అభివృద్ధి, కుంటుపడ్డ అభివృద్ధి ఇతర సమస్యల గురించి ఎన్నో పర్యాయాలు సభలో మాట్లాడడం జరుగుతూనే ఉన్నది. ఇందుకు ఉద్యమాలు, ఆందోళనలు లేవదియ్యడం జరుగుతూనే ఉన్నది. కాని సమస్యలను పరిష్కరించి ఆ పరిస్థితులు పొడచూపకుండా చేసేటటువంటి మార్గాలను చూడడం లేదనేటటువంటి విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఈ సందర్భముగా సభకు నా మనవి. తెలంగాణా ప్రాంతమే కాదు. ఆంధ్రరాష్ట్రములో అనేక ప్రాంతాలు వెనుకబడి ఉన్నటువంటి విషయం నాకు తెలుసు. కాని ఈరోజు ఉన్నటువంటి చర్చ తెలంగాణాకు సంబంధించినది కాబట్టి తెలంగాణా విషయాలు మాట్లాడుతున్నప్పుడు సభ్యులు ఇది కేవలం ఒక ప్రాంతీయ అభిమానంతో అనో లేక ప్రాంతీయతత్వాన్ని లేవగొట్టి అంశానికి చోటు చేసుకోవద్దని సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇదే సందర్భముగా సభ్యులు అప్పుడప్పుడు మాట్లాడుతున్నప్పుడు అధికారములో లేనప్పుడు లేక అవసరం వచ్చినప్పుడు ప్రాంతీయ తత్వాలను రెచ్చగొట్టడం అనేటటువంటి

అంశాన్ని ప్రస్తావించారు. అందుకు నేను విచారిస్తున్నాను. అన్యాయాలు జరిగినప్పుడు ఆందోళనలు వస్తాయి, వస్తున్నాయి. అసమానతలు పెరిగి ఉద్యమాలు వచ్చినప్పుడు వాటి న్యాయం కొరకు, పరిష్కారంకొరకు ప్రయత్నం జరుగుతుంది. అట్లాగే అధికారంకొరకు అనే విషయాన్ని అనుకోడానికి వీలులేదు. ఒకవేళ సభ్యులు ఒక్కొక్కసారి ప్రాంతీయ అసమానతల కారణంగా మాట్లాడుతున్నప్పుడు అది కూడా అధికారంకోసం కాదనే అంశాన్ని గుర్తుంచుకోవాలి. అందుకు సభలో ఉన్నటువంటి సభ్యులందరికి, ముఖ్యంగా, ప్రభుత్వానికి నా విజ్ఞప్తి ఏమిటంటే ఇక్కడ నేను లేవనెత్తిన అంశాలు తెలంగాణా ప్రాంతానికి, తెలంగాణా అభ్యుదయానికి వాస్తవమైనటువంటి పరిస్థితులు తెలియచెప్పడానికి అవి పరిష్కరించి సమైక్యతను కాపాడడానికి సమైక్యరాష్ట్రంగా కొనసాగడానికి వీలు కలుగుతుందనే ఉద్దేశంతోనే కాని ఇది ప్రత్యేకభావముతో కాని లేక ఎటువంటి ఇతర ప్రయోజనాలకు కాదనే విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. ప్రత్యేకంగా తెలంగాణా విషయాలకు వచ్చినప్పుడు ఆంధ్రప్రాంతము మిత్రులు ఒకటి గుర్తుంచుకోవలి. తెలంగాణాకు ఒక ప్రత్యేకమైనటు వంటి విషయం ఉన్నది. తెలంగాణా, ఆంధ్ర సమైక్యరాష్ట్రం కావాలని కోరినప్పుడు ఇది ఆంధ్రమిత్రుల నుంచి భాషాప్రయుక్త రాష్ట్రముగా భారతదేశములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటుచేసుకున్న తరువాత భాషాప్రయుక్త రాష్ట్రముగా ముఖ్యంగా వారియొక్క విజ్ఞప్తి మేరకు ఈ ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. కాని తెలంగాణా ప్రాంతము.....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- నిశ్శబ్దాన్ని పాటించండి......

శ్రీ కె. జానారెడ్డి:- అధ్యక్షా, ఇది చాలా అవసరమైనటువంటిది. నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ చర్చలను చాలా సీరియస్‌గా తీసుకొని ఒక పరిష్కారమార్గాన్ని ఏర్పాటు చేసి ఎటువంటి ఆందోళనలు, అలజడులు తలెత్తకుండా ఉండేటటువంటి పరిస్థితులు కల్పించ వలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను. అందుకు మొదటగా తెలంగాణా సమస్యలు అనేటటువంటి విషయంలోనే కాదు, తెలంగాణా ప్రాంతము హక్కుల పరిరక్షణకొరకు, ఆంధ్రరాష్ట్ర సమైక్యతకొరకు తెలంగాణాకు కొన్ని హక్కులను ఇవ్వడం జరిగింది. ఆ విధంగా ఎప్పుడయినా తెలంగాణా ప్రాంతమువారు మాట్లాడుతున్నప్పుడు కాని, తెలంగాణా విషయములో మాట్లాడుతున్నప్పుడు కాని ఇది వారి హక్కుల ఉద్దేశాన్ని చెప్పడమే కాని ఇది ప్రాంతీయ దురభిమానముతో కాని లేక తెలంగాణా ప్రాంతము యొక్క ప్రాంతీయతత్వాన్ని రెచ్చగొట్టే విధముగా ప్రభుత్వంకాని, ఆంధ్రప్రాంతములోని ఇతర సభ్యులు కాని దీనిని తీసుకోవద్దని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఈ విషయములో అసమానతలు పెచ్చు పెరిగాయన్నప్పుడు అభివృద్ధి కుంటుపడ్డప్పుడు అలజడులు, ఆందోళనలు సహజం. ఈ అలజడులు, ఆందోళనలు రాకుండా ఉండడానికి వాస్తవాలను తెలుసుకొని ఆ పరిస్థితులు పొడమాపకుండా చేయడానికి అవసరమైన చర్యలు ప్రభుత్వాలు, నిపుణులు, ప్రతినిధులు అందరుచేయవలసిన కర్తవ్యం. ఇంతకుముందు అనేకసార్లు ఆందోళనలు జరిగి ఆంధ్రరాష్ట్రం అతలాకుతలం అయినది గుర్తు చేస్తూ తిరిగి ఆ పరిస్థితి పొడచూపకుండా పరిష్కార మార్గం చేసినారా అనే అంశాన్ని ప్రభుత్వానికి గుర్తు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ సందర్భముగానే రాష్ట్రవ్యాప్తముగా అక్కడక్కడ వివిధ సంస్థలు, వివిధ పోరాటసమితులు అభివృద్ధి విషయాలకొరకు, హరిజన, గిరిజన సమస్యలకొరకు ఈ ప్రాంతములో ఉన్నటువంటి మారుమూల ప్రాంతాల అభివృద్ధి కొరకు అనేక పోరాటాలు చేస్తూఉన్నారు. అందులో భాగంగా మీరు ఇప్పటికే అనేక

విజ్ఞాపన పత్రాలను, పోరాటాలను సంస్థల ద్వారా చేసేటటువంటి ఉద్యమాలను ప్రభుత్వం చూస్తూనే ఉన్నది. తెలంగాణా ప్రాంత శాసనసభ్యులందరూ దీనిని తమ బాధ్యతగా గుర్తించి, తిరిగి ఎలాంటి ఆందోళనకూ, అలజడికీ తావులేని విధంగా ఆంధ్ర రాష్ట్ర సమైక్యతను కాపాడడానికి, అసమానతలు తొలగించడానికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టేందుకు వీలు కల్పించే విధంగా తెలంగాణా సమస్యలపై చర్చించేందుకు నిజానిజాలను తెలియపరుస్తూ ఒక వివరణ పత్రాన్ని అందజేయవలసిందిగా ఒకటిన్నర మాసం క్రితమే ప్రభుత్వాన్ని కోరాము. అన్ని చోట్ల కూడా అసమానతలు ఉన్నాయి, అభివృద్ధి కుంటుపడింది, అన్యాయాలు జరుగుతున్నాయనే సెంటిమెంట్స్ ఎక్కువ అయిపోతున్నాయి కాబట్టి నిజానిజాలేమిటో ప్రజలందరికీ తెలిసేవిధంగా సభలో వివరణ పత్రం అందజేయవలసి వుండింది. ఒకవేళ అసమానతలు లేవని నిర్ధారణ అయితే ప్రజలలో అశాంతి కలగకుండా వుండేందుకు మా కృషి మేము చేయడానికి వీలవుతుంది. ఒకవేళ అసమానతలు వున్నట్లయితే వాటిని తొలగించడానికి ప్రజలకు హామీ ఇచ్చి ఇకముందు ప్రజలలో ఎలాంటి అభిప్రాయబేధాలు రాకుండాచేసి, రాష్ట్ర సమైక్యతను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపైన, మనపైన ఉంది. ఈ పని చేయనట్లయితే గతంలో తలెత్తిన పరిస్థితులే తిరిగి ఏర్పడే అవకాశం ఉందని నేను మనవిచేశాను. అందువల్ల సభ్యులందరికీ నా విజ్ఞప్తి ఏమిటంటే ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకొని నేను వదలిపెట్టినటువంటి లేదా నేను తెలియజేయలేనటువంటి విషయాలను మీకు తెలియజేయడానికి నేను చెప్పేది సీరియస్‌గా వినాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్ర సమైక్యతను కాపాడేందుకు వీలుగా నిజానిజాలను తెలియజేస్తూ మాకు ఒక వైట్ పేపర్‌ను అందజేయవలసిందిగా శాసన సభ్యులం వినతి పత్రంలో కోరినా వైట్ పేపర్‌ను అందజేయడంలో ప్రభుత్వం విఫలమైందని మీకు మనవిచేస్తున్నాను. అందుకు నా విచారాన్ని కూడా వ్యక్తం చేస్తున్నాను. ఆఖరి రోజున ఒక నోట్ ఇచ్చారు కాని, అందులో సభ్యులు తెలుసుకోవలసిన వివరాలు లేవని, ప్రభుత్వం ఇవ్వదగిన నోట్ మాదిరిగా ఇది లేదని మీ ద్వారా ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాను. అందుకు నేను చాలా విచారిస్తున్నాను కూడా. ఇంతమంది శాసన సభ్యులు సమర్పించిన వినతిపత్రంలోని అంశాలపై నిజానిజాలను తెలియజేయాలని కనీసం మంత్రివర్గం ఆలోచించిందా అని అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నాను.....

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, వారు చెప్పినట్లుగా వివరాలు ఇస్తాము. వారూ, పార్లమెంట్ సభ్యులు అడిగిన ప్రకారం వివరాలు ఇవ్వాలంటే ఆ వివరాల సేకరణకు చాలా టైం పడుతుంది, అది వారికి వేరుగా అందజేస్తాము. కానీ ఈరోజు గౌరవసభ్యులు మాట్లాడాలంటే ఏదైనా మెటీరియల్ ఉంటే బాగుంటుందనే ఉద్దేశంతో ఈ నోట్ ఇవ్వడం జరిగింది కాని ఇది దానికి సంబంధించింది కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ కె.జానారెడ్డి:- అధ్యక్షా, సవివరమైన సమాచారం అందజేస్తానని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు. కాని సెంటిమెంట్స్‌ను దెబ్బతీసే అంశాలు ఈ నోట్‌లో ఉన్నాయి. వాటిని తప్పకుండా మీ దృష్టికి తేవలసిన అవసరం ఉంది. ఇందులో అవకతవకలు ఉన్నాయని కేవలం ఆరోపణ చేయాలన్న ఉద్దేశంతో అనడం లేదు. ఈ విషయం మీద నిన్నటి నుంచి ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ మిత్రులు వివిధ రకాలుగా చర్చిస్తున్నారు. తెలంగాణాలో చాలా భూమి ఇరిగేట్ అయింది కదా? ఇక్కడ 50 పర్సెంట్ భూమి ఇరిగేట్ అయింది, మా దగ్గర 30 పర్సెంట్ కూడా కాలేదు, మీకు చాలా న్యాయం

జరిగింది, అలాంటప్పుడు ఇంకా ఎందుకు మాట్లాడుతున్నారు అని అనడం జరిగింది. ప్రభుత్వం అన్ని విషయాలు ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరాలు అందజేయవలసి వుండింది. ఇంత ఆదరాబాదరాగా అధికారులు నోట్‌ను తయారుచేసి అందించవలసి వుండింది కాదని కూడా మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో ఒక విషయం నేను గుర్తుచేస్తున్నాను. 1956-57లో తెలంగాణాలో 9 లక్షల హెక్టార్లు ఇరిగేట్ అయితే 1990-91 నాటికి 19 లక్షల హెక్టార్లు ఇరిగేట్ అయింది, అంటే 10 లక్షల హెక్టార్లు ఇంక్రీజ్ అయిందని చెప్పారు. అంటే సుమారు 25 లక్షల ఎకరాల భూమిని ఇరిగేషన్‌లోకి తెచ్చామని ఈ నోట్‌లో చూపిస్తున్నారు. 25 లక్షల ఎకరాల భూమి సాగులోకి వచ్చింది కాబట్టి దీనిలో 40 నుంచి 50 శాతం పెరుగుదల ఉందని చెప్పారు. 1988-89లో ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారమే మీకు వివరాలు చెపుతాను. ఎందుకంటే ఎప్పుడైనా ఇక్కడ ఈ అంశాన్ని లేవనెత్తినప్పుడు సమాధానం చెప్పడానికి లేదా సభ్యులను శాంతింపజేయడానికి ఇది మీకు కూడా ఉపయోగ పడుతుందని నేను భావిస్తున్నాను. ఈ సమస్యను చాలా సీరియస్‌గా తీసుకొని పరిష్కరించ వలసిందిగా కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్. జనార్థనరెడ్డి:- అధ్యక్షా, ఈ నోట్‌లో ఇరిగేషన్ ఫెసిలిటీస్‌కు సంబంధించి ఇచ్చిన వివరాలలో 1956-57లో 18.6 అన్నాం, అది పర్సెంటేజే కాని పొరపాటున లక్షల హెక్టార్స్ అని పడింది. అది పర్సెంటేజ్. అది ఒక్కటే పొరపాటు పడింది.

Sri P. Nageswara Rao:- What is to be corrected? You please tell us.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్. జానారెడ్డిగారు చెప్పినట్టు దీనిపై చాలా వాందాగా చర్చ జరగాలి. ప్రభుత్వం తరఫున కూడా అందుకు తగిన అవకాశాన్ని కల్పించాలి. తెలంగాణా ఫోరంకు చెందిన సభ్యులు ప్రధాన మంత్రికి అందజేసిన మెమొరాండంలోని అంశాలకు అనుగుణంగా ఇంకా సమా చారాన్ని సేకరించలేదు, ఇక్కడ తెలంగాణా సమస్యలపై చర్చ జరగడానికి అనుకూలంగా ఒక నోట్‌ను ఇచ్చామన్నారు. ఇందాక జానారెడ్డిగారు స్పష్టంగా చెప్పారు – ఈ నోట్‌ను చూసినట్లయితే రాయలసీమ సభ్యులుగాని, ఆంధ్ర ప్రాంత సభ్యులుగాని తెలంగాణాపై ఎందుకు చర్చ చేస్తున్నారని ప్రశ్నించే అవకాశం ఉంది. అందుకు కారణం ఏమిటంటే ఎక్స్‌క్లూడింగ్ హైదరాబాద్ మీరు అందులో ఫిగర్స్ ఇవ్వలేదు. ఈ రిపోర్టును తయారు చేసిన మహాశయులు డెలిబరేట్‌గా కన్‌ఫ్యూజ్ చేశారు. దాని ప్రకారంగా అసలు తెలంగాణాలో ఉన్నటువంటి ఉద్యోగస్థులుగాని, ఇరిగేషన్‌గాని మిగతా బిల్డింగ్స్‌గాని, కాలేజెస్‌గాని..... యూ కెనాట్ ఎర్రైవ్ ఎట్ ఎ కరెక్టు పొజిషన్... మీరు కూడా సీరియస్‌గా ఆలోచించండి. నోట్ యీజ్ బిఫోర్ అజ్. సాయంత్రం వరకు అయినా సరైన రిపోర్టు పెట్టండి. ఎక్స్ క్లూడింగ్ హైదరాబాదు కాకుండా, ఇన్‌క్లూడింగు హైదరాబాదు పెట్టమనండి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- సార్, ఇప్పుడు వారు కరెక్టుగా అన్నారు. జానారెడ్డి గారికి ఒక పాయింటు.....

శ్రీ కె. జానారెడ్డి:- నేను వదలి పెట్టినవిగాని.....

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ముఖ్యమంత్రిగారు ఏమి చేశారంటే, విమర్శించడం కాదు. ఇంత ఇరిగేషన్ అని చెప్పారు. ఎందుకంటే, ఇది, ఏ దురుద్దేశ్యంతో చేశారో, ఎందుకో నాకు అర్థం కాలేదు కాని - అవుట్ ఆఫ్ 14 లక్షల 98 వేల హెక్టార్ల ఇరిగేషన్ వున్నదని చూపించారు. దాంట్లో 6 లక్షల 92 వేల హెక్టార్లు అదర్ సోర్సెస్ క్రింద చూపించారు. ఇది ప్రజలను, రాష్ట్రప్రజలను కన్ఫ్యూజ్ చేశారు. కాబట్టి, నేను యీ అదర్ సోర్సెస్ 6.92 లక్షల హెక్టార్లు ఎట్లా వచ్చిందో కరెక్టు చేసుకుని, బాధ్యులైన వారిని శిక్షించాలని ముఖ్యమంత్రిగారితో కోరుతున్నాను. వుయ్ హావ్ క్రియేటెడ్ ఎ కన్ఫ్యూజన్...

శ్రీ కె. జానారెడ్డి:- నా కున్నటువంటి ఆధారాలను ముందుపెట్టినవి మీరు గమనం లోకి తీసుకుని మీరు లోపాలు ఉన్నట్లయితే సరిచేయాలి గాని యిది, డిబేట్స్‌లాగానే ఎవరికి వారు మాట్లాడడం సరైంది కాదని గౌరవసభ్యులకు చెపుతున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ కె. జానారెడ్డి:- మీ అందరికి చాలా సమయం కావాలని సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని బ్రీఫ్‌గానే ప్రభుత్వానికి గుర్తుచేయడంలో వున్నాను. నా అవకాశాన్ని వినియోగించుకోవడానికి సమయం యివ్వవలసిందిగా సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇరిగేషన్ ఫెసిలిటీస్‌కు సంబంధించి యింకా వివరణ యివ్వాలి. నోట్‌లో పేజీలు లేవు. నెంబర్లు లేవు. పేజీ రెండులో 10 లక్షలు అంటే మొత్తానికి ముఖ్యమంత్రిగారు స్పందించు చున్న దానికి నేను సంతోషిస్తున్నాను. విషయాలను యీ విధంగానే పరిష్కరిస్తారని నమ్ము తున్నాను. అందులో భాగంగా, యీ విషయం ప్రభుత్వానికి కూడా తెలపడానికి మనం బాధ్యులం అని కూడా గుర్తుచేయడానికి తెలియచేస్తున్నాను. ఇందులో రాసింది; అంతకు ముందు రాసింది, ఎప్పుడో తీసుకుని రాసిందే గాని, ఏమీ కొత్తగా త్వరత్వరగా పరిశోధన చేసింది ఏమీ లేదు. అందుకు కారణం చెప్పుతున్నాను. 1988-89లో ప్రభుత్వం సప్లయి చేసిన ఒక నోట్‌లో పర్సెంటు అని చెప్పారు. ముఖ్యమంత్రిగారు ఇప్పుడు వారు చెప్పిన 51 పర్సెంటు వున్నది. 51 పర్సెంటు అంటే 10 లక్షల హెక్టార్లు ఇరిగేషన్ క్రియేట్ అవుతుంది. 51 పర్సెంట్ అనేది వస్తుంది కాని 10 లక్షలు కాలేదు. 51 పర్సెంటు తప్పు అనే విషయాన్ని మీకు గుర్తుచేయడానికి యింకా ఆధారమైన వివరణ యిస్తున్నాను. 1988-89లో ఒక నోట్ సబ్‌మిట్ చేసినప్పుడు మేజర్ ఇరిగేషన్ ద్వారా అప్పుడు కూడా యిదే విధానం చేశారు అధ్యక్షా. ఈ విషయంలో మీరు కూడా గమనించాలి. రాయలసీమ రిపోర్టు సక్రమంగానే తయారుచేశారు. కోస్టల్ ఆంధ్ర సరిగా ఉన్నాయి. ఈ లెక్కలు కొట్టివేయడానికి వీలులేకుండా వున్నాయి కాని తెలంగాణా లెక్కలు కిందిది మీదకు, మీదిది కిందకు వున్నది. అర్థంకాని విధంగా వున్నది. ప్రజలకు అనుమానం వచ్చే పరిస్థితి వున్నది. ఒకసారి యిది చాలా బాధ్యతతో చేస్తున్నారా లేదా అనే విషయం కూడా వున్నది. అది 1988లో డెవలప్‌మెంటు ఆక్టివిటీస్ నాకు మూడు రీజియన్స్ - ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ అని Developmental activities in three regions -- Andhra, Rayalaseema and Telangana, Government of Andhra Pradesh. ఇచ్చిన నోటు నుండి నేను మాట్లాడుతున్నాను. దీంట్లో కూడా మేజర్ అండ్ మైనర్ అండ్ మీడియం ఇరిగేషన్ ఏవిధంగా డెవలప్ అయిందనేది రాస్తూ మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ కింద 1991 నాటికి 23 లక్షలు ఎకరాలు ఇరిగేషన్ క్రియేట్ చేస్తున్నారని దీనిమొత్తం యొక్క సారాంశం ఏమిటంటే, జూరాల ప్రాజెక్టు ఇంకా పూర్తికాలేదు. దాని

మధ్యలోకి కూడా రాలేదు. కాని దాని క్రింద చూపించారంటే, ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేటెడ్ అండర్ ఎగ్జిక్యూటివ్ అనే నోటులో ఒక లక్ష ఎకరాలు యిచ్చారు. అది జురాల ప్రాజెక్టు కింద లక్ష ఎకరాలు పారుతున్నట్లు లేక అదేవిధంగా శ్రీశైలం ఎడమ కాలువ క్రింద పారుతున్న, రావలసిన మూడులక్షల ఎకరాలు; శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద రావలసినది ఇంకా 5 – 6 లక్షల ఎకరాలను మొత్తంగా వస్తుందని చెప్పి దీనికి పర్సెంట్ తీసుకున్నారు. అందుకని ఇక్కడ మీకు చెప్పుతున్నాను – ఇరిగేషన్ పొటెన్షియల్ అండర్ ఎగ్జిక్యూటివ్ అండ్ కంటెంప్లేటెడ్ అండ్ ప్రపోజ్డ్ చేసిన దానితోసహా కలిపి 51 పర్సెంటు అంటే రావలసింది యింకా 10 – 12 లక్షల ఎకరాలు కలుపుకుని 15 లక్షల ఎకరాలకు అయినా యీరోజుకు క్రియేట్ అయి వున్నది. 31 పర్సెంట్‌లో జురాల కూడా కలిపారు. 31 పర్సెంటు మాత్రమే తెలంగాణాలో ఇరిగేషన్ అని ప్రభుత్వం యిచ్చిన దానిలోనే వున్నది. కంటెంప్లేటెడ్ స్కీమ్స్‌తో సహా 52 అవుతుంది. అందుకని, నిన్న ఆంధ్ర సోదరులు అనుకున్నప్రకారం 52 పర్సెంటు కాదు; 31 మాత్రమే. అథెంటికేట్‌గా మళ్లీ సీరియస్‌గా పరిశీలించబడుతున్నది. యిది వాస్తవమని చెప్పడానికి మాత్రం నేను మనవి చేస్తున్నాను. దీనిలో లెక్కలు అవకతవకలు వున్నాయనే విషయాన్ని మాత్రం చెప్పడానికి–ఒక ఉదాహరణగా మాత్రం తెలియచేశాను. ఇదే సందర్భంగా అసమానతలు వున్నాయా? అనేదానికి లోతుగా పోకుండా ఒకటి, రెండు విషయాలు మనవి చేస్తున్నాను. ఇప్పుడు మనకు ప్రభుత్వం సప్లయి చేసిన నోట్‌లోనే 55వేల ప్రయిమరీ, అప్పర్‌ప్రైమరీ స్కూల్సు వుంటె, మొత్తంగా తెలంగాణాలో 18 వేలు ఉన్నాయి; తెలంగాణాజిల్లాలలో మొత్తం హైదరాబాదు కలుపుకుంటే కూడా 18 వేల 748 వున్నాయి. కోస్తాలో 24 వేలు; రాయలసీమలో 12 వేలు అంటే, 6 వేలు తేడా వుంది; పాప్యులేషన్ ప్రకారం అయినా, 2:1 ప్రకారం అయినా ఇంకా ఆరువేల ప్రైమరీ స్కూల్సు తెలంగాణా ప్రాంతంలో సమానత సాధించవలసి వున్నదని, గుర్తు చేస్తూ యిది అసమానతకు నేను ఉదాహరణయని పేర్కొంటున్నాను అధ్యక్షా. అదే విధంగా, జూనియర్ కాలేజీలు మొత్తం 1269 ఆంధ్రప్రదేశ్‌లో వుంటే, 513 కోస్తాల్‌లో, రాయలసీమలో 210; తెలంగాణాలో 546 వున్నాయి. అంటె, ఒక్క 339 మాత్రమే గ్రామీణ ప్రాంతంలో వున్నాయి. 207 యీ హైదరాబాదు టౌన్‌లో వున్నాయి.

(శ్రీ మహమ్మద్ రజబ్‌అలీ అధ్యక్ష స్థానములో వున్నారు).

0.20 అట్లాగే డిగ్రీ కాలేజీలు 187 మొత్తం తెలంగాణా ప్రాంతంలో ఉంటె 93 మాత్రం రూరల్‌లో ఉన్నాయి. మిగతావి 94 హైదరాబాదులోనే ఉన్నాయి. అంటే సగం హైదరాబాదులో, సగం బయట కాలేజీలు కానీ జూనియర్ కాలేజీలు కానీ ఉన్నట్లు. దీనిమూలగా తెలంగాణా మొత్తానికి తక్కువగా ఉన్నాయి. హైదరాబాదు కలిపినా తక్కువగా ఉన్నాయి. హైదరాబాదు లోనే ఇన్ని ఉంటే తెలంగాణాకు స్లిప్ట్ చేయడానికో, న్యాయం చేయడానికో కాదు అనే అంశాన్ని గుర్తించాలి. హైదరాబాదు మహానగరం రాష్ట్రప్రజలకూ, ఇతర రాష్ట్రప్రజలకూ కూడా అవసరమైనది. హైదరాబాదులో ఉంటే వారు మొత్తం ఆంధ్రప్రదేశ్ వారు. హైదరాబాదులో జరిగిన అభివృద్ధిని లెక్కవేసుకుని దానిని తెలంగాణా ప్రాంత అభివృద్ధిగా భావించరాదు. ఇక్కడి వసతులు తెలంగాణా వసతులుగా భావించరాదు. ఇక్కడ చేసిన ఖర్చు తెలంగాణా ఖర్చుగా భావించరాదు. ఆ విధంగా అసమానత ఉంది. న్యాయం జరగదు. ఇది కామన్‌గా తీసుకోలేనిది అనే విషయాన్ని గుర్తుచేస్తూ, ప్రభుత్వం ఇచ్చిన నోట్‌ద్వారా అసమానతలు ఉన్నాయి అని రుజువు అయిందని చెబుతున్నాను, అవకతవకలున్నాయి. సమగ్రమైన వైట్‌పేపర్‌తో ప్రభుత్వం ముందుకు రావాలి. మేము కోరిన వైట్ పేపర్ ఈ విధంగా కాదు. భార్గవ కమిటీ చెప్పిన ప్రకారం గానే, ఇందిరాగాంధీ 8 పాయింట్ ఫార్ములా

ప్రకారంగా ఇచ్చిన హామీ మేరకు బడ్జెటరీ ఎలోకేషన్స్ తెలంగాణాకు సంబంధించి ఐటెమ్‌వైజ్ డిస్ట్రిక్ట్‌వైజ్ 1069-70 నుంచీ ఇవ్వాలి. అప్పుడే అసమానతలా, అన్యాయమా అనేది రుజువవుతుంది. specific measures taken and allocations made for the accelerated development of Telangana Region from 73 .... 5:3:2 రేషియో ప్రకారం ఖర్చు చేశారా లేదా? whether 10% allocation from plan outlays and year-wise expenditure incurred in Central and General Administration. ఈ విధంగా మా మెమోరాండంలో బడ్జెటరీ ఎక్స్ పెండిచర్ డిస్ట్రిక్ట్‌వైజ్, రీజియన్‌వైజ్ ఇవ్వమని అడిగాము. ఆ విధంగా చెయ్యాలని భార్గవ కమిటీ చెప్పింది. ఇది అమలు జరగడం లేదు అని గుర్తుచేస్తూ, వైట్‌పేపర్ ఆ విధంగా సబ్మిట్ చేసి నిజానిజాలు తెలియజేసి, అసమానతలు పొడసూపని విధంగా పరిష్కారం విషయంలో మార్గం ఏర్పాటు చేసుకుని, సమైక్యతా ఆంధ్రప్రదేశ్‌ను కాపాడడానికి ప్రయత్నించాలని విన్నవించుకుంటున్నాను. చాలామంది సభ్యులు అప్పుడప్పుడు తెలంగాణా సమస్యలను గురించి మాట్లాడడం జరుగుతూ ఉంటుంది. అందులో నా విషయం కూడా చెప్పాలి. ఒకసారి అధికారంలో ఉన్నప్పుడనో, లేనప్పుడనో, మంత్రివర్గంలో ఉన్నప్పుడు కానీ ఏం చేశారు అనేమాట తలయెత్తుతున్నది. ఈ తెలంగాణా సమస్యలు మాట్లాడడానికి ఒక హక్కు కల్పించిన ఒప్పందాలు, ఒడంబడికలు ఉన్నాయి. కానీ ఈ విషయాన్ని మా దృష్టిలోకి రాక, మీముందు పెట్టకపోవచ్చును. తెలంగాణా, ఆంధ్రప్రాంతాలు కలిసి నప్పుడు నా వయస్సు 10 సంవత్సరాలు. తెలంగాణా ఉద్యమం మొదలయింది నాకు 20 ఏళ్ల వయస్సున్నప్పుడు. అప్పుడు నాకు దానిగురించి పెద్దగా తెలియదు. కానీ ఆ తరువాత ఆశయాలకోసం, రాజకీయాలలోకి ప్రవేశించి, ముందుకు సాగుతున్నప్పుడు అందరి బాగు కోసం, క్షేమంకోసం ముందుకు సాగడం జరిగింది. అందులో భాగంగా మంత్రివర్గంలో సభ్యుడిగా ఉన్నప్పుడు అన్ని ప్రాంతాల న్యాయంకోసం, ఈ ప్రాంతానికి అదనపు న్యాయం కోసం,నావంతు కృషి నేను చేశాను. అయినప్పటికీ ఒప్పందంలో ఉన్నవిధంగా పూర్తి డేటా మాముందు ఉండకపోవడంవల్ల కానీ గమనించకపోవడం వల్ల కానీ జాప్యం జరగవచ్చును. అందులో నా వ్యక్తిగత పొరపాటు జరిగి ఉండవచ్చు. కానీ ఇక్కడ తెలంగాణా సమస్య ఎత్తినప్పుడు న్యాయం అయిందని కానీ, అధికారయుతమైనది అని కానీ, కాదని కానీ అనే అంశం కారాదని మనవి చేస్తున్నాను. ఈ విషయాలన్నీ సభ యావత్తూ గమనించి ముఖ్యంగా ఆంధ్రప్రాంత సోదరులు, రాయలసీమ సోదరులు కూడా సమైక్యత ఎందుకు ఏర్పడిందో, ఎందుకు విఘాతం ఏర్పడబోతోందో, సమైక్యతకుగాను ఏం చెయ్యాలి, సమైక్యతను కాపాడవలసిన ధర్మం మనముందు ఉంది అనేది ఆలోచించాలి. అంతే తప్ప వేరేవేరే ఉద్దేశ్యాలను వెలిబుచ్చరాదు. ఏ వ్యక్తయినా ఆ సమస్యలు చెబుతున్నప్పుడు వేరే భావంగా ఉంటే, సెంటిమెంట్స్ ఇదేవిధంగా కొనసాగే ప్రమాదం ఏర్పడే పరిస్థితులు ఉన్నాయి. అటువంటి ఒప్పందాలు, ఒడంబడికలు ఎన్నో చేసుకుని, ఆ ప్రకారం కూడాన వాటిని పూర్తిచేసుకుని, ఇకనుంచీ ఆ పరిస్థితి లేదని ఆంధ్ర రాష్ట్రానికి చూపి, సమైక్యతను చూపవలసి ఉంది. ఏ పరిస్థితులలో అది జరగకపోయినా కూడా, ఇకముందు అయినా ముందుకు సాగి, అసమానతలు పొడసూపకుండా చేయాలి. తెలంగాణా సమస్యమీద ప్రభుత్వానికి బాధ్యత ఉంది అనేది గుర్తు చేయడానికి కొన్ని విషయాలు చెప్పాలి. ఆంధ్ర, తెలంగాణా కలుస్తున్నప్పుడు, ఆనాడు రెండు ప్రాంతాలూ కలిస్తే ఇక్కడి ప్రజలకు ఏదో ఇబ్బంది కలుగుతుంది అనే అంశంపై ప్రజలలో భయాలు ఉండేవి. ఫజల్‌అలీ కమిషన్ ద్వారా రాష్ట్ర పునర్విభజన సంఘాన్ని నిర్మించి, హైదరాబాదు రాష్ట్రంగా నిజాంసంస్థను

ఏర్పాటు చెయ్యడానికి పునర్విభజనా కార్యక్రమాలలో భాగంగా పరిశీలన చేస్తూ తెలంగాణా, ఆంధ్ర కలవరాదని, రెండూ కూడా కొంతకాలం సెపరేట్‌గా ఉండాలనే అంశాన్ని చెప్పారు; నా ఉద్దేశం అది కాదు. ఆనాడు ప్రజలలో ఏ భావన ఉందో ఆ భావన ఇప్పుడు పూర్తి అయిందా లేదా అనే విషయం గుర్తు చేస్తున్నాను. ఆనాడు ఫజల్‌అలీ కమిషన్ చెప్పిన విషయం విద్యలో వెనుకబడిన తెలంగాణా ప్రజలు ఎక్కువ అభివృద్ధి చెందిన కోస్తా ప్రజల వల్ల కష్టాల పాలు కావచ్చనే, స్వార్థానికి ఉపయోగించవచ్చనే తెలంగాణా వాదుల మనసులలో గల భయాలే విశాలాంధ్ర ప్రతికూలతకు గల కారణాలలో ఒకటి అనేది ఉంది. హైదరాబాదు బయట ఉన్న తెలంగాణా ప్రాంతం విద్య విషయంలో చాలా వెనుకబడి వుంది. వారిని ప్రభుత్వ ఉద్యోగాలలో నియమించబడేటప్పుడు ఆంధ్రుల కంటే తక్కువ విద్యార్హతలు గలవారు తీసుకోబడుతున్నారు; ఆంధ్రలో చేరితే ఆంధ్రులతో సమానంగా ఉండలేము అని, ఈ భాగస్వామ్యంలో పెద్ద భాగస్థులు అన్నీ లాభాలు పొందగలరు అని, ఇక తెలంగాణా ప్రాంతం మాత్రం ఎంటర్‌ప్రైజింగ్ నేచర్‌గల కోస్తా ఆంధ్రులకే వలసప్రాంతంగా మార్చబడుతుంది అని తెలంగాణా ప్రజలు ఆందోళన చెందుతున్నారు అని నేను కాదు అన్నది. ఆనాటి కమిషన్ వివరించింది; ఆ విషయాన్ని అప్పుడప్పుడు చదువుకున్న యువకులు, అప్పుడప్పుడు చదువుకున్న విద్యార్థులు, అప్పుడప్పుడు అభివృద్ధి కుంటుపడుతోంది అని
1·30 ఆలోచించే ఆలోచనాపరులు ఈ విషయం లేవనెత్తుతున్నారు; ఇది లేవనెత్తి అన్యాయం జరిగిందని ఆందోళనకు దిగే పరిస్థితి ఉంది. కానీ ఈ భయం అవసరం లేదు, మేము సమానతగానే చేశాము అనేది ఋజువు చేయవలసిన అవసరం ప్రభుత్వంపైన వున్నదా, లేదా అనేది నేను మీకు మనవి చేస్తున్నాను. ఈ విధంగా భయందోళనలు వున్నప్పటికీ, ఆనాటి కేంద్రప్రభుత్వం భాషాప్రయుక్త రాష్ట్రంగా, పెద్ద రాష్ట్రంగా ఏర్పాటు చేసింది; వనరులు, ఇతర అభివృద్ధి సాఫీగా జరగడానికి నదీపరివాహక ప్రాంతసమస్యలు తలెత్తకుండా వుండడానికి. ఇతర సంపదలను ఎక్కువ చేసుకోవడానికి వీలుగా కూడా పెద్ద రాష్ట్రంగా ఉంటే బాగుంటుందని, పెద్దరాష్ట్రంగా ఏర్పాటు చేసుకోవాలని, ఆంధ్రప్రాంతం యొక్క కోరికమేరకు, భయాందోళనలు వున్నప్పటికీ ఆదర్శవంతంగా వుంటుందని చెప్పి ఆనాటి కేంద్రప్రభుత్వం వీటినన్నింటినీ ప్రక్కకు పెట్టి మీరు సమైక్యంగా ఉండడానికి సిద్ధపడండి అని ఆదేశించడం జరిగింది; ఆ సందర్భంగా అప్పుడు పొడచూపిన అల్లర్లు, ఆందోళనల కారణంగా పెద్దమనుషుల ఒప్పందం అనేది కూడా నిర్ణయించారు అధ్యక్షా. ఆనాటి తెలంగాణా ప్రజలు పడుతున్న ఆందోళనను తొలగించడానికి వారిని నమ్మించడానికి, ఒప్పించడానికి ఆంధ్రప్రాంతం యొక్క నాయకుడు – నేను ఆంధ్రప్రాంత నాయకుడు అనడంలో వేరే ఉద్దేశం లేదు; ఆనాడు ఆంధ్రప్రాంతం, తెలంగాణా ప్రాంతం, నాయకులు ఉన్నారు అందుచేత ఆంధ్రప్రాంత నాయకులు అని చెబుతున్నాను. వేరుగా భావించవలదని మనవి చేస్తున్నాను. ఆనాడు బెజవాడ గోపాలరెడ్డిగారు, ఇవి కలిసే సందర్భంలో తెలంగాణా ప్రజలు వెలిబుచ్చిన ఆందోళనకు పర్యవసానంగా ఆంధ్ర అసెంబ్లీలో ఈ విధంగా ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు అధ్యక్షా.

This Assembly would further like to assure the people in Telangana, that the Development of that area would be deemed to be a special charge and that certain priorities and special protection will be given for the improvement of this area (Telangana region) such as reservation in services and educational institutions on the basis of population." అని ఆంధ్ర

అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టి, మాపైన మీ బాధ్యత ఉన్నది· మీ అందరినీ సమానంగా చూడడం అనే బాధ్యత మాపైన ఉన్నది అని శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు అధ్యక్షా· అందువలన ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ, వీటి సమానతలను కాపాడవలసిన బాధ్యత అందరు శాసనసభ్యులపైన ఉన్నది· తెలంగాణా సమస్యలను గురించి మాట్లాడుతున్నప్పుడు ఈ సమస్యలను పరిష్కరించాలనే తపన మీ అందరికీ వుండాలని, మీపైన ఛార్జ్ వున్నదని గౌరవసభ్యులకు గుర్తుచేస్తున్నాను· అదేవిధంగా మాపైన ఒక బాధ్యత ఉన్నది· సమైక్యతను కాపాడవలసిన బాధ్యత తెలంగాణాపైన కూడా వున్నది కనుక అందరికీ మనవి చేస్తున్నాను· అదే సందర్భంలో మరో విషయం మనవి చేస్తాను· యాజిటేషన్ ముందుకు సాగాలా వద్దా అనే అంశంలో, 1956లో సంజీవరెడ్డిగారు మరలా, ఒక తీర్మానం ప్రవేశపెట్టారు· In order to mollify further the unabated agitations in Telangana Region against the merger with Andhra State, Sri Neelam Sanjiva Reddy, the then Deputy Chief Minister of Andhra State, sponsored yet another Official Resolution in Andhra Assembly on 1.2.1956 reaffirming the commitment of the Andhra Government and Legislature embodied in the first Resolution with regard to the offer of safeguards to Telangana people as a pre-condition for merger. అటువంటి సమైక్యతను అయన కోరుతూ, అంగీకరిస్తూ, యివి చేస్తాము అని హామీ యిస్తూ అసెంబ్లీలో తీర్మానం కూడా చేసి సమైక్యతకు దోహదం చేశారు· అప్పటికీ, ఏమైనా యిబ్బందులు కలుగుతాయేమో అనే ఉద్దేశంతో ఒప్పందాలు చేసుకున్నారు· అదే జెంటిల్‌మెన్స్ ఎగ్రిమెంట్ 14 పాయింట్స్‌తో కూడిన ఎగ్రిమెంట్ చేసుకొని, ఆ ఎగ్రిమెంట్ ఆధారంగా సమైక్యతను కాపాడుకుంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకోవాలనేది ఒప్పందం సారాంశం· ఆ విషయం ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను అధ్యక్షా· స్వాతంత్ర్యానంతరం భారత రాజ్యాంగాన్ని ఒకదాన్ని ఏర్పాటు చేసుకున్నాము· భారతరాజ్యాంగం ఆధారంగానే ప్రతీదీ కూడా ఫలానా ఆర్టికల్ ప్రకారం అని చెప్పి, భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు పరిపాలన సాగిస్తున్నాయి· నేను అంటున్నాను అధ్యక్షా· ఈ రాష్ట్రప్రభుత్వం సమైక్యతను కాపాడడానికి పెద్దమనుషుల ఒప్పందం అనేది రాజ్యాంగం అధ్యక్షా· దానికి సవరణలు చేసుకోవచ్చును, లేదా కొన్ని కలుపుతూ పోవచ్చును· కాని దాన్ని రాజ్యంగంగా భావించవలసిన అవసరం వున్నది· దేశానికి భారతరాజ్యాంగం ఏవిధంగా ఉపయోగపడుతుందో ఆంధ్రరాష్ట్ర సమైక్యతకు పెద్దమనుషుల ఒప్పందం అనేది ఆ విధంగా ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను· అందుకని ఆ రాజ్యాంగాన్ని ఒకసారి జ్ఞాపకం చేసుకోవాలి అన్ని విషయాలు యిప్పుడు చెప్పడానికి వీలు కాదు· పెద్దమనుషుల ఒప్పందాన్ని కొంత గుర్తు చేసుకుంటూ· దాని ఆధారంగా, రాజ్యాంబద్ధంగా పోతూ సమైక్యత చేశామా, చేయలేదా అనేది ముఖ్యమైన అంశం· రాష్ట్రానికి చెందిన కేంద్ర మరియు సాధారణ పరిపాలనా వ్యయాన్ని రెండుప్రాంతాలు 2:1 నిష్పత్తి ప్రకారం భరించాలి· తెలంగాణా ఆదాయంలోని మిగులును తెలగాణా ప్రాంత అభివృద్ధికే ఖర్చు చేయాలి· ఇది ప్రధాన విషయం· ఈ విధంగా అనుసరించిందా, అనుసరిస్తుందా అనేది ప్రభుత్వం ఒకసారి గుర్తు చేసుకోవాలి· దీనితోబాటు తెలంగాణాలో వున్న విద్యాసౌకర్యాలు తెలంగాణాలోని విద్యార్థులకే కలిగింది యింకా అభివృద్ధి పరచాలి· తెలంగాణా ప్రాంతంలో వున్న సాంకేతిక విద్యాసంస్థలతోసహా, అన్ని కళాశాలలలోను ప్రవేశాలను తెలంగాణా విద్యార్థులకే ఇవ్వాలి· లేదా రాష్ట్రం మొత్తంమీద వున్న ప్రవేశాలలో

మూడవవంతు తెలంగాణాకు కేటాయించాలి. ఈ రెండింటిలోను తెలంగాణాకు ఏది యిష్టమైతే ఆ విధంగా కేటాయించాలి. అది ఆనాటి ఒప్పందంలోని ముఖ్యవుద్దేశం. అదే విధంగా ఇక్కడైన చేర్చుకునే ఉద్యోగాల విషయంలో ఉభయప్రాంతాల జనాభా ప్రాతిపదికపైన ఉండాలి. తెలంగాణా ప్రాంతంలో ఉద్యోగాలను నిర్ణీత నిష్పత్తి ప్రకారం పొందాలనే దాన్ని యిప్పుడు తీసివేశారు అధ్యక్షా. తెలంగాణా ప్రాంతపు అవసరాలు, అత్యవసరాల దృష్ట్యా సర్వతోముఖాభివృద్ధిని సాధించడానికి ఒక ప్రాంతీయమండలి వుండాలి. ఇది చాలా ముఖ్యం. తెలంగాణాకు మిగులు ఆదాయిం ఖర్చుచేసే విషయం ప్రాంతీయమండలి, ఈ రెండు చాలా ముఖ్యమైన అంశాలు. తెలంగాణాకు సంబంధించిన ప్రణాళికలు, నీటిపారుదల, వ్యవసాయం పారిశ్రామికాభివృద్ధి, ఉద్యోగావకాశాలు, ప్రాంతీయమండలి అధీనంలో వుండి, ప్రభుత్వానికి సిఫార్సు చేయాలి. ఇవన్నీ పెద్దమనుషుల ఒప్పందంలోని అంశాలు. కానీ ఈ ఒప్పందం ప్రకారం అమలు చేయకపోవడం వలన తిరిగి ప్రజలలో అలజడులు, అశాంతి చెలరేగాయి. దాని పర్యవసానంగా యాజిటేషన్లు వచ్చాయి. 1958లో పెద్దమనుషుల ఒప్పందం కుదుర్చుకుంటే, 1961లో రీజినల్ కమిటీ ఏర్పడింది. రీజినల్ కమిటీ రకమండేషన్స్‌ను ప్రభుత్వం అమలు చేయడంలో వైఫల్యం చెందిందని ఆనాటి ఛైర్మన్ అచ్యుతరెడ్డి ఒక ఛార్జి పెట్టారు. పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం రాష్ట్రంలో అవసరమైన అభివృద్ధి సాగడంలేదనే అంశాన్ని పేపర్లద్వారా లేవనెత్తినందుకు ఆనాటి ముఖ్యమంత్రి సంజీవయ్యగారు వెంటనే శ్వేతపత్రాన్ని పబ్లిష్ చేశారు. 1961లో వైట్ పేపర్‌ను పబ్లిష్‌చేసి, అప్పటివరకు ఎంత చేసిందీ యికముందు ఏమి చేస్తారనే అంశాన్ని తెలియపరచడం జరిగింది. అందువల్ల ఈనాడు ప్రభుత్వానికి ఏమి గుర్తు చేస్తున్నానంటే మన ముఖ్యమంత్రిగారు కూడా వైట్ పేపర్‌ను సభముందు పెట్టి సభ్యులకు తెలియజేయాలి. ఆ విధంగా పెద్దమనుషుల ఒప్పందం అమలుకావడానికి ప్రయత్నం చేసినప్పటికీ, లేదా ప్రభుత్వం చేసిన లోపాల మూలంగా అమలుకాక, ఆదాయ ప్రాతిపదిక మీద కాని, జనాభా ప్రాతిపదికమీద కాని, తెలంగాణా వారి నిల్వలను ఆ ప్రాంతానికి ఖర్చుచేయని పరిస్థితి ఏర్పడింది. ఈ ఒప్పందం వ్రాసుకొని వుండకపోతే ఈ బాధలు వుండేవి కాదు. ఒప్పందం వ్రాసుకొని వుండడంవల్ల ఎప్పుడో ఒకప్పుడు అన్యాయం పొడచూపినప్పుడు, వీటన్నింటిని ఏకరువు పెట్టవలసిన పరిస్థితి వస్తోంది. ఈ విధంగా ఏకరువు పెట్టినప్పుడు దురభిమానం క్రిందనో, అధికారకాంక్ష క్రిందనో తీసుకొనే పరిస్థితి ఏర్పడి, సమైక్యతకు భంగం వాటిల్లుతోంది. అందుకని యిటువంటి పరిస్థితి తిరిగి ఏర్పడకుండా, తిరిగి ఎవ్వరూ మాట్లాడకుండా వుండే పరిస్థితిని ఈ ప్రభుత్వం చేసిన రోజున, సమైక్యత చేకూరుతుందని ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. ఆవిధంగా 1961లో వైట్‌పేపర్ పబ్లిష్ చేసినప్పటికీ ల్యాప్సెస్ పూర్తిచేస్తామని అన్నప్పటికీ, పూర్తి చేయలేదు. 1969లో వారి ప్రయోజనాలకు, హక్కులకు భంగం వాటిల్లిందనే విషయంలో ఉద్యమం చెలరేగడం అందరికీ తెలిసిన విషయమే. ఆవిధంగా మహోద్యమం కొనసాగి వందలమంది తమ అమూల్యమైన ప్రాణాలను పోగొట్టుకొన్నారు. ఆందోళనలు, అలజడులు ప్రజలను ఏవిధంగా అతలాకుతలం చేశాయో మీ అందరికీ తెలుసు. ఆనాడు అసమానతలను పోగొట్టి సమానతలను సాధించడానికి, అభివృద్ధిని సాధించడానికి అనేకమంది త్యాగధనులు తమ ప్రాణాలను అర్పించారు వారి యొక్క ప్రతీక మన ఆంధ్రప్రదేశ్ భవనం ముందు వున్నది. తిరిగి అదే పరిస్థితి రానివిధంగా ప్రయత్నం చేయడానికి సభ యావత్తు కృషి చేయవలసిన అవసరం వుంది. ఆ విధంగా యాజిటేషన్ ఎంతోదూరం పోయింది. మొత్తం భారతదేశాన్ని కలవరపెట్టే పరిస్థితిలో ఆనాటి ముఖ్యమంత్రిగారు వెంటనే అవకతవకలు, అన్యాయాలు, అసమానతలు

ఏవయినా వుంటే వాటిని వెంటనే సరిదిద్దుకుంటామని తెలుపడం జరిగింది. ఆ విధంగా సమైక్యతను కాపాడుకుంటామని తిరిగిచెప్పడం జరిగింది అధ్యక్షా. తిరిగి ఆరోజు 10.40 ఉన్నాయని చెప్పారో లేదో అన్న విషయాన్ని ఎందుకు గుర్తు చేస్తున్నానంటే ఆనాడు పెద్దఉ. మనుషులందరూ అన్యాయం ఉందని ఒప్పుకుంటూ వచ్చారు. అందుకని ఇప్పుడు ఉన్నదా, లేదా అని తెల్సుకుని చేయాలన్న విషయాన్ని మీకు గుర్తుచేస్తున్నాను. ఈ విధంగా ఆనాడు ఆల్ పార్టీ ఎకాడమీని అందరిని పిలిపించి, ఆల్‌పార్టీ లీడర్స్‌ను సమావేశపరచి బ్రహ్మానంద రెడ్డిగారు సమైక్యతను కాపాడడం ఎట్లా జరిగిందన్న విషయాన్ని 1968లో ఒక సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశం యొక్క సారాంశం ఇది. Though it has been the settled policy of the Andhra Pradesh Government to faithfully implement the terms of the Gentlemen's Agreement అంటే ఇక్కడ మీకు ఎందుకు గుర్తు చేస్తున్నానంటే జనరల్ అగ్రిమెంట్ ఆధారంగా మనం పని చేయాలని ప్రతిఒక్కరూ చెబుతున్నారు. Lapses have arisen in the implementation of the policy. In order to ensure proper implementation of the safeguards, the following decisions have been taken at a meeting of the Leaders of political parties of the Legislature convened for the purpose by the Chief Minister. సి.ఎం.గారి ఆధ్వర్యంలో ఒక మీటింగు ఏర్పరచి ల్యాప్సెస్ ఉన్నాయని వాటిని పూర్తి చేయవలసిన అవసరం ఉందని వారు ఒప్పుకున్నారు అందరి సమక్షంలో. వాళ్ళందరూ తిరిగి దీనిని సరిచేయాలని అన్నారు. వారెవరూ అన్నది గుర్తు చేస్తున్నాను. పి.వి.నరసింహారావుగారు, ఇప్పటి మన ప్రధానమంత్రి, జూపూడి యజ్ఞ నారాయణగారు, వై.వి. కృష్ణారావుగారు, సిహెచ్. రాజేశ్వరరావుగారు, జలగం వెంగళ రావుగారు, సుల్తాన్ సలా ఉద్దీన్ ఒవైసీగారు, కాకాని వెంకటరత్నంగారు, తోట రామ స్వామిగారు, మూర్తిరాజుగారు, గౌతు లచ్చన్నగారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు, బహ్మానందరెడ్డిగారు, ఏ. రామస్వామిగారు, నరసింహారెడ్డిగారు, కొండా లక్ష్మణ్ బాపూజీ గారు, చొక్కారావుగారు ఇప్పుడు అక్కడున్న కమలుద్దీన్‌గారు ఈ సభలో ఉన్న కుడిపూడి ప్రభాకరరావుగారు, పురుషోత్తమరావుగారు ఈ సభలో ఉన్న పెద్దమనుషులతో ఉన్న సంత కాలతో సహా నా దగ్గర కాపీ ఉంది. మీ దగ్గర ఉన్న మెమోరాండంలో పొందుపరచి ఉంది. ఎం.పి.లు ఇతర సభ్యులు సమర్పించిన మెమోరాండంలో ఉంది. చెంచు రామానాయుడుగారు కూడా ఉన్నారు. ఇంతమంది ఆంధ్ర, రాయలసీమకు సంబంధించిన వారున్నారు. ఇంకా చాలా మంది ఉన్నారు కానీ వారందరి పేర్లు చెప్పకుండా కొంతమంది పేర్లు మాత్రమే చెప్పాను. వీళ్ళందరూ కూడా ల్యాప్సెస్ అయ్యాయని వీటిని పూర్తి చేయాలని అనుకునే విధంగా వ్రాసుకున్నారు. కానీ ఆ తరువాత యాజిటేషన్.....

శ్రీ కె. శాయిరెడ్డి:- అధ్యక్షా, ఇంతచర్చ ఇక్కడ జరుగుతుంటే ఆంధ్రప్రాంతం మంత్రులు ఇద్దరే ఉన్నారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- మంత్రుల గదులలో మైక్స్ ఉన్నాయి. అక్కడ వింటున్నారు. నేను కూడా అక్కడ నా రూమునుంచే వీటిపైన విన్నాను. అదర్ బిజినెస్ చేసి వస్తారు. దీనిపైన సీరియస్‌గా పోవద్దు. మంత్రులందరూ కూర్చున్నా సమస్య తేలదు.

శ్రీ కె. శాయిరెడ్డి:- తెలంగాణా సమస్య వచ్చినప్పుడు ఆంధ్రమంత్రులు కూడా ఉండి వినవలసిన అవసరం లేదా?

శ్రీ కె. జానారెడ్డి:- 1969లో ఈ ఎకార్డ్ చేసుకున్న ముందుకు సాగుదాము అనుకున్నప్పటికీ ఆనాడు కొందరు ఆంధ్రప్రాంత ఉద్యోగులు సుప్రీంకోర్టుకుపోయి సర్వీస్ మ్యాటర్స్‌లో ఒక జడ్జిమెంట్ రావడం దాని పర్యవసానంగా యాజిటేషన్ ఉధృతం కావడం జరిగింది. ప్రజాసమితి పేరిట ఎలక్షన్‌కు పోవడం, ఎలక్షన్‌లో మ్యాన్‌డేట్ తెలంగాణాకు అన్యాయం జరిగిందని అన్నటువంటి విషయాన్ని తెలియపరచడమే ఆనాటి మ్యాన్‌డేట్ యొక్క ముఖ్యఉద్దేశ్యం. అయినప్పటికీ ఆనాడు ఇందిరాగాంధీగారు ఆంధ్రరాష్ట్రం సమైక్యం కావాలని సమైక్యతగా ఉండాలనే దృష్టితో తిరిగి ప్రజాసమితిని కూడా ఇందులో రావడానికి కన్విన్స్ చేసి ఆంధ్ర రాష్ట్రం సమైక్యంగా ఉండాలన్న పెద్దమనుషుల యొక్క కోరిక మేరకు 8 పాయింటు ఫార్ములా ఏర్పాటు చేసి తర్వాత ఇక ముందు ఇటువంటివి జరగకుండా ఉండాలని చెప్పి మీరు కలసి ఉండాలని చెప్పి కొందరు మనమధ్యలో చేరి పెద్దమనిషి తరహాగా మధ్యవర్తిత్వం వహిస్తూ వచ్చారు. అందుకు కూడా తెలంగాణా ప్రజలు, తెలంగాణా నాయకులు ఇకముందయినా న్యాయం జరుగుతుందని అందరూ కలిసి ఉందామనే సదుద్దేశంతో కలసి ఉండడం జరిగింది. ఆనాడు 8 పాయింట్ ఫార్ములా ప్రకారం అన్ని విషయాలు చెప్పవలసి అవసరం లేదు. ఒకటి, రెండు విషయాలు చెబుతాను. Enlargement of powers of the Regional అప్పుడున్న రీజినల్ కమిటీకి ఇంకా అధికారాలను ఎక్కువ చేయాలని Constitution of a High Power Development Committee headed by the Chief Minister. (3) Determination of Telangana Surpluses by a High Power Committee and (4) other measures relating to educational opportunities and protections to reservations in public employment in Telangana. ముఖ్యంగా దీనిలో అనేక పాయింట్స్ ఉన్నప్పటికీ రీజనల్ కమిటీకి ఇంకా స్ట్రెంగ్త్‌న్ చేయాలని సర్‌ప్లసెస్‌ను రుజువుచేయాలని ఇక్కడి నిధులను ఇక్కడే ఖర్చు అయ్యేట్లు చేయాలనే ఉద్దేశ్యంతో వెలిబుచ్చి ఎనౌన్స్ చేసింది. అందుకు అవసరమయిన నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. తత్ఫలితంగా భార్గవ కమిటీని నియమించి ఇక్కడ సర్‌ప్లస్ ఎన్ని మిగిలి ఉన్నాయన్న విషయం తేల్చమన్నారు. ఆ విధంగా తేల్చుకున్న నిధులలో 1969లో భార్గవ కమిటీవారి రిపోర్టుద్వారా సుమారు రు. 45 కోట్లుగా తేల్చారు. రు. 30 కోట్లుగా తేల్చినప్పుడు సరిపోలేదంటే కేంద్రప్రభుత్వం వారు రు. 45 కోట్లుగా నిర్ణయించి 1969 నాటికి రు.45 కోట్లు తెలంగాణా ప్రాంత నిధులను ఖర్చు పెట్టాలని నిర్ణయం చేసిన కమిటీ ఉంది. ఆ ప్రకారంగా ఆ నిధులను మనం తెలంగాణాకే ఖర్చు పెట్టడానికి, 8 పాయింట్ ఫార్ములా సక్రమంగా నడపడానికి, సమైక్యతగా ఉండడానికి నిర్ణయించుకుని కొనసాగుతున్నారు. కానీ 1, 2 సంవత్సరాలలో రు. 5, 10 కోట్లు ఖర్చుపెట్టే లోపలే దురదృష్టవశాత్తు ఆంధ్ర ఉద్యమం వచ్చింది. ఆ విధంగా ఆనాటి రు. 40 కోట్లు తిరిగి ఖర్చు పెట్టారో, లేదో తెలియదు. మళ్ళీ 20 ఏళ్ళు సర్‌ప్లస్ ఉన్నదో, లేదో, తెలియదు. అందుకని వైట్‌పేపర్ డిమాండ్ చేసాము. ఆనాడు రు.40 కోట్లు ఖర్చు పెట్టకపోతే ఈనాటికి రు. 600 కోట్లు అవుతుంది. అంటే అప్పాళ జూరాల ప్రాజెక్టు పూర్తిచేసి ఉంటే అయిపోయేది. శ్రీరామసాగర్ అయిపోయి ఉండేది.

కానీ ఆ రూ. 40, 50 కోట్లు మిగిలిపోయి రూ. 800 కోట్లు అయ్యేసరికి ఆర్థిక చిక్కులు వచ్చాయని చెబుతున్నారు. ఆ రోజు మీ యొక్క బాధ్యతలు మీరు నెరవేర్చలేకపోయామనే సెంటిమెంటు ఉంది. అదేవిధంగా కొనసాగిపోయే పరిస్థితి ఈనాడు ఏర్పడింది. 1972లో తలెత్తిన ఆంధ్రఉద్యమం ద్వార తిరిగి మళ్లీ అతలాకుతలం అయింది. కానీ అటు తెలంగాణా సోదరులు, ఇటు ఆంధ్రసోదరులు ఎవరు కానీ వారికి బాధ వచ్చి లేపిన ఉద్యమమే కానీ, ఎవరు ఆందోళనపడినా కానీ, ఆఖరుకు మనం కలసి ఉండాలనే భావనతో మధ్య మధ్యలో వ్యక్తపరుస్తున్న విషయం అక్కడ జరిగిన ఒప్పందాల ద్వారా తెలుస్తున్నది. పెద్ద మనుషులు చెప్పినప్పుడు, అర్థం చేసినప్పుడు వాటి విషయాలు ఒప్పుకుని తిరిగి సమైక్యంగా కొనసాగించడానికి నిర్ణయించుకున్నారు. తిరిగి 1973లో 6 పాయింట్ ఫార్ములా ప్రవేశపెట్టారు. దానియొక్క ఉద్దేశ్యం ఏమిటి? అది నిష్ప్రయోజనంగా ఉంది. నిజంగా తెలంగాణా ప్రాంతం హక్కులను కాపాడేవిధంగా లేదు. అంటే నేను చెప్పిన పెద్దమనుషుల ఒప్పందం రాజ్యాంగ ప్రకారం లేదు. అయినప్పటికీ కూడా సహృదయంతో తన వైఖరిలో ఉండే భావన ఏమంటే ప్రతిసారి ఈ ప్రాంతం ఆ ప్రాంతం అని కాకుండా వెనుకబడిన ప్రాంతానికి న్యాయం చేయాలి. అందులో తెలంగాణాకు ప్రత్యేకించి నిధులు ఇచ్చి చేయాలన్న ఉద్దేశ్యంతో ఇక్కడ ఆంధ్ర నాయకులు అక్కడ కేంద్రప్రభుత్వం మధ్యలో ఉండి ఈ ఒప్పందం కుదిరింది. కాని వాస్తవంగా అభివృద్ధి చేసే అవకాశాన్ని ప్రభుత్వం 10·50
ఇచ్చి వుండవలసింది. దానిలో బ్యాక్‌వర్డ్ ప్రాంతాన్ని గుర్తించి చేయవలసిన కర్తవ్యం ఉ. వుంది. ఆరు సూత్రాల పథకంలో ప్రధానంగా వున్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. కనీసం రాష్ట్రప్రభుత్వం విశాల దృక్పథంతో వెనుకబడ్డ ప్రాంతాల్లో కుంటుబడ్డ అభివృద్ధిని దృష్టిలో వుంచుకుని వారి అవసరాలను క్షుణ్ణంగా పరిశీలించి సమగ్ర ఆర్థిక కార్యక్రమాలు రూపొందించి రాష్ట్రప్రణాళికలో చేర్చి అమలు చేయాలి. ప్రణాళికా పెట్టుబడులలో ఇచ్చిన ప్రాధాన్యతలతో బాటు ప్రత్యేక నిధులు, ప్రత్యేక కార్యక్రమాలు సమకూర్చాలి. రాజధాని సమగ్రాభివృద్ధికి చాలినన్ని నిధులు ప్రత్యేకంగా కేటాయించాలి. ఈవిధంగా రాష్ట్రప్రణాళికా కమిటీని అసెంబ్లీసభ్యులద్వారా, నిపుణుల ద్వారా ఏర్పరచి, వారికి అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన, మరియు నిర్వహణ బాధ్యతలు అప్పగించాలి. కానీ 6 సూత్రాల పథకం వెనుకవున్న నిగూఢసత్యాన్ని ప్రభుత్వం గమనించలేదు. ఆవిధంగా ఇవాళ ఆరు సూత్రాల పథకం విఫలం అయింది. అదేవిధంగా సర్వీస్‌లో ట్రాన్స్‌ఫర్స్‌లో, ప్రమోషన్స్‌లో ఇలా అనేక విషయాలలో ఆందోళన చెందుతున్నామని చెబుతున్నారు. అందులో ఎంత సత్యంవున్నదనే విషయాన్ని గమనించవలసిన అవసరం ఉన్నది. ఈ విధంగా అనేక ఒడంబడికలు, ఒప్పందాలు, రాజీమార్గాలు లేక రూపొందించుకున్న మార్గదర్శక సూత్రాలు అన్నీ కూడా ప్రక్కకు నెట్టబడి అభివృద్ధి ఒకప్రక్క పోతుందనే విషయంలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇందులో ఎంత సత్యం వున్నది, ఏమిటి అనే విషయం మనం తెలుసుకోవలసిన అవసరం ఉన్నది. ఈ రోజు ఇన్ని పరిస్థితులు జరిగిన తరువాత ఈ సెంటిమెంట్స్‌ను దూరం చేయడానికి ఇకముందు ఇలాంటి అలజడులు లేకుండా వుండడానికి ఆంధ్రరాష్ట్ర సమైక్యత కొరకు మేము కొన్ని నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తున్నాను. ప్రాంతీయ మండలి సంఘాన్ని పునరుద్ధరించి తగిన హక్కులను ఇందిరాగాంధీ చెప్పినవిధంగా ఇచ్చినా సరిపోతుంది. అదేవిధంగా యాన్యువల్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ ఆఫ్ దిస్ రీజియన్ ఇవ్వాలి. తెలంగాణా సర్‌ప్లస్‌ను తెలంగాణాకు ఖర్చు పెట్టాలి. హైపవర్ కమిటీని ఏర్పాటుచేయాలి. ప్లాన్ ఇంప్లిమెంటేషన్ కమిటీ వుండాలి. ఈ విధమైన మా డిమాండ్స్‌ను

పూర్తిచేయాలి. ఆఖరుగా నేను ఒక నిర్మాణాత్మకమైన సజెషన్ ఇస్తున్నాను. ఈ విషయాలను తేటతెల్లంగా తెలుసుకోడానికి లేదా ప్రభుత్వం ఏదయినా వివరణ పత్రం సమర్పించినా అందులో తప్పు వున్నదనే సత్యం కూడా వున్నది. అందుకని అన్నిప్రాంతాల శాసనసభ్యులు, నాయకులతో కూడిన లెజిస్లేచర్ కమిటీ అని ఒక ఇండిపెండెంట్ కమిటీని ఏర్పాటుచేసి, చట్టబద్ధమైన హక్కులు ఆ కమిటీకి కల్పించి, వెనుకబడిన ప్రాంతాలను గుర్తించడంతో బాటు ఇన్‌బ్యాలెన్స్ ఎక్కడ జరిగిందనే నిజా, నిజాలు తెలుసుకొని, అథెంటిక్ లెక్కలు తీసి, ఇకముందు జరుగుతున్న లాప్‌సెస్ ఏమిటనేది గమనించినట్లయితే కాలపరిమితిలో ఎప్పటి కప్పుడు ఏవిధంగా చేస్తామనే హామీని తెలంగాణా ప్రజలకు ఇవ్వవచ్చు. బుక్‌లెట్‌ద్వారా జిల్లాల వ్యాపితంగా అక్కడి ప్రజలకు, ఇక్కడి ప్రతినిధులకు మేము చెప్పుకోడానికి వీలు కల్పిస్తే ఇంత కాలపరిమితి లోపల న్యాయం జరుగుతుందని మేము ప్రజలను నమ్మించి, ఒప్పించి ఆంధ్రరాష్ట్ర సమైక్యతను కాపాడడానికి వీలువుంటుందని మనవి చేస్తున్నాను. అలాగే శ్రీశైలం ఎడమకాలువ, శ్రీరాంసాగర్ రెండవదశ, ఎత్తిపోతల పథకం, జూరాల ప్రాజెక్టు, ఇచ్ఛంపల్లి ప్రాజెక్టు, పోలవరం ప్రాజెక్టు వీటిని చేపట్టవలసిన అవసరం వున్నది. దానికి తోడు కొనసాగుతున్న మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి రు.100 కోట్లు అవసరం కాకపోయినా, సుమారు రు. 50, 60 కోట్లు అయితే తెలంగాణాకు సరిపోతుంది. రాష్ట్రంఅంతటా చేయడానికి పూనుకోవాలి. అదేవిధంగా ఇన్వెస్టి గేషన్‌లో వున్న మైనర్ ఇరిగేషన్‌కు ఎక్కువనిధులు కేటాయించి న్యాయం కలుగజేసి ఆ వైపున ప్రయాణం చేసి మూడు, నాలుగు స్కీములు చేపట్టి ముందుకు సాగవలసిన తక్షణ కర్తవ్యం ప్రభుత్వానికి వున్నది. అందుకు తగిన హామీ ఇవ్వవలసిన అవసరం వున్నది. నీటిపారుదల విషయంలో ప్రత్యేకనిధులు కేటాయించి, అవసరమైన క్లియరెన్స్‌లు జారీచేసి వెంటనే ఈ పథకాలు కొనసాగడానికి కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వం ఉమ్మడిగా కృషి చేయాలి. ప్రజలలో వున్న ఆవేదనను, ఇంకా, అనేక విషయలను సభలో సభ్యులు వ్యక్త పరుస్తున్నప్పుడు, ఏదయినా ఉద్రేకంగా మాట్లాడిన దానికి వెనుకవున్న అవసరాలదృష్ట్యా మాట్లాడుతున్నారని అనుకోవాలి కానీ ఏ ప్రాంతం మీద వున్న ద్వేషం కానీ లేక ఏ ప్రాంతం మీద వున్న వ్యతిరేక భావం కానీ కాదని, దానిని ఇతర సభ్యులు స్వీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇదే సందర్భంగా తెలంగాణా ప్రాంతాల్లో వున్న అనేక సమస్యల మీద అదనంగా వివరాలతో వివిధ సబ్జెక్ట్‌లను ప్రభుత్వానికి అందజేయడానికి తయారుగా వున్నారు. వాటిని పూర్తిగా స్వీకరించి ఫుల్‌ఫిల్ చేయడానికి కావలసిన హామీని యివ్వవలసిందిగా డిమాండ్ చేస్తూ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, ఈనాడు అన్ని రంగాలలో తెలంగాణాకు జరుగు తున్న వివక్షతను సమీక్షించి వివిధ రంగాలకు న్యాయంచేసే ఒక మార్గాన్ని, అవకాశాన్ని శాసనసభ ద్వారా కల్పిస్తారనే ఆశతో ఈరోజు ఈ చర్చలలో నేను పాల్గొంటున్నాను. స్వాతంత్రోద్యమంకు ముందు జాతీయ ఉద్యమంలో తెలంగాణాకు అంటూ ఒక ప్రత్యేక స్థాయిని నిలుపుకున్న విషయం అందరికి తెలుసు. జాతీయ ఉద్యమంలో గ్రామీణ రైతాంగాన్ని సమీకరించి ఆనాడు తెలంగాణా సాయుధ పోరాటంలో సాగించిన ఉద్యమం ప్రపంచ స్థాయిలో పేరు ప్రఖ్యాతులను అందించిన విషయం తెలియనిది కాదు. ఈ సందర్భంగా ఒక మాట చెప్పాలి.. దాశరధి రంగాచార్య ఒక మాట చెప్పారు. తెలంగాణాకు ఏనాడు రాజకీయ ప్రతిపత్తి లేదు. తెలంగాణాకు పోరాట ప్రతిపత్తి వున్నది. తెలంగాణాకు

ఉద్యమ ప్రతిపత్తి వున్నది. తెలంగాణాకు విప్లవ ప్రతిపత్తి వున్నది. తెలంగాణా ఉద్యమాల ద్వారానే జాతీయస్థాయిలో తమకంటూ ఒక చరిత్రను సృష్టించుకుంది. ఇప్పుడు పెద్దలు జానారెడ్డిగారు సుదీర్ఘమైన ప్రసంగంలో కొన్ని విషయాలు తెలియజేయడం జరిగింది. ఏది ఏమయినా 1954వ సంవత్సరంలో భారతదేశంలో భాషా ప్రతిపత్తి ఏర్పడిన విషయం సభ్యులకు కానీ, సభలోవున్న గౌరవ ముఖ్యమంత్రిగారికి కానీ తెలియనిది కాదు. 1955వ సంవత్సరంలో రాజ్యాంగపరంగా, శాసనసభపరంగా తెలంగాణా అభివృద్ధికోసం నీటిపారుదల విషయంలో కానీ, విద్యారంగంలో కానీ, ఉపాధి రంగంలో కానీ వెనుకబడిన తెలంగాణాకు ప్రత్యేకమైన హక్కులు, ప్రత్యేకమైన సదుపాయాలు కల్పించే తీర్మానాలద్వారా అభివృద్ధి జరుగుతుందని తెలంగాణా ప్రజలు ఊహించడం జరిగింది.

భారతదేశంలో స్వాతంత్ర్యం రాకముందు బానిస పేరిట, వ్యాపారంపేరిట భారతదేశంలో 11.0
బ్రిటిస్ సామ్రాజ్యవాదులు ఏవిధంగా ఇక్కడకు వచ్చారో, అదేవిధంగా ఆంధ్రపాలకులు కూడ ఉ.
తెలంగాణా ప్రాంతానికి తమయొక్క ఆర్థిక, సామాజిక, సాంఘిక రంగాలలో తెలంగాణాన్ని వలసప్రాంతంగా చేస్తారని చెప్పి ఆనాడు తెలంగాణా ప్రజలందరూ కూడ నిరోధించారు అధ్యక్షా. సమైక్య ఆంధ్ర పేరిట, సమైక్యవాదం పేరిట తెలంగాణాలో ఉన్నటువంటి ఆర్థిక, సామాజిక, సాంఘిక దోపిడీని, సమైక్య ఆంధ్ర పేరిట ఆనాడు శాసనసభలో తెలంగాణా ప్రజలందరూ కూడ, తెలంగాణాలో ఉన్నటువంటి మహానాయకులు కూడ అంటే తెలంగాణా పేరిట ఉద్యమాలు నడిపిగాని, తెలంగాణా పేరిట ఉన్నటువంటి రాజకీయ అధికారం కోసం ఆలోచించిన వ్యక్తులు కాదు. ఆనాడు తెలంగాణాలో ఉన్నటువంటి మహాకవులు, తెలంగాణాలో ఉన్నటువంటి విజ్ఞానవంతులు, తెలంగాణాలో ఉన్నటువంటి మేధావులు సమైక్య ఆంధ్రనినాదం పేరిట ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్ర శాసనసభ సమైక్య, ఆంధ్రసమైక్య నినాదంపేరిట తెలంగాణాకు జరిగే అన్యాయాన్ని వ్యతిరేకించిన విషయం ఈనాడు జానారెడ్డిగారు చెప్పిన విషయాలనుబట్టి తెలుస్తున్నది. ఈరోజు ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పాలి. మరి ఆ రోజు అనుకొన్నటువంటి ఒప్పందాలు ఏమయినాయి? అధ్యక్షా, మీరు ఖమ్మంజిల్లా నుండి శాసనసభ్యులుగా అనేక సంవత్సరాలుగా ఉన్నారు. ఈరోజు ఏమైంది తెలంగాణాలో "తెలంగాణా కోటి రత్నాల వీణ" అన్నారు. కానీ ఈ రోజు" కోటి బుల్లెట్ల తెలంగాణాగా" మారింది అధ్యక్షా. తెలంగాణాలో ఈరోజు బి.యస్.ఎఫ్., తెలంగాణా ఆర్.పి.యఫ్. తెలంగాణా ఇండో–టిబెటిన్ పోలీస్ బలగాలు, తెలంగాణా సాయుధ పోరాటాలు ఈరోజు అశాంతిని సృష్టిస్తున్నప్పుడు, తెలంగాణా నక్సలైట్‌లు సాయుధపోరాటం ద్వారా తెలంగాణా ప్రాంతానికి న్యాయం కల్పిస్తున్నప్పుడు, తెలంగాణా యువకులు, తెలంగాణా రైతులు ఈరోజు సాయుధ పోరాటంద్వారా ప్రజాస్వామ్య పరిమితికి అవతల సాగుతున్న ఉద్యమాలకు ప్రభావితం అవుతున్నారు అంటే, శాసనసభద్వారా జానారెడ్డిగారు, ఇంద్రారెడ్డిగారు ఇక్కడ ఉన్నటువంటి రాజకీయ పార్టీలు సమైక్యవాదం పేరిట, సమైక్య నినాదానికి ఏమాత్రం దెబ్బ తగలకుండా తెలంగాణాకు న్యాయం జరగాలన్నది తెలంగాణాలో ఉన్న ప్రజానీకం యొక్క ఆశయమని ఈరోజు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. సమైక్యత కావాలి. తెలంగాణాకు న్యాయం జరగాలి. మేమందరం తెలుగుదేశం పార్టీ తరఫున చెబుతున్నాము సమైక్యం కావల్సిందే. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి తెలంగాణా ప్రజలు సమైక్యం కావలసిందే. తెలంగాణాలో ఉన్నటువంటి సమైక్య నినాదం గురించి, తెలంగాణా ప్రాంతంలో నీటిపారుదల ప్రాజెక్టుల గురించి గాని, తెలంగాణా విద్యారంగం గురించి గాని తెలంగాణాలో ఉన్నటువంటి ఉపాధిరంగాల గురించి గాని చర్చ బండలమీద ఈరోజు చర్చ జరుగుతున్నది. "ఏమయ్యా,

మీరు తెలంగాణా ఎం.ఎల్.ఏ.లు అంట కదా, ఏమి జరుగుతున్నదయ్యా, మా గ్రామాలలో వస్తే మీ సంగతి చూస్తామయ్యా, మీరు తెలంగాణా ఎం.ఎల్.ఏ.లను ఎందుకు ఎన్నుకొన్నారు అయ్యా" అని.

اگر کوئی منسٹر ویراتی چائے پلا دے یا بریانی کھلا دے یا چیف منسٹر آپ لوگوں کو چائے یا دودھ پلادے تو آپ لوگ بک جاتے ہیں۔ یہ باتیں باہر لوگ کہہ رہے ہیں۔

తెలంగాణా రాజకీయనాయకులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు అల్పసంతోషులని ఈరోజు మా వెనుక ఉన్న ప్రజానీకం నిందిస్తున్నారని మీకు మనవి చేస్తున్నాను అధ్యక్షా. తాత్కాలిక ప్రయోజనాలు కోసం, రాజకీయ అధికారం కోసం మేము లాలూచీ పడుతున్నటు వంటి అంశాన్ని మా వెనక ఉన్న తెలంగాణా ప్రజలు, మా వెనుక ఉన్న విద్యార్థులు, మా వెనుక ఉన్న రైతాంగం, మా వెనుక ఉన్న ప్రజానీకం నిందించే పరిస్థితి ఉంది. ఈ అంశానికి చెందిన రెండు మాటలు చెప్పాలి. అధ్యక్షా, 1956లో మనం అందరం కూడ తెలంగాణా యొక్క ఆదాయం ఒక ఒప్పందం ప్రకారంగా తెలంగాణాలో ఉన్నటువంటి అంటే రాష్ట్రసమగ్ర అభివృద్ధికోసం ఖర్చు చేసే వనరులనుండికాకుండా ఈరోజు తెలంగాణాలో ఉన్న మొత్తం ఆదాయం ఏవరేజ్‌గా 44 శాతం రాష్ట్రానికి వచ్చే పరిస్థితి ఉంది. తెలంగాణాకు చెందిన అన్నిరంగాలలో ఖర్చు పెట్టింది కేవలం 24 శాతం మాత్రమేనని ఈరోజు గౌరవ నీయులు ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఈరోజు తెలంగాణా శాసనసభ్యులకు ఇచ్చిన సమాచారం ఏవిధంగా ఉందో చూడండి అధ్యక్షా.

تلنگانہ کے تعلق سے پیپر میں جو سماچار آتے ہیں آپ اسپیکر صاحب پڑھ کر دیکھئے۔

తెలంగాణా మీద చర్చ జరగుతుంటే, తెలంగాణాశాసనసభ్యులకు ఇచ్చిన సమాచారం తెలంగాణా సమైక్య నినాదాన్ని దెబ్బతీస్తుంది. అనేక సంత్సరాలుగా రాష్ట్రప్రధాన కార్యాలయాలలో ఉన్నటువంటి అధికారులు లోపభూయిష్టంగా, కుట్రతో, కుతంత్రాలతో కావాలనే, తెలంగాణా ప్రాంతాన్ని సర్వనాశనం చేయడంకోసమే తెలంగాణాకు చెందిన మంత్రివర్యులకు, ముఖ్యమంత్రిగారికి అందిస్తున్న సమాచారం మొత్తం సభనే తప్పుదారి పట్టించే విధంగా ఉంది. నేను ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను అధ్యక్షా, మీరు అనుకుంటే ఈరోజు రాష్ట్రప్రభుత్వానికి అందిన సమాచారం పైన నిజానిజాలు తేల్చడం కోసం, నిగ్గుతేల్చడం కోసం తెలంగాణా శాసనసభ్యులతో కూడిన ఒక కమిటీని నియమించాలి. మేము నిరూపిస్తాము. "ఇది నూటికి నూరుశాతం తప్పుల తడక. తెలంగాణాన్ని దగా చేసే సమాచారం" అని. 1982 సంవత్సరం నుండి 1991 సంవత్సరం వరకు 15 లక్షల హెక్టారుల తెలంగాణా ప్రాంతానికి నీరు అందించడం కోసం చేపట్టిన ప్రాజెక్టుల విషయం చూస్తే, కాగితాలమీదే నీరు ప్రవహింపచేస్తున్నారు అధ్యక్షా. కాగితాల మీద ఈవిధంగా తప్పుడు సమాచారాన్ని ఇచ్చి, తెలంగాణా శాసనసభ్యులను ఏవిధంగా గౌరవిస్తున్నారో, రాష్ట్రప్రభుత్వం తెలంగాణాకు ఏవిధంగా న్యాయం చేయాలనుకొంటున్నదో వారు అందించిన సమాచారాన్ని మీరు ఒక్కసారి చూసిన తరువాతనే అధ్యక్షా ఒక మాట చెబుతాను అధ్యక్షా. Irrigation facilities at page No. 2 - from where this information you furnished? Would the Hon'ble Chief Minister be in a position to tell what is the source of this information? Whether the Chief Minister be in a position to give the information? అదేవిధంగా పేజీ నంబరు 3లో they said about

**source-wise net irrigation area.** ఈరోజు రాష్ట్రప్రభుత్వం శాసనసభకు అందించిన సమాచారం ఎక్కడనుండి వచ్చింది, ఏ ఇన్‌ఫర్మేషన్ బ్యూరోనుండి వచ్చింది, ఏ శాఖనుండి వచ్చింది, సోర్స్ ఏమిటో తెలియచెప్పలేదు అధ్యక్షా. అన్ని శాఖలకు సంబంధించిన సమాచారానికి సోర్స్ ఉండాలి అధ్యక్షా. కాని ఇక్కడ సోర్స్ "నిల్". ఈ విధంగా అన్ని బడ్జెట్‌లలోనూ ఏదో కాకమ్మ కథలు చెప్పి మోసగిస్తున్నారు. నేను ముఖ్యమంత్రిగార్ని అడుగుతున్నాను దీని విషయంలో సీరియస్‌గా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఒక్కటే మనవి చేస్తున్నాను అధ్యక్షా, ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి. ఈ ప్రభుత్వాన్ని అనదలచుకోలేదు. తెలంగాణా ప్రాంతానికి జరుగుతున్నటువంటి విషయాలలో వాస్తవాలు తెలుసుకోవాలి.- ఏదో ఆవేశపూరితమైన ఉపన్యాసములు చేసి, సమైక్య నినాదాన్ని దెబ్బ తీయడంకోసం తెలుగుదేశం పార్టీ ఇక్కడకు రాలేదని నేను విశ్వాసంతో చెబుతున్నాను. ఏ ప్రభుత్వం అయినా ఒక సోర్స్ ఆధారంగా సమాచారాన్ని అందించవలసిన అవసరం ఉంది. ఒక సోర్స్‌లేకుండా ఇప్పటికే రాజకీయ, ఆర్థిక, సాంఘికపరమైన మరియు శాంతిభద్రతల పేరిట తెలంగాణా అనేక ఒత్తిడులను ఎదుర్కొంటున్న సందర్భంగా తెలంగాణా సమైక్యత గురించి శాసనసభలో చర్చ జరుగుతుంటూ తెలంగాణా గురించి అందిచిన సమాచారం గురించి కొందరు సోదరులు అడుగుతున్నారు; "ఏమండీ ఇంద్రారెడ్డిగారు మీరు తెలంగాణా, తెలంగాణా అంటున్నారు. లెక్కలు అందించిన తరువాత కూడ. తెలంగాణా కంటె ఆంధ్రప్రాంతం వెనుకబడి ఉన్నది "అంటున్నారు. మీరు ఇచ్చిన సమాచారం ప్రకారంగా కోస్తా జిల్లాలు బ్రహ్మాండంగా వెనుకబడి ఉన్నాయి, తెలంగాణా ప్రాంతం బ్రహ్మాండమయిన పురోభివృద్ధిలో ఉందని చెప్పి మా విద్యాధరరావుగారు, డెప్యూటీలీడరు నన్ను ప్రశ్నించడం జరిగింది. మీరు తెలంగాణా గురించి చర్చించవలసిన అవసరం లేదు అంటున్నారు అధ్యక్షా. ఇలాంటి సమాచారం వల్ల మళ్లీ మన సమైక్య విధానాన్ని దెబ్బ తీసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టకూడదని మనవి చేస్తున్నాను అధ్యక్షా. అంశానికి వచ్చినట్లయితే అధ్యక్షా, జానారెడ్డిగారు చెప్పినదాంట్లో వెళ్లకుండా ఒకటిమాత్రం ప్రస్తావిస్తాను అధ్యక్షా, సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో తెలంగాణా పంచవర్షప్రణాళికల నుండి, రాష్ట్రవార్షిక ఆదాయం నుండికాని, ప్లాన్ మరియు నాన్-ప్లాన్ గురించి గాని తెలంగాణా నీటిపారుదల ప్రాజెక్టులకోసం, టెలికమ్యూనికేషన్స్ కోసం, రహదారులకోసం అభివృద్ధిపరచడం కోసం ఆనాడు 1962వ సంవత్సరంలో ఖర్చు చేయవలసిన, కేటాయించిన వనరులు కాకుండా, అంచనాలను ఆనాటి అధికారులు తయారు చేయకుండా నీటిపారుదల ప్రాజెక్టులమీద సాంకేతికపరమైన అవగాహన లేకుండా, తెలంగాణా సాగునీటికి కేటాయించిన దాదాపు 25 కోట్ల రూపాయలను ఆంధ్రప్రాంతానికి ఖర్చుచేయడం జరిగింది. దీనివిషయంలో 1969లో కేంద్రప్రభుత్వం భార్గవకమీషను 11·10
నియమించడం జరిగింది. 25 కోట్లు కాదు. 1962-63 సంవత్సరంలో తెలంగాణా ఉ·
నీటిపారుదల కోసం, తెలంగాణా వైద్యరంగం కోసం, తెలంగాణా విద్యారంగంకోసం, గ్రామీణాభివృద్ధికోసం, తెలంగాణా అభివృద్ధికోసం న్యాయంగా రావలసింది 49కోట్ల రూపాయలనీ, అవి తెలంగాణేతర ప్రాంతాలకు తరలించడం జరిగిందనీ తెలియజేయడం జరిగింది. ఈరోజు వనరులలో 1/3 వంతు, 1/3 వంతు అంటూ ఒక ఊతపదం అయిపోయింది. 1956వ సంవత్సరంలో రాష్ట్రంలో తెలంగాణా జనాభా 34 శాతం ఉంటే 1961 సంవత్సరంలో 35 శాతం, 1971లో 36 శాతం, 1981లో 38 శాతం, 1991లో 48 శాతం ఉంది. భూమి విస్తీర్ణం 42 శాతం ఉంది. అలాగే ఆదాయంలో 42 శాతం ఉంది. కేవలం 6 1/2 సంవత్సరాల తెలుగుదేశ ప్రభుత్వపాలనలో తెలంగాణాలో 6 లక్షల

విద్యుత్ కనెక్షన్లు యిస్తే 3 లక్షల 72 వేలు వ్యవసాయరంగానికి రామారావుగారి ప్రభుత్వం యిస్తే సగటున 8 శాతం అభివృద్ధి రంగాలలో కేటాయింపు పెరిగింది. కాని ఈ 35, 40 సంవత్సరాల కాలంలో ప్రణాళికల నుంచి గాని, వార్షిక ఆదాయం నుంచి గాని 17 శాతం లేక 18 శాతం మాత్రమే రాష్ట్రప్రభుత్వం ఖర్చుచేయడం జరుగుతోందని మనవి చేస్తున్నాను. ఇది అన్యాయం. ఈ విధంగా ఎన్నిరోజులు ఓపిక పట్టాలి? అంటే ఏదో ప్రత్యేక తెలంగాణా ఉద్యమం చేయాలని కాదు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం ఈ వాస్తవాల పైన వివిధరంగాలలో జరుగుతున్న అంశాలపైన సమీక్షించి సదవగాహనతో ముందుకు రావాలి. నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు చేపట్టాలి. తెలంగాణాకు న్యాయం చేయాలి. ఈ విషయాలపై తెలంగాణా పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు అందరూ ప్రధానమంత్రి శ్రీ పి.వి. నరసింహారావుగారికి ఒక రిప్రెజెంటేషన్ యివ్వడం జరిగింది. మా పార్టీ తరఫున నుంచి కూడ 14 మంది జానారెడ్డిగారు ఘోరం కన్వీనరుగా రిప్రెజెంటేషను యిచ్చాం. ఈ విధంగా తెలంగాణా ప్రాంతంలో... అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు వెళ్ళిపోతున్నారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు రెండు నిముషాల్లో వస్తారు. మేము నోట్ చేసుకుంటున్నాము.

ఛైర్మన్:- వస్తారని చెప్పారు. మీరు కంటాన్యూ చేయండి. చాలామంది మాట్లాడ వలసినవారున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- అధ్యక్షా, తెలంగాణా అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారు. వివిధశాఖల మంత్రులుంటే పాయింట్స్ చెప్పినపుడు సమాధానం చెబితే, ప్రజలలో అనుమానాలకు తావులేకుండా వుంటుంది. మంత్రులు సీరియస్‌గా తీసుకోకపోతే ఈ ప్రభుత్వం ఏ రకంగా సీరియస్‌గా వుంటుంది అధ్యక్షా? ఆరోగ్యశాఖ గురించి మాట్లాడదామంటే ఆరోగ్యశాఖామంత్రిగారు ఏరీ? ఆర్.అండ్.బి. గురించి మాట్లాడదామంటే దివాకరరెడ్డి గారేరి? దయచేసి వారిని పిలిపించండి. మంత్రులందరూ ఈనాడు ప్రాంతీయ తత్వానికి అవకాశం లేకుండా, అనుమానాలకు తావులేకుండా మంత్రులు సభలో చెబుతున్నవి నోట్‌చేసుకుని, ముఖ్యమంత్రిగారు సమగ్రంగా సమాధానం చెప్పాలి. తమరు ఆ విధంగా రూలింగ్ యివ్వాలి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- గౌరవసభ్యులు ఈ అంశంపై లేవనెత్తిన అంశం గురించి చెప్పాల్సిన బాధ్యత విషయంలో కాదనడం లేదు. అంగీకరిస్తాను. Collective responsibility of the Cabinet. As a Member of the Cabinet it is my bounden duty on behalf of everybody, as everybody taken on behalf of others. నోట్ చేసుకుంటున్నాము. ముఖ్యమంత్రిగారు స్వయంగా కూర్చుని ఇక్కడే ప్రతి అంశంమీద నోట్స్ ప్రిపేర్ చేసుకున్నారు. రెండునిముషాలు బైటకు పోతే దానికి ఇంత సమస్య ఏమిటి?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- ముఖ్యమంత్రిగారు వుంటే బాగుంటుందని మా ఉద్దేశం.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- అధ్యక్షా, ఇది చాలా సీరియస్ అయిన అంశం. ఆంధ్రగానీ, తెలంగాణా గానీ, రాయలసీమ గానీ ఈ మూడు సమస్యలమీద

మాట్లాడుతున్నప్పుడు ఏ ఏ డిపార్టుమెంట్సులో ఎక్కడెక్కడ అన్యాయం జరిగిందో ఆ సంబంధిత మంత్రిగారు ఉండి వాటిని నోట్ చేసుకుని రెక్టిఫై చేయడానికి, చేయవలసిన బాధ్యత ఉంది. అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యమంత్రిగారు ఒక్కరే కూర్చుని సమాధానం చెబితే సరిపోదు. సీరియస్‌గా తీసుకోండి. దయచేసిఅందరు మంత్రులను పిలిపించండి. రెక్టిఫై చేసి సమగ్రమైన ఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడాలి. దీనిపైన అవసరమైతే రూలింగు ఇవ్వండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, మాకు తెలుసు. 1988 సంవత్సరంలో యిదే సమస్యమీద యిదే శాసనసభలో ప్రస్తావించడం జరిగింది. అప్పుడు నేను I had initiated discussion on this issue. వివరాలు నోట్ చేసుకుంటున్నాము. ముఖ్యమంత్రిగారు వివరంగా జవాబిస్తారు. ఎక్కడైనా ఒమిట్ అయితే మీరు సప్లిమెంటరీ అడుగుతారు. తప్పకుండా వాటికి జవాబిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- ముఖ్యమంత్రిగారు విని నేను చెప్పిన అంశాలలో కనీసం ఒక్కటన్నా.. సబ్జెక్టుకు వస్తాను. ఒక్క వాక్యం వినిపించాలి. Regarding surpluses and diversion of funds of Telangana an eminent economist Prof. Ch. Hanumantha Rao, Former Chairman of the Agricultural Price Commission and Member of the Central Planning Commission has opened "there have been complaints that the Telangana Region has not got its due share in the public expenditure of Andhra Pradesh has been confirmed by the Comptroller and Auditor General of India Mr. K. Lalith and Justice V. Bhargava that the Telangana surpluses have been diverted for expenditure to the Andhra Region. అందుకనే భార్గవకమిషనులో అంతా మేధావులు. తెలంగాణా గురించి చెప్పినా ఆంధ్రా గురించి చెప్పినా రాజకీయ నాయకులు అంతా పొలిటికలైజ్ చేస్తారు. కాని ప్రొఫెసర్ హనుమంతరావుగారు విజ్ఞానవంతుడు. ఆయన చెప్పడం జరిగింది. తెలంగాణా ప్రాంతంలో ఒకసారి మనం నీటిపారుదల విషయం చూస్తే, మొత్తం కృష్ణానది తెలంగాణాలో సుమారు 69 శాతం పరీవాహక ప్రాంతం ఉంది. 69 శాతం అంటే .. తెలంగాణాలో రమారమి 79 శాతం ప్రాంతం కృష్ణానది కర్నాటక నుంచి కోస్తాకు పయనం చేస్తోంది.

ఈరోజు తెలంగాణా ప్రాంతానికి అనేక ఒప్పందాలద్వారా న్యాయంగా రావలసింది
21 శాతం మాత్రమే. కాని 35,40 సంవత్సరాల రాష్ట్రప్రభుత్వ పరిపాలనలో కేవలం
12 1/2 శాతం మాత్రమే సగటున ఈ కృష్ణానది తెలంగాణాకు రావడం లేదు. అదేవిధంగా 11.20
గోదావరి చూస్తే 81 శాతం నదీపరివాహక ప్రాంతం. మహారాష్ట్ర, తెలంగాణా జిల్లాల్లోఉ. గానీ, కోస్తా జిల్లాల్లోగానీ ఉంటుంది. తెలంగాణా ప్రాంతానికి కృష్ణా, గోదావరి నదిజలాలు కావాలని అనడం లేదు. ఇవి ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలలో ఈ ప్రాంతం ఉంది కాబట్టి కనీసం వారికి త్రాగేనీటి కయినా, వాటిని వినియోగించడానికి వేగా చర్యలు తీసుకోవలసి ఉంటుంది. తెలంగాణా ప్రాంతంలోని కొన్ని ప్రాంతాలలో ఇంతవరకు సుమారు 4, 5 కిలోమీటర్లు వెళ్లి నీరు

తెచ్చుకునే దౌర్భాగ్యపరిస్థితి ఉందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు గోదావరి, కృష్ణా ప్రాంతాలలో మనకు న్యాయంగా రావలసిన వనరులు కేటాయించక తెలంగాణా జిల్లాలకు అన్యాయం జరిగిందని కూడా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను.

1974 సంవత్సరంలో ఇంటర్ రాష్ట్ర ఒప్పందం ప్రకారం ఈరోజు గోదావరి, కృష్ణా జలాల్లో మేజర్ ప్రాజెక్టులకు న్యాయం జరగని పరిస్థితి ఉంది. మీడియం ఇరిగేషన్‌లో కూడా ఇంటర్ రాష్ట్ర ఒప్పందం ప్రకారం 35 మీడియం ఇరిగేషన్ పథకాలు తెలంగాణా ప్రాంతంలో మొదలు పెడతామని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇందుకోసం కేవలం రు.150 కోట్లు ఖర్చుపెట్టవలసి ఉంటే, 1974 సంవత్సరం నుండి ఇంతవరకు కేవలం 20 కోట్లు, మొత్తం 135 మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులకు 55 కోట్లు మంజూరు చేసి, తెలంగాణాకు రు. 20 కోట్లు మాత్రమే మంజూరు చేయడం జరిగింది. తెలంగాణాలో 13 ఇరిగేషన్ ప్రాజెక్టులకు 6 మీడియం ఇరిగేషన్ ప్రాజక్టులు తీసుకోవడం జరిగింది. వీటికి కూడా చాలేచాలని పరిస్థితిగా రు. 150 కోట్లు అవసరం ఉంటే 6 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. ఈ విధంగా తెలంగాణాలోని నీటి ప్రాజక్టులకు, ఈవిధంగా అన్యాయం జరిగిందని సూచనప్రాయంగా మనవి చేస్తున్నాను. 13 మీడియం ఇరిగేషన్ పథకాలకూ కూడా ఈ సంవత్సరం బడ్జెట్ చూస్తే 77కోట్ల రూపాయలు ఇవ్వవలసి ఉండగా, కేవలం రు. 3 కోట్ల రూపాయలు మాత్రమే ప్రభుత్వ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ఈ ప్రాంతానికి ఇందుకోసం రు.14 కోట్ల రూపాయలు ఖర్చుచేయాలని నిర్ణయించడం జరిగింది. మూడు సంవత్సరాల కాలంలో ఈ ప్రభుత్వం కనీసం రు. 50 లక్షలు కూడా ఈ మీడియం ఇరిగేషన్ పథకాలకు ఖర్చు చేయలేక పోయింది. ఇదేకాకుండా ఒక విషయం చెప్పాలి.

విద్యుత్‌రంగం చూస్తే ఖమ్మంజిల్లాలో నల్గొండ, వరంగల్ జిల్లాల్లో బొగ్గుగనులు వున్నాయి. విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి చాలా అనుకూలమైన ప్రాంతం. అయితే ఈ విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని పక్కకు పెట్టి నూతన ప్రాజెక్టులు చేపట్టడం జరిగింది. ఎక్కడ బొగ్గు ఉంటుందో, ఎక్కడ జలవనరులు ఉంటుందో ఆ ప్రాంతంలో విద్యుత్ ప్రాజెక్టులు నిర్మించవలసిన అవసరం ఉంది. ఖమ్మం జిల్లాలోగానే, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లోగానే బొగ్గుగనులు, భారతదేశం మాత్రమే కాక పూర్తి ఆసియా ఖండాన్నే ఆర్థికరంగంలో ప్రభావితం చేశాయి. ఖమ్మం, నల్గొండ, ఆదిలాబాద్ బొగ్గుగనుల గురించి ప్రభుత్వానికి తెలియంది కాదు. ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న నాయకులకు తెలియంది కాదు. కేవలం థర్మల్ ప్రాజెక్టులకు సంబంధించి 1992-93లో నెల్లూరు, విశాఖపట్నంలకు 1000 ఎం.వి. ఉత్పత్తిచేసే ప్రాజెక్టులను రాష్ట్రప్రభుత్వం ఆమోదించడం జరిగింది. ఎందుకు ఖమ్మం, ఆదిలాబాద్‌లో గానీ — అక్కడ బొగ్గు అవసరం ఉంది. వైజాగ్‌లో, కానీ అదేవిధంగా తీసుకురండి ఇక్కడకు కూడా. ప్రాజెక్టులు ఇక్కడకు కూడా రానివ్వండి. తెలంగాణా ప్రాంతంలో ముడిసరుకులు. ఇతర ఉత్పత్తులకు చెందిన రంగాలకు అవకాశం ఉండగా ఎందుకు ఏ కార్యక్రమం కూడా చేపట్టలేదో ఒక్కసారి చెప్పవలసిన అవసరం ఉంది. మీకు ఒక విషయం, ఈ సందర్భంగా, బొగ్గు కొత్తగూడెం, రామగుండంలలో సుమారు 1992-93 సంవత్సరంలో మనకురు. 7 కోట్ల 87 లక్షలు ఈ ప్రాజక్టు ఇంప్రూవ్‌మెంట్ కోసం ఎం.వి. ఉత్పత్తి పెంచడంకోసం ఖర్చుచేయవలసి ఉండగా ఈ బడ్జెట్‌లో 1కోటి 20 లక్షలు తగ్గించడం జరిగింది. నెల్లూరు ప్రాజక్టుతో కలుపుకొని

రమారమి 1992–93 సంవత్సరం నెల్లూరు ప్రాజెక్టుకు – అసంపూర్తిగా మిగిలిపోయిన ప్రాజెక్టులు కలుపుకొని రు. 2 కోట్ల రూపాయలు మాత్రము ఈ ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తిచేసే ప్రాజెక్టులకు ఖర్చుచేయడం జరిగింది. ఎలోకేషన్‌లో అని మనవి చేస్తున్నాను. మనకున్న పరిస్థితిని బట్టి ఇక్కడ ఇంకో విషయం చెప్పాలి.

తెలంగాణా ప్రాంతంలో ముఖ్యంగా విద్యారంగం చూస్తే గతంలో రాష్ట్రప్రభుత్వ విద్యామంత్రిగా పనిచేసే అవకాశం నాకు కూడా కలిగింది. ఇక్కడ ఒకమాట చెప్పవలసిన అవసరం ఉంది. తెలంగాణా ప్రాంతంలో వున్న విద్యా సంస్థలు, హైదరాబాదు కేంద్రంగా వున్న విద్యాసంస్థలు కాకుండా తెలంగాణా గ్రామీణ ప్రాంతాలలో ఈ సంస్థలలో ఉన్న లొసుగులను సరిచేయడం కోసం గతంలో తెలంగాణా శాసనసభ్యులతో కూడిన కమిటీని శ్రీ రామారావుగారితో చర్చించి ఈ లోపాలను సవరించాలని, ఈ ఇంబ్యాలెన్స్ సవరించాలని ప్రయత్నం చేయగా కరీంనగర్, నల్గొండలలో ప్రభుత్వపరంగా కళాశాలలు మంజూరు చేయడం జరిగింది. అదేకాకుండా విశ్వవిద్యాలయ స్థాయి ఎడ్యుకేషన్ అంటే సుమారు తెలంగాణాలోని కరీంనగర్ ప్రాంతంలో గ్రామీణ విశ్వవిద్యాలయంగానే అంబేద్కర్ విశ్వవిద్యాలయం గాని మెదక్, రంగారెడ్డి, లేదా మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఏదో ఒక ప్రాంతంలో ఈ విశ్వవిద్యాలయం తీసుకురావడానికి ప్రభుత్వానికి సలహా యిచ్చాము. తెలంగాణాలో తక్షణమే విద్యా అవసరాలకోసం నాలుగు విశ్వవిద్యాలయాల ఏర్పాటుకోసం గత ప్రభుత్వం ప్రయత్నం చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం కూడా నాలుగు విశ్వ విద్యాలయాలు చేయాలని మనవి చేస్తున్నాను.

వైద్యరంగం విషయం చూస్తే ఎక్కడచూసినా తెలంగాణా ప్రాంతంలో హాస్పిటల్స్ గురించి అడిగితే ప్రభుత్వం కేవలం 122 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు యివ్వడం జరిగింది. వాటికి భవనాలు, డాక్టర్లను నియమించే కార్యక్రమంగానే, మందులు గానే తెలంగాణా బడ్జటు చూస్తే సుమారు 9 శాతం టోటల్ ఎలోకేషన్‌లో తెలంగాణా ప్రాంత వైద్య, ఆరోగ్య రంగానికి ఈ బడ్జెట్‌లో యివ్వడం జరిగింది. ఈ విధంగా మాట్లాడుతుంటే ఎన్నిగంటలయినా మాటాడుతుండవచ్చు. అందుకని వీటిని చిత్తశుద్ధితో అమలు జరపాలని దీనికి పరిష్కారమార్గం కనుగొనవలసిన అవసరం ఉంది. తెలంగాణా ప్రాంతపు అభివృద్ధికి తెలుగుదేశం పార్టీవారు గాని, అన్ని రాజకీయ పార్టీలు, తెలంగాణా ప్రాంతంలో జరుగుతున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక సమస్యల గురించి ఆలోచించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. నీటిపారుదల రంగాన్ని కూడా తక్షణమే సవరించవలసిన అవసరం ఉంది. అది అన్ని రాజకీయ పార్టీల నైతికబాధ్యత అని మనవి చేస్తున్నాను. దీనిని విస్మరిస్తే తెలంగాణా ప్రజలు క్షమించరని మనవిచేస్తున్నాను. రాజకీయాలకు అతీతంగా, సిద్ధాంతాలకు అతీతంగా అన్నిపార్టీలవారు దీనిని గురించి చర్చించాలని మనవి చేస్తున్నాను. నీటిపారుదల ప్రాజెక్టులు, విద్యారంగంలో యిచ్చిన సమాచారం ప్రకారం ఈ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. తెలుగుదేశం పార్టీగానే, భారతీయ కమ్యూనిస్ట్ పార్టీగాని, బి.జె.పి. గాని, ఎమ్.ఐ.ఎమ్. గాని అన్ని రాజకీయపార్టీల తెలంగాణా శాసనసభ్యులతో కూడుకున్న కమిటీని కానిస్టిట్యూట్ చేయండి. ఈ లెక్కలు తప్పుడు లెక్కలని నిరూపిస్తాను. తెలంగాణా ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలను గురించి చర్చించడానికి ఒక కమిటీ వేయండి. ప్రధానమంత్రిగారికి తెలంగాణా ప్రాంతంలో జరుగుతున్న అన్యాయాలను సరిదిద్దడంకోసం, జరుగుతున్న అన్యాయాలను సవరించడం కోసం కేంద్రప్రభుత్వానికి ఒక తీర్మానాన్ని పాస్ చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

తెలంగాణా ప్రాంతంలో కేవలం రంగారెడ్డి, హైదరాబాద్‌లలో డైరీ కార్పొరేషన్ ఉంది ఉన్న డైరీ కార్పొరేషన్‌కు వనరులు తక్కువ అని చెప్పి అధికారులు కుట్రతో డైరీని మూసివేసే ప్రయత్నం చేస్తున్నారు· తెలంగానా ప్రాంతంలో రంగారెడ్డి, నల్గొండ జిల్లాలలో ఏక్కైక డైరీ యూనియన్ అయిన మదర్ డైరీకి అప్పుజెప్పి దానికి పూర్తిస్థాయి గుర్తింపు యివ్వాలని మనవి చేస్తున్నాను తెలంగాణా ప్రజల బాగోగులు చూడడంకోసం తక్షణమే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది· ఇందుకోసం తెలంగాణాలో ఉన్న అన్ని రాజకీయపార్టీలు ప్రభుత్వంమీద వత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉంది·

تلنگانہ والے بھاشن دے کر بھاگ جاتے ہیں۔ بھاشن میں ہم کو بھروسہ نہیں ہے کچھ کرنے میں کچھ کرکے دکھانے میں سرکار کو آگے بڑھنا چاہیئے۔ نہیں کریں تو ہم سنگھرش کرینگے یہ سرکار کو نہیں چلانے دینگے۔ یہ سرکار کو ہم سنگھرش کر کے لائینگے کہکر بول رہے ہیں۔

1·30 శ్రీ పి జగపతిరావు:– అధ్యక్షా, గత కొన్ని రోజులుగా, వెనుకబడ్డ తెలంగాణా ప్రాంత అభివృద్ధి విషయంగా చర్చలు జరపాలని కేంద్రప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన మెమోరాండం పైన ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని, తెలంగాణా హక్కుల పరి రక్షణ జరుగలేదని తెలంగాణాకు న్యాయపరంగా రావలసినటువంటి వాటా రాలేదని, తెలంగాణా అభివృద్ధికుంటుపడిందని చెప్పడం జరిగింది· 1969–70 భార్గవకమీషన్ లెక్కలు తేల్చిన నాటినుంచి నేటివరకు గత 22 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రణాళిక, ప్రణాళికేతర నిధులు, రాష్ట్రవనరులు, రాష్ట్ర పెట్టుబడులు, కేంద్ర పెట్టుబడులు, కేంద్ర బడ్జెటరీ ఎలోకేషన్స్, గ్రాంటు–ఇన్–ఎయిడ్, లోన్స్, అసిస్టెన్స్, డ్రౌట్ ఫండ్స్, వరదలకు విడుదల చేసినటువంటి డబ్బులు, విదేశీ రుణాలు, మనరాష్ట్రంలో సేకరించిన రుణాలు, వగైరా మొత్తం లెక్కలుతీసి, తెలంగాణా ప్రాంతానికి దాదాపు 10,000 కోట్ల రూపాయల అన్యాయం జరిగిందని చెబితే చాలామందికి ఆశ్చర్యం కలుగుతుంది· వీటి వివరాలు ఇక్కడ చెప్పబోతున్నాను· ప్రెస్‌కు నేను మొట్టమొదటిసారిగా ఈ విషయం తెలియజేసినప్పుడు అయ్యా, మీరు మరొకసారి ఆలోచనచేసి చెప్పండి· ఇది 10 వేల కోట్లా, 100 కోట్లా, 1000 కోట్లా అని వారు అడిగినప్పుడు నాకే అనుమానం వచ్చింది· నేను మాట్లాడుతున్నది నిజమా అన్న అనుమానం కలిగింది కాని ఐదవ ప్లాను నుండి ఎనిమిదవ ప్లాను వరకు రాష్ట్రఅభివృద్ధి పై జరిగిన ఖర్చు రు· 23,000 కోట్ల నుండి రు· 25,000 కోట్ల వరకు ఉంటుందని తేలింది· రాష్ట్రబడ్జెటు ద్వారా చూపిన ఖర్చుతోపాటు అప్పులు కూడా జమ చేస్తే, దాదాపు రు· 35,000 కోట్ల అంచనా వస్తున్నది· మనరాష్ట్రంలోని రాబడ్జి, అంతర్జాతీయ సంస్థలు ద్వారా సేకరించిన అప్పు, కేంద్రంద్వారా సేకరించిన డబ్బు, మొత్తం లెక్కలోకి తీసుకొని, సమగ్రమైన నివేదిక ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది· మరి నిన్న, మొన్న సభముందు ప్రభుత్వం ఒక డాక్యుమెంటు పెట్టింది· దీని విషయంగా నేను చాలా విచారిస్తున్నాను· చాలా బాధపడుతున్నాను· ఈ పద్ధతి నా ఉద్దేశ్యంలో వ్యాఖ్యానికి దిగేవాళ్ళ తప్పుడు డాక్యుమెంట్లు తయారు చేసినట్లుంది· ఆకలితో మాడి, నీడలేక, గూడు లేక, ఎన్నో ఏళ్ళతరబడి అన్యాయానికి గురైన తెలంగాణా ప్రజలు న్యాయం చెయ్యమని చెప్పి దరఖాస్తు పెడితే, ఒక తప్పులతడిక డాక్యుమెంటు సభముందు పెట్టి, ప్రభుత్వం వ్యాఖ్యానికి తయారుకమ్మని మూడుప్రాంతాల వారిని పురికొల్పుతున్నది· కాబట్టి, నేను

బాధ పడుతున్నాను. అది ఎవరు తయారుచేసినా, బాధ్యతగల మనుషులు చేయవలసింది కాదని చెప్పి నేను సభకు మనవి చేస్తున్నాను. ఎందుకంటే, ఈ రోజు నేను సభకు ప్రణాళికలకు సంబంధించిన పుస్తకాలు తీసుకురాలేదు. ప్రతివిషయం నేను చెప్పినదానికి డాక్యుమెంట్స్ సాక్ష్యాధారాలతో నేను చూపిస్తాను. ఈరోజు నేను 4వ ప్లాను, 5వ ప్లాను, 6వ ప్లాను, 7వ ప్లాను, 8వ ప్లానుల డాక్యుమెంట్లలోని వివరాలను, తమరు పర్మిషన్ ఇస్తే బయటపెడతాను. పుస్తకాలు మోయలేనంత బరువు ఉన్నాయి కాబట్టి నేను ఇక్కడకు తీసుకురాలేకపోయాను. రాష్ట్రంలో ఇరిగేషనుకు సంబంధించిన వివరాలు, బోర్డ్సు ప్రచురించిన డాక్యుమెంట్ల ద్వారా తీసిన వివరాలే చెబుతున్నాం. మేము ఎవరం కూడా సొంతంగా లెక్కలు సృష్టించలేదు అని మీకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ప్రభుత్వం మాముందు ఉంచిన ఈ డాక్యుమెంటు ఒక క్వశ్చనబుల్ డాక్యుమెంటు అని సభకు, మా సోదరులు కోస్తాప్రాంతం, రాయలసీమ ప్రాంత సభ్యులకు, ప్రెస్‌కు, అందరికి మనవిచేస్తున్నాను. ఈ డాక్యుమెంటుద్వారా వారిని వ్యాజ్యానికి దించినట్లుగా ఉందని చాలా బాధపడుతున్నాను. అదిఒక్కటే కాదు అధ్యక్షా, తెలంగాణాకు సంబంధించి నటువంటి విషయం ఏదైనా న్యాయం కోరినప్పుడల్లా అది ప్రత్యేక తెలంగాణా కోరినట్లుగా చిత్రీకరించడం అనవాయితీ అయిపోయింది. ఇది చాలా శోచనీయమైన విషయం. అభివృద్ధి గురించి మాట్లాడితే అది ప్రత్యేక తెలంగాణా అంటారు. లెక్కలు చెప్పండి అని అడిగితే ఇతర ప్రాంతం వాళ్లకు అన్యాయం చేసినట్లు చిత్రీకరిస్తారు.

ఈ సందర్భంగా ఒక పేపరులో వచ్చిన విషయం సభదృష్టికి తెస్తున్నాను. పేపరు పేరు అవసరం లేదు కాని, లీడింగు పేపర్ అని చెప్పగలను. దీనిలో రాసింది చాలా బాధా కరంగా ఉంది. ఈ రోజు చర్చ వాస్తవంగా పేదరికంలో మగ్గుతున్న తెలంగాణా ప్రజలకు న్యాయం చెయ్యమని కోరితే, దానిలో వ్రాసిన సమాచారం ఈరకంగా ఉంది.

"నాటి ఏర్పాటు ఉద్యమంలోకి సారధ్యం వహించిన అధికారపక్షంలోని అసమ్మతి వర్గ నాయకులే అధికారంలో ఆశించిన వాటా లభ్యంకాకపోతే ఆందోళన లేవదీయడం, కోరిన వాటా అందగానే, ప్రజా ఉద్యమాలను నీరు గార్చడం వారికి వెన్నతో పెట్టిన విద్య. 1969 నేపధ్యంలో ఏర్పడిన తెలంగాణా ప్రజాసమితి 1971 లోక్‌సభ ఎన్నికల్లో – వగైరా వగైరా ..అలాగే, ప్రస్తుతం ప్రోత్సాహంతో పనిచేస్తున్న తెలంగాణా లెజిస్లేటర్ల ఫోరం–ఇందులో అన్ని రాజకీయ పక్షాల సభ్యులు ఉన్నప్పటికి, నాయకత్వం అసమ్మతి వర్గంచేతుల్లో ఉండడం అందరు గమనించవలసిన అంశం. వారిలో కొందరు ఇటీవల అనకాపల్లిలో జరిగిన కాంగ్రెసు(ఐ) అసమ్మతివర్గ సమావేశాల్లో హాజరు అయినవారే. రాజకీయవేత్తలకు అధికారం చేపకు నీరు వంటిది. చేపను ఒడ్డున పడేస్తే ఎలా గిలగిలా కొట్టుకుంటుందో, రాజకీయవేత్తలు రాజకీయ నిరుద్యోగాన్ని భరించలేరు. అందువల్ల తెలంగాణాకు అన్యాయమనే రాగాన్ని ప్రస్తుతం వారు ఆలపిస్తున్నారు. అసమ్మతివర్గాన్ని తృప్తిపరిస్తే ఫోరం వెనుకకు తగ్గుతుంది. కాదంటే వేచి చూడండి.." అయ్యా, ఇది తెలంగాణా విషయంగా ఒక పేపర్లో వ్రాసిన అభిప్రాయం. ఇటువంటి అభిప్రాయం ప్రభుత్వం కలుగజేస్తున్నది. ప్రజలలో అటువంటి అపోహలు కూడా ఉన్నాయి. తెలంగాణా లోని అన్ని రాజకీయపక్షాల ప్రతినిధులు బాధ్యతగల పౌరులు, మేధావులు, సైంటిస్టులు, డాక్టర్లు, ప్రొఫెసర్లు గత ఎన్నో సంవత్సరాలుగా గొంతెత్తి అరుస్తున్నారు. సెమినార్లు పెడుతున్నారు. పుస్తకాలు ప్రచురించారు. స్టాటిస్టికల్ డేటా కలెక్టుచేసి ప్రభుత్వానికి

ఇచ్చారు. ఈ అసెంబ్లీలోనే గత 3 సంవత్సరాలనుంచి ఎన్నో డాక్యుమెంట్లు స్పీకరుగారికి అందించి సభముందు పెట్టడం జరిగింది. ప్రభుత్వం వాటిమీద ఏమి చర్య తీసుకున్నదో మాకు తెలియదు. తెలంగాణాకు సంబంధించిన సమస్యలు గతంలో కూడా అసెంబ్లీలో చర్చించాము గత అసెంబ్లీ ప్రొసీడింగ్స్ 1984-89 తీసి చూసినా, ఎన్నో వాస్తవాలు వెలుగులోకి వస్తాయి గత రెండు మూడు రోజుల నుండి దాదాపు 10 మంది సభ్యులు మాట్లాడారు. దాదాపు 100 పేజీల ప్రొసీడింగ్స్ ఉన్నాయి. కాని ప్రభుత్వానికి చలనం మాత్రం ఏమీలేదు, అధ్యక్షా.

గతంలో శ్రీ సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, వారి ప్రభుత్వంలో ఇలాంటి పొరపాట్లు జరిగినవని ఎత్తి చూపినప్పుడు, తెలంగాణా రీజినల్ కమిటీవారు ప్రస్తావనకు తీసుకువచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు స్పందించి తక్షణం శ్వేతపత్రం విడుదల చేయించారు. ఈరోజు కూడా ప్రభుత్వాన్ని అదే కోరుతున్నాము. శ్వేత పత్రానికి వెనుకాడవలసిన అవసరం లేదు నేను ప్లానింగు డిపార్టుమెంటుకు వెళ్లాను. ప్రభుత్వం లెక్కలకాగితం తయారుచేసే ముందు మమ్మలను పిలవండి. మేము వివరణ ఇస్తాం అని చెప్పడం జరిగింది. అయినా మమ్మల్ని పిలవకుండా, ఆధారాలు లేని ఒక నోటు పబ్లిష్ చేశారు. దానిని కండెం చేయాల్సిన అవసరం ఉంది అని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను.

గతంలో శ్రీ సంజీవయ్యగారు వైట్‌పేపర్ రిలీజ్ చేసినట్లే శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా తెలంగాణా మిగులు నిధుల విషయంగా వివరణ అడిగినప్పుడు తీవ్రంగా స్పందించి కేంద్రప్రభుత్వానికి, ఆడిటర్ అండ్ కంప్ట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియాకు ఒక లెటర్ వ్రాసి, 1956 నుంచి 1969 వరకు తెలంగాణా నిధుల వాడకంలో జరిగిన అవకతవకల విషయంగా ఇమ్మీడియెట్‌గా లెక్కలు తేల్చమని చెప్పి వారి రాజకీయ దక్షత రుజువు చేశారు. ఆ ప్రకారంగా కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ మరియు ఒక సుప్రీంకోర్టు జడ్జిద్వారా కమీషను ఏర్పాటు చేయించి 13 సంవత్సరాల లెక్కలు తేల్చారు. ఆ లెక్కలద్వారా రు. 60 కోట్ల తెలంగాణా నిధులు ఇతర ప్రాంతంలో వాడినట్లు తేలింది. దయచేసి నేను ప్రభుత్వాన్ని ఈ రోజుకూడా అదే కోరుతున్నాను. మీరు మాకు రావలసిన లెక్కలను తేల్చడానికి భయపడవలసిన అవసరం లేదు. ఈ రోజు మేము అడుగుతున్న వాటా ఇతరప్రాంతాలకు సంబంధించినది కాదు. మాకు రావలసినటువంటి న్యాయపరమైన హక్కు, సమభాగస్వామ్యం మాత్రమే మేము అడుగుతున్నాము. వెనుకబడిన తనానికి మీరు అదనంగా ఇచ్చేటటువంటి పెట్టుబడులు కాదు. రాజ్యాంగపరంగా, ప్రెసిడెన్షియల్ ఆర్డరు ప్రకారంగా, పెద్దమనుష్యుల ఒప్పందం ప్రకారంగా మీరు, మేము ఇక్కడ పదే పదే చర్చించి ఒప్పుకున్నటువంటి వాటా మాత్రం అడుగుతున్నాం. మాకు రావలసిన ఉత్పత్తి వనరులు, పెట్టుబడులు వాటాలు రాష్ట్ర ఆదాయంలో సమ భాగస్వామ్యంతో పాటు న్యాయబద్ధమైన ఎలాట్‌మెంటు వివరణ ఇవ్వమని కోరినాము కాబట్టి ఈ రోజు 1969 నుంచి 1992 వరకు 23 సంవత్సరాలలో రాష్ట్రంలో జరిగిన పెట్టుబడులు అన్నిటిలోను కూడా మీరు మా భాగస్వామ్యం తేల్చడానికి తప్పకుండా కమీషన్‌ను ఏర్పాటుచేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. మరికొన్ని పొరపాట్లు ఎక్కడెక్కడ జరిగినవో, అవి చిన్నవి కావచ్చు, పెద్దవి కావచ్చు. మీ దష్టికి, సభ దృష్టికి తీసుకువస్తూ నేను వాటికి సంబంధించిన డాక్యుమెంట్లు కూడా తీసుకువచ్చాను, అధ్యక్షా.

మేము ఇచ్చిన మెమొరాండంకు విలువలేకుండా చేశారు. బాధ్యతగల ఎం.ఎల్.ఏ.లు, ఎం.పి.లు, ఇచ్చిన మెమొరాండంపైన చర్చకు పిలువకుండా తప్పుడు డాక్యుమెంట్ పెట్టారు. కాబట్టి, ఇక్కడ మాట్లాడిన ప్రతి విషయంపై సపోర్టింగ్ డాక్యుమెంటు తీసుకు వచ్చాను. ఇది మీ ముందు పెడుతున్నాను. ఇప్పుడే నేను తెలంగాణా వరద నిధుల 11.40
కేటాయింపులో జరిగిన తీవ్రమైనటువంటి నష్టం విషయం సభకు తెలియజేస్తున్నాను. ఉ. మే, 1990లో రాష్ట్రంలోనే కాదు, యావత్ భారతదేశంలో కూడా ఎన్నడూ కని విని ఎరుగని తుఫాను ఆంధ్రప్రదేశ్‌లో వచ్చింది. ఈ తుఫానువల్ల ఎక్కువగా కోస్తా, ఆంధ్ర ప్రాంతానికి నష్టం కలిగింది. దీనివిషయంలో రాష్ట్రప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. మరి పాపం చాలా అవస్థపడి ఎన్నో సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. నష్టం అంచనా సుమారు 2 వేల కోట్ల రూపాయలుగా నిర్ణయించి రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి వ్రాసింది. అదృష్టవసాత్తు వరల్డ్‌బ్యాంకు సంబంధిత అధికారులు ఎందుకో హైదరాబాదు లోనో, ఢిల్లీలోనో ఆ సమయంలో ఉన్నారు. మన అధికారులు కొంతమంది వెళ్లి అక్కడ వాళ్లతో మాట్లాడారు. అంతవరకు ప్రాజక్టు రిపోర్టుగాని, స్టేట్ గవర్నమెంట్ రికమండేషను గాని లేదు. అయినా ప్రపంచ బ్యాంకును ఒప్పించి డబ్బు మంజూరు చేయించి తెచ్చినారు. మరి ఈ రోజు మంజూరైనటువంటి నిధులను అధికారులు ఒక ప్రక్కన మేము తెచ్చామని అంటున్నారు. మేమే తెచ్చామని ప్రభుత్వం అంటున్నది. ఏదైనా కాని, మొత్తంమీద ఎలాంటి ఎస్టిమేటు కాని, ప్రాజక్టు రిపోర్టుగాని లేకుండా, వట్టి నోటిమాటలపైన 713 కోట్ల రూపాయల డబ్బు వరద నియంత్రణ కార్యక్రమం క్రిందకు కోస్టల్ ఆంధ్రలో జరిగినటువంటి నష్టాన్ని పూడ్చడానికి క్షణాల్లో తీసుకువచ్చినారు. తీసుకొచ్చినందుకు ప్రభుత్వాన్ని, అధికారులను అభినందిస్తున్నాను. ఇది చాలా గొప్ప విషయం. ఎందుకంటే నష్టపోయిన వారికి ఇంత పెద్ద కార్యక్రమం చేపట్టినందుకు, రు. 713 కోట్లు ప్రపంచ బ్యాంకు నిధిద్వారా కోస్టల్ ఆంధ్రలో జరిగిన తుఫాను కార్యక్రమానికి ప్రపంచ బ్యాంకు నిధులు తెచ్చినందుకు ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను.

అయ్యా, ఇది ఒక కథ. ఇక రెండవ కథ తెలంగాణాది. 1983 ఆగస్టు మరియు అక్టోబరు మాసాలలో ఆంధ్రప్రదేశ్‌లో తీవ్రమైనటువంటి తుఫాను, వరదలు వచ్చాయి. భారీవర్షాల కారణంగా తెలంగాణాలోని ఆదిలాబాదు, నిజామాబాదు, వరంగల్లు, ఖమ్మం, కరీంనగర్ జిల్లాలలో సంపూర్ణంగా, నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలలో పాక్షికంగా నష్టం జరిగింది. 1983లో జరిగిన నష్టాన్ని ప్రభుత్వం, రెవిన్యూ అధికారులు రు. 266 కోట్లుగా అంచనా వేశారు. కలెక్టర్లు కట్టిన అంచనా రు. 350 కోట్లు కాని, దానిని తగ్గించి రూ.266 కోట్లు అని చెప్పి రాష్ట్రప్రభుత్వ, కేంద్రప్రభుత్వ అధికారులు నిర్ధారించారు. అధ్యక్షా, ప్రభుత్వం ప్రచురించిన మెమోరాండం చాప్టర్ 2, పేరా 3, ఐటమ్ 2/2 క్రింద చెప్పిన వివరాలు సభకు తెలియజేస్తాను. టైమ్ వేస్ట్ అవుతుందని అనిపిస్తే, ఎంతమంది చనిపోయారో వాళ్ల లెక్కలను మాత్రం తెలియజేస్తాను. "In the month of August, 1983, the State had experienced heavy rainfall and consequent upon the floods to river Godavari, Karimnagar, Khammam, Adilabad, Warangal, Nizamabad and Medak have suffered great loss. Again in the month of October, 1983 all

the above districts have suffered. The loss of life on account of cyclone and the heavy rains in the first week of October, 1983 is 134 human deaths. They have also given the district-qise figures. In the district of Karimnagar, there were large number of cases of house collapse. In Warangal districts many deaths have occurred on account of house collapse." They have given the details so on and so forth. అధ్యక్షా, ప్రభుత్వ అంచనాల ప్రకారంగా మున్సిపల్ పరిధిలోని పనులకు, త్రాగునీటి పథకాలకు, ప్రాజక్టు కాలువలకు, మైనర్ ఇరిగేషన్ పనులకు, రోడ్లు, వంతెనలకు చాలా నష్టం జరిగింది 1983 వరదలవలన. తెలంగాణాలో ఉన్నటువంటి 5 జిల్లాలకు పూర్తిగా, మూడు జిల్లాలకు పాక్షికంగా 266 కోట్ల రూపాయల నష్టం జరిగినట్లు ఈ పుస్తకాలలో చెప్పబడింది. నేను ఈ డాక్యుమెంటు మీ ముందు ఉంచుతున్నాను. అదే విషయాన్ని అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావుగారు కూడా అసెంబ్లీలో ఒప్పుకున్నారు. తీవ్రమైన నష్టం జరిగితే, ఏదో చిల్లర సహాయ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. 266 కోట్ల రూపాయలలో, అంచనాలలో 10 శాతం కూడా పునరుద్ధరణ కార్యక్రమాలకు, లేక సహాయ పునరావాస కార్యక్రమాలకు నిధులు విడుదల కాలేదు. ఆ రోజు తెగిపోయిన వంతెనలు, తెగిపోయిన కట్టడాలు, 9 సంవత్సరాల సుదీర్ఘకాలంలో కనీసం 60 శాతం పని ఇంకా చేపట్టలేదు. 40 శాతం తెలంగాణా నిధుల నుండి జిల్లాకు వచ్చిన నిధుల నుంచి మేము పూర్తిచేసుకొంటున్నాము. ఇంకా 60 శాతం పనులు పూర్తికాకుండా మిగిలి ఉన్నాయి.

ఇంకొక రిపోర్టు 1986 ది అధ్యక్షా. మళ్ళా 1986లో తీవ్రమైనటువంటి వరదలు వచ్చాయి. అధిక వర్షాలవల్ల తీవ్ర వరదలు వచ్చి మొత్తం 13 జిల్లాలలో నష్టం జరిగింది. ఈ 13 జిల్లాల్లో ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాదు, వరంగల్లు, నిజామాబాదు, మరియు మెదక్ జిల్లాలకు తీవ్రనష్టం జరిగింది. జరిగిన నష్టాన్ని అంచనావేసి, ప్రభుత్వం సుదీర్ఘమైన ఒక నోటు ప్రచురించింది. ఈ నోట్ కూడా శ్రీ ఎన్.టి.రామారావుగారి సంతకంతోనే ఉంది. రిలీఫ్ డిపార్టుమెంటువారు పబ్లిష్ చేసిన పుస్తకం కూడా వేరే ఉన్నది. ఈ నోట్‌లో చెప్పిన వివరాల ప్రకారంగా మొత్తం నష్టం 1226 కోట్ల రూపాయలు అధ్యక్షా. దాంట్లో తెలంగాణాకు జరిగిన నష్టం 500 కోట్ల రూపాయలుగా నిర్ధారించారు. ఈ పుస్తకంలోని విషయాలను చాప్టర్‌వైజ్‌గా నేను నోట్ తయారు చేసిపెట్టాను. పేజ్ 12, పేరా-22, పేజ్ 13-24 వగైరాలలో ఇవన్నీ కూడా ఉన్నాయి అధ్యక్షా. ఈ రిపోర్టుకాక వరదలకు సంబంధించిన రిపేర్లకు విడుదలైన డబ్బు వివరాలు మా జిల్లాలలోనే ప్రతి డిపార్టుమెంటు నుంచి ఒక నోటు తెప్పించాను. జిల్లా రెవిన్యూద్వారా ఎన్ని నిధులు, నీటి పారుదల, రోడ్లు భవనాల శాఖద్వారా వచ్చిన నిధులు, పంచాయతీరాజ్‌కు, మున్సిపాలిటీలకు ఇచ్చిన డబ్బు సమాచారం సేకరించాం. వారు చెప్పినదాని ప్రకారంగా వచ్చిన నిధులు 10 శాతం పనులకు కూడా సరిపోలేదు. వరద పనుల రిపేర్లకు, పునరావాస కార్యక్రమాల క్రింద నిధులు దాని కారణంచేత, నష్టాన్ని పూరించని కారణంచేత అభివృద్ధి ఏళ్ళ తరబడిగా కుంటుపడుతూనే ఉంది. అభివృద్ధి అనేది ముందుకు సాగడం లేదు, వెనుకకు పోతోంది. ఎందుకంటే మాకు వచ్చే డబ్బు తక్కువ, దాంట్లో ఈ తెగిపోయిన కుంటలు, చెరువులు, వంతెనలు, రోడ్లు, మునిసిపల్ వాటర్ సప్లై పనులపైన వందల కోట్లు, వేల కోట్లు లోటు సంభవిస్తే, ఇంకా అభివృద్ధి ఎక్కడిది, అధ్యక్షా? దాదాపు వంద సంవత్సరాలు

తెలంగాణా వెనుకకు పోయినట్లుంది. 1986లో ఇంతకు ముందు చెప్పిన 1226 కోట్ల రూపాయల నష్టంతో 500 కోట్ల రూపాయల నష్టం తెలంగాణాది. ఈ నష్టం అలానే మిగిలిపోయింది. మరొకసారి 1988లో తిరిగి వరదలు వచ్చాయి. స్పెషల్ రిలీఫ్ డిపార్టుమెంటువారు పబ్లిష్ చేసిన పుస్తకం అఫీషియల్ డాక్యుమెంటు ఇది. 1988లో తీవ్ర వరదలవల్ల 10 జిల్లాలలో నష్టం జరిగింది. నిజామాబాదు, మెదక్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాదు, వరంగల్లు, కరీంనగర్, వీటితోపాటు ఆంధ్రజిల్లాలైన కృష్ణా, గోదావరి జిల్లాలకు కూడా నష్టం సంభవించింది. ప్రభుత్వం 17 ఆగష్టు 1988 రోజున వరద నష్టాలపైన రెవెన్యూశాఖ చేత మెమొరాండం ప్రచురించింది. పేజ్ 94లో నష్టం వివరాలు ఇచ్చారు. పేజి 11, 12, 13, 14, 15, 17, 21 లో తెలంగాణా నష్టం వివరాలు ఉన్నాయి. పేజి 83లో ఇచ్చిన స్టేట్‌మెంటు ప్రకారం మొత్తం నష్టం అంచనా 24[illegible] రూపాయలుగా తెలియపరిచారు. దీంట్లో తెలంగాణాలో జరిగిన నష్టం [illegible] కోట్ల రూపాయలుగా నిర్ణయించారు కూడా. 1988లో జరిగిన నష్టం ఇంతవరకు పూడ్చలేదు. కూలిపోయిన కట్టడాలు ఇంతవరకు రిపేరుకాలేదు. తరువాత మళ్లీ 1989లో వరదలు వచ్చాయి. ఈసారి ఇంకా పెద్ద వరదలు వచ్చాయి. 1989లో ఏప్రిల్ లో [illegible] వరదల వల్ల విపరీతమైన నష్టం సంభవించింది. రెవెన్యూ శాఖ ప్రచురించిన [illegible] ముందు ఉంచుతున్నాను. ఈసారి నష్టం జరిగిన ప్రధాన జిల్లాలు అయిదు, దాంట్లో మూడు తెలంగాణావి. రెండు ఆంధ్రావి. తెలంగాణలో కరీంనగర్, ఆదిలాబాదు, నిజామాబాదు జిల్లాలు, ఆంధ్రలో కృష్ణా, గోదావరి జిల్లాలు, పేజి నెం. 20, 21 లలో కాలమ్స్ 57–61 వరకు నష్టం వివరాలు చూపారు. మొత్తం 644 కోట్ల రూపాయల నష్టం జరిగినట్లు తేల్చారు. దీనిలో తెలంగాణాకు జరిగిన నష్టం రు.400 కోట్లుగా చూపబడింది. దీనిని కూడా మీ ముందు ఉంచుతున్నాను అధ్యక్షా. మళ్లీ తిరిగి1990లో వరదలు వచ్చాయి. దీనికి సంబంధించిన నోటు మాత్రం దొరికింది. పుస్తకాలు దొరకలేదు. ప్రభుత్వ సమాచారం అసెంబ్లీ సభ్యులకు దొరకడం కూడా కష్టమే అధ్యక్షా. సమాచారం అంతా సీక్రెట్. గొప్ప రహస్యం అంటున్నారు. మేము ఏదైనా డిపార్టుమెంటుకు సంబంధించిన డాక్యుమెంటు అడిగితే మమ్మల్ని పరాయి దేశస్థులుగా, ప్రభుత్వానికి వ్యతిరేకులుగా చూస్తున్నారు. మాకు డాక్యుమెంట్లు ఇచ్చారని కొంతమంది ఆఫీసర్లపైన విచారణ జరిపించారు. వారిని సంజాయిషీ కూడా అడిగారు. ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలలో భాగస్వాములు అని ప్రభుత్వం గుర్తించడం లేదు. ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతారన్న భయంతో మేము డాక్యుమెంట్లు వెతుక్కుంటున్నాము తప్ప మరేమీ కాదు. ప్రభుత్వం ప్రచురించిన స్టాటిస్టిక్స్ సేకరించడానికి మాకు ఎంతో ఇబ్బంది జరుగుతున్నది. ఇదివరకు తెలంగాణా లెక్కలె వేరేగా, ఆంధ్రలెక్కలు వేరేగా చూపేవారు. స్కూలు టీచర్ల ఉద్యోగాలు మొదలుకొని అన్ని అభివృద్ధి పద్దులు వేరు వేరుగా చూపేవారు. తెలంగాణా రీజినల్ కమిటీలో ఇవన్నీ చర్చించేవాళ్లం. 1972లో, 1973లో ఏరకంగా బడ్జెటు రూపొందించ బడ్డదో, అప్పుడు ఏ రకంగా ప్రభుత్వంవారు జవాబుదారి అయ్యేవారో, ఏ రకంగా మేము అడిగిన సమాచాం ఇచ్చేవారో ఈ పుస్తకాలలో ఉన్నది. ఇవి మీకు వేరేగా సమర్పిస్తాను.

1990లో ప్రచురించిన డాక్యుమెంట్‌లో 240 కోట్ల రూపాయలు తెలంగాణాకు నష్టం జరిగినట్లు చూపబడింది. ఈ రకంగా 1983లో రు. 212 కోట్లు, 1986లో 500 కోట్ల రూపాయలు, 1988లో రు. 162 కోట్లు, 1989లో రు. 400 కోట్లు, 1990లో రు. 300 కోట్లు, మొత్తం కలిపి తెలంగాణాలో 1574 కోట్ల రూపాయల నష్టం

జరిగింది. కీలకమైనటువంటి రంగాలలో – ముఖ్యంగా మేజర్ ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్, కమ్యూనికేషన్లు, వాటర్ సప్లైలు, అన్ని కట్టడాలు రిపేర్ చెయ్యడానికి కనీసం ప్రభుత్వం వైపునుంచి 20 శాతం కూడా నిధులు ఇవ్వలేదు. ప్రపంచ బ్యాంకు నిధులు తేలేదు. రాష్ట్రం నిధులు ఇవ్వలేదు. కేంద్ర సహాయం రాలేదు. ఈ రకంగా తెలంగాణా నష్టాల విషయంగా నిర్లక్ష్యం, పక్షపాత ధోరణి ఎందుకు జరిగిందని నేను అడుగుతున్నాను. వెనుకబడ్డ ప్రాంతం ప్రజలకు సంబంధించినటువంటి నష్టాలు జరిగినపుడు మానవతా దృక్పథముతో సమానత్వంతో న్యాయం చేయాలి కానీ పక్షపాత వైఖరి అవలంభించకూడదు. వరదలువస్తున్నా కరువుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా మాకు అందలేదు. 1969 నుండి 1992 వరకు కనీసం 7 సార్లు తెలంగాణా ప్రాంతం కరువు కాటకాలకు గురి అయింది. ఈ సందర్భంగా ఒక సంవత్సరం డాక్యుమెంట్స్ సభ ముందు పెడుతున్నాను. దానికి సంబంధించిన 18 జి.ఓ.ల వివరాలు మావద్ద వున్నవి. కలెక్టర్స్ వివరాలు డిపార్ట్‌మెంట్ వైస్ అలాట్‌మెంట్ వివరాలు అన్నీ ఉన్నాయి. 1969 నుండి 1992 వరకు దదాపు 750 కోట్లు నిధులు కేంద్రం ద్వారా రాష్ట్రానికి వచ్చినవి దాంట్లో తెలంగాణాకు అన్యాయం చేశారు. 1987–88లో అనావృష్టి ప్రాంతాలలో తీవ్ర క్షామ పరిస్థితులు ఏర్పడ్డాయి. జిల్లాలలో రెవిన్యూ అధికారులు పంపిన వివరణ ఆధారముగా కేంద్ర ప్రభుత్వ అధికారులు రాష్ట్ర అధికారులు రూ. 450 కోట్లు అంచనా వేశారు. దీనికి కేంద్ర ప్రభుత్వము సహాయము అందించింది. రు. 60 కోట్లు. జి.ఓ.యం.యస్.నెం.1020 తేదీ 28–10–1987, జి.ఓ.యం.యస్.నెం. 1104, తేదీ 24–11–1987లో రు. 40 నుండి రు. 50 కోట్లవరకు జిల్లాలలో రిలీజ్ చేశారు. జిల్లాలకు రిలీజ్ చేసినప్పుడు కష్ట తరమైన నిబంధనలు పెట్టారు. అంటే ఎక్కడ ఖర్చు చేయదలచుకొంటే అక్కడ ఖర్చు అయ్యే విధంగా ఎక్క ఖర్చు చేయగలముకోలేదో అక్కడ ఖర్చు కాకుండా వున్నాయి. తెలంగాణాకు సంబంధించిన జిల్లాలకు తూచి తూచి కొలచి కొలచి అంతా కలిపి 13 కోట్ల రూపాయలు ఇచ్చారు. తొమ్మిది కోట్లు ఒకసారి మరి నాలుగుకోట్లు మొత్తంమీద రు. 68 కోట్లు రావలసినటువంటి వాటా రాలేదు. కేంద్ర ప్రణాళికా సంఘం మొత్తం తెలంగాణా భౌగోళిక ప్రాంతములో 47 శాతం ఏరియాను 5వ ప్రణాళిక కాలంలోనే అనావృష్టి ప్రాంతంగా డిక్లేర్ చేసింది. తెలంగాణా జిల్లాలలోని అనావృష్టి మండలాల పేర్లు కూడా ఇచ్చారు. అది మన రాష్ట్రప్రభుత్వం పంపిన నివేదికలను బట్టి కేంద్ర నిర్ణయించింది. కేంద్ర ప్రణాళికా బోర్డు అయిదవ ప్రణాళికా కాలంలో తెలంగాణాకు 47 శాతం ఏరియా, మోస్ట్ బ్యాక్‌వర్డ్ మరియు డ్రౌట్‌ప్రోన్ ఏరియాగా డిక్లేర్ చేశారు. అధ్యక్షా. ఇవి అన్నీఎందుకు చెపుతున్నానంటే ఈ రోజు మేము చెప్పిన ప్రతి విషయానికి ప్రూఫ్ డాక్యుమెంట్స్ అవసరం ఏర్పడ్డది. ప్రణాళికా సంఘమే కాకుండా సివిల్ రైట్స్ వాళ్లు మహబూబ్‌నగర్ జిల్లాకు వెళ్లి పరిస్థితులు గమనించి ఇది ఆకలిచావుల జిల్లా అన్నారు. ప్రతి సంవత్సరం ఆకలితో చనిపోతున్నారు అన్నారు. ఆదిలాబాదు, రంగారెడ్డి, మెదక్, నిజామాబాదు, దాదాపు తెలంగాణా జిల్లాలలో ఉన్న 9 జిల్లాలలో 6 జిల్లాలలో ఆకలి చావులు ప్రతి సంవత్సరం జరుగుతూ ఉన్నాయి. కరవు కాటకాలకు ఆలయాలే ఇవి. 47 శాతం జనాభా ఈ కరువు కాటకాలకు గురౌతున్నది.

ఇక్కడ కరువుకు ఇచ్చిన నిధులు ఈ చేతితో ఇచ్చి మరో చేతితో వాపసు తీసుకొంటు న్నారు. రంగారెడ్డి, మహబూబ్‌నగర్, ఆదిలాబాదు, నల్లగొండ జిల్లాలలో ట్రైబల్ వెల్ఫేర్ ఫండ్స్. ఎంప్లాయిమెంటు జనరేషన్ కార్యక్రమాలకు ఇచ్చిన నిధులు వాపసు తెప్పించి

ఇతర అభివృద్ధి చెందిన జిల్లాలకు తీసుకువెళ్ళి ఖర్చుపెడుతున్నారు. వాటికి సంబంధించిన జి ఓ.లు మా దగ్గర ఉన్నాయి. దీనిమీద ఒక కమిషన్ ఏర్పాటుచేసి ఎంక్వయిరీ పెట్టించమని నేను కోరుతున్నాను. అసలు ఆకలితో చెప్పేటటువంటి వాళ్ళకు ఈ రాష్ట్రములో న్యాయం జరిగే అవకాశం ఎక్కడిది? ప్రభుత్వం వరదలకు డబ్బు ఇవ్వలేదు, కరువుకి కేంద్రప్రభుత్వం ఇచ్చిన డబ్బు ఇచ్చి వాపసు తెప్పించి అభివృద్ధి చెందిన జిల్లాలకు ఇస్తున్నారు. దీనిమీద కమిషన్ అప్పాయింటు చేయవలసిన అవసరం ఉందని మరొకసారి మనవి చేస్తున్నాను. మీరు హౌస్ కమిటీ వేయండి, ఏదైనా కమిటీ వేయండి. కరువుకి సంబంధించిన నిధులు తెలంగాణాకు సంబంధించినవి అని ఇతర జిల్లాలకు తరలించారా లేదా అనేది తేల్చి చెప్పండి. నేను డాక్యుమెంటరీ ప్రూఫ్ ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నాను.

ఎలక్ట్రిసిటీకి సంబంధించిన విషయాలు చాలా ముఖ్యమైనవి నేను రోశయ్యగారి 1991 బడ్జెట్ ప్రసంగం నుంచి చదువుతున్నాను. దీంట్లో గౌరవనీయులు, మిత్రులు శ్రీ రోశయ్యగారు రాజకీయ సవ్యసాచి, అన్ని విషయాలు తెలిసిన సమర్థుడు. వారు ఫైనాన్స్ మరియు ఎలక్ట్రిసిటీ మినిష్టర్‌గా ఉన్నప్పుడు పబ్లిష్ చేసిన డాక్యుమెంటు ఇది. దీనిలో విద్యుచ్ఛక్తి రంగానికి రు. 270 కోట్లు విజయవాడ థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రానికి 1989–90లో రు. 250 కోట్లు, మళ్ళీ రు. 55 కోట్లు, విజయవాడ థర్మల్ విద్యుచ్ఛక్తి పెట్టుబడి రు. 436 కోట్లు, విజ్జేశ్వరం గ్యాస్ బేస్‌డ్ ఆధారముగా 266 మెగావాట్లు, నాగార్జునసాగర్ రైట్ కెనాల్ 3 విభాగాలు 30 మెగావాట్లు, పెన్నా అహోబిలము జల విద్యుచ్ఛక్తికి రెండు విభాగాలు 20 మెగావాట్లు, నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ 60 మెగావాట్లు, ముద్దనూరు థర్మల్ కేంద్రానికి 210 x 2 మెగావాట్లు రు. 730 కోట్ల విజయవాడ థర్మల్ థర్డ్ స్టేజ్ ఎక్స్‌పాన్షన్‌కి రు. 640 కోట్లు విశాఖపట్నం 500 x 2 మెగావాట్ల రెండు విభాగాలు, రు. 1488 కోట్లు, 1994–95 కి ప్రొడక్షన్ పశ్చిమ గోదావరి జిల్లా విజ్జేశ్వరం గ్యాస్ ఆధారముగా థర్మల్ విద్యుత్ కేంద్రం, కాకినాడలో గ్యాస్ ఆధారముగా 3 x 3 మెగావాట్ల మూడు విభాగాలు కృష్ణపట్టణం నెల్లూరులో 2 x 5 మెగావాట్ల ముద్దనూరు కేంద్రం విస్తరణ, రేణిగుంట సమీపమ్ములో గాజులమాణ్యంవద్ద ఇంధనం ఆధారముగా 100 మెగావాట్ల కేంద్రం, తరువాత రాజమండ్రి సమీపములో జేగూరుపాడు వద్ద గ్యాస్ ఆధారముగా విద్యుత్ కేంద్రానికి రు. 14కోట్లు, రు.700 కోట్లు, రు. 800 కోట్లు, రు. 500 కోట్ల నాలుగు విభాగాలు, 3 విభాగాలు, 5 విభాగాలు ఉంటే ఒక ప్రాజెక్టు కాకుండానే బడ్జెట్ ప్రసంగంలో కానీ కేటాయించిన వార్షిక బడ్జెట్‌లో కూడా 5వ పంచవర్ష ప్రణాళికలో మన ముఖ్యమంత్రి స్టేట్‌మెంటు గాని ఏదైనా ఒక ప్రాజక్టు ఫిగర్ అయ్యిందంటే అది ఆంధ్ర ప్రాంతములో అయితే తప్పకుండా మొదలు పెట్టబడుతుంది. పూర్తి ఔతుంది అధ్యక్షా. తెలంగాణాకు సంబంధించినంతవరకు అయితే నాల్గవ పంచవర్ష ప్రణాళిక నుండి అయిదవ పంచవర్ష ప్రణాళికలో నుంచి ఇచ్ఛంపల్లి ప్రాజక్టుకు కానీ, భీమ ప్రాజక్టుకు గానీ, ఎత్తిపోతల పథకాలకు గానీ, మేజరు ప్రాజక్టులకు గానీ ప్రతి ఏడు ప్రతి బడ్జెట్‌లో ప్రస్తావన తెస్తూనే మోస్ట్ బ్యాక్వర్డ్ ఏరియాస్‌లో రూపొందించిన ప్రాజక్టులు అని చెపుతూనే వేల కోట్ల రూపాయల ప్రాజక్టులు, ఇరిగేషన్‌కు సంబంధించిన, పవర్‌కి సంబంధించినవి ఏండ్లతరబడిగా మూలుగుతూనే ఉంటే ఎక్కడ నుండి వచ్చినాయి ఈ 14 ప్రాజక్టులు. ఇవి అన్నీ బడ్జెట్ ప్రసంగంలో చెప్పబడినవి. సంతోష్‌రెడ్డిగారి ప్రసంగములో, రోశయ్యగారి ప్రసంగంలో ఎక్కడ నుండి వస్తున్నాయి? మరి 14 ప్రాజక్టుల విలువ ఎంత ప్రొడక్షన్ పోయినాయి?

ఈ 14 ప్రాజెక్టుల విలువ ఎంత అంటే రు· 14 వేల కోట్లు ఉంది· 14 కూడా జనరేషన్ ప్రాజెక్టులు ఇంకా 220 కె·వి·లను 720 కె·వి· సబ్‌స్టేషన్‌లు 130 కె·వి· లైన్స్ ఇవి అన్నీ వాటి ఆధారముగా లేవు· మరి దీంట్లో మెన్షన్ చేసినవి రెండు ప్రాజెక్టులు అధ్యక్షా! నేను బడ్జట్‌లో ఉన్న మాటలే చెపుతున్నాను· తెలంగాణాలో రామగుండం పాత కేంద్ర విస్తరణ క్రొత్త కేటాయింపులు, పాత కేంద్రాల విస్తరణ లక్ష్యాలు పరిశీలనలో
2·00 ఉన్నాయి· ఈ 14 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టుల కార్యక్రమం అమలు సుదీర్ఘంగా
ఎ· చెప్పి చివరకు తెలంగాణావారు బాధ పడతారేమోననే ఉద్దేశంతో కాబోలు తెలంగాణాలోని రెండు పాత జనరేషన్ కేంద్రాల విషయం కొంత చెప్పారు· మణుగూరు థర్మల్ పవర్ స్టేషను, రామగుండం విద్యుచ్ఛక్తి కేంద్రం, రంగారెడ్డిజిల్లాలో చేపట్టే పవర్ స్టేషన్స్, మంజీరా బెల్టులోని పవర్ స్టేషన్స్, చెన్నూరు, బెల్లంపల్లిలో ప్రతిపాదించిన పవర్ స్టేషన్సు గురించి ముఖ్యమంత్రికి, ప్రధానమంత్రికి ఇచ్చిన మెమోరాండంలో మేము చెప్పాము· జనరేషను యూనిట్సు తెలంగాణాలో ఎక్కడ చేపట్టే అవకాశం ఉందో మేము ఆ మెమోరాండంలో వ్రాసాము· 1990-1991 బడ్జెటులో, 1992-1993 బడ్జెటులో 14 జనరేషను యూనిట్సు ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టినట్లు, ప్రతిపాదించినట్లు చెప్పారు· వీటి బరువంతా ఎవరు మోయాలో నాకు అర్థం కాలేదు· మొన్ననే అసెంబ్లీలో ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంబంధించిన ఒక బిల్లు పాస్‌చేశారు· ఇంతవరకు ఎలక్ట్రిసిటీ బోర్డుకు అప్పులు సేకరించడానికి కొంత లిమిటేషను ఉండేది· రెండువేల కోట్లు, 3 వేల కోట్ల కన్నా ఎక్కువ మార్కెట్లో లోన్సు తీసుకొనడానికి వీలు లేకుండేది· ఇప్పుడు అన్‌లిమిటెడ్ లోన్సు మార్కెట్లో వారు తీసుకోవచ్చు· కాబట్టి వారు చేపట్టిన అన్ని కార్యక్రమాల విలువ రాష్ట్ర బడ్జెటుకన్నా మూడింతలు ఎక్కువ అవుతుంది· మన రాష్ట్ర ప్రగతికన్నా ఎక్కువ బడ్జెటు ఎలక్ట్రిసిటీబోర్డుకు ఉంది· కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల వద్ద సేకరించిన నిధులద్వారా, దేశీయ అప్పులద్వారా, అంతర్జాతీయ అప్పులద్వారా వారు కార్యక్రమాలు రూపొందించు కోవచ్చు· దీంట్లో తెలంగాణాకు అన్యాయం జరుగుతున్నది· Today they are generating more money than VIII Plan of the State Government. ఇవన్నీ న్యాయంగా ఖర్చు పెట్టడం లేదు· Therefore, we want a separate Board for Telangana for Electricity. Similarly we want a separate Board for Telangana irrigation projects.ఎలక్ట్రిసిటీబోర్డు మెంబర్సులో ఒక సభ్యుడు కూడా తెలంగాణావారు లేరు· చీఫ్ ఇంజనీర్లలో ఒక సభ్యుడు కూడా లేడు· ఎస్·ఇ·లలో ఒకరిద్దరు కూడా లేరు· ఇ·ఇ·లలో, డెప్యూటీ ఇ·ఇ·లలో ఎంతమంది ఉన్నారో వివరాలు మావద్ద ఉన్నాయి· కావాలన్నప్పుడు డాక్యుమెంట్సుతో సహా ఆ వివరాలు ఇస్తాము· దాదాపు 56 వేలమంది ఎలక్ట్రిసిటీ బోర్డు ఎంప్లాయీస్‌లో 20% ఎంప్లాయీస్ కూడా తెలంగాణా వారు లేరు· చీఫ్ ఇంజనీర్లలో ఇద్దరు కూడా లేరు· బోర్డు మెంబర్సు 8మందిలో ఒక మెంబరు ఉన్నారు· డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కాని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కాని, ఎస్·ఇ·లు కాని, చీఫ్ ఇంజనీర్లు కాని తెలంగాణా వారి సంఖ్య చాలా తక్కువగా ఉంది· ఇదేమి న్యాయం అధ్యక్షా? మేము ఇవన్నీ అడిగితే పక్షపాతంతో, ప్రాంతీయతత్వంతో మాట్లాడుతున్నామని అంటున్నారు· లెక్కలడిగితే విడిపోదామంటున్నారని అంటున్నారు· ఈనాడు ఎలక్ట్రిసిటీ బోర్డును బైఫర్‌కేట్ చేయడం అవసరమని మేము భావిస్తున్నాము· కాని దానిలో ఎన్నో ఇబ్బందులు ఉండవచ్చు· ఎలక్ట్రిసిటీ బోర్డులో ఈ అన్యాయాలు జరుగుతున్నాయని ఇప్పుడే కాదు తెలంగాణా రీజనల్

కమిటీ ఉన్నప్పుడు కూడా పదేపదే చెప్పారు. తెలంగాణా రీజనల్ కమిటీలో చెప్పిన మాట ఏమిటంటే - The Electricity Board is not working for Telangana. It is working entirely for Andhra Region అని తెలంగాణా రీజనల్ కమిటీ తీర్మానాల్లో ఉంది. అప్పటికి ఇప్పటికీ పద్ధతి ఒకేలాగుంది. ఉద్యోగాలలో కాని, జనరేషన్‌లో కాని, డిస్ట్రిబ్యూషనులో కాని 220 కె.వి. లైను స్టేషన్ను ఏర్పాటుతో కాని, 172 కె.వి. లైను స్టేషన్ను ఏర్పాటులో కాని తెలంగాణాకు న్యాయం జరగటంలేదు. అధ్యక్షా, మీకు తెలుసు. ఈ రోజున ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి మొత్తం పంపుసెట్లలో తెలంగాణా ప్రాంతంలో ఎక్కువ పంపుసెట్లు ఉన్నాయి. ఉండడానికి కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలి. రాష్ట్రావతరణ నాటినుండి తెలంగాణాలో ఒక్క మేజర్ ఇరిగేషను ప్రాజక్టు కూడా పూర్తి చేయలేదు. The only major Project of Telangana which has been in construction for the past 35 years is not completed even 50 per cent. మొత్తం 35 సంవత్సరాల మీ పరిపాలనలో తెలంగాణాలో కేవలం 13 మధ్యతరహా ప్రాజక్టులు పూర్తిచేసారు. వాటిద్వారా సాగుబాటుకు వచ్చింది 15 టి.ఎమ్.సి. నీరు మాత్రమే. Mere 15 TMC of water. These are the only completed Projects in Telangana during the last 35 years. Not a Single major project is completed so far. ఈ 35 సంవత్సరాలలో ఆంధ్రప్రాంతంలో అన్ని పెద్ద ప్రాజెక్టులు రిపేరు, రీమాడలింగు చేసారు. ఎన్నో కొత్త ప్రాజెక్టులు చేపట్టారు, ఇంకా చేపట్టుతున్నారు? వాటి విలువ దాదాపు రు. 80,000 కోట్లు ఉంటుంది. ఆంధ్రప్రాంతంలో మేజర్ ప్రాజెక్టుల రినోవేషనుచేయడం, మోడర్నైజేషను చేయడం, ఇంప్రూవ్‌మెంటు చేయడం, వాటిక్రింద డ్రెయినేజి కార్యక్రమం చేయడం సిస్టమాటిక్‌గా జరుగుతున్నది. అధ్యక్షా, ఇరిగేషను విషయంగా చాలా అన్యాయం జరిగింది. 4వ ప్రణాళికా ప్రారంభంలో మేజర్ ఇరిగేషను ప్రాజక్టుల ఆంధ్రప్రదేశ్‌లో కేవలం 2 ఉన్నాయి. 5వ ప్రణాళిక వచ్చేసరికి అవి 6 అయినాయి. 7వ ప్రణాళిక వచ్చేటప్పటికి 12 అయినాయి. నేను ఇందాకా రు. 14 వేల కోట్ల ఎలక్ట్రిసిటీ ప్రాజక్టుల విషయం చెప్పాను. ఇరిగేషను విషయం చూస్తే అంతకంటే కూడా ఎంతో ఘోరం జరిగింది అధ్యక్షా. నేను ఏ ప్రాంతం గురించి దురుద్దేశంతో మాట్లాడడం లేదు. ప్రతి ప్రాంతానికి డెవలప్ అయ్యేహక్కు ఉంది. వారు ప్రాజెక్టుకోసం పోరాడి తెచ్చుకున్నందుకు నేను వారిని అభినందిస్తున్నాను. ఎందుకంటే అక్కడ కూడా బ్యాక్‌వర్డు ఏరియాలు ఉన్నాయి. అక్కడ కూడా ప్రజల ఆకాంక్షలు ఉన్నాయి. ప్రజల ఆశలు ఉన్నాయి. తరతరాలుగా వారు కూడా వేచి ఉన్నారు. కనుక పేద ప్రజానీకంకోసం ఎవరైనా పనిచేస్తే వారిని అభినందించాలి. కాని నేను చెప్పే ఫిగర్సు కంపేరిజను కోసం చెప్పక తప్పటం లేదు. మాకు తీరని అన్యాయం జరిగిందని చెప్పడంకోసం తప్ప నేను ఇతర ప్రాంతాలవారికి ఎందుకు చేసారని అడగటం లేదు. కనుక మీరు ఎవరూ ఈ విషయంలో బాధపడవద్దని మనవి చేస్తున్నాను. నాగార్జున సాగర్ జాయింటు ప్రాజెక్టు అని మీకు బాగాతెలుసు. శ్రీశైలం అయితే అసలు ఇరిగేషను ప్రాజెక్టే కాదు. ఎలక్ట్రికల్ ప్రాజెక్టే. బ్యాలెన్సింగు రిజర్వాయరే. ఈ రోజున దానినుంచి 6, 7 ప్రాజెక్టులకు నీరు తీసుకొని వెళుతున్నారు. దానిలో మాకు 50% హక్కు ఉంది. వనథర్డు కాదు. Not 1/3rd right, we have got 50% right. We have got 50% right, not only on 'Nikarajalaalu' but also on surplus water which is established. Out of 350 TMC of surplus

water which is established on Krishna Water, we have got 165 TMC share. ఈ 165 టి.ఎమ్.సి. మా వాటాలో ఒక్క టి.ఎమ్.సి. నీరు కూడా మీరు తెలంగాణాలో వాడాలని ఆలోచించారా? ఏదైనా ప్రాజెక్టు చేపట్టారా; 350 టి.ఎమ్.సి. మీరే తీసుకొని వెళ్ళడానికి హక్కు ఉందా? శ్రీశైలం ప్రాజెక్టు ఆధారంగా ఉన్నటువంటి నీళ్ళతో తెలంగాణాలో చేపట్టిన ఒకే ఒక ప్రాజెక్టు శ్రీశైలం లెఫ్టు బ్యాంకు కెనాల్. రైట్ బ్యాంక్ కెనాల్ ప్రారంభం కాకముందే 5వ ప్రణాళికలో ఇది చేర్చబడింది. 6వ ప్రణాళికలో కూడా దీనికి కేటాయింపులు చేసారు. ప్రణాళిక ఎప్రూవ్‌కానిదే మీరు బడ్జెట్ కేటాయింపులు చేయరు కదా? కేంద్రప్రభుత్వం అనుమతితో మీ ప్రణాళిక ఎప్రూవ్ అవుతుంది. మీరే రాష్ట్రానికి సంబంధించిన 5వ ప్రణాళికలో, 6వ ప్రణాళికలో లెఫ్టుబ్యాంకు విషయంగా నిధులు కేటాయించారు. మరి దీని విషయంగా ఇప్పుడు అభ్యంతరాలెందుకు తలెత్తుతున్నాయి? ఎస్.ఎల్.బి.సి. ప్లాన్‌లో చేర్చినప్పుడు రైట్‌బ్యాంకు కెనాల్ లేదు. తరువాత మీరు రైట్‌బ్యాంకు కెనాల్ ప్రవేశపెట్టారు. ఈరోజు లెఫ్టు బ్యాంకు కెనాల్ ఎక్కడ ప్రారంభించారో అక్కడే ఉంది. రైట్‌బ్యాంకు కెనాల్ మాత్రం ముందుకు సాగుతున్నది. ఎస్.ఎల్.బిసి.కి సంబంధించిన నిర్ణయాలు మీరు పదేపదే దాటేస్తుంటారు. ఆల్‌పార్టీ ఎకార్డు జరిగింది. మూడుసార్లు ఆల్‌పార్టీ ఎకార్డులా? మూడుసార్లు ఎక్స్‌పర్ట్సు కమిటీ రిపోర్టులా? మూడుసార్లు వరల్డు బ్యాంకు టెండర్లా? మూడుసార్లు కేంద్రప్రభుత్వంలో సమాలోచనలా? దీనిపైన 32 జి.ఓ.లా? ఇదే తెలంగాణాకు జరిగే న్యాయం. ఆంధ్రలో కొన్ని ప్రాజెక్టులకు ఏ చర్చలు లేకుండా ముఖ్యమంత్రిగారు చీఫ్ ఇంజనీరుకు కూడా తెలియజేయకుండా, ఇంజనీరింగు–ఇన్–చీఫ్‌కు తెలపకుండా, సెక్రటరీస్‌కు తెలియకుండా వెళ్ళిన పునాదిరాయి వేసి వచ్చారు. అప్పుడు డక్కన్ క్రానికల్‌లో పెద్దహెడ్ లైన్స్‌లో వార్త వచ్చింది. ముఖ్యమంత్రిగారు పునాదిరాయి వేయడానికి వెళితే తనకు తెలియనే తెలియదని చీఫ్ ఇంజనీరుగారు అన్నారట. అది పేపరులో వచ్చింది. The Engineer-in-Chief was not aware that about Rs.800 crores project foundation stone was laid. Cards were issued. He has sent a note of dissent. In Andhra if you want a Project, you can start without any technical or administrative approval. తెలంగాణా ప్రాజెక్టులు మాత్రం అన్నీ పెండింగులో ఉన్నాయని పదేపదే వల్లిస్తుంటారు. క్లియరెన్సు రాలేదంటారు. పెండింగు ఏమిటి? అసలు సిగ్గుచేటు. మనదగ్గర పెండింగు ప్రాజెక్టు ఏమిటి? కేంద్ర ప్రభుత్వం జలవనరుల శాఖ, అటవీశాఖ, పర్యావరణ శాఖ, సెంట్రల్ వాటర్ కమిషన్, వగైరా వగైరా 16 డిపార్టుమెంట్సు ఒక ప్రాజెక్టుకు క్లియరెన్సు ఇవ్వాలి. ఆంధ్ర ప్రాంతంలో ప్రాజెక్టులు ప్రారంభించడానికి ఇవన్నీ – ఏవీ అవసరం లేదు. ఎందుకంటే మీరు ఆ 16 కండిషన్సు ఫుల్‌ఫిల్ చేయలేదు. మీకు నికరజలాలు లేవు. మీకు ఫారెస్టు ఎన్విరాన్‌మెంటల్ పర్మిషను లేదు. మీకు జలవనరుల శాఖ పర్మిషను రాలేదు. మీకు ప్లానింగు కమిషనునుంచి పర్మిషను రాలేదు. ఫైనాన్సు కమిషనుకు పోలేదు. కమాండు ఏరియా శాఖకు రాలేదు అని అంటారు. ఆంధ్రప్రాంతంలో ప్రారంభించిన ఏ ప్రాజక్టు నియమనిబంధనలకు లోబడి లేదు. ప్రతి ప్రాజక్టు ఎప్రూవల్సు లేకుండా ప్రారంభించబడిందే. ప్రతిదాంట్లో డీవియేషన్సు ఉన్నాయి. ప్రతి ప్రాజెక్టు పర్మిషను లేకుండా కట్టినదే. ఏ ప్రాజెక్టుకు కూడా ఎక్సపర్ట్సు కమిటీ రిపోర్టు లేదు. They have taken up 7 such projects, the value of which is more thar Rs.10 thousand

crores. None of these 7 projects are located in Telangana. There are totally 17 Projects under construction today in A.P. the value of which is more than Rs. 10,000 crores. ఇవన్నీ పూర్తి చేయాలి· అందులో తెలంగాణా ప్రాజెక్టులు ఏమిటంటే జూరాల, శ్రీరామసాగర్ మాత్రమే· శ్రీరామసాగర్ ఎప్పటినుంచి నడుస్తున్నది? 1964లో దానిని ప్రారంభించారు· 1949లో అప్పటి హైదరాబాద్ గవర్నమెంటు రు· 75 కోట్లతో ఆ ప్రాజెక్టు పూర్తిచేయాలని జి·ఓ· ఇష్యూ చేసి నిధులు కూడా కేటాయించింది· ఈ ప్రాజెక్టు 1964 నుండి 1992 వరకు ఎందుకు పూర్తి కావటం లేదు? బహుశా దానికి కారణం ఈ ప్రాజెక్టునుపూర్తిచేస్తే ఇంకొక కొత్త మేజర్ ప్రాజెక్టును తెలంగాణాలో ప్రారంభించమని అడుగుతారని కావచ్చు· ఎందుకంటే తెలంగాణాలో మేజర్ ప్రాజెక్టుల లిస్టులో 3 ప్రాజెక్టులు మాత్రమే ఉన్నాయి· (1) నిజాంసాగర్· ఇది వాస్తవానికి మధ్యతరహా ప్రాజెక్టే· దానిమీద రు· 35 కోట్లు ఇంప్రూవ్‌మెంటుకోసం ఖర్చు చేయాలి· ఆ రు· 35 కోట్లు 35 సంవత్సరాల నుంచి పెడుతున్నారు· 5 సంవత్సరాలకొకసారి రు· 10, రు· 15 కోట్లు పెడతారు· ఏటా కోటి, 50 లక్షల రూపాయలు ఖర్చు చేస్తారు· మేజర్ ప్రాజెక్టు లిస్టు నుంచి దానిని తీసివేయరు· తీసివేస్తే తెలంగాణా మేజర్ ప్రాజెక్టులు 2 మాత్రమే అవుతాయి, కాబట్టి తీయరు· అసలు నిజాంసాగర్‌పెద్ద ప్రాజెక్టు కానేకాదు· అయినా దానిని లిస్టులో చేర్చారు· దానిమీద రిపేర్లు అనే అంశంతో మేజర్‌ప్రాజెక్టు అండర్ కనస్ట్రక్షను లిస్టులో పెడతారు· సింగూరు ప్రాజెక్టులో ఒక్క ఎకరం కూడా తెలంగాణాలో నీరు ఇచ్చిన పాపాన పోలేదు· రు· 250 కోట్లు తెలంగాణా నిధులు దీనిపై ఖర్చు చేసారు· దానినుంచి వాటరు ఇచ్చేది హైదరాబాద్ ఉమ్మడి అవసరాలకోసం· ఇది తెలంగాణా ఇరిగేషను ప్రాజెక్టు లిస్టులో పర్మనెంటుగా నంబరు 3 గా పెట్టారు· ఇదేమిటి అని అడిగితే వారికి కోపం వస్తుంది·
రాష్ట్ర రాజధానికి త్రాగునీరు అవసరానికి తెలంగాణాలోని పేద రైతుల కడుపులు కొట్టి వారి 12·10
కంటిముందే నీళ్ళు తీసుకుని పోతున్నారు· మెదక్ జిల్లాలోని సింగూరు డామ్‌వలన ఒక ము·
లక్షాయాభై వేల మంది అనాధలై, నిరాశ్రయులై పోయారు· వారి యిండ్లు మునిగి పోయినవి· వారిగ్రామాలు మునిగిపోయినవి· వారు అంతా డిస్‌ప్లేస్ అయిపోయారు· అయినా వారికి త్రాగడానికి, సేద్యము చేసుకోవడానికి నీరు యివ్వకుండా హైదరాబాదు పట్టణానికి త్రాగేదానికి నీరు తీసుకుని పోవడం జరుగుతున్నది· హైదరాబాదులో త్రాగే ప్రతి చుక్కనీరు తెలంగాణాలోని పేద ప్రజల నోరు కొట్టి యిచ్చిందే· తెలంగాణా పేద ప్రజలకు సేద్యానికి త్రాగడానికి నీరు లేకుండా చేసి ఉస్మాన్‌సాగర్, హిమయత్‌సాగర్, మంజీరా ఫేజ్ 1 అండ్ 2 సింగూర్ ఫేజ్ 1 అండ్ 2 ద్వారా హైదరాబాదుకు నీరు యిస్తున్నారు· Even for industrial purpose also Telangana water is being used. యన్·ఆర్·పి·సి· ద్వారా రామగుండం యన్·టి·పి·సి·కి 10 టి·ఎం·సి· నీరు తెలంగాణా రైతుల నోరు కొట్టి యిస్తున్నారు· ఎన్·టి·పి·సి· వారు 100 కోట్ల రూపాయలతో ఎల్లంపల్లి దగ్గర బ్యారేజ్ కట్టడానికి డబ్బు యిస్తామన్నారు· ఇంతవరకు తెలంగాణాకు ఆ డబ్బు రాలేదు· ఎల్లంపల్లి బ్యారేజ్ కట్టలేదు· 10 టి·ఎం·సి· వాటరే కాకుండా తెలంగాణాలోని 68 టి·ఎం·సి· యన్·ఆర్·యన్·పి· నీరు ఈ రోజున ఇండస్ట్రియల్ పర్పస్‌కొరకు రైతుల సేద్యము నీరు వాడుతున్నారు· శ్రీరాంసాగర్ క్రింద లోకలైజ్ అయిన ఆయకట్టు నీరు యన్·టి·పి·సి·కి యివ్వడం జరిగింది· ఇందుకుగాను ఎల్లంపల్లి బ్యారేజ్ నిర్మిస్తామని చెప్పారు· కాని ఈ రోజు వరకు ఎక్కడ కట్టారు, అధ్యక్షా? ఫైల్స్ చూశాను· అంతా ప్రొలాంగ్ కరస్పాండెన్స్· 20 పేజీల కరస్పాండెన్సు

ఉంది. చీఫ్ సెక్రటరీ, సెక్రటరీ కూడా వ్రాసారు. యన్.టి.పి.సి. 30, 40 కోట్ల రూపాయలతో యన్.ఆర్.యన్.పి. కెనాల్ లైనింగు చేసి, అక్కడ నుంచి వాటరు తీసుకుని వెడతామని చెప్పారు, లేక ఎల్లంపల్లి బ్యారేజ్ కడతామన్నారు. నిర్మాణం అయిన కెనాల్స్ నుంచి తీసుకునే నీరు 5 సంవత్సరాలల్లో తిరిగి ఇస్తామన్నారు. కాని 30 సంవత్సరాలు దాటింది. ఎవరూ అడిగిన వారు లేరు. తెలంగాణా ప్రాంతంలో లక్ష ఎకరాలు సాగుఅయ్యే 10 టి.ఎం.సి. వాటరు వారి నోటిముందు నుండి లాక్కుని వెళ్తే అదుకునే వారే లేరు. తెలంగానా ప్రజలలోని అనైక్యత, అమాయకత్వం, అజ్ఞానం, ఆసరాగా తీసుకుని అన్యాయం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ గద్దెమీద కూర్చున్న ఏ ముఖ్యమంత్రి కూడా 100 కోట్ల రూపాయలతో ఎల్లంపల్లి ప్రాజెక్టు కడతామన్న విషయాన్ని, ఆ నీరు తిరిగి రైతులకు వాపసు చేయాలని అడిగిన పాపాన పోలేదు. అడగాలని ఆలోచన కూడా వారికి రాలేదు. ఏదైనా చేస్తే గత 10 సంవత్సరాల నుంచి చేసిన కరస్పాండెన్సు చూపించమనండి. త్రాగేనీరు, పరిశ్రమల అవసరాలకు యిచ్చే నీరు కాకుండా ఆంధ్ర రాజధానిలోని అందరి అవసరాలు అన్నీ తెలంగాణా వారే తీర్చాలి. Today in the capital city admission are open, employment is open, hospital services are open, amenities are open, housing is open. No objection because it is a common capital. But who has to bear all the expenditure of the Capital City. Who has to take care of its development and maintenance? ఖర్చు తెలంగాణాది, సౌకర్యాలు మాత్రం అందరికి అంటున్నారు. సింగూరు ప్రాజెక్టుపై 300 కోట్ల రూపాయలు ఖర్చు తెలంగాణాదే. నీరుమాత్రం అందరికి అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత హైదరాబాదులో ఒక హాస్పటల్ అయినా కట్టారా? Tell me the name of one hospital which was constructed after the formation of Andhra Pradesh. Today the same hospitals are being used for 40 lakhs of people, which were built for 7 lakhs of people. 7 లక్షల జనాభా కొరకు చేసిన అన్నీ సౌకర్యాలు ఈ రోజున 40 లక్షల జనాభాకు వాడుతున్నాం. హైదరాబాదులో రోడ్లు ఉన్నాయా, క్రొత్తగా హాస్పిటల్స్ కట్టించారా, కొత్త డ్రైనేజ్ లైన్సు వేశారా? కాంప్లెక్సులు ఏమైనా కట్టించారా? What is the improvement made after the formation of the State? I would like to submit that with our own sweat and blood. తెలంగాణా గ్రామీణ పేదప్రజల శ్రమశక్తితో, వారి రక్తంతో రాజధానినగరం నిర్మించబడిందని మనవిచేస్తున్నాను. ఇంత పెద్ద నగర నిర్మాణానికి కనీసం 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. We have never asked for any compensation for our investment on Capit;al City. But we never wanted discrimination in the development. We wanted proportionate investment here for water supply, hospital services, educational facilities etc., రాజధాని నగరానికి కృష్ణా త్రాగు నీటి విషయంలో తీవ్రజాప్యం జరిగింది. కృష్ణావాటరు ట్రిబ్యునల్ అవార్డులో హైదరాబాదు కేపిటల్ సిటీకి త్రాగే నీటిగురించి 5 టి.ఎం.సి. నీరు కేటాయించారు. ఇది ఎవ్వరి సొత్తు కాదు. ఎవార్డులోనే వేరే కేటాయింపు చేశారు. అయినా కృష్ణా నీరు హైదరాబాదుకు

30 ఏండ్లుగా రానివ్వటం లేదు; ఎన్నో అభ్యంతరాలు లేవనెత్తారు. దానిమీద 3 ఎక్స్‌పర్ట్ కమిటీలు వేశారు. నాలుగుతేపలు అభిప్రాయ సేకరణ చేశారు. All the expert Committees have suggested that water should come to Hyderabad from Krishna only as per Award. Srisailam and Nagarjunasagar Projects are big Projects. All the rest of the Projects in the State are fish ponds when compared to Srisailam and Nagarjunasagar Projects. Besides, they are Joint Projects with 50% right to Telangana People. ఈ ప్రాజెక్టు నుంచి కృష్ణా వాటరు ట్రిబ్యునల్ వారు 5 టి.యం.సి. వాటరు యిస్తే అక్కడ అటమిక్ పవరు ప్లాంటు వస్తుందని అభ్యంతరం చెప్పారు. ఆ సాకుతో చాలా ఏండ్లు ఆపారు. ఆ తర్వాత ఒకసారి అఖిలపక్ష కమిటీ ఆమోదంకోసం పంపారు. యింకొక సారి ప్రజాభిప్రాయం కావాలన్నారు. మూడు ఎక్స్‌పర్ట్ కమిటీలు వేశారు. ఈ విధముగా తొక్కిపెట్టి 25 సంవత్సరములు దాటవేశారు. మంజీరా నుంచి ఒక చుక్కనీరు నిజాంసాగర్‌కు పోనివ్వకుండా, మెదక్ ప్రజలకు కూడా యివ్వకుండా మొత్తంనీరు నగరానికి త్రాగడానికి తరలిస్తున్నారు. కృష్ణావాటరు హైదరాబాదు పట్టణానికి తేసుకురావద్దని ఎందరో ఇంజనీర్లతోఅభ్యంతరాలు వ్రాయించారు. రాజకీయవేత్తలు పన్నాగాలు పన్నారు. ఎట్టకేలకు 25 సంవత్సరాల ఆందోళన తర్వాత 1989 ఎలక్షన్లు దృష్టిలో ఉంచుకుని కృష్ణా నుండి నీరుకు అనుమతి ఇచ్చారు. On the verge of elections it was announced that Hyderabad will get water from Nagarjunasagar. But, where is the Project, what is its stage, when will water come, where is the money. Have you acquired land? Are the operational circles working? 650 కోట్ల రూపాయల ప్రాజెక్టు ఎస్టిమేట్ అయితే 8వ ప్రణాళికలో కేవలం 9 కోట్ల రూపాయలు పెట్టారు. 8వ ప్రణాళిక మొత్తం చదివాను. ఎక్కడా కూడా దీనిగురించి చెప్పలేదు. 9 కోట్ల రూపాయలు 8వ ప్రణాళికలో మాత్రం కనుతుడుపుకు పెట్టారు. కృష్ణానీరు అతి త్వరలో హైదరాబాదుకు తేసుకుని వస్తామంటు న్నారు. వారు ఆ నీరు తేసుకుని వచ్చేలోగా మంచినీళ్ల ఎద్దడితో హైదరాబాదు పట్టణం పూర్తిగా ఖాళీచేయవలసిన అవసరం వస్తుంది. If the Medak people decide to take the water for irrigation and stop it for Hyderabad no one can prevent them, because they are entitled as per award for 4 T.M.C. of water for irrigation. How long do you starve the people? కృష్ణానీరు తేసుకుని రావడానికి ఎందుకు ఆలస్యం చేస్తున్నారు? ఎందుకు నిధులు కేటాయింపు జరగటం లేదు. మళ్లీ ఏదో గూడుపుఠాణీ జరుగుతున్నదా? ఇక తెలంగాణా ఇరిగేషను ప్రాజెక్టుల పరిస్థితి చూస్తే శోకం తప్ప మరేమీ లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- తెలంగాణా గురించి ఆ రోజున మాట్లాడినవారు ఈ రోజున మంత్రులు అయ్యారు. ఏమీ మాట్లాడడం లేదు; *** లేదు. నీరు కావాలని ఆ రోజున గోల చేశారు. కుండలు తేసుకుని వెళ్లారు.

*** Expunged as ordered by the Chair.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- నీరు యివ్వలేని అప్పట్లో మీ ప్రభుత్వానికి ఉండాలి ***

శ్రీ ఎ· మాధవరెడ్డి:- అప్పుడు కుండలు తీసుకుని వెళ్లారు· *** లేకుండా ఉన్నారు యిప్పుడు·

మిస్టర్ స్పీకర్:- యిప్పటిదాకా మాట్లాడకుండా కూర్చున్నారు· *** అనే పదము వాడినారు· *** అనే పదము రికార్డుల్లోకి పోదు· అటువంటి పదము వాడకూడదు· సభ్యులు హుందాతనంగా ఉండాలని మరొకసారి కోరుతున్నాను·

శ్రీ యం· ఓంకార్:- నేను ఈ సందర్భంలో ఒక విషయం మనవి చేస్తున్నాను· సీరియస్‌నెస్ పోయేవిధంగా సభ్యులు పరాచకాలు ఆడకూడదు· వారి వ్యాఖ్యలు, వీరి వ్యాఖ్యలతో ఉన్నటువంటి సీరియస్‌నెస్ పోతుంది· దయచేసి ఎవరిమీద ఎవరు కూడా వ్యాఖ్యలు చేయవద్దని కోరుతున్నాను· అక్కడ మాట్లాడుతున్నప్పుడు అడ్డము పెట్టడం ఎందుకు? దయచేసి వ్యాఖ్యలు చేయవద్దు·

మిస్టర్ స్పీకర్:- జగపతిరావుగారూ, నాకు కూర్చుని కూర్చుని యిక్కడ ఆయుష్షు తగ్గుతూంది· మీరు స్పీచ్ ఆపుచేస్తే - మీ నిముషాలు తగ్గుతాయి· తొందరగా మాట్లాడండి·

శ్రీ వి· జగపతిరావు:- · · · నేను యిందాక నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో మనవి చేశాను· తెలుగుగంగ, సోమశిల, వంశధార స్టేజ్-1, తుంగభద్ర హై లెవెల్ కెనాల్, పులివెందల, శ్రీశైలం రైట్ బ్యాంకు, గోదావరి బ్యారేజ్ ప్రాజెక్టు, కృష్ణా బ్యారేజ్, నేరడి బ్రాంచ్ ప్రాజెక్టు, వంశధార - స్టేజ్ 2, ఏలేరు రిజర్వాయరు, పోలవరం ప్రాజెక్టు, సుంకేశుల ప్రాజెక్టు, గాలేరు - నగరి ప్రాజెక్టు, పెన్నారు బేసిన్ ప్రాజెక్టు, హంద్రి-నీవా, అలగనూరు బ్యాలెన్సింగు రిజర్వాయరు ఇంకా ఎన్నో - Besides drainage programmes, cyclone relief programmes which are also partly irrigation modernisation and improvement of major projects, dams old canals including water management projects. దాదాపు 24 ప్రాజెక్టులు ఆంధ్రప్రాంతములో చేపట్టారు· కొన్ని పూర్తి చేశారు· తెలంగాణాలో ఏవైనా ప్రాజెక్టులు ఉన్నాయా చెప్పండి· తెలంగాణా లిస్టులో చూపెడుతున్న పెద్ద ప్రాజెక్టులలో నిజాంసాగరు ఒకటి· ఇది నిజాం కాలంలో 10 కోట్ల రూపాయల ఖర్చుతో పూర్తిచేసిన మీడియం ఇరిగేషను ప్రాజెక్టు· దీని అభివృద్ధిపైన 30 కోట్ల రూపాయలు 30 సంవత్సరాల క్రితం ప్రతిపాదించి ఇంకా కొనసాగుతూను ఉంది· రెండవది జూరాల ప్రాజెక్టు· దానిపైన 20 సంవత్సరాల నుండి పని కొనసాగిస్తున్నారు· మూడవది యస్·ఆర్·యస్·పి· దీనిలో 50 పర్సెంటు పని ఇంకా జరగవలసి ఉంది· ఇక పెండింగు ప్రాజెక్టుల లిస్టులో 9 పెద్ద ప్రాజెక్టులు చూపించారు· నాల్గవ ప్రణాళిక నుంచి ఎనిమిదవ ప్రణాళిక వరకు భీమాప్రాజెక్టు పెండింగు ప్రాజెక్టుల లిస్టులో ఉంటుంది· ప్రతి ఏడు 50 లక్షల రూపాయలు కేటాయిస్తారు· లేప్స్ చేస్తారు· పర్మనెంట్ పెండింగు ప్రాజెక్టుల లిస్టులో ఉంటుంది· పర్మనెంట్‌గా వీటి విషయం చెబుతూనే వున్నాయి· కాని చేపట్టలేదు·

*** Expunged as ordered by the chair.

శ్రీరాంసాగర్ రెండవస్టేజ్‌కు అతీ గతీ లేదు· 1983-84 వరకు యస్·ఆర్·యస్·పి· ఒకే ప్రాజెక్టుగా రూపొందించబడింది· దేశంలో అతి పెద్దదైన నాగార్జునసాగరును రెండు భాగాలుగా చూపలేదు· శ్రీరాంసాగరు ప్రాజెక్టు కన్నా నాగార్జునసాగరు ప్రాజెక్టు పదింతలు పెద్ద చేయవలసి వస్తే – నాగార్జునసాగర్ స్టేజ్ 1, స్టేజ్ 2, స్టేజ్ 3, స్టేజ్ 4, గా చేయవచ్చును· కానీ ఆ విధముగా చేయలేదు· శ్రీరాంసాగర్ ప్రాజెక్టును మాత్రం రెండు ముక్కలు చేసి స్టేజ్ 1, స్టేజ్ 2 అని రెండు ప్రాజెక్టులుగా చూపించడం జరిగింది· శ్రీరాంసాగర్ స్టేజ్ 2, ఇచ్చంపల్లి, భీమా, శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు కేటాయింపులు చాలా విచిత్రంగా ఉంటాయి· ఏటా బడ్జెట్‌లో ఆపధర్మంగా కొంత డబ్బు కేటాయిస్తారు· 30 సంవత్సరాలుగా వీటి విషయంగా చర్చిస్తూనే ఉన్నారు· మీకు చిత్తశుద్ధి ఉంటే వీటిని చేపట్టండి, లేకపోతే మానేయండి, కాని ఈ రకంగా మభ్యపెట్టకండి· ఇక యస్·ఆర్·యస్·పి· తిరగవేసిన అంచనాల ప్రకారం దానిపైన మిగిలిన పని అంచనా ఖర్చు రు· 600 కోట్లు· దీనిని 1994 సంవత్సరములో పూర్తి చేస్తామంటున్నారు· కాని దీనిపై ఎనిమిదవ ప్రణాళికలో చూపినది రు· 363 కోట్లు· ఈ సంవత్సరము కేటాయింపు రు· 50 కోట్లు మాత్రమే· రెండవ సంవత్సరము రు· 40 కోట్లు, మూడవ సంవత్సరము రు· 70 కోట్లు· 1994 సంవత్సరము రు· 250 కోట్లు· ఇది చివరి సంవత్సరములో ఖర్చు చేయాలి· ఈ విషయంలో తెలంగాణా రీజనల్ కమిటీ నాలుగుసార్లు తీర్మానాలు పాసు చేసి ఈ పద్ధతిని ఖండించింది· నాలుగు సంవత్సరాలలో రు· 600 కోట్లతో ప్రాజెక్టును పూర్తిచేయాలనుకుంటే మొదటి సంవత్సరము రు· 150 కోట్లు, రెండవ సంవత్సరము రు· 200 కోట్లు, మూడు, నాలుగు సంవత్సరాలలో మిగతాది ఖర్చు చేయాలి కాని మొదటి సంవత్సరము రు· 50 కోట్లు, రెండవ సంవత్సరము రు· 40 కోట్లు కేటాయించడం మోసం· ప్రాజెక్టును పొడిగించటానికి చేసే కుట్ర· నిధులను మురగపెట్టటానికి ఈ రకమైన పన్నాగం మూడు దశాబ్దాలుగా నడుస్తున్నది· తెలంగాణా ఏకైక పెద్ద ప్రాజెక్టు 12·20
పైన ప్రపంచబ్యాంకు నిధులను ఈ రకంగా మురగపెట్టే పద్ధతికి తీవ్ర అభ్యంతరం తెలుపుతున్నాను· ఈ రోజు శ్రీరాంసాగర్ అంచనా ఖర్చు రు· 363 కోట్లు ఉంది· ప్రతి సంవత్సరము దానిపై 15 శాతం ధరల పెరుగుదల జరుగుతున్న కారణంచేత, నాలుగు సంవత్సరాలలో రు· 200 కోట్లు ఖర్చు అధికమవుతున్నది· టెండర్లు ఈ రోజు 50 నుండి 240 శాతం వరకు ఎక్కువలో పోతున్నది· కాబట్టి ఎక్సెస్ ఎమౌంటు కలిపి, ప్రాజెక్టుకు కొత్త అంచనాలు వేయాలి· రు· 360 కోట్ల బ్యాలెన్సు వర్కు ఈ రకంగా రు· 600 కోట్లకు పైన అవుతున్నది· ఎనిమిదవ ప్లాన్‌లో రు· 363 కోట్లతో ఇది పూర్తి అవుతుందని చెప్పారు· ఈ సంవత్సరం దానిపై రు· 50 కోట్లు మాత్రమే పెట్టారు· ఎలా పూర్తి చేస్తారు? Is there any sense? Is there any reason. Is there any rationale. Is it justice? At the rate of Rs.50 crores per year this Project cannot be completed in 1994 of even in 1997. It will go for eternity. ప్రాజెక్టుపై మిగులుపని అంచనా ఈ రోజు చూపేది రు· 363 కోట్లు· నిరుడు చూపింది కూడా ఇంతే· మూడు సంవత్సరాల క్రిందట చూపింది కూడా ఇంతే· అనగా ప్రతి ఏడు పెట్టిన ఖర్చు పెరుగుదలకు సరిపోతుంది· అనేక సంవత్సరాలుగా ఈ బ్యాలెన్సు 400 కోట్ల రూపాయలు క్యారీఓవర్ అవుతూనే ఉంది· ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత తెలంగాణాలో ఏ ఒక్క పెద్దప్రాజెక్టు కూడా పూర్తికాలేదు· 9 పెద్ద తరహా ప్రాజెక్టులను ప్రతి ప్లాన్‌లో చూపిస్తున్నారు· 37 మధ్య తరహా ప్రాజెక్టులను పెండింగు ప్రాజెక్టుల

క్రింద చూపిస్తున్నారు. తెలంగాణా లెజిస్లేటర్స్ వైపునుండి ప్రధానమంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి రిప్రజెంటేషన్ ఇచ్చాము. అయినా ఈ మధ్యతరహా ప్రాజెక్టులలో ఒకటి కూడా ఎనిమిదవ ప్రణాళికలో చేర్చలేదు. ఆంధ్రప్రాంతములో మాత్రం ఒక కొత్త ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చారు. సంతోషమే. వారికిస్తే పరవాలేదు. మాకు కూడా ఒకటో, రెండో ఇవ్వండని అడుగుతున్నాము. వెనుకబడిన జిల్లాల ప్రత్యేక అభివృద్ధి విషయంలో పదే పదే చెబుతూనే ఉన్నాము. బ్యాక్‌వర్డ్‌నెస్ గురించి తెలంగాణాలో 4 జిల్లాలు, రంగారెడ్డి, ఆదిలాబాదు, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాలు – రాష్ట్రములోని ఏ కరువు ప్రాంతానితో పోల్చి చూచినా, సేద్యపు నీరు విషయంలో గాని, త్రాగునీరు వాడకంలో గానీ, కరువు విషయంలో గానీ, విద్య, వైద్య రంగాలలో గానీ, ఆంధ్రరాష్ట్రంలోని అన్ని జిల్లాలకంటే అతి వెనుకబడిన జిల్లాలుగా ఈ నాలుగు జిల్లాలే వస్తాయి. ప్లానింగ్ కమిషన్ వారు కూడా ఈ నాలుగు జిల్లాలను మోస్ట్‌బ్యాక్‌వర్డ్ ఏరియాస్ అని చెప్పారు. తెలంగాణాలోని 47 శాతం ఏరియాను డ్రవుట్ ప్రోన్ ఏరియాస్‌గా నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మాత్రము ఇవేవీ పరిగణనలోకి తీసుకోక, ఏదోఒక జిల్లా అనంతపురం జిల్లా అనుకుంటాను. కరువు ప్రాంతం అభివృద్ధి పథకం క్రింద చేర్చి రు. 100 కోట్ల అంతర్జాతీయ నిధులతో ఒక పథకం రూపొందించింది. అనంతపురం జిల్లాను క్షామపీడిత ప్రాంతంగా సెలెక్టు చేశారు. చాలామంచి పని చేశారు. మేము కూడా చాలా రోజులనుండి తెలంగాణా నాలుగు జిల్లాల నుండి కనీసం ఒక జిల్లానైనా ఆ లిస్టులో చేర్చి, నిధులు కేటాయించాలని వేడు కొంటున్నాము. The State Government has done a good thing in selecting Ananthapur. I congratulate Anantapur people and the Government. But what about Telangana? Are we not entitled for similar treatment and proportionate allocation? తెలంగాణా వెనుకబడిన నాలుగుజిల్లాలలో ఒకటయినా ఇంక్లూడ్ చేయాలి కదా? మీ లెక్కల ప్రకారం ఈ నాలుగు జిల్లాలు బ్యాక్‌వర్డ్ కావా? Four Telangana Districts are most backward compared to any 4 districts in Andhra Pradesh in the matter of irrigation potentialities developed or in the matter of Medical or Educational facilities. These districts are also drought prone. But none of the nine districts are selected for allocation of funds on par with Anantapur. తెలంగాణా జిల్లాలలో ఒక జిల్లాను కూడా ఇంక్లూడ్ చేయనందుకు నేను అభ్యంతరం తెలుపుతున్నాను. ఈ రోజు మనకు కావలసింది సామరస్యం, ఆంధ్రప్రదేశ్‌ను కలిసికట్టుగా అభివృద్ధి చేయాలనేది మన ఆలోచన. కానీ మీరు మమ్ములను నిర్లక్ష్యం చేస్తున్నారు. మా ఆశలను వమ్ము చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పులపట్టిక బడ్జెటులో మరియు ఎనిమిదవ ప్రణాళికలో చూశారు. దానిప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రూ. 8.181 కోట్ల దేశీయ అప్పు ఉన్నట్లు తెలుస్తున్నది. మార్కెటింగ్ లోన్సు రూ. 10 వేల కోట్లు చూపించారు. ఇవన్నీ తెలంగాణా వారు కూడా మోయ వలసింది కదా. ఇవి కాకుండా అంతర్జాతీయ అప్పులు కూడా వేల కోట్లలో వున్నాయి. ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టుల క్రింద ఎన్నో ప్రాజెక్టులు చూపిస్తున్నారు. ఇంకా కొన్ని రూపొంది స్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చాలా బాగా పనిచేస్తున్నది. చాలా యాక్టివ్‌గా వుంది. కానీ, ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టుల బడ్జెట్‌లో చూపడం లేదు. క్యాబినేట్‌లో

చర్చకు రావడం లేదు· ఏదో ఒక రకంగా ఇవి నిముషాలమీద శాంక్షన్ అవుతున్నాయి· సంతోషం· మా కందించిన సమాచారం ప్రకారం, బడ్జెట్‌పుస్తకంలో వివిధ డిపార్టుమెంట్సు క్రింద 10/12 ఎక్స్టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టులను చూపించారు· అందులోఒకటి కూడా తెలంగాణా ప్రాజెక్టు లేదు· మనకు ఏసియా అభివృద్ధి బ్యాంకు, ప్రపంచ బ్యాంకు, జపాన్, ఓవర్‌సీస్ ఫయినాన్సెస్, నెదర్లాండు సహాయనిధులు అంతర్జాతీయ వ్యవసాయ అభివృద్ధి సంస్థనిధులు, కెనడా, బ్రిటన్ ఓవర్‌సీస్ మున్నగు దాదాపు 10 దేశాలనుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వివిధ ప్రాజెక్టుల క్రింద అప్పులు మంజూరు అవుతున్నాయి· సహాయనిధులు కూడా వస్తున్నాయి· డెవలెప్‌మెంట్ బాగా జరుగుతున్నట్టు కనబడుతున్నది· కానీ తెలంగాణాలో ఎలాంటి కార్యక్రమం జర్గుగుచున్నట్లు కనపడటం లేదు·

చేపల పెంపకానికి రు· 25 కోట్లు, రొయ్యల అభివృద్ధి పథకానికిరు· 81 కోట్లు, కొల్లేరు చెరువు అభివృద్ధి పథకానికి రు· 50 కోట్లు, జాతీయ పట్టు పరిశ్రమాభివృద్ధికి రు· 118 కోట్లు, అడవుల పెంపకానికి రు· 350 కోట్లు, ఆసుపత్రుల అభివృద్ధికి రు· 350 కోట్లు, విద్యావసరాలకు రు· 450 కోట్లు, అర్బన్ డెవలప్‌మెంట్‌కు రు· 800 కోట్లు, క్షామ ప్రాంతానికి రు· 1100 కోట్లు, వరద నియంత్రణకు రు· 700 కోట్లు, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు రు· 14,000 కోట్లు వగైరా వగైరా, తెచ్చామని అంటున్నారు· ఇంకా సాంకేతిక విద్యాభివృద్ధికి రు· 80 కోట్లు, సెకండరీ స్కూలు విద్యాభివృద్ధికి రు· 236 కోట్లు, వృత్తి నైపుణ్యతలో శిక్షణకు రు· 32 కోట్లు, రాయలసీమ థర్మల్ పవర్‌కు రు· 750 కోట్లు, నెల్లూరు క్రిష్ణపట్టణమునకు రు·500 కోట్లు· ఇంకా ఎన్నో తెస్తున్నట్లు, తెచ్చే ఆలోచన ఉన్నట్లు చెబుతున్నారు· ఈ అప్పులన్నీ అందరూ మోయాలని అనుకుంటాను· మరి ఈ అభివృద్ధిలో మావాటా ఎంతనో మాకు తెలియడం లేదు·

శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి:- క్రిష్ణపట్టణం థర్మల్ స్టేషన్‌కు రు· 500 కోట్లు అని చెప్పారు·····

(ఇంటరప్షన్)

శ్రీ వి· జగపతిరావు:- శాంక్షన్ స్టేజిలో కొన్ని, ప్రతిపాదన స్టేజిలో కొన్ని, ఇంప్లిమెంటేషన్ స్టేజిలో కొన్ని వున్నట్లు, గవర్నరుగారి స్పీచ్‌లో··

శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి:- ఒక నయాపైసా కూడా క్రిష్ణపట్టణానికి ప్రతిపాదన పెట్టలేదు· ప్రాజెక్టు క్లియర్ అయిన తరువాత, ఎక్స్టర్నల్ దానికి పోస్ట్‌చేయవలసి ఉండె· అందువల్ల పెట్టేశారని అన్నారు· కావాలంటే మనం కూర్చొని, క్లారిఫయి చేసుకొందాం·

శ్రీ వి· జగపతిరావు:- ఇవన్నీ ప్రతిపాదన స్టేజిలో వున్నాయి· కొన్ని ఇంప్లిమెంటేషన్ స్టేజిలో వున్నాయి· దాదాపు 50 శాతం····

Sri N. Janardhana Reddy:- I will clarify the position. అట్లయితే నేను చెప్పింది ప్రతిపాదనలో వున్నట్లు మీరు చెప్పలేదే· రు· 2,500 కోట్లు సి·ఆర్·పి· సెకండ్ స్టేజి· ఔటాఫ్ రు· 1200 కోట్లు ఇయర్‌మార్కుడు టు తెలంగాణా అని మీరు ఎందుకు చెప్పలేరు?

శ్రీ వి. జగపతిరావు:- మీరు ఎక్కడా ఫిగర్స్ ఇవ్వలేదు. ముఖ్యమంత్రిగారు గాని, ఫయినాన్స్ మినిష్టరుగారు కానీ, లేకపోతే గవర్నరుగారు కానీ ఏదయినా ఆంధ్రకు సంబందించిన ప్రాజెక్టు విషయం మెన్షన్ చేస్తే, తెల్లారే శాంక్షన్ అయి తీరుతుంది. మీరు ఈ రోజు నాలుగు ప్రతిపాదనలు పెట్టారు. అవి అమలు కావని మాకు తెలుసు. ఊరికే మభ్యపెట్టడానికి చేస్తారు, తిరిగి దాటేస్తారు. ఆంధ్రప్రాంతలో ఎన్నో ప్రాజెక్టులు శాంక్షన్అవుతూ పోతున్నాయి. ప్రాజెక్టు రిపోర్టు లేకుండా మీరు వందల కోట్లు, వేల కోట్లు తెస్తున్నారు కదా. మాకు కూడా తేవచ్చు కదా? రు. 5,570 కోట్లు విలువగల ప్రతిపాదనలు ఈ రాష్ట్రప్రభుత్వము ఆలోచనలో ఎక్స్టర్నల్ ఎయిడ్ ప్రకారం వున్నాయన్నారు. దీనిలో శ్రీరాంసాగర్కు రు. 370 కోట్లు తప్పిస్తే, ఇంకా ఏదయినా ఇరిగేషన్ ప్రాజెక్టుపైన గానీ, పవర్ ప్రాజెక్టుకొరకు గాని, అంతర్జాతీయ నిధులు, ప్రపంచబ్యాంకు నిధులు, వీటి వివరాలు బడ్జెటులో తెలియజేయనందుకు వీటిలో సమ భాగస్వామ్యం లేనందుకు నేను అభ్యంతరం తెలుపుతున్నాను.

భార్గవా కమిటీ, తెలంగాణా రీజినల్ కమిటీ, తెలంగాణా సర్ప్లసెస్ నిధులను ఏరకంగా చూపాలో, ఏ రకంగా ఉపయోగించాలో చెప్పారు. నిర్ధిష్టమైన పద్ధతి చూపారు. ఆ పద్ధతి ప్రకారం మీరు అమలు చేయడం లేదు. తెలంగాణాకు రాజ్యాంగపరమైన హక్కులు వున్నాయి. వాటిని అమలుచేయడం లేదు. జెంటిల్మెన్ అగ్రిమెంటు కానీ, సిక్స్పాయింట్, య్యెట్ పాయింట్ ఫార్ములాస్ గానీ, అమలు చేయడంలేదు. తెలంగాణా అభివృద్ధి ప్రణాళిక పైన చర్చ జరగాలి. తెలంగాణా రీజినల్ కమిటీ ఈనాటి వరకు రద్దుకాలేదు. దానిని కేవలం సస్పెండ్ చేశారు. దానిని ఇప్పుడు రివైవ్ చేయాలి. 1972-73 కంటే ముందు ఏ రకంగా బడ్జెటు రూపొందించబడేదో, అదే పద్ధతి ఇక ముందు పాటించాలి. తెలంగాణా లెక్కలు వేరే చూపాలని నేను కోరుతున్నాను. We want T.R.C. revival. Everybody wanted separation. Telangana people demanded sepatarion once. Andhra also wanted separation once. You are not conceding our demands. We have our own fears. Some people like me may not agree for separation. But we can't prevent our younger generation demanding separation. They are not going to tolerate. We are saying that Telangana money is diverted. Telangana development is stalled. Telangana is starved in all respects. We have given concrete proof on many counts. Therefore, we demand publication of white paper, we demand Regional Committee with statutory powers. What is wrong if we like to have them to protect our own interests. దీనివలన ఎవ్వరికీ నష్టము లేదు. వెనుకబడ్డ తెలంగాణా అభివృద్ధి పథకాలకు కేంద్రాన్ని అదనంగా 2000 కోట్లు నిధులు ఇవ్వమని మేము కోరుతున్నాము. ఆంధ్రరాష్ట్ర అవతరణ కంటే ముందు తెలంగాణా డెవలప్మెంటు మా ప్రధానకర్తవ్యం అని చెప్పారు. ఈ రోజు తెలంగాణా ఎక్సలరేటెడ్ డెవలప్మెంటు బాధ్యత వహించమని కోరుతున్నా. తెలంగాణాకు భార్గవా కమిటీ రిపోర్టు ప్రకారంగా గతంలో తెలంగాణా నిధులు ఆంధ్రకు తరలించినట్లు తేలింది. ఈ రోజు కూడ 1970 నుంచి 1992 వరకు 22 సంవత్సరాలలో తెలంగాణా అభివృద్ధికి సంబంధించిన నిధులు ఇతర ప్రాంతాలకు ఏమైన తరలించినట్లయితే లెక్కల ప్రకారం అవి ఇప్పించమని మేము

డిమాండు చేస్తున్నాము. శ్వేతపత్రము పబ్లిష్ చేయమని కోరుతున్నాము. అంతర్జాతీయ నిధులలో మాకు భాగస్వామ్యం కావాలని కోరుతున్నాము. మీరు రాష్ట్రానికి సేకరించేటటు వంటి అప్పులలో మా వాటా ఇచ్చి డెవలప్‌మెంటు శీఘ్రతరము చేయడానికి కార్యక్రమాలు రూపొందించమంటున్నాము. పెండింగు ఇరిగేషన్ ప్రాజెక్టులు అన్నీ క్లియర్ చేయమని కోరుతున్నాం. మీరు ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా దాంట్లో మాకు సమ భాగస్వామ్యం, న్యాయం తప్పకుండా జరగాలి అని కోరుతున్నాం. ఈ చర్యకంటే ముందు ప్రభుత్వానికి మేము ఒక మెమోరాండం కూడ ఇచ్చాము. పిలుస్తామని చెప్పారు. రెండు నెలలు అయిపోయింది. ఎప్పుడు పిలుస్తారు? దీనిమీద మీరు తీసుకునే నిర్ణయం ఏమిటి? శ్వేతపత్రం పబ్లిష్ చేస్తారో లేదో జవాబు చెప్పాలని ముఖ్యమంత్రిగారిని కోరుతూ నేను ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– చాలామంది మాట్లాడాలి. పదేసి నిముషాలలో పూర్తిచేయాలి.

డా.ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి(అలంపూర్):– రెండు రోజులు పెట్టండి సర్. ఎన్నో ప్రాముఖ్యత లేని విషయాలలో ఎన్నోదినాల తరబడి జరిగినాయి. దీంట్లో ఒక్కొక్క సబ్జెక్టు తీసుకుని మాట్లాడినా దినాలకొలది అవుతుంది. తెలంగాణా విషయంలో ఏ సభ్యుడు కూడా మాట్లాడకుండా ఉండరు. ఎవరు కోరితే వారికి అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్:– 10, 5 నిముషాలు తీసుకుని పూర్తిచేద్దాము.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– ఈ రోజే కాకుండా 14వ తేదీ కూడ ఇవ్వండి సర్.

మిస్టర్ స్పీకర్:– లేదు. ముందు మీరు మాట్లాడండి.

(ఇంటరప్షన్స్)

డా.ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– అధ్యక్షా, ప్రతిసంవత్సరం తెలంగాణాకి అన్యాయం జరుగుతుంది అని ఈ అసెంబ్లీలో చర్చకు రావడం ఆ చర్చలో సభ్యులు మాట్లాడడం ఆ తరువాత ప్రభుత్వం కొద్దిపాటి స్పందించి ఏవో రాయితీలు ఇవ్వడం ఇవి అన్నీ జరిగి సాంప్రదాయసిద్ధముగా మారిపోయింది. అయితే మామూలుగా జరిగే విషయం సర్. తెలంగాణా ప్రాంతం ఎప్పుడూ ఆంధ్రప్రాంతంలో కలవాలని ప్రయత్నం చేయలేదు. 1956లో తెలంగాణా ఆంధ్రప్రాంతంలో కలిసింది. కాని తెలంగాణా స్వయంగా పోయి సవో మోటో ఆంధ్రప్రాంతంతో కలవలేదు. ఆంధ్రప్రాంతం వారే యూనిలేటరల్‌గా ఒక రిజల్యూషన్ పాస్ చేసి మేము మీకు సేఫ్‌గార్డ్సు కల్పిస్తాము. తెలంగాణా ప్రాంతము వారికి ఎటువంటి భయము ఉండదు అన్నివిధాల మీకు రక్షణ కల్పిస్తాము అనే పేరుతో సేఫ్‌గార్డ్సు అనే పేరుతో జంటిల్‌మెన్సు ఎగ్రిమెంటు అనే పేరుతో అన్నివిధాల మీకు ఏదో హామీలు చెప్పి కల్లబొల్లి మాటలుచెప్పి తెలంగాణా ప్రాంతాన్ని కలుపుకోవడం జరిగింది. చాలమంది పెద్దలు అన్నారు. ఆంధ్రప్రాంతంలో కూడ అభివృద్ధిగాని ప్రాంతాలు ఉన్నాయి. వాస్తవమే. అభివృద్ధిగాని ప్రాంతాలు ఉన్నాయి. కాని తెలంగాణా ప్రాంతం మాత్రం మీతో కలిస్తే మేము అన్యాయం అయిపోతాము. ఎందుకంటే మీరు మద్రాసులో కలిసి ఉన్నందు వల్ల మీకు అన్యాయం జరిగిందని మీరు మద్రాసుతో విడిపోయారు. మద్రాసు తెలివితేటల ముందు, వారి మేధస్సు ముందు వారు చేసే అన్యాయం ముందు మేము ఉండలేము అని

మీరు సెపరేటుగా వచ్చినప్పుడు మీతో మేము కలవడానికి మేము విజ్ఞానములో గాని ఆర్థికంగా గాని మిగతా విషయాలలో కూడ మేము మీతో సరిపోలలేము కనుక మేము మీతో కలవడానికి సిద్ధముగా లేము అని చెప్పినప్పుడు కేంద్రనుంచి ఒక కమిటీ వచ్చింది. స్టేట్సు రీ ఆర్గనైజేషన్ కమిటీ వచ్చింది. వచ్చి వారు క్లియరుగా చెప్పడం జరిగింది. అధ్యక్షా, ఇది ఒక డాక్యుమెంటు, ప్రధానమంత్రికి ఇవ్వడం జరిగింది. ఇది ఒక సైంటిఫిక్ డాక్యుమెంటు సర్. ఈ డాక్యుమెంటు ప్రధానమంత్రికి ఒక మెమోరాండం ద్వారా సబ్మిట్ చేయడం జరిగింది. ఈ తెలంగాణాకి జరిగిన అన్యాయం ఈ తెలంగాణా జనినిన్ ఏ విధంగా ఉంది. దేనికి జరిగిన అక్రమాలు అన్యాయాలు దురాక్రమణలు తరువాత మాకు కావలసిన డిమాండ్సు ఏమిటో దీనిద్వారా మీకు చూపించడం జరిగింది. అధ్యక్షా, ఈ స్టేట్సు రీ ఆర్గనైజేషన్ కమిటీ వచ్చి వారు ఒక విషయం చెప్పడం జరిగింది. ఇక్కడ ప్రజల యొక్క ఎప్రిహెన్షన్సు వారి భయాందోళనలు అంతా గమనించి తెలంగాణా ప్రజలు అన్యాయం అయిపోతారు అనే ఒక ఆలోచనతో తెలంగాణాకి ఏవిధంగా అన్న ఆలోచనతో వారు ఒక విషయం చెప్పడం జరిగింది సర్. వారు క్లియరుగా ఒక విషయం చెప్పడం

12.40 జరిగింది. The real fear of the people of Telangana if they

మ. join Andhra is that they will be unequally placed in relation to the people of Andhra and in this partnership the major partner will derive all the advantages immediately while the Telangana itself will be converted into a colony of enterprising coastal Andhra People. అని క్లియర్‌గా చెప్పడం జరిగింది తెలంగాణా వారియొక్క భయాందోళనలు గ్రహించి, కాని తరువాత జరిగిన విషయం ఈ తెలంగాణా యొక్క హిస్టారికల్ బేక్‌గ్రౌండ్. కల్చరల్ బేక్‌గ్రౌండ్, అదేవిధంగా ఈ ఎకనామిక్ బేక్‌గ్రౌండ్ ఇవన్నీ స్యూటబుల్ కావు. ఆంధ్రకు, 1956లో భాషాప్రయుక్త రాష్ట్రాలలో మనమందరం ఐక్యం కావాలి ఇక్కడ ఉన్న అన్నిప్రాంతాల తెలుగు పీపుల్ సమ్మైక్యం కావాలి. తెలుగుభాష అభివృద్ధి చేస్తే మొత్తం అందరం అభివృద్ధి చెందుతామని అస్యూరెన్సెస్ ఇవ్వడం జరిగింది. కాని ఆనాడే గ్రహించి ఉంటే మాకు యెల్డర్ బ్రదర్ ట్రీట్‌మెంటు కాదు యెల్డర్ బాస్, బిగ్ బాస్ ట్రీట్‌మెంటు జరుగుతుంది అంటే ఆనాడు తెలంగాణా ప్రజలు ఆంధ్రతో కలవడానికి సిద్ధముగా ఉండేవారు కాదు. కాని జరిగింది ఏమిటి. ఏదో తెలంగాణా ప్రాంతము కర్నాటకతో కలిసి ఉంటే భాష నేర్చుకోవడం కష్టంకాదు. కాని ఈనాడు ప్రాజెక్ట్సులు సంపాదించడం, విద్య సంపాదించడం, హెల్త్ విషయంలో కాని మిగతా రంగాలలో ఏదయితే సంపాదించాలి అనుకున్నారో తెలంగాణా ప్రజలు అని సంపాదించలేక పోయారు. భాష నేర్చుకోవడం సులభతరం అయ్యేది కాని అటువంటి ప్రాథమిక అవసరాలు ఏవయితే ఉన్నాయో తెలంగాణాకా జరిగిన అన్యాయాలు ఏవయితే ఉన్నాయో అవి మాత్రం సంపాదించుకోలేక పోయారు. ఈ 36 సంవత్సరాల ఆంధ్ర పరిపాలనలో ఈ ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత జరిగిన అన్యాయాలు ఒక్కొక్కటి ఆలోచనచేస్తే తెలంగాణా ప్రాంతము ఎప్పుడు కులతత్వం కాని, ప్రాంతీయతత్వం కాని తెలంగాణా ప్రజానీకానికి ఎప్పుడూ లేదు. తెలంగాణా ప్రాంతములో జాతీయ స్ఫూర్తిగల నాయకులు ఉన్నారు. ప్రజలలో కూడా జాతీయ స్ఫూర్తి ఉన్నది. అందుకని ఎక్కడినుంచో వచ్చిన ప్రాంతీయులను ఇక్కడ సాదరంగా ఆదరించారు. వారిని గౌరవించారు. వారికి ఒక పరపతి ఇచ్చారు. వారికి [illegible] ఇచ్చారు. వారిని ఎమ్.ఎల్.ఏస్. చేశారు. వారిని ఎమ్.పీ.స్ చేశారు. వారిని [illegible] చేశారు. కాని ఇక్కడినుంచి పోయిన వారు ఎవరూ కూడా ఆంధ్ర

ప్రాంతములో ఎమ్.ఎల్.ఏ.స్ కాని, ఎమ్.పీ.స్ గాని కాలేదన్నది గ్రహించవలసిన అవసరం ఎంతయినా ఉంది. అదేవిధంగా ఈనాడు ప్రజలలో ఒక భావన వస్తోంది. ఇన్ని డిస్పారటీస్ వచ్చిన తరువాత, ఇన్ని అక్రమాలు జరిగిన తరువాత, అన్ని రంగాలలో తెలంగాణా వెనుకబడిన తరువాత ఆంధ్రప్రాంతపు డామినేషన్ వచ్చిన తరువాత తెలంగాణాలో ఒక ఫీలింగ్ ఈనాడు ఏర్పడింది. ఈనాడు మళ్ళీ సెపరేట్ తెలంగాణా కావాలనే ఆలోచన మొదలైంది ప్రజలలో. సెపరేట్ తెలంగాణా అయితే భయపడవలసిన అవసరం లేదు. ఈనాడు చిన్న రాష్ట్రాలు ఉంటేనే అభివృద్ధి ఉంటుంది. సమగ్ర అభివృద్ధి ఉంటుందని అందరూ అంటున్నారు. ఇంతకుముందు ఉన్న పి.వి. నరసింహారావుగారు అన్నారు. మా పార్టీ నిర్ణయం కూడా అదే. అదేవిధంగా పి.వి. నరసింహారావుగారు కూడా అనడం జరిగింది మరి Reorganisation into small states is important for comprehensive development అని చెప్పడం కూడా జరిగింది. ఈనాడు ఆంధ్రరాష్ట్రం మూడు ముక్కలు అయితే జరిగే నష్టం ఏమీ లేదు. ఈనాడు హిందీభాషా రాష్ట్రాలు 6 రాష్ట్రాలుగా ఉంటే అవి అభివృద్ధి సాగుతూ ఉంటే ఈనాడు తెలుగుప్రాంతము వారు, తెలుగుభాష వారు అందరూ మూడు ముక్కలుగా, మూడు రాష్ట్రాలుగా అభివృద్ధి సాగితే దానికి మనము అప్రిషియేట్ చేయాలి. సంతోషపడాలి. అన్నదమ్ములుగా ఉండడానికి అవకాశం ఉంటుంది. ఎవరో పెద్దన్న మనకు నష్టం చేస్తున్నాడు అని బాధ పడవలసిన అవసరం లేదు. ఎవరి మానానవారు సుఖంగా ఉండడానికి ఒక అవకాశంగా ఈనాడు ప్రజలలో వచ్చే భావన మేముందు చెపుతున్నాను. బయట ఏవైతే ఎక్స్‌ప్రెషన్స్ వస్తున్నాయో ఈనాడు అసెంబ్లీలో ఆ వాణిని వినిపించడం, ప్రజలయొక్క పల్స్ చూడడం ఎంతయినా ఇక్కడ అవసరం. అదే విధంగా ఈనాడు 36 సంవత్సరాలలో తెలంగాణాకు ఏమి ఇచ్చారు అని మనము ఒకసారి ఆలోచన చేస్తే, ఇరిగేషన్‌లో ఫ్లడ్ వాటర్, బేక్ వాటర్ ఇచ్చారు. ఎంప్లాయిమెంటులో బేక్ లాగ్, పవర్‌లో బ్లాకవుట్, ఎడ్యుకేషన్‌లో డ్రాపవుట్, ఇండస్ట్రీస్‌లో లాకౌట్ – ఇది ఆంధ్ర రాష్ట్ర, ఆంధ్ర పాలకులు తెలంగాణా వారికి ఇచ్చినది. అయితే తెలంగాణా ఏజిటేషన్ వచ్చింది. తెలంగాణా ఏజిటేషన్ వచ్చిన తరువాత పార్లమెంటు ఎలక్షన్స్ జరిగాయి. మరి ఈనాడు 10 మంది ఎం.పి.స్ ఎన్నిక కాబడ్డారు. తెలంగాణా ప్రజాసమితి నుంచి 10 మంది ఎమ్.పీ.స్.గా ఎన్నిక కాబడ్డారు. 10మంది ప్రజాసమితి నుంచి ఎన్నిక కాబడ్డారు అంటే మీరు ఊహించుకోవలసిన అవసరం ఉంది. That was the referrendum for separate Telangana. మాకు అన్యాయం జరుగుతోంది. ఇంటిగ్రేటెడ్ ఆంధ్రలో అన్యాయం జరిగింది కనుక మేము సెపరేట్ కావాలని తెలంగాణా ప్రజాసమితి ద్వారా వారు నిరసన తెలియజేసారు. 10 మంది ఎమ్.పీ.స్‌గా ఎన్నిక కాబడ్డారు. కాని, ఆనాడు కొంత మంది నాయకులు వెన్నుపోటు వల్ల జరిగిన నష్టం మళ్ళీ కాంగ్రెస్‌తో మిలాఖత్తయి ఈ తెలంగాణాకు అన్యాయం చేయడం జరిగింది. ఈ విధంగా మీకు ముందు చెప్పడం, ఒక విధంగా ఆలోచనచేస్తే మీకు ఒక విషయం చెప్పవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఆ తరువాత మొట్టమొదటిసారి అంటే కాంగ్రెస్‌వారే కాదు, తెలుగుదేశంవారు కూడా అన్యాయం చేశారని చెప్పడానికి మాత్రము మేముందు కొన్ని విషయాలు, ముందు వారినుంచి పోట్లాడడం, ముందు చిన్నవారి నుంచి పెద్దవారు, పెద్దగా అన్యాయం చేసిన వారిదగ్గరకు పోవడం మంచిది. 1986, 1988 లలో ఈ అసెంబ్లీలో డిబేట్ జరిగింది. ఎడ్యుకేషన్ మీద

డిబేట్ జరిగింది. హెల్త్‌మీద డిబేట్ జరిగింది. ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద డిబేట్ జరిగింది. తెలంగాణాకు జరిగిన అన్యాయాల గురించి ఇక్కడ చాలా మంది మాట్లాడడం జరిగింది. తెలంగాణాకు అన్యాయం జరిగిందని వారందరు చెప్పడం జరిగింది. అప్పుడు ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్న రామారావుగారు స్పందించారు. స్పందించి వెంబడే ఆఫీసర్స్‌తో మీటింగు ఏర్పాటుచేశాడు. అక్కడ ఒక రిజల్యూషన్ కూడా పాస్ చేశారు. After careful consideration of various measures, to remove the disparities and disadvantages, the Government have decided to create compensatory educational facilities to be dispersed in the Telangana Districts. They have taken a decision. ఏమేమి చేయాలి అంటే The following institutions have been proposed in the Telangana Districts.

(1) రూరల్ యూనివర్శిటీ (2) రెండు మెడికల్ కాలేజీలు ఓపెన్ చేయాలి (3) రెండు ఇంజనీరింగ్ కాలేజీలు (4) నాలుగు అగ్రికల్చరల్ కాలేజీలు(5) Post-graduate Centre in the districts wherever such Centres are not there అని వ్రాస్తూ క్రింద ఒక మాట చెప్పడం జరిగింది. These institutions would start functioning from the next academic year i.e., 1989. అయ్యా 1989 దాటింది 1992లో ఉన్నాము. ఈ ఇనిస్టిట్యూషన్స్ ఎక్కడ ఉన్నాయో మాకయితే మాత్రం కనపడడం లేదు. అంటే ఏవిధంగా అన్యాయం చేస్తున్నారో అని చెప్పడానికి మేముందు చెపుతున్నాను. తరువాత జెంటిల్‌మెన్స్ అగ్రిమెంట్ అని చెప్పారు. నా ముందు మాట్లాడిన వక్తలు అందరూ చెప్పడం జరిగింది. జెంటిల్‌మెన్స్ అగ్రిమెంటు ప్రకారం ఒక రీజినల్ కమిటీ ఏర్పాటు చేయడం, ఆ కమిటీలో తెలంగాణా ఎమ్.ఎల్.ఏస్. అందరూ మెంబర్స్. ఇక్కడ బడ్జెట్ ఎలోకేషన్స్ కాని, రిజల్యూషన్స్ కాని ఏవయితే ఉన్నాయో అవి అన్నీ గవర్నమెంటుకి రికమెండు చేస్తే గవర్నమెంటు ఇన్ టర్న్ వాటిని అన్నిటిని ఏక్సెప్ట్ చేయాలి. ఏమైనా డిస్ప్యూట్స్ వస్తే Final verdict will be that of the Governor and that will be binding అని, ఆ విధంగా చెప్పడం జరిగింది. కాని తరువాత మెల్లిగా వాటికి కూడా నీళ్ళు రావడం జరిగింది. తరువాత 8-పాయింట్ ఫార్ములా అయింది. తరువాత 6-పాయింట్ ఫార్ములా అయింది. అక్కడి నుంచి ఈ విధంగా తెలంగాణాకు ఒక సిస్టమేటిక్‌గా, ఒక మెథాడికల్‌గా తెలంగాణా ప్రాంతాన్ని అన్యాయం చేయడం జరిగింది. ఇప్పుడు ఒక్కొక్క ప్రాంతాన్ని తీసుకొని, ఒక్కొక్క రంగాన్ని తీసుకొని చెప్పడం మొదలు పెడితే ఇంతకుముందు మీకు చెప్పినట్లుగా రెండురోజులు కాదు, ఈ సెషన్ అంతా పూర్తయినా కాని అవదు. నేను ప్రత్యేకంగా అన్నీ టచ్ చేయకుండా ఎక్కడెక్కడ గ్లేరింగ్‌గా అన్యాయం జరిగిందో, అక్రమాలు జరిగాయో మీకు చెప్పడం జరుగుతుంది. నేచురల్ జెస్టిస్ ఒకటి ఉంది. ఎక్కడయితే పరివాహిక ప్రాంతము ఉందో, ఆ పరివాహిక ప్రాంతము మేజర్‌గా ఏ ప్రాంతము ఉంటుందో వాటికి వాటర్ ఎలోకేషన్ ఎక్కువ ఉండాలి. కాని ఒకసారి చూడండి. Relative allocation and utilisation of Krishna Waters. రాయలసీమకు 13.39 శాతం కేచ్‌మెంట్ ఏరియా అయితే ఎలోకేషన్ 16.71. కోస్టల్‌కి 13.11 శాతం కేచ్‌మెంటు ఏరియా అయితే ఎలోకేషన్ 48.56 శాతం. అంటే నాలుగింతలు పెంచడం జరిగింది. తెలంగాణాలో కృష్ణా కేచ్‌మెంట్ ఏరియా 48.50 శాతం ఉంటే వాటర్ ఎలోకేషన్ 34.73 మాత్రమే. అంటే ఔటాఫ్ 800 టి.ఎమ్.సి. కృష్ణావాటర్

ఏవిధంగా పంచడం జరిగింది. It is against the natural law and justice. ఎక్కడయితే కేచ్‌మెంటు ఏరియా ఎక్కువ ఉంటుందో అక్కడ నీటి సప్లయి ఇవ్వకుండా అక్కడ ఎక్కువ ఎలోకేషన్ లేకుండా ఈ విధంగా ఇవ్వడం జరిగింది. అయితే మామూలుగా There is a rule; there is a convention. ఒక బేసిన్ ఉంటే ఇంకో బేసిన్‌కి వాటర్ ట్రాన్స్‌ఫర్ చేయకూడదు. వాటర్ డైవర్ట్ చేయకూడదు. ఆంధ్ర, తెలంగాణా విషయంలో వాటర్ డైవర్షన్ జరగలేదు. కృష్ణా బేసిన్ నుంచి గోదావరి బేసిన్‌కి, గోదావరి బేసిన్ నుంచి కృష్ణా బేసిన్‌కి ట్విన్ సిటీస్ విషయములో తప్పించి. కాని ఇక్కడ మాత్రం రాయలసీమలో 40.1 శాతం డైవర్షన్ అయింది వాటర్ – ఎక్కడికి, వేరే బేసిన్‌కి. పెన్నా బేసిన్‌కి వేరేజ్ కోస్టల్‌లో 93.33 శాతం వేరే బేసిన్‌కి ట్రాన్స్‌ఫర్ అయింది వాటర్. ఈ విధంగా తెలంగాణాలో 12.50
మాత్రం ఒక్క టి.ఎం.సి. కూడా కాలేదు. ఈవిధమైన పరిస్థితులు చూస్తే వాటర్ యుటిలైజేషన్, వాటర్ ఎలోకేషన్ నేచురల్ జస్టిస్, నేచురల్ లాకు వ్యతిరేకంగా ఉందని మనవిచేస్తున్నాను. ఇక ప్రాజెక్టుల విషయం తీసుకొందాం. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఒకే ఒక్క మేజర్ ప్రాజెక్టు స్టార్టుచేశాం. అది ఇంకా కొనసాగుతూనే ఉంది, అదే జూరాల ప్రాజెక్టు. మేజర్ ప్రాజెక్టుల్లో ఇది రెండవది. మిగతావన్నీ చిన్న చిన్న ఇరిగేషన్ ప్రాజెక్టులు, 13 చిన్న ప్రాజెక్టులు మొదలుపెట్టి పూర్తిచేశారని ఇందాకా కొంతమంది మిత్రులు చెప్పారు. కృష్ణానది మీద వున్న శ్రీశైలం ప్రాజెక్టు రైట్‌బ్రాంచ్ కెనాల్ విషయంలో మీరు ఎస్యూర్డ్‌వాటర్ చూపించారు. 10 టి.ఎం.సి. రీజనరేటెడ్ వాటర్ చూపించారు. 9 టి.ఎం.సి.లు మిగతా వాటర్ చూపించి, మొత్తానికి ఎస్యూర్డ్ వాటర్ చూపించి మీరు క్లియరెన్స్ తెచ్చుకొన్నారు. కాని అదే సమయంలో నల్లగొండ జిల్లాలోని 21 మండలాలలోని 212 గ్రామాలకు నీటిని అందించేందుకు ఉద్దేశించిన లెఫ్టుబ్యాంక్ కెనాల్ విషయంలో మీరు చేసిందేమిటి? 30 టి.ఎం.సి.ల సర్‌ప్లస్ వాటర్ చూపిస్తే ఎక్కడినుంచి వస్తుందంటారు? ఆనాడు ముఖ్యమంత్రి రామారావుగారు నల్లగొండనుండి ఎన్నికయ్యారు గనక కాలువలు త్రవ్వడం మొదలుపెట్టారు. అయితే టనల్‌ద్వారా నీరు తేవాలా లేక లిఫ్టు ద్వారా తేవాలా అనేది అప్పటికి ఆలోచన చేయలేదు. అది ఎక్స్‌పర్టు కమిటీకి పోయింది. ఈనాడు ఆ కెనాల్ దేనికి పనికివస్తోంది? అది బిహార్‌ప్రదేశంగా ఉపయోగపడుతున్నది. శ్రీశైలం లెఫ్టు కెనాల్‌కు 30 టి.ఎం.సి.ల సర్‌ప్లస్ వాటర్ చూపించడంవల్ల దానికి సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ ఉండదు. ఎలోకేషన్ ఉండదు. ఇవన్నీ ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. రైట్‌సైడేమో ఎస్యూర్డ్ వాటర్ చూపించడం జరుగుతోంది. ఎందుకు ఈ డిస్పారిటీ అని అడుగుతున్నాను. అదేవిధంగా హైదరాబాద్ నగరానికి నీటిసరఫరా విషయంలో అందరూ చెప్పారు. నేను ఒకమాట చెప్పదలుచుకొన్నాను. హైదరాబాద్‌నగర జనాభా నానాటికి పెరుగుతున్నది. ఈనాడు జనాభా 45 లక్షలకు చేరుకొన్నది. ఇప్పటివరకు హిమయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌ల నుంచి 3 టి.ఎం.సి.ల నీరు సరఫరా అవుతున్నది. అదేవిధంగా సింగూరు ప్రాజెక్టునుంచి 7 టి.ఎం.సి.ల నీరు వస్తున్నది. పైగా హైదరాబాద్ నగరానికి 2010 సంవత్సరానికి 16.5 టి.ఎం.సి.ల నీరు కావాలంటున్నారు. కాని ఏడు సంవత్సరాలు తెలుగుదేశం పరిపాలించిన కాలంలోగాని, మీరు వచ్చిన తరువాత ఈ మూడు సంవత్సరాల కాలంలోగాని మీరు చేసిన ఆలోచన ఏమిటి? గోదావరినుంచి నీరు తేవాలా లేక కృష్ణానది నించి నీరు తేవాలా అన్న తర్జనభర్జన ఏడు సంవత్సరాలు జరిగింది. తరువాత ఒక ఎక్స్‌పర్టు కమిటీని వేశారు. మీరు గోదావరి నుంచి నీరుతెస్తే ఎన్ని డాములు కట్టాలో, ఎంత డైవర్షన్ వుంటుందో. ఎంత కాస్టు అవుతుందో ఒక్కసారి ఆలోచించండి. కృష్ణా

నదినుంచి అంటే హైదరాబాదుకు కేవలం 90 కిలో మీటర్ల దూరంలో ఉన్న నాగార్జునసాగర్ నుంచి నీరు తెస్తే తక్కువ కాస్టుతో తొందరగా పూర్తిఅయ్యే అవకాశాలు ఉన్నాయి. అంతేకాక మధ్యదారిలో వున్న భూములకు వ్యవసాయానికి నీరు ఇవ్వడంగాని, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు గాని నీరు ఇచ్చే అవకాశం ఉంది. కాని నగరానికి నీరు తీసుకు వచ్చే విషయంలో శ్రద్ధ లేదు. కనుక నాగార్జునసాగర్‌నుంచి నీటిని తీసుకురావాలన్న అంశాన్ని పెండింగులో పెట్టారు. ఎక్స్‌పర్ట్ కమిటీ అన్న సాకుతో మీరు డిలే చేస్తున్నారు. కాని దానిని తొందరగా ప్రారంభించడానికి ముందుకు రావడంలేదు. ఇకపోతే మొదట నేను ప్రత్యేకంగా మహబూబ్‌నగర్ జిల్లా విషయం ప్రస్తావించి ఆ తరువాత మిగతా జిల్లాల విషయం చెపుతాను. కృష్ణావాటర్ ట్రిబ్యునల్‌లో జూరాల ప్రాజెక్టుకు 17.84 టి.ఎం.సి ల నీటిని ఎలోకేట్ చేయడం జరిగింది. 1981లో అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వుండగా దానికి ఫౌండేషన్ స్టోన్ వేశారు. దానిని పవర్ మరియు ఇరిగేషన్ ప్రాజెక్టుగా నిర్మించడానికి 205 కోట్లు కావాలన్నారు. కాని మీరు ఆ రాజర్వాయర్‌ను 10.5 టి.ఎం.సి.లకు కుదించారు. బచావత్ ట్రిబ్యునల్ ఎవార్డులో 17.84 టి.ఎం.సి.ల నీరు ఎలోకేట్‌చేస్తే రిజర్వాయర్ కెపాసిటీని 10.5 టి.ఎం.సి.లకు తగ్గించి మిగతా వాటర్‌ను డైవర్ట్‌చేశారు. జూరాల ప్రాజెక్టు విషయంలో మీరు చెప్పేవి మరీ కుంటిసాకులుగా ఉన్నాయి. కర్నాటకలో కొంత ఏరియా మునిగిపోతుందంటున్నారు. అక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తిలో కర్నాటకకు కొంత షేర్ ఇస్తున్నారు. వారినుంచి ఫండ్స్‌కూడా తీసుకొంటు న్నారు. ఇది ఇంటర్‌స్టేట్ పవర్ ప్రాజెక్ట్. అలాంటప్పుడు కర్నాటకలో కొంత భూభాగం ముంపుకు గురైనా మీరు 17.84 టి.ఎం.సి.ల కొరకు రిజర్వాయరును కట్టకుండా దాని కెపాసిటీని 10.5 టి.ఎం.సి.లకు మాత్రం కుదించారు. ఇక ఇది ఐదు సంవత్సరాలలో పూర్తి కావాలి. కాని జరిగిందేమిటి? 1992 నాటికి 11, 12 సంవత్సరాలయినా కూడా జూరాల ప్రాజెక్టులో కేవలం 60 శాతం మాత్రమే పూర్తి అయింది. 1993 నాటికి మీరు పార్షియల్‌గా నీరు ఇస్తామంటున్నారు. మంత్రులూ, అధికారులూ ఇట్లా చెపుతున్నారు. కాని ఇది సాధ్యమేనా? గ్రౌండ్ లెవలే కాలేదు ఇంకా ఎన్నో పిల్లర్స్ లేచేది ఉంది. నెక్స్ట ఇయర్ పార్షియల్‌గా వాటర్ ఇస్తాము. నెక్స్ట ఇయర్ పార్షియల్‌గా వాటర్ ఇస్తాము అని 1985 నుంచి ప్రతి సంవత్సరము చెపుతూ పోస్ట్‌పోన్ చేస్తున్నారు. ఇప్పుడేమో 1993లో ఇస్తామంటున్నారు. కాని అది సాధ్యం కాదు. మీరు ప్రతి సంవత్సరం 10 కోట్లు, 20 కోట్లు లేక 30 కోట్లు మాత్రం బడ్జెట్ ఎలోకేట్ చేస్తున్నారు. అట్లాగే అక్కడి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్.ఓ.సి. కొరకు సెక్రటేరియట్‌లో కూర్చోవలసి వస్తున్నది. జూరాల ప్రాజెక్టు ఈ పరిస్థితిలో ఉంది.

Mr. Speaker:- I have also mentioned the same points.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- ఇక మహబూబ్‌నగర్ జిల్లాలో రాజోలిబండ డైవర్షన్ స్కీం అని ఉంది. అసలు విశాలాంధ్ర ఏర్పడి వుండకుండా వుంటే, మహబూబ్ నగర్ జిల్లా గనక కర్నాటక రాష్ట్రంలోగనక వుండి వున్నట్లయితే కృష్ణా ప్రాజెక్టునుంచి, అదేవిధంగా భీమా ప్రాజెక్టునుంచి మహబూబ్‌నగర్ జిల్లాలోని 6 లక్షల ఎకరాలకు నీరు వచ్చివుండేది. కాని భాషాప్రయుక్త రాష్ట్రాలవల్ల మహబూబ్‌నగర్ జిల్లా నష్టపోయింది. ఇక రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ విషయానికివస్తే దానికి 16 టి.ఎం.సి.ల నీటిని కేటాయించడం జరిగింది కాని 1962 నుంచి ఇప్పటివరకూ అంటే ఆ స్కీమ్ పుట్టినప్పటినుంచీ ఏనాడూ

16 టి.ఎం.సి.ల నీరు వాడుకోలేదు. ఆనాటినుంచి ఈనాటివరకు 9 టి.ఎం.సీ.ల కన్నా ఎక్కువ వాడుకోలేదు. అందుకు కారణం ఏమిటంటే ఆర్.డి.ఎస్. క్రింద సుంకేసుల ఉంది. అక్కడనుంచి కర్నూలు-కడప కెనాల్ ప్రారంభమవుతుంది. వారికి నీరు తక్కువ అయినప్పుడల్లా ఆర్.డి.ఎస్. మీదపడి తలుపులు పగలగొట్టడం జరుగుతోంది. ఎవరు ఇలా పగలకొడుతున్నారు, ఎవరు అన్యాయం చేస్తున్నారు అంటే ఎవరిని మా బ్రదర్స్ అనుకొన్నామో వారే, రాయలసీమవారే ఈ పనిచేస్తున్నారు. ఎవరైతే అన్యాయం చేయరని మేము అనుకొన్నామో వారే అన్యాయం చేస్తున్నారు. ఇన్నాళ్ళు కర్నాటక వారితో బాధవుండేది. కర్నాటక వాళ్ళు మాకు సరిగా నీళ్ళు ఇవ్వడంలేదని బాధపడేవాళ్ళం. కాని వీరు ఈనాడు షట్టర్స్‌ను కూడా పగలగొట్టిన దృష్టాంతాలు ఎన్నో ప్రభుత్వం దృష్టికి తెచ్చాం. ఇది ఆర్.డి.ఎస్. మరియు కె.సి. కెనాల్ తగాదా అని ప్రభుత్వం మహబూబ్‌నగర్, కర్నూలు మరియు కడప జిల్లాలకు చెందిన ఎం.ఎల్.ఏ.లతో ఒక కమిటీని వేసింది. ఆర్.డి.ఎస్.కు ఎందుకు వాటర్ రావడం లేదు. ఏమి జరిగింది అనేది విచారించడానికి ఈ కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీలో వుండి మేము విచారించి గమనించింది ఏమిటంటే తెలంగాణాలోని ఆలంపూర్, గద్వాల ప్రాంతాలకు కర్నాటక రాష్ట్రంనుంచి ఎలాంటి ఇబ్బంది లేదు. కాని రాయలసీమ సోదరులు పోలీసులు, రెవిన్యూ అధికారుల సహాయంతో అక్కడ ఫిక్స్ చేసిన షట్టర్స్‌ను పగలగొట్టడంవల్ల మాకు అన్యాయం జరుగుతోంది. మాకు రావలసిన వాటర్ క్రిందికి పోయి కె.సి.కెనాల్‌లోకలవడం జరుగుతోంది. కమిటీలో మేము ఒక నిర్ణయం చేశాము. అదేమిటంటే ఈ షట్టర్స్ చెక్కలతో చేయబడి వున్నాయి కాబట్టి వాటి స్థానంలో ఐరన్ షట్టర్స్ బిగించమని చెప్పాము. కానీ మేము చేసిన రికమండేషన్స్‌కు ప్రభుత్వం తరఫు నుంచి ఎలాంటి స్పందనలేదు. ఈనాటివరకూ ప్రభుత్వం ఎలాంటిచర్యా తీసుకోలేదు. మాప్రజలు అక్కడ షట్టర్స్ ఫిక్స్‌చేయడానికి లారీలమీద పెడితే వారిమీద పోలీసులు దౌర్జన్యం చేస్తారు. రెవెన్యూ సిబ్బంది ఆపివేస్తారు. కర్నాటక ప్రజలు సహకరించడానికి వచ్చినా, వీరు మాత్రం సహకరించకపోవడంవల్ల ఆర్.డి.ఎస్. వద్ద ఈరకమైన పరిస్థితి ఉంది. "బిగ్‌బ్రదర్" ఏవిధంగా "బిగ్‌బాస్"గా మారారనేది మీకు మనవిచేస్తున్నాను.

ఈవిధంగా వాటర్‌ను డైవర్ట్ చేయడంతో యివి జరుగుతున్నాయి అని మీ దృష్టికి తెస్తున్నాను. అదేవిధంగా నెట్టంపాడు ప్రాజెక్టు చాలా ఇంపార్టెంటు ప్రాజెక్టు. గత సంవత్సరం నెట్టంపాడు ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ ఉన్నదని, అదేవిధంగా గొళ్ళప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ మొత్తం ఆరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, కృష్ణా, తుంగభద్ర ఏది అయితే వున్నాయో వాటిని గతసంవత్సరం డిమాండ్స్‌లో చూపడం జరిగింది. ఈ సంవత్సరం డిమాండ్సులో మాయం అయ్యాయి. కల్వకుర్తి, నెట్టంపాడు ప్రాజెక్టుకు బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. భీమాప్రాజెక్టుకు అందరమూ ఉద్యమాలు చేశాము. పాదయాత్రలు చేశాము. ముఖ్యమంత్రిగారికి మెమోరాండం యిచ్చాము. ఎస్యూరెన్స్ ఇచ్చారు. తప్పకుండా వెంబడే చేస్తామని. ఆరు సంవత్సరాల కాలం అయినా, ఇంతవరకూ కాలేదు. శ్రీరామసాగర్ ప్రాజెక్టు గురించి బడ్జెట్‌లో చూపడం జరిగింది. శ్రీరామసాగర్ ప్రాజెక్టులో సిల్టుఅప్ అవుతోంది. దానిగురించి ఆలోచన చేయమని మనవి చేస్తున్నాను. 14 సంవత్సరాల కాలంలోనే 28 టి.ఎం.సి.ల నీరు తగ్గిపోయి సిల్టు పేరుకుపోయింది. 112 టి.ఎం.సి.లు వుండగా 84 టి.ఎం.సి.లకు తగ్గిపోయింది. ఏ నిష్పత్తిలో సిల్టు పేరుతున్నదో ఆలోచించాలి. 100 సంవత్సరాల ప్రాజెక్టు అయితే 40 సంవత్సరాలకు తగ్గిపోతోంది

1.00 మ.

ఒకసారి ఆలోచించాలి. శ్రీరామసాగర్ ప్రాజెక్టు స్టేజి రెండు గురించి ఏమి ఆలోచించారు? వాటిగురించి అసలు మాట్లాడడం లేదు. స్టేజ్ వన్‌కు 300 కోట్లు ఇవ్వవలసిన అవసరం వున్నది కాని కేటాయింపులు 50 కోట్లు, 40 కోట్లు పెడితే ఎప్పటికీ యిది పూర్తికాదని మనవిచేస్తున్నాను. అదేవిధంగా, మీకు కొన్ని బడ్జెట్ కేటాయింపులు ఒకసారి చెప్పుతాను. తెలంగాణాలో ఏవిధంగా అన్యాయాలు జరిగాయో చెప్పుతాను. కేటాయింపులు చక్కగా చూపిస్తున్నారు. ఎక్స్‌పెండిచరు వచ్చేసరికి దానికి రివర్సుగా ఉంటుంది. ఒకసారి 7వ ప్లానులో బడ్జెట్ కేటాయింపులు ఎంతఅయింది, ఎక్స్‌పెండిచరు ఏమిటి తెలంగాణా ప్రాంతంలో అక్కడి ప్రాజెక్టుల విషయంలో ఏవిధంగా జరుగుతున్నది ఒకసారి మనవి చేస్తున్నాను. శ్రీరామసాగర్ ప్రాజెక్టు విషయంలో 7వ ప్లాన్ అవుట్‌లేలో 300 కోట్లు పెట్టారు. ఎక్స్‌పెండిచరు 200 కోట్లు మాత్రమే చేశారు. అదేవిధంగా తెలుగుగంగ విషయం వస్తే ఇక్కడ గమనించాలి, 115 కోట్లు ప్లాను అవుట్‌లే చూపిస్తే ఖర్చుచేసింది 275 కోట్లు. ఎందుకు యీ పక్షపాతం? గోదావరి బ్యారేజీ వున్నది – 15 కోట్లు ప్లాన్ అవుట్‌లే చూపించారు. కాని 64 కోట్లు ఖర్చు చేశారు. 7వ ప్లానులో శ్రీరామసాగర్ ప్రాజెక్టుకు ఒక దృష్టి; తెలుగుగంగ, గోదావరి బ్యారేజీకి ఒక దృష్టి – అదేవిధంగా యీ సంవత్సరం 1991 కి బడ్జెట్ ఎస్టిమేట్స్ ఒకసారి చూడండి. శ్రీరామసాగర్ ప్రాజెక్టు ఎస్టిమేట్స్ 65 కోట్లు, రివైజ్డ్ ఎస్టిమేట్స్ 47 కోట్లు చూపించారు. తెలుగుగంగ విషయంలో 58 కోట్లు ఎస్టిమేట్స్ చూపించి, రివైజ్డ్ ఎస్టిమేట్స్ 68 కోట్లు చూపించడం జరిగింది. సోమశిల ప్రాజెక్టుకు రు. 8 కోట్లు చూపిస్తే రివైజ్డ్ ఎస్టిమేట్‌లో 13 కోట్లు చూపడం జరిగింది. ఈ పద్ధతి ఆలోచించండి? అదేవిధంగా, హెల్తువిషయంలో, ఇతర సబ్జెక్టులు తీసుకుని డిటేల్సులోకి పోవడం లేదు. రీజినల్ హెల్తు ఫ్యామిలీ వెల్‌ఫేర్ సెంటర్స్‌ను కొన్ని ఏర్పాటుచేశారు. ఒక్కొక్క సెంటర్‌లో 100 మందికి ట్రయినింగు ఇస్తారు. దీనికి ఎంప్లాయిమెంటు ఆపర్చ్యునిటీస్ పూర్తిగా యీ సెంట్రల్ గవర్నమెంటు ఏడెడ్ ఇనిస్టిట్యూషన్ చూస్తుంది. ఎక్కడెక్కడ అయితే ఓపెన్ చేశారో యివి చూడండి? విశాఖపట్నం ఫస్టు, సెకండు గుంటూరు, థర్డు కర్నూలు, ఫోర్తు తిరుపతి, హైదరాబాదు – హైదరాబాదు అంటే, మొత్తం తెలంగాణా 10 జిల్లాలకు ఒక హైదరాబాదు. అది కూడా హెడ్ క్వార్టర్స్ సిటీ కనుక. మిగతా నాలుగు పట్టణాలలో 4 సెంటర్స్ పెట్టడం జరిగింది. ఏ విధంగా తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరుగుతున్నదో మీకు చెప్పడానికి మాత్రం చెపుతున్నాను. కొన్ని ఎంప్లాయిమెంటు విషయంలోగాని, పబ్లిక్ ఎప్పాయింటుమెంట్స్ విషయంలోగాని హెల్తు విషయంలో, ఎడ్యుకేషన్, ఇరిగేషన్ విషయంలో గాని అన్నిరకాలుగా ఈ ప్రాంతం అన్యాయానికి గురి అవుతోంది. డిస్పారిటీ పెరిగినకొలదీ ప్రాంతీయతత్వం పెరుగుతున్నది. ప్రాంతీయ వివాదాలకు దారితీస్తున్నది. యీ విభేధాలకు దారితీసి, శత్రువులుగా ఒకరినొకరు చేసుకునేదానికన్నా పెద్దలు చెప్పినట్లు చిన్న ప్రాంతాలుగా, చిన్న రాష్ట్రాలుగా విడిపోయి సమగ్ర అభివృద్ధి చెందడానికి ఎందుకు దోహదం చేయరు? ఎందుకంటే, మంత్రులు కూడా ఉన్నారు – మంత్రి పదవులు వుండి కూడా ఏమీ చేయలేక పోతున్నారు. ఇప్పుడు బాధపడడం వాస్తవమే. వారు ఎం.ఎల్.ఏ.లు నాయకులు, తరువాత అధికారులు నెగ్లస్‌గా పనిచేసుకుంటారు. తెలంగాణా నాయకులు, మంత్రులు పనిచేయకుండా చేస్తారు. కనుక ఈ పద్ధతి కొనసాగుతోంది. అందులో పెద్దగా అన్యాయం జరిగిపోతోంది. కాబట్టి యిప్పటికైనా మనం గ్రహించి, మనం సోదరులుగా విడిపోయి చిన్న ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేద్దాము. As on today our party line is ...చిన్న చిన్న రాష్ట్రాలే సమగ్రాభివృద్ధికి దారితీస్తాయి.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో చిన్న రాష్ట్రాలను ఏర్పాటు చేయాలని మాపార్టీ రిజల్యూషన్ మూవ్ చేసింది. ఇక్కడ కూడా అదే పద్ధతిలో రిజల్యూషన్ మూవ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్, కేంద్రం లోను, రాష్ట్రాలలోను బి.జె.పి. లైన్ గురించి చెప్పారు. యాజ్ ఆన్ టుడే, బి.జె.పి. లైన్ ఆంధ్రరాష్ట్రంలో వున్నటువంటి మూడు ప్రాంతాలలో, అక్కడ వున్నటువంటి దుర్భిక్ష ప్రాంతాలను గుర్తించి వేయాలి. ఆంధ్రలో వున్న మూడు ప్రాంతల పైన మాకు బాధ్యత ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ యొక్క డిస్పారిటీస్ వలన ప్రజల్లో రోజు రోజుకూ ఈ భావన పెరుగుతోంది అనే హెచ్చరిక మా పార్టీ తరఫున చేస్తున్నాము.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- మీరు మాట్లాడకుండా విద్యాసాగరరావుగారికి యిచ్చారు. మీ ఛాన్స్ అయిపోయింది.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఆయన యువకుడు, నా ప్రక్కనే ఉన్నారు. అందుకని ఆయన లాక్కున్నారు.

మిస్టర్ స్పీకర్:- సాయంత్రం వరకు కంటిన్యుయస్ సెషన్ వుంటుంది. నో లంచ్‌బ్రేక్. నర్సిరెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ యం. కోదండరెడ్డి:- అధ్యక్షా, ....

మిస్టర్ స్పీకర్:- మీరు కోదండరెడ్డిగారికి అవకాశం యివ్వమంటే యిస్తాను.

శ్రీ యం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, పెద్దలు నర్సిరెడ్డిగారు నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు. నేను ఎక్కువ సమయం తీసుకోదలచుకోలేదు. మొత్తం తెలంగాణా జిల్లాలకు జరిగిన అన్యాయం గురించి నాకంటే ముందు మాట్లాడిన గౌరవసభ్యులు చాలా వివరంగా తెలిపారు. నేను నగరానికి పరిమితమై మాట్లాడదలచు కున్నాను. పెద్దలు జానారెడ్డిగారు మాట్లాడుతూ ఫజలలీ కమిషన్ వేసిన నాటినుండి నేటి వరకు ఆయా సందర్భాలలో తెలంగాణాలో కానివ్వండి, ఆంధ్రలోకానివ్వండి జరిగిన ఉద్యమాలను గురించి ఇదే శాసనసభలో మాజీ ముఖ్యమంత్రులు, శాసనసభ్యులు, ప్రతిపక్షాల నాయకులు ఆయాసందర్భాలలో చేసిన తీర్మానాలను గురించి ఉటంకించారు. నిజంగా, ఫజలలీ కమిషన్ ఆనాడు ఏ విధంగా అనుమానపడిందో, ఆ అనుమానాలు నిజం అయ్యాయి అనేది మనందరికి తెలుస్తూ ఉంది. నగరానికి సంబంధించిన కొన్ని విషయాలను ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకురాకతప్పదు. హైదరాబాదు నగరంలో వున్న కట్టడాలను గురించి గౌరవసభ్యులు జగపతిరావుగారు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రం ఏర్పడకముందు హైదరాబాదు నగరంలో కొన్ని విలువైన కట్టడాలు కట్టడం జరిగిందని, ఒక్క నయాపైసా కూడా చెల్లించకుండా ఆ కట్టడాలను రాజధానిగురించి యిప్పటివరకు వాడుకుంటూ వున్నామని తెలిపారు అధ్యక్షా. ఈ సందర్భంగా కొన్ని సత్యాలను తమముందు వుంచక తప్పదు. జంటనగరాల్లో కొన్నికోట్ల రూపాయల విలువైన భవనాలు వున్నాయి. 1910లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడకముందు ఉస్మానియా విశ్వవిద్యాలయం 1600 ఎకరాలలో కట్టడం

జరిగింది. 1938లో ఇండోశరోనిక్ ఆర్కిటెక్చర్‌తో ఆర్ట్సు కాలేజ్ భవనం నిర్మించబడింది. 1919లో హైకోర్టు భవనలం అదేవిధంగా నిర్మించబడింది. 1925 లో ఉస్మానియా హాస్పిటల్, అఫ్జల్‌గంజ్ స్టేట్ లైబ్రరీ, సిటీ కాలేజ్ తదితర భవనాలను కట్టడం జరిగింది. 1927–34 మధ్యకాలంలో మొయింజాహి మార్కెట్ సముదాయాన్ని కట్టడం జరిగింది. 1936లో హైదరాబాదు విమానాశ్రయాన్ని నిర్మించడం జరిగింది. 1930లో శ్రీ విశ్వేశ్వరయ్య ఆధ్వర్యంలో హైదరాబాదు నగరానికి సివరేజ్ బోర్డు, వాటర్‌వర్క్సు ఏర్పాటుచేయడం జరిగింది. ఈ మాటలు ఎందుకు చెబుతున్నానంటే హైదరాబాదు సిటీకి ఆనాటి నుండి ఈనాటి వరకు తీవ్రమైన అన్యాయాలు జరుగుతూ వున్నాయి. ఇక్కడ మునిసిపల్ కార్పొరేషన్‌కు ఆదాయం అంతంత మాత్రంగా ఉంది. తెలంగాణా ప్రజలు కష్టార్జితంతో నిర్మించుకున్న భవనాలు యివి. ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత వీటిని ప్రభుత్వం వాడుకొనడం జరగుతోంది. అందువల్ల వీటికి నష్టపరిహారం యిస్తారా? హైదరాబాదు నగరాన్ని తెలంగాణా జిల్లాలతో కలిపి మీరు బడ్జెట్ కేటాయింపులు చేస్తున్నారు. దానివల్ల హైదరాబాదు నగరానికి తీవ్రఅన్యాయం జరుగుతోంది. హైదరాబాదు నగరంలో కేవలం తెలంగాణా ప్రజలు మాత్రమే వుండడం లేదు. ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలవారు, అంతేకాకుండా అన్ని రాష్ట్రాలకు చెందినవారు కూడా ఈ హైదరాబాదు నగరంలో జీవనం గడుపుతున్నారు. ఎక్కడ సివరేజ్ వ్యవస్థను 1930లో ఏర్పాటు చేశారు. తరువాత 1981లో కీర్తిశేషులు అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు సివరేజ్ బోర్డును రూ.100 కోట్ల ఖర్చుతో పూర్తిగా మార్చివేయడం జరిగింది. హైదరాబాదు పట్టణ నిర్మాణం జరిగినప్పుడు అప్పటి జనాభా కేవలం 5 లక్షలు. ఈనాడు జనాభా 45 లక్షలకు పెరిగింది. అందువల్ల దీనిని దృష్టిలో వుంచుకొని 1981లో 100 కోట్ల రూపాయల ఖర్చుతో ఒక స్కీమును ఏర్పాటు చేయడం జరిగింది. 1981 నుండి 1992 వరకు, ఈ 11 సంవత్సరాల కాలంలో సివరేజ్‌ను మార్చే ఆలోచనను ఈ ప్రభుత్వం చేయలేదు. అంతేకాకుండా రోడ్ల విషయానికి వచ్చినప్పుడు, హైదరాబాదులో రోడ్లు ఎంత ఇబ్బందికరంగా వున్నాయో మీకు తెలియనిది కాదు. 1981 కంటే ముందు హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్, రోడ్లను వెడల్పు చేసే కార్యక్రమం క్రింద రెండుసంవత్సరాల పాటు తీవ్రకృషి చేసింది. ఆ తరువాత ఆ కార్యక్రమం అట్లాగే నిలిచిపోయింది. పెరిగిన జనాభాను దృష్టిలో పెట్టుకొని రోడ్లను వెడల్పు చేయడానికి, ఫ్లైవోవర్సును నిర్మించుకోవడానికి ఫుట్‌పాత్స్ ఏర్పాటు చేసుకోవడానికి ఎన్నోసార్లు శాసనసభలోనే కాకుండా, ప్రణాళికా బోర్డులలోను, అడ్వయిజరీ కమిటీలలోను, గతంలో ముఖ్యమంత్రుల స్థాయిలో కూడా సమావేశాలు జరిపాము. కాని ప్రత్యేకంగా
1.20 అధికారులు ఎప్పటికప్పుడు చెప్పడం కూడా జరిగింది. మునిసిపల్ కార్పొరేషన్‌లో నిధులు లేవు
మ. వచ్చే ఇంటిపన్నుల ఆదాయం, ఇతర ఆదాయం జీతాలకే చాలదు అన్నారు. ఈ సందర్భంగా ఒక్కమాట చెబుతాను. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన ప్రథమపౌరుడు మేయర్ చారిత్రాత్మిక కట్టడమైన చార్మినార్ వద్ద నాలుగురోజులు సత్యాగ్రహం చేశారు. ప్రత్యేకమైన నిధుల కేటాయింపుకు చేసిన సత్యాగ్రహం అది. ఇక్కడ ఒక్కమాట చెప్పక తప్పదు. హైదరాబాదు సిటీలో కంటోన్మెంట్ ప్రాంతంలోకానీ, పాతనగరంలో కానీ పరిస్థితి బాగాలేదు. కంటోన్మెంట్ ఏరియా అంటే అది ఒక మిలటరీ అధికారిక వ్యవస్థలో కంటోన్మెంట్ బోర్డుమెంబర్సు నడుపుతున్న వ్యవస్థ. అక్కడ పెద్ద పెద్ద కట్టడాలు ఉన్నాయి. పట్టణం పెరుగుతోంది. త్రాగడానికి నీరు లేదు. రోడ్లు లేవు, సీవరేజ్ లైన్సు లేవు. ఇక పాతనగరం విషయానికి వస్తే, అక్కడ పెరుగుతున్న

ఇబ్బందులు కానీ, అప్పుడప్పుడు అక్కడ జరుగుతున్న అల్లర్లను కానీ దృష్టిలో పెట్టుకుని ఒక వ్యవస్థను రూపొందించారు. అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కులీ కుతుబ్‌షా డెవలప్‌మెంట్ బోర్డు పెట్టారు. కానీ దానిద్వారా ఏమయినా అభివృద్ధి జరుగుతున్నదా అంటే అదీ అంతంతమాత్రమే. దానికి నిధులుకూడా సక్రమంగా ఇవ్వడం లేదు. పాత నగరం కానీ హైదరాబాదు కానీ, సికిందరాబాదు, కంటోన్మెంట్ ప్రాంతాలు కానీ రోడ్లవిషయానికి వస్తే చాలా దుర్భర పరిస్థితి ఉంది. డాక్టర్ చెన్నారెడ్డిగారి కాలంలో ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని కొన్ని ప్రధానమైన రోడ్లను పి.డబ్ల్యు.డి.కి ఇచ్చి, వాటిని వెంటనే మరమ్మత్తు చెయ్యడానికి నిర్ణయించినందువల్ల, కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చెయ్యడంవల్ల ప్రధాన మార్గాలు బాగుపడ్డాయి కానీ సందులలో, చిన్నరోడ్లు మాత్రం చాలా దుర్భరస్థితిలో ఉన్నాయి. సీవరేజ్ విషయంలో అడిగితే ఎప్పుడూ అధికారులు తెల్ల కాగితాలు నలుపుచేసి చెప్పడమే కానీ నిజంగా డ్రయినేజి వ్యవస్థ బాగుపడడం లేదు. ఈ సభలో చాలాసార్లు చెప్పాము. డ్రయినేజ్ కవర్స్ లేకపోవడంతో చిన్నపిల్లలు, టూ వీలర్స్ మీద ప్రయాణం చేసేవారు నలుగురయిదుగురు కుంటలలో పడి చనిపోయిన సందర్భాలున్నాయి. హైకోర్టు కూడా ఒకసారి మందలించింది. దానిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోక తప్పదని చాలా సందర్భాలలో చెప్పాము.

డ్రింకింగ్ వాటర్ గురించి చాలామంది పెద్దలు చెప్పారు. ఇది రాజకీయంగా తీసుకోవద్దు. హైదరాబాదులో మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరిగినప్పుడు రాజకీయం చేశారు. ఆ తరువాత ప్రతీ సందర్భంలోనూ దీనిని రాజకీయం చేస్తూనే ఉన్నారు. ఇది సబబు కాదు. జనాభా పెరుగుతోంది. దీనికిగాను బడ్జెటులో రు. 10 కోట్లు కేటాయించినంత మాత్రాన కృష్ణ నుంచి నీరు రాదు. 90 కిలోమీటర్లు అని అన్నారు కానీ కాదు. 150 కిలోమీటర్ల నుంచి నీరు తీసుకురావాల్సి ఉంటుంది. రు. 10 కోట్ల చొప్పున ప్రతి సంవత్సరమూ కేటాయిస్తూ పోతే 60 సంవత్సరాలు పడుతుంది. రు. 650 కోట్లతో ఈ ప్రాజెక్టు రూపొందిస్తే ఎంతకాలంలో ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుందనే అనుమానం ఉంది.

మిస్టర్ స్పీకర్:— ఇంక ముగించండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:— ఇంకా చాలా ఉన్నాయి. మా గోడు ఎంతని చెప్పను? హైదరాబాదు సిటీకి ఒక థర్మల్ పవర్‌స్టేషన్ ఉంది. 5 లక్షల జనాభాకు సరిపడే విధంగా ఉంది. దానిని తీసివేసినప్పుడు, మరొక పెద్ద స్టేషన్ కట్టాలనే ఆలోచన ఉంది. ప్రతి పట్టణానికి కూడా ఒక థర్మల్ పవర్‌స్టేషన్ ఉంది. బొంబే, కలకత్తా, మద్రాస్, బెంగుళూరుకి ఉన్నాయి. ఇక్కడ పవర్ స్టేషన్ పెడితే 150 కిలోమీటర్లు ఉన్న నాగార్జునసాగర్ నుంచి అవసరమయితే నీరు తీసుకురావచ్చును. సింగరేణి నుంచి బొగ్గు తేవచ్చును. కనుక హైదరాబాదు సిటీకి అవసరమయిన కరెంటుకుగాను ఒక థర్మల్ స్టేషన్ కట్టాలి. ఆంధ్ర ప్రాంతమయిన విజయవాడలో 1260 మెగావాట్ల పవర్‌స్టేషన్ నిర్మించారు.

మిస్టర్ స్పీకర్:— ముగించాలి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:— అన్ని రంగాలలోనూ తెలంగాణాను నిర్లక్ష్యం చేశారు. హైదరాబాదు సిటీని నిర్లక్ష్యం చేస్తే మంచిది కాదు. ఉద్యోగాల విషయానికి వస్తే

రంగారెడ్డి జిల్లాలో ఒక ప్రత్యేక ఎంప్లాయిమెంట్ ఎక్చేంజీ పెట్టారు. రంగారెడ్డి జిల్లాలో ఉన్న రైతుల భూములను అన్నీ తక్కువ ధరకు సేకరించి, బి.హెచ్.ఇ.ఎల్, ఇ.సి.ఐ.ఎల్, మిధానీ, ఎన్.ఎఫ్.సి. వంటి పెద్ద పెద్ద సంస్థలను పెట్టడం జరిగింది. ఆరోజులలో రైతులు భూములు పోగొట్టుకోవడానికి కారణం, తక్కువధరకు ఇవ్వడానికి కారణం వారి పిల్లలకు వాటిలో ఉద్యోగాలు వస్తాయనే ఆశతో, కానీ రంగారెడ్డి జిల్లాలో ఎంప్లాయిమెంట్ ఎక్చేంజీలో నమోదు అయ్యే పేర్లు చాలావరకూ ఇతర ప్రాంతాలకు చెందినవారివే. కావాలంటే లెక్కలు చూడండి. బి.హెచ్.ఇ.ఎల్., ఎన్.ఎఫ్.సి., వంటి ఈ సంస్థలలో ఎవరు ఏ ప్రాంతానికి చెందినవారు అనేది చూడండి.

మిస్టర్ స్పీకర్:— ఇంక కూర్చోండి. నర్సిరెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:— మా గొంతు నొక్కితే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:— నొక్కలేదు కనుకనే 5 నిముషాలు ఎక్కువ ఇచ్చాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:— ఇది రాజధాని సమస్య. దీనిని నిర్లక్ష్యం చేస్తే ఎట్లా? రాజకీయాలకు అతీతంగా చెయ్యాలి. నేను మీద్వారా ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. గతంలో కూడా ముఖ్యమంత్రిగారు చెప్పారు. హైదరాబాదును సుందరనగరంగా చేయాలని చెప్పారు. ప్రత్యేకంగా హైదరాబాదు నగరానికి నిధులు కేటాయించాలి. నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాలు వస్తాయి. ఇది మంచిది కాదు. రాజకీయాలకు అతీతంగా శాసనసభ్యులు అన్ని పార్టీలవారూ సిద్ధంగా ఉన్నారు కాబట్టి నగరాన్ని నిర్లక్ష్యం చెయ్యరాదు. జాతీయ రహదారులున్నాయి. పెరుగుతున్న జనాభాని దృష్టిలో పెట్టుకోవాలి.....

మిస్టర్ స్పీకర్:— కోదండరెడ్డిగారూ, మీరు చాలా సమయం తీసుకుంటున్నారు. కూర్చోండి. నర్సిరెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:— అధ్యక్షా, ఒక్క మాట....

మిస్టర్ స్పీకర్:— ఒక్కమాట అనకండి. వెంటనే కూర్చోవాలి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:— ప్రధానంగా డ్రింకింగ్ వాటర్, రోడ్లు, సీవరేజ్ గురించి ముఖ్యమంత్రిగారికి బాగా తెలుసు. చాలాసార్లు ఎన్నో సమావేశాలలో పూర్తిగా వారు అవగాహన చేసుకున్నారు. కనుక దీనికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:— అధ్యక్షా, ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలు ఏకం అయి దాదాపు 36 సంవత్సరాలు పూర్తి కావస్తున్నది. అయితే ఈ 36 సంవత్సరాలలో జరిగినది ఏమిటనేది తెలిసిందే. ప్రతిసారీ తరచుగా బడ్జెట్ సమావేశాలలోకానీ లేకపోతే ఎప్పుడు సమయం ఉంటే అప్పుడు కానీ ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలు కానీ, ఈ ప్రాంతానికి కావలసిన అభివృద్ధి గురించికానీ ప్రభుత్వదృష్టికి తేవడం పరిపాటిగా మారింది. ఎప్పుడూ చెబుతూనే ఉన్నాము. మాకు ఈ సభలో మాట్లాడుతున్నాము. చెబుతున్నాము అనే తృప్తే కానీ ప్రభుత్వం ఏం చెబుతోంది. చెప్పేది నిజమా కాదా, వాస్తవంగా వెనుకబడిన ప్రాంతంగా దీనిని గుర్తించారా లేదా, గుర్తిస్తే ప్రజలకు న్యాయం చెయ్యాలా, లేదా, చెయ్యవలసిన

అవసరం ఉందా లేదా అనే షయాలలో ప్రభుత్వం ఒక్కసారి కూడా ఆలోచించినట్లుగా నాకు మాత్రంగా ఈ రోజుకి అనిపించడం లేదు. ఒక్క జనార్ధనరెడ్డిగారు అనే కాదు. గతంలో ఉన్న ముఖ్యమంత్రులు కూడా ఇంతేనని చెప్పడానికి వెనక్కి పోను. జనార్ధనరెడ్డిగారు తాము వచ్చి సంవత్సరమే అయింది కదా. 35 సంవత్సరాల నుంచీ ఏం చేశారు అని ప్రశ్నించ వచ్చు. ఇది క్రొత్త సమస్య కాదు. అందరూ చెబుతున్నదే. ఎవరి ప్రభుత్వం ఉన్నా, సక్రమంగా పరిపాలన ఇవ్వాలంటే రాష్ట్రాన్ని అభివృద్ధి చెయ్యాలంటే ఇక్కడుండే వెనుక బడిన ప్రాంతాలేమిటి, ఎట్లా అభివృద్ధి చెయ్యాలి, ఎట్లా ప్రజలకు న్యాయం చెయ్యాలి, ఏ విధంగా ప్రజలు మెచ్చుకునేట్లు చెయ్యాలి అని ఆలోచించడం వారి యొక్క ధర్మం అన్నటువంటి భావన కలిగి ఉండవలసిన అవసరం ఎంతయినా ఉంది. దురదృష్టం ఏమిటంటే ఆ భావన ప్రభుత్వానికి కూడా ఇది వరకు ఉండ లేదు. దానికి నిదర్శనంగా వెనుకకు వెళ్ళి జ్ఞాపకం చేసుకోవాలంటే 1969లో చూసాము. ఆ రోజులలో 1956 తరువాత 4 సంవత్సరాలు గడిచిన తరువాత ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని ఈ ప్రజలు సహించలేక ఉద్యమానికి దిగినప్పుడు దానిలో ఎంతో మంది స్టూడెంట్సు, జనం తమ

1.30 మ.

ప్రాణాలు కోల్పోయిన విషయం అందరికీ తెలిసినదే. ఆ తరువాత ప్రభుత్వం కొద్దో, గొప్పో చేద్దామని బహుశా పూనుకుందేమో కానీ వెంటనే 1972 లో ఈ తెలంగాణా ప్రాంతానికి ఏమయినా న్యాయం జరుగుతుందో ఏమో, మా ప్రాంతానికి అన్యాయం కలుగు తుందో ఏమో అనే భయంతో ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు కావాలనే ఉద్యమం కూడా ఆ రోజు బయలు దేరిందన్న విషయం మనం మరువలేము. దీనిని బట్టి చూస్తే, ఆలోచిస్తే వాస్తవంగా ఏమనిపిస్తున్నదంటే మనం కలిసి ఉండగలుగుతామా, కలసి ఉండాలన్న కోరిక మనకు ఉన్నదా, లేదా అన్నప్రశ్న మాత్రం మనముందు నిలుస్తుందన్న విషయం మనం ఆలోచించక తప్పదని, తమద్వారా మనవి చేస్తున్నాను. అంతేకాదు ఈరోజు ఈ విషయాన్ని మళ్ళీ ఒకసారి ఈ శాసనసభలో ఉండే దాదాపు 45 మంది శాసనసభ్యులు, పార్లమెంటులో ఉండే తెలంగాణాకు చెందిన ఎం.పి.లు అందరూ కలసి మళ్ళీ ఒకసారి ఆలోచించి ఈ ప్రాంతంలో జరిగే అన్యాయం గురించి ప్రభుత్వ దృష్టికి తేసుకువస్తే ఏమయినా న్యాయం

చేకూరుస్తారేమోనన్నటువంటి అభిప్రాయంతో ఇక్కడినుంచి ఢిల్లీకి వెళ్లడం జరిగింది. అక్కడున్న ఎం పి.లు అంతా కూడా ప్రధానమంత్రి గారిని కలసి మెమోరాండం 8.8.92 నాడు ఇవ్వడం జరిగింది. ఆ తరువాత ఇక్కడ నుంచి ఢిల్లీకి వెళ్లి శాసనసభ్యులు 9.8.92 నాడు ఒక మెమోరాండం ఇవ్వడం జరిగింది. 3.8.92 నాడు ఇక్కడున్న శాసన సభ్యులు అంతాకూడా ముఖ్యమంత్రిగారికి కూడా అదే మెమోరాండం ఇవ్వడం జరిగింది ఆ తరువాత ఏమి చర్యలు తీసుకుంటున్నారో, ఏమి ఆలోచన చేస్తున్నారో ఈ సమస్యలను పట్టించుకుంటారో లేదో, ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజల అసంతృప్తిని గుర్తిస్తారో లేదోనని వేచి చూసాము. అంతలోనే ఈ అసెంబ్లీ సమావేశాలు రావడం జరిగింది. ఈ సమావేశాలలోనే అదృష్టవశాత్తు ఈ ప్రాంతానికి దురదృష్టవశాత్తు జరిగిన అన్యాయం ఈ ప్రాంతంలో ఉండే అభివృద్ధి కాని ఏ కార్యక్రమాలయితే ఉన్నాయో వాటిని గురించి ఈ శాసనసభలో చర్చిస్తామన్న విషయాన్ని గూర్చి తమరి దృష్టికి తీసుకువస్తే ముఖ్యమంత్రిగారు కూడా అంగీకరించారు. నిన్ననే ఈ చర్చకు అవకాశం కలిగించారు. దురదృష్టవశాత్తు చర్చ నిన్న జరగలేదు. ఈ రోజు ఆ చర్చను ఏర్పాటు చేసుకున్నాము. ఈ చర్చను ఏర్పాటు చేసుకున్న సందర్భంలో మాకు ఒక నోట్ ఇచ్చారు. చర్చకు అనుకూలంగా ఉండడానికి దీనిని ఆధారం చేసుకుని అసెంబ్లీలో మేము చర్చించాలనే ఉద్దేశ్యంతో ఇచ్చారు ప్రభుత్వం వారు. మన సభ్యులందరికి తెలుసు. అయితే ఈ నోటు చూస్తే ఏమి కనపడుతోందిలే ఆంధ్ర ప్రాంతానికి ఎంతో అన్యాయం చేసినట్లుగా కనపడుతోంది. తెలంగాణా ప్రాంతానికి ఎంతో న్యాయం చేసినట్లుగా కనపడుతోంది. రాయలసీమకు అంతకంటే అన్యాయం చేసినట్లుగా ఫిగర్స్‌లో కనపడుతోంది. నాకు అర్థం కావడం లేదు. తెలంగాణా ప్రాంత ప్రజలను కొంచెం తెలివితేటలు తక్కువేనని అందరికే తెలిసిన విషయమే. తెలంగాణా ప్రాంతంలో ఉండేటటువంటి ప్రజలు ఆంధ్రప్రాంతం యొక్క ప్రజానీకంతో పోటీ పడలేరన్న విషయం అందరికీ తెలుసు. ఇది నేను వేరే చెప్పవలసిన అవసరం లేదు. అంటే నా అభిప్రాయం ఆంధ్రప్రాంత ప్రజానీకానికి వ్యతిరేకం కాదు. వారు పెద్దవారు. వారు పెద్దన్నలాంటి వారు

వారికి అన్ని సావకాసాలు, సదుపాయాలు అన్ని రంగాలలో సమకూర్చుకున్నారు కాబట్టి వారేమయినా సహాయం చేస్తారేమోనని ఆశించడం ఎప్పుడూ జరుగుతోంది.

శ్రీ డి.కె.సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఒక మనవి, తెలివితేటల విషయంలోపల నర్సిరెడ్డిగారు తన స్వవిషయాన్ని గురించి కానీ తనకు సంబంధించిన వారి విషయం కానీ చెప్పమనండి కానీ అందరి తరఫున మటుకు చెప్పవద్దని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- నాకా అభిప్రాయం లేదు. సమరసింహారెడ్డికి ఉన్న తెలివి తేటలతో నన్ను నేను పోల్చుకోవడం లేదు. వారికి చాలా తెలివితేటలున్నాయి. కానీ సాధించింది తెలంగాణాకు మాత్రం శూన్యం అన్నవిషయం గుర్తించండి. తెలివితేటలు ఎంత వరకూ ఉపయోగపడ్డాయనేది ఆలోచించాలి. నేను ఏదో ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలనే భావం ఉంది కానీ లేనిది కల్పించుకుని చెప్పాలనే ఉద్దేశ్యం మాత్రం కాదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నా అభిప్రాయం అది కాదు. తెలంగాణాలో తెలివితేటలు తక్కువగా ఉంటుందనే అవమానపరచే ధోరణిమటుకు మంచిది కాదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- నాకు ఎప్పటికీ అనుమానపరచాలనే కోరికలేదు. నాకు ఎప్పుడూ ఉన్న విషయం తెల్చి చెప్పే మనుషులలో ఒకడిని, ఆ రోజు ఫజల్ అలీ కమీషన్ ఇచ్చిన రోజు వారు చెప్పారు. తెలంగాణా ప్రాంతప్రజలు అన్ని రంగాలలో తక్కువగా ఉన్నారు. చదువు విషయంలోనూ, ఆర్థికంగానూ వెనుకబడి ఉన్నారని వీరు ఆంధ్రులతో కలిసిపోతే అభివృద్ధి చెందే అవకాశం చాలా తక్కువ ఉంటుందని వీరు ఆంధ్రరాష్ట్రంలో ఒక కాలనీగా మారిపోయే అవకాశం ఉందని కాబట్టి దీనిని వేరేగా ఉంచితేనే బాగుంటుందనే మాట నేను కాదు ఆ రోజే చెప్పారు.

మిస్టర్ స్పీకర్:— దురుద్దేశ్యం మీ ఇద్దరికీ లేదు. కానీ ఉద్దేశ్యం ఎవరికి ఉన్నదో నాకు అర్థం కాలేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:— అధ్యక్షా, ఆర్థికంగా వెనుకబడ్డామని చెప్పండి నేను ఒప్పుకుంటాను. అభివృద్ధి లేదని చెప్పమనండి. ఒప్పుకుంటాను. కల్చరల్లీ వుయ్ ఆర్ నాట్ బ్యాక్‌వర్డ్ ఎడ్యుకేషనల్‌గా బ్యాక్‌వర్డ్ లేము. దే ఆర్ రూలింగ్ అవర్ కంట్రీ.

శ్రీ సి. నర్సిరెడ్డి:— సమరసింహారెడ్డిగారు పొరపడుతున్నారు. ఖచ్చితంగా చెప్పాలంటే *** చేయడంలో మేము చాలా వెనుకబడి ఉన్నాము. వాళ్ళు చాలాముందుకు ఉన్నారన్న విషయాన్ని కప్పిపుచ్చి చెప్పాను. అంతేకానీ ఇతరత్రా కాదు. ఇది అర్థం చేసుకోలేని ఆయన తెలివితేటలలో తప్పు ఉన్నట్లుగా భావిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:— డోన్ట్ గెట్ యాంగ్రీ.

శ్రీ సి. నర్సిరెడ్డి:— అధ్యక్షా, నేను మనవిచేసేది ఏమంటే ....

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:— *** అంటున్నారు.

(అంతరాయం)

శ్రీ సి. నర్సిరెడ్డి:— నేను మాట్లాడేది అంతా తప్పు అని నాకు తెలుసు. కానీ దయచేసి నన్ను మాట్లాడనివ్వండి. నాకు తెలుసు కదా నేను మాట్లాడేది తప్పు అని.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:— యు టేక్ యువర్ సీట్. మాట్లాడేది అంతా తప్పు అంటున్నారు కదా, మళ్ళీ ఎందుకు మాట్లాడతారు? కూర్చోండి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి: *** అన్న పదం వాడారు. తీసేయండి.

మిస్టర్ స్పీకర్:— మీకు హ్యూమర్ తెలియదు. కూర్చోండి. *** అన్నపదం అసలే ఉండదు. అసలు *** అన్నది రూల్‌లోనే లేదు కదా. ఇక్కడ ఎందుకు కూర్చోండి. *** అన్న పదం ఎక్స్‌పంజ్ చేస్తున్నాను. భయపడకండి. అసలు లిటరసీలోనే ఆ పదం ఉండకూడదు. కూర్చోండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:— మీరు అక్కడ కూర్చున్నారు. మీకు సర్వాధికారాలు ఉన్నాయి. మీరు దేనిని కావాలంటే దానిని రికార్డులలోనుంచి తీసివేయండి. కానీ అధ్యక్షా, నేను ఆడిన మాట తప్పని గుర్తించి దానిని తిరిగి తీసుకోవడంలో అర్థం ఉంటుంది. కానీ అంత తెలియకుండా మాట్లాడే మనిషిని కాదు. మీరు నాకు ఏమయినా చెబితే చేస్తాను. నేను ఇంకా ఎన్నో మాటలు చెప్పాలి. మీరు అవన్నీ తొలగిస్తారేమోనని నాకు చాలా భయంగా ఉంది.

మిస్టర్ స్పీకర్:— నేను తొలగిస్తుంటాను. మీరు మాట్లాడుతుండండి.

***Expunged as ordered by the Chair.

శ్రీ సి· నర్సిరెడ్డి:- ఈ నోట్ ఏదయితే ఇచ్చారో, ఈ లెక్కలు ఏవయితే ఇచ్చారో అవి చాలా మోసపూరితమయిన లెక్కలు· దయచేసి దీనిని తొలగించవద్దు· ఎందుకంటే ఈ నిజాన్ని, నేను నిరూపిస్తాను·

మిస్టర్ స్పీకర్:- ఒక ప్రాంతాన్ని *** అంటే తొలగించవచ్చు కానీ మోస ప్రాంతము అంటే ఔనో కాదో చెబుతారు కదా· చెప్పండి·

శ్రీ సి· నర్సిరెడ్డి:- ఏవయినా కానీ ఇప్పుడిచ్చిన నోటు ఏదయితే ఉన్నదో అది మాత్రం పూర్తిగా మోసపూరితమయిన నోటు· నిజనిజాలతో ఆధారపడిన నోటు కాదన్న విషయాన్ని తమ దృష్టికి తీసుకురాదలచుకున్నాను· ఇది ముఖ్యమంత్రిగారు కేవలం అధికారాలు అందిస్తే మా ముందు పెట్టడం జరిగింది· దీనిలో ముఖ్యమంత్రిగారి పేరు వ్రాశారు· సంతకం లేదు· సంతకం ఎందుకు లేదని అడుగుతున్నాను· సంతకం అవసరం· ఈ సభకు అందిస్తున్నప్పుడు, బాధ్యతాయుతమయిన చర్చ జరుగుతున్నప్పుడు దాని పైన సంతకం చేయవలసిన అవసరం ఉంది· సంతకం లేకుండా అందిస్తున్నారంటే ఈ సభను, మమ్మలను అగౌరవపరిచనట్లుగా ఉంది· ఈ విషయం తమరిద్వారా ముఖ్యమంత్రిగారికి తెలియ చేస్తున్నాను·

శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, నేను మీకు ఇచ్చిన కాపీలో సంతకం పెట్టి ఇచ్చాను·

శ్రీ సి· నర్సిరెడ్డి:- మీకు ఇచ్చిన కాపీలో ఏమి చేసారో నాకు తెలియదు కనీసం మాకు ఇచ్చిన కాపీలో సైన్డ్ అని కూడా వ్రాయలేదు· మాకు ఇదివరకు ఇచ్చిన సంప్రదాయాలున్నాయి· నేను చూపిస్తాను· ఇటువంటి సందర్భాలలో కన్సరన్డ్ మంత్రి ఎవరయితే ఉంటారో వారు సంతకం చేసి ఇచ్చే సంప్రదాయం ఉంది·

శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి:- ఐ హోవ్ గివెన్·

మిస్టర్ స్పీకర్:- నా దగ్గరకు వచ్చిన దానిలో సంతకం పెట్టి ఉంది· అందుకే ఎలౌ చేసాను· నా దగ్గర కూడా లేకపోతే అప్పుడు····

మిస్టర్ స్పీకర్: నాదగ్గరకు వచ్చిన దానిలో సంతకం పెట్టి ఉంది· అందుకే ఎలౌ చేసాను· నా దగ్గర కూడా లేకపోతే అప్పుడు·····

శ్రీ సి· నర్సిరెడ్డి: మీరు తృప్తి పడితే మేము తృప్తి పడాలి· ఎందుకంటే మీరు మా అందరికీ పెద్ద కాబట్టి· అధిపతి కాబట్టి నేను వేరే ఏమీ చెప్పేది లేదు· చాలా మోసపూరిత 1·40 మైన అంకెలు ఇందులో వున్నాయి· అది ఏ విధంగా అని అడగవచ్చు· ఇప్పుడు 1956-57 మ· సంవత్సరంలో కోస్టల్ ఆంధ్రాలో 10·81 లక్షల హెక్టార్లు అల్‌రడీ అక్కడ వున్నదని వారు చెప్పారు· అయితే ఈ రోజు 1990-91వ సంవత్సరంలో ఇక్కడ చూపించిన ఫిగర్స్‌ను బట్టి

***Expunged as ordered by the Chair.

22.70 లక్షల హెక్టార్లు వున్నది. కానీ తెలంగాణా ప్రాంతానికి వస్తే 1956–57వ సంవత్సరంలో 1.17 లక్షల హెక్టార్లు వున్నట్లుగా చూపించారు. కానీ 1990–91వ సంవత్సరంలో అందులో చూపించినది 14.98 లక్షల హెక్టార్లు అంటే దాదాపు 15 లక్షల హెక్టార్లు ఈ తెలంగాణా ప్రాంతంలో నీటిపారుదలకు అవకాశం కల్పించినట్లు వున్నది. దయచేసి ఎక్కడ కల్పించినది, ఏ ప్రాజెక్టు క్రింద ఎంతెంత ఏరియా వున్నది, ఎంత ఏరియా ఏ విధంగా డెవలప్ అయినది చెప్పాలి. అదర్ సోర్సస్ క్రింద 6.92 లక్షల హెక్టార్లు డెవలప్ అయినట్లు వ్రాసారు. అంటే దాదాపు 7 లక్షల హెక్టార్లు. అదర్ సోర్సస్ అంటే ఏమిటి? దానికి ఏమయినా మూల కారణం వున్నదా? దానిలో వుండే భావం ఏమిటి? నాకు కనిపిస్తున్నది ఏమిటంటే ఒకవేల ఈ అదర్ సోర్సస్ అంటే ఏమయినా బావుల క్రింద వున్నా యేమో అనుకుంటాను. ఒకవేళ బావుల క్రింద నీటి అవకాశం వున్న భూములు ఈ ప్రభుత్వం చేసినవి కాదు. అక్కడ వుండే రైతులు తమ స్వంత ప్రయత్నంలో బావులు త్రవ్వుకుని నీరు తోడుకుని చేసుకున్న వనరులను ప్రభుత్వం తన కోటాలో వేసుకుని నేను చేశానని చెప్పడం ఎంత వరకు న్యాయం? ఇదే ఫిగర్స్‌లో ముందుకుపోతే ట్యాంక్స్ క్రింద ఆంధ్రా ప్రాంతంలో 1956వ సంవత్సరంలో 4.67 లక్షల హెక్టార్లు వుండినది. 1990–91వ సంవత్సరానికి వస్తే 4.93 లక్షలు మాత్రమే వున్నది వున్నట్లే వుంది. ఏమీ పెద్దగా అందులో మార్పు జరగలేదు అని చెప్పారు. 1956వ సంవత్సరం నుంచి 1991వ సంవత్సరం వరకు ఎంత వుండినదో అంతే వున్నది. కానీ తెలంగాణా ప్రాంతానికి వచ్చేసరికి 5.31 లక్షల హెక్టార్లు వున్నది 1990–91వ సంవత్సరానికి 3.92 లక్షల హెక్టార్లకు తగ్గిపోయింది. ఎందుకు? ఉన్న చెరువులు తెగిపోతే మరల కట్టలు వేయలేదా? లేకపోతే చెరువులు చిన్నగా అయిపోయాయా? కారణం ఏమిటి? ఈ రిపోర్టులు ఈ విధంగా ఎందుకు వున్నాయి? ఇదంతా కేవలం మోసపూరిత ఉద్దేశ్యంతో ఇచ్చిన రిపోర్టు కాదా? ఇది అంకెల గారడీ కాదా? మాకు అర్థం అయ్యే విధంగా రిపోర్టు యివ్వాలి. తెలంగాణాలో ఎన్ని ప్రాజెక్టులు కట్టారు? ఏ, ఏ ప్రాజెక్టు క్రింద ఎంతెంత ఏరియా నీటి సాగుబడి క్రిందకు వచ్చింది? ఏ, ఏ ప్రాజెక్టులకు ఎంతెంత డబ్బు ఖర్చు పెట్టారు? ఆ విధమైన రిపోర్టు మాకు అవగాహన చేసుకునే దానికి ఇచ్చి వుంటే బాగుండేది. కానీ ఆ విధంగా గాకుండా కేవలం మోస పూరితమైన ఉద్దేశ్యంతో ఆంధ్రా అధికారులు ఇచ్చిన రిపోర్టు మా ముందు పెట్టడం సహించరానిదని ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఇక ఇరిగేషన్ విషయం చెప్పాలంటే తెలంగాణా ప్రాంతంలో వుండే ఇర్రిగేషన్ ఏమిటి? నాకు కల్లబొల్లి మాటలు చెప్పే ఉద్దేశ్యం లేదు. నాదగ్గర రిపోర్టు వున్నది. చీఫ్ ఇంజనీర్, మైనర్ ఇరిగేషన్ ఒకానొక సమయంలో ఈ అసెంబ్లీకి అందించిన రిపోర్టు. ఇందులో వున్న విషయాలు మేజర్ ఇరిగేషన్ క్రింద 11 ప్రాజెక్టులు తెలంగాణా ప్రాంతంలో వున్నాయి. అందులో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, జూరాల ప్రాజెక్టు, శ్రీశైలం లెఫ్టు కెనాల్, శ్రీ రాంసాగర్ ప్రాజెక్టు స్టేజి–టు, ఇచ్చంపల్లి మల్టీ పర్పస్ జాయింట్ ప్రాజెక్టు, భీమా లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్–1, స్కీమ్–2, ఫ్లడ్ ఫ్లో కెనాల్ ఫ్రమ్ ఫార్ షోర్ ఆఫ్ ఎస్.ఆర్.ఎస్.పి., ప్రాణహిత ప్రాజెక్టు, నెట్టంపాడు లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు, కల్వకుర్తి లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు, లోయర్ పెనుగంగ ప్రాజెక్టు. ఈ విధంగా ఈ ప్రాజెక్టులు అన్నీ తెలంగాణాలో వున్నాయి. దీనిలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టును నిర్మాణం చేసినామని చెబుతున్నారు. 11 ప్రాజెక్టులు వుంటే అందులో ప్రభుత్వం చేపట్టిన ఒకే ఒక ప్రాజెక్టు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు. ఈ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు చరిత్రకు పోయినట్లయితే

మొదటి 20 లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం కల్పిస్తూ ప్రతిపాదించబడింది. అయితే దానిని 12 లక్షల ఎకరాలకు తగ్గించడం జరిగింది. ఆ తరువాత మరల 6 లక్షల ఎకరాలకు తగ్గించారు. ఆ తరువాత మరల తగ్గించి ఈ రోజు ఆ ప్రాజెక్టు 3 లక్షల ఎకరాలకు కూడా నీరు అందించలేకపోతున్నది. అనే విషయాన్ని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. ఈ ప్రాజెక్టు వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ క్రింద పెట్టారు. ప్లాన్ క్రింద పెట్టలేదు. ఎందుకు దీనిని కేవలం వరల్డ్ బ్యాంక్ క్రింద పెట్టినారు? తెలంగాణా ప్రాంతంలో వుండే ప్రాజెక్టులను ప్లాన్ క్రింద పెట్టి ఆంధ్ర ప్రాంతంలో వుండే ఈ ప్రాజెక్టులను వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ క్రిందకు ఎందుకు మార్చారు? ఆ వచ్చే డబ్బు ఖర్చు పెట్టలేము. ఆ కండిషన్స్ ఫుల్‌ఫిల్ చేయలేము. ఈ ప్రాంతం ప్రజానీకానికి లాభంచేయలేము అనే విషయం తెలిసే పెట్టారా? లేకపోతే పొరపాటున పెట్టారా? నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయానికివస్తే మొట్టమొదట ఆంధ్రరాష్ట్రం వున్నప్పుడు 12 లక్షల ఎకరాలకు నీరు యివ్వాలంటే 15 లక్షల ఎకరాలకు నీరుయివ్వడం జరిగింది. తెలంగాణా ప్రాంతానికి 8 లక్షల ఎకరాలకు నీరుయివ్వాలంటే 5 లక్షల ఎకరాలకు మాత్రమే నీరుఅందిస్తున్నారు. ఈ వ్యత్యాసాలు తెలుసుకోవలసిన అవసరం ప్రభుత్వానికి లేదా? ఈ ఒప్పందాలకు వ్యతిరేకంగా నడచుకుంటే ఏ విధంగా సహించేది? అదే విధంగా జూరాల ప్రాజెక్టు కరువు ప్రాంతంలో, వర్షపాతం లేని ప్రాంతంలో వుండే ప్రాజెక్టు. ఈ రోజు రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, అనంతపురం ప్రాంతాలు ముఖ్యంగా వర్షాలు లేక కరువు ప్రాంతాలకు గురి అయిన జిల్లాలుగా గుర్తించబడిన ప్రాంతాలు. ఈ జూరాల ప్రాజెక్టు మహబూబ్‌నగర్ జిల్లాలో వున్నది. ఈ 800 టి.ఎం.సి. ఆంధ్ర రాష్ట్రానికి

(శ్రీ మహమ్మద్ రజబ్ అలీ అధ్యక్ష స్థానములో వున్నారు)

అస్యూర్డ్ వాటర్ అలాట్ చేస్తే కేవలం 17.84 టి.ఎం.సి. నీటిని జూరాల ప్రాజెక్టుకు అలాట్ చేయడం జరిగింది. అలాట్ చేసి కూడా దాదాపు 10, 15 సంవత్సరాలు గడచిపోయింది. కానీ ఈ రోజు వరకు ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాలేదు. ఎందుకు కాలేదు? కారణం ఏమిటి? ఈ ప్రాజెక్టులలో పనిచేసే సిబ్బంది ఎవరు? ఈ ప్రాజెక్టుకు అవసరం వున్న డబ్బు ఎంత? దానికి ఎంత కేటాయించారు? తొందరగా పూర్తికాకూడదనే దురుద్దేశ్యంతో ఈ ప్రాజెక్టును పూర్తి చేయకుండా ఇంత కాలం అట్టే పెట్టారా? ఈ ప్రాజెక్టుకు కేటాయించిన నీరు 17.84 టి.ఎం.సి. అయితే అక్కడ కట్టే రిజర్వాయర్ కెపాసిటీ కేవలం 10.5 టి.ఎం.సి. మాత్రమే. అంటే ఇంకా 7.34 టి.ఎం.సి.ల నీరు అక్కడ మిగిలి వున్నది. ఆంధ్ర రాష్ట్రంలో, కర్నాటకలో, మహారష్ట్రలో ఇంకా ఎక్కడయినా కానీ అస్యూర్డ్ వాటర్ అలాట్ చేస్తే దాని కంటే తగ్గించి కట్టిన ప్రాజెక్టు ఎక్కడయినా వున్నదా? ఈ రోజు ప్రభుత్వం ఎన్నో సాకులు చెప్పవచ్చు. ఉదాహరణలు చెప్పవచ్చు. కానీ వాస్తవం ఏమిటి? ఇందులో దుర్వినియోగం లేదా? చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఈ విషయాన్ని చర్చించడం జరిగింది. అధికారులను ఆయన ఆదేశించారు. నాతో కూడుకుని ఒక చీఫ్ ఇంజనీర్‌గారితో కమిటీవేసి ఈ నీటిని ఏ విధంగా ఉపయోగించాలో కూర్చుని మాట్లాడి సమావేశంలో తీర్మానంచేయమని చెప్పారు. ఏమిచేయాలో, ఏవిధంగా చేయాలో అనే విషయాలు 1.50
ఆసమావేశంలో చెప్పడంజరిగింది. ఈరోజువరకు దానిని అమలుచేయడానికి 8 లక్షల ఎకరాలకు మ.

ఏమి నిర్ణయం తీసుకోవాలనిగాని, ఏమి చేయాలని గాని అటువంటి ఆలోచన కూడ ప్రభుత్వానికి తట్టలేదని చెప్పడానికి చాల విచారంగా ఉంది అని మాత్రం మనవిచేస్తున్నాను అధ్యక్షా. అదే విధంగా, మహబూబ్‌నగర్ జిల్లా ఎప్పుడూ కరువుకు గురయ్యే ప్రాంతం. అటువంటి జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ క్రింద భీమ ప్రాజెక్టు ఉంది. గత ప్రభుత్వం ఉన్నప్పుడు దీనిపై కూడ ఇదే విధంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రిపై ఒత్తిడి తీసుకొనివచ్చినపుడు వారు వెంటనే భీమ ప్రాజెక్టు చేపట్టుతామని చెప్పారు. మరి ప్రభుత్వం మారిపోయింది, రెండవ ప్రభుత్వం వచ్చింది. చెన్నారెడ్డిగారు వచ్చారు. తరువాత జనార్దన్‌రెడ్డిగారు వచ్చారు. ఆ భీమ ప్రాజెక్టు గురించి ఊసే ఎత్తడం లేదు. అధ్యక్షా, ఏమిటి వారి ఉద్దేశమని అడుగుతున్నాను. నిజానికి ఈ పిడిత ప్రాంతాల అభివృద్ధి గురించి ఏమైనా ఆలోచనా ఉందా? ఉంటే మరి దాన్ని గురించి ఎందుకు ఆలోచించరని మీద్వారా నేను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను అధ్యక్షా. అదే విధంగా మీకు తెలుసు శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌ను నిర్మించాలని ఎప్పుడు నుండి ఉంది? ఎప్పుడు దానిని గుర్తించారు, ఎప్పుడు ఆ కార్యక్రమాన్ని చేపట్టాలనుకున్నారు అని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను అధ్యక్షా. అక్కడ టన్నెల్ ఇక్కడ లెఫ్ట్ అని ఈ తగాదాలలో పెట్టేసి, నీరు రాకుండా చేసి, ఈ కార్యక్రమాన్ని ఆపిపెట్టి, ఈ ప్రాంతానికి లాభం కలుగకుండా చేసి, ఇది నిజంగా సదుద్దేశమా అని మీద్వారా అడుగుతున్నాను అధ్యక్షా. ఈ రోజు టన్నెల్ అంటున్నారు. నేను ఒక విషయం అడుగదలచుకొన్నాను అధ్యక్షా, ప్రభుత్వం ఒకవేళ టన్నెల్ కట్టవలసిన అవసరం ఉన్నదని భావిస్తే, ఆ ప్రాజెక్టుపై హెడ్ రెగ్యులేటర్‌ని తప్పకుండా కట్టవలసిన అవసరం ఉంది. దానిని ఎందుకు కట్టలేదని ప్రశ్నిస్తున్నాను. ఈరోజు తెలుగుగంగ పేరుతో పిలవబడుతున్న శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ మీద హెడ్ రెగ్యులేటర్ నిర్మించారు కాని లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ మీద హెడ్ రెగ్యులేటర్ నిర్మించలేదు. దానికి కారణం ఏమిటి? అది మీ దురుద్దేశ్యం కాదా అని నేను మళ్లీ ప్రశ్నిస్తున్నాను. ఈ రోజు వరకు ఈ ప్రాజెక్టుని నానుస్తున్నారు. ఏదో డబ్బులు కేటాయిస్తామంటున్నారు. గత ప్రభుత్వాలు అన్నీ కూడ కొద్దోగొప్పో డబ్బులు కేటాయిస్తూ వచ్చాయి. కాని ఏ ప్రభుత్వంలోనూ అది కార్యరూపం దాల్చలేదు అని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇకపోతే మిగులు నీరు అధ్యక్షా. కృష్ణా నదిలో 300 టి.ఎం.సి.ల మిగులు నీరు ఉందని చెబుతున్నారు. ఈ కృష్ణానదియొక్క క్యాచ్‌మెంట్ మొత్తం విస్తీర్ణంలో 68 శాతం తెలంగాణాలో ఉంది. మరి ఇంత పెద్ద మొత్తంలో ఉంటే ఒక్క టి.ఎం.సి. అయినా అర టి.ఎం.సి. అయినా త్రాగడానికి ఇవ్వడం లేదే. మేము దానికి కూడా నోచుకోలేదా అని ప్రశ్నిస్తున్నాను. ఇది దురుద్దేశ్యం కాదా? మనమంతా కలిసి ఉండాలి. మనమంతా సమగ్రతను కాపాడాలి. మీరు ఏమి రుద్దినా మేము ఊరుకోవాలా? ఎక్కడ ఉంది న్యాయం అధ్యక్షా? ఏమి చేసినా కూడా ఊరుకోని ఉండాలా? భరించి ఉండాలా? అట్లా ఉంటేనే మనం సమైక్యత కాపాడటం లేకపోతే లేదా? అని మీ ద్వారా మనవిచేస్తున్నాను అధ్యక్షా. 1955-56 సంవత్సరంలో విశాలాంధ్ర ఉద్యమం జరిగింది అధ్యక్షా. ఈ తెలంగాణా ప్రాంతాన్ని ఆంధ్రలో కలపాలనే ఒక ఉద్యమాన్ని లేవదీశారు. అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఆ రోజు ఆ సంఘానికి అధ్యక్షులుగా ఉన్నారు. విశాలాంధ్ర కావాలని కోరుకున్న వారిలో, పోరాడిన వారిలో నేనొకడు అనే విషయాన్ని ఈ సందర్భంగా మీకు మనవిచేస్తున్నాను అధ్యక్షా. మనమంతా తెలుగు మాట్లాడేవాళ్లం, మనమంతా ఏకంగా ఉంటే భారతదేశంలో ఒక బలాన్ని సంపాదించుకోగలం,

అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవకాశం కలుగుతుందనే సదుద్దేశ్యంతో విశాలాంధ్రను బలపరిచిన వారిలో మేము ఉన్నాం అధ్యక్షా. అయితే ఈ రోజు జరుగుతున్నదేమిటి? 1969లో రెండు నెలలు జైలులో ఉండవలసిన పరిస్థితి కల్గింది. నాకు సమైక్యత భావం లేదంటారా? నాకంటే సమైక్యతా భావం ఎవరికి లేదని గట్టిగా చెప్పగలిగే వాళ్లలో నేను ఒకడిని అని మనవిచేస్తున్నాను. ఈ సమైక్యత భావం కాపాడాలంటే, ఈ ఆంధ్ర అధికారులు, ఆంధ్ర ప్రజలు మరియు ముఖ్యమంత్రిపైనే అది ఎక్కువగా ఆధారపడి ఉంది. అది తెలంగాణా ప్రజలపై లేదనటువంటి విషయాన్ని గమనించవలసిన అవసరం ఉంది. ఎంతవరకు అయితే ఈ ప్రాంతం యొక్క అవసరాలను, ఎంతవరకు అయితే ఈ ప్రాంతానికి జరుగుతున్నటువంటి అన్యాయాన్ని ఈ సభలో ఉండేటటువంటి ఆంధ్ర ప్రాంతపు ఎం.ఎల్.ఏ.లు గాని, సెక్రటేరియట్‌లో ఉండే అధికారులు గాని లేకపోతే ఆంధ్రప్రాంతపు మంత్రులు గాని గమనించరో, అంతవరకు సమైక్యత కాపాడటం అన్నది చాలా దుర్లభమని గమనించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఇకపోతే అధ్యక్షా, ఈ అగ్రికల్చరల్ పంప్‌సెట్స్‌కు కరెంట్ ఇవ్వడం. మీరు ఇచ్చిన లెక్కల ప్రకారం తెలంగాణా ప్రాంతానికి ఎక్కువ కరెంట్ ఇచ్చామని చెప్పారు. ఆంధ్ర ప్రాంతానికి తక్కువ ఇచ్చినట్లు ఉంది అధ్యక్షా. నేను ఒకటే అడుగుతాను అధ్యక్షా ఇందులో కూడ, వారు ఇచ్చిన లెక్కల ప్రకారమే, ఏమిటంటే ఆంధ్ర ప్రాంతానికి, తెలంగాణా ప్రాంతానికి ఎన్ని కరెంట్ కనెక్షన్‌లు ఇచ్చారు? తెలంగాణా ప్రాంతానికి ఎక్కువ కరెంట్ ఇస్తే, మరి డిమాండ్ తగ్గాలి కదా? వారి అవసరాలు కూడా తగ్గాలి కదా? మరి అట్లా ఇందులో ఫిగర్స్ లేవే! నేను మొన్న విద్యుత్ బోర్డు నుండి ఒక బుక్ తీసుకొని చూస్తే నాకు కనపడింది ఏమిటంటే, ఈ తెలంగాణా ప్రాంతంలో 1,76,980 దరఖాస్తులు బావులకు కనెక్షన్స్ ఇవ్వమని కోరుతూ పెండింగ్‌లో ఉన్నాయి అని. ఇవి కేవలం 9 జిల్లాలకు సంబంధించినవి. 13 జిల్లాలు ఉన్న ఆంధ్ర ప్రాంతంలో మాత్రం కేవలం ఒక లక్ష దరఖాస్తులు మాత్రమే. ఆంధ్రలో జిల్లాలు ఎక్కువ, ప్రాంతం ఎక్కువ, కాని పెండింగులో ఉన్న దరఖాస్తులు మాత్రం ఒక లక్ష. అంటే తెలంగాణా జిల్లాలకు కనెక్షన్స్ ఇవ్వకపోవడం వల్లనే కదా అన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. మరి ఇచ్చామని చెబుతున్నారే? ఇచ్చినట్లయితే 9 జిల్లాలే ఉన్న తెలంగాణా డిమాండ్ తగ్గి ఉండాలి, 13 జిల్లాలు ఉన్న ఆంధ్ర ప్రాంతం డిమాండ్ పెరగాలి కదా! వారు ఇచ్చిన లెక్కలే చెబుతున్నాను అధ్యక్షా. ఇది ఎక్కడి న్యాయం అధ్యక్షా. పోతే ఈ ఎలక్ట్రిసిటీ బోర్డు విషయానికి వస్తే, ఈ బోర్డు వచ్చినప్పటి నుండి బోర్డులో ఎంత మంది తెలంగాణా వారు ఉన్నారు, ఎంత మంది ఉద్యోగస్తులు, ఎంత మంది ఆఫీసర్సు, ఎంత మంది ఫీల్డు ఆఫీసర్సు, ఎంత మంది డివిజనల్ ఇంజనీర్సు, ఎంత మంది ఏ.ఇ.లు అని వెతుక్కోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ రోజు తెలంగాణా జిల్లాల్లో డివిజనల్ ఇంజనీరు, ఎస్.ఇ. పోస్టులలో ఆంధ్రులు పని చేస్తున్నారు. ఎట్లా న్యాయం జరుగుతుంది? వడ్డించేవాడు మన వాడు లేకపోయినప్పటికే కనీసం ఆకలిగొన్న వానిని చూచి, అవసరమైనంతైనా వడ్డిస్తాడా అనే అవమానం కలుగక తప్పదు. ఎందుకు ఈ అన్యాయం చేస్తున్నారు. మా ప్రాంతాలలో కనీసం ఈ ప్రాంతం వారినైనా వేయవచ్చు కదా? ఈ రోజు ఆంధ్ర ప్రాంతంలో తెలంగాణా వారు ఎంత మంది ఉన్నారు, తెలంగాణా ప్రాంతంలో ఆంధ్ర ప్రాంతం వారు ఎంత మంది ఉన్నారు ఒక్కసారి లెక్కలు చేసి చెప్పమనండి. అది చెప్పలేకపోయారే వారు. మరి అదే విధంగా అధ్యక్షా పవర్ కనెక్షన్‌కు వస్తే, ఈ థర్మల్ పవర్ స్టేషన్లు ఎన్ని ఇక్కడ ఉన్నాయి అని అడుగుతున్నాను?

బొగ్గు అదిలాబాద్, కరీంనగర్, వరంగల్ మరియు ఖమ్మం జిల్లాల్లో ఉంటే పవర్ స్టేషన్లు ఎక్కడ ఉంటున్నాయి? విజయవాడ, కడప, నెల్లూరు విశాఖపట్టణాలలో ఉంటున్నాయి· ఏమిటి దీని అర్థం? ఇక్కడ బొగ్గు లభిస్తుంటే, ఇక్కడ ఎంప్లాయిమెంట్ పెంచవలసిన అవసరం లేదా? వారిని ఇతర ప్రాంతాలలో పెట్టవద్దని అనడం లేదు కాని ఈ ప్రాంతాలలో
1·00 కూడ వారు ఎందుకు పెట్టలేదని అడుగుతున్నాను· ఉన్నదే ఒక్క కొత్తగూడెం థర్మల్ పవర్
ప· స్టేషను· అది కూడ కుంటినడకగా, నత్తనడకగా నడుస్తోంది· ఇక లిటరసీకి వస్తే – అక్షరాసయత ఒక్కసారిగా తెలంగాణాలో పెరిగిపోయింది· ఏ మంత్రం వేస్తే పెరిగిపోయిందో అధ్యక్షా· ఈ అధికారుల లెక్కలు ఎంతవరకూ నిజమో తెలియదు గాని నాకు మాత్రం నమ్మకం లేదు· (ముఖ్యమంత్రిగారిని ఉద్దేశించి) మీకు నమ్మకం ఉంటుంది· లేకపోతే మీరు ముఖ్యమంత్రిగా కొనసాగలేరు· నేను అడిగేది తెలంగాణా ప్రాంతంలో ఎంతమంది డాక్టర్లయ్యారు? ఎంతమంది ఇంజనీర్లయ్యారు? ఎంతమంది గ్రాడ్యుయేట్లయ్యారు? ఎంతమంది పోస్టుగ్రాడ్యుయేట్లయ్యేరు? ఆ లెక్క చెప్పండి· ఓనమాల చదివిన వారి సంఖ్య చూపించి అది లెక్క చెబితే సరిపోదు, అది న్యాయం కాదు· ఆంధ్ర, తెలంగాణా రెండిటిలో స్కూళ్ల సంఖ్య సమానంగా ఉన్నట్లు చూపించారు· ఇది న్యాయమా? ఎవరైనా నమ్మే అవకాశం ఉందా? ఇది నిజమైన రిపోర్టా? గతంలో హైదరాబాదులో ఎన్ని స్కూళ్లు ఉన్నాయనేది సమాచారం లేదు· ఈ రోజువున్నవి మాత్రం చెబుతామంటున్నారు· హైదరాబాదులో పాఠశాలలు ఎన్ని? ఈ రోజుకు ఎన్ని పెరిగాయి? ఎంతమంది ఉపాధ్యాయుల్ని కొత్తగా స్కూళ్లలో పెట్టారు? ఈ రోజు ఆంధ్ర ప్రాంతములన్నీ కలిపి అన్ని స్కూళ్లలో ఎంత మంది ఉపాధ్యాయులున్నారు? ఈ తెలంగాణా ప్రాంతంలో ఎంతమంది ఉపాధ్యాయులున్నారు? లెక్క చెబుతారా? చెప్పకపోతే ఎలా నమ్మాలి? ఈ రోజు ఆంధ్ర ప్రాంతంలో ఎయిడెడ్ హైస్కూళ్లు ఎన్ని వున్నాయి? గవర్నమెంటు స్కూళ్లు ఎన్ని? ఎయిడెడ్‌తో కలిపి చెబుతున్నారా? కానివి చెబుతున్నారా? ఇది కేవలం మోసపుచ్చడానికి చెబుతున్న లెక్కలే అధ్యక్షా ఖచ్చితంగా అర్థమయ్యేలా లేవు· ఆంధ్రలో ఎన్ని కాలేజీలు వున్నాయి? తెలంగాణాలో ఎన్నివున్నాయి? మీరు యిచ్చిన లెక్కలే అధ్యక్షా· హైదరాబాదులో 1956లో ఎన్ని కాలేజీలు వున్నాయో తెలియదట· ఇంతకన్న ఘోరం వుందా అధ్యక్షా· కాని ఈ రోజు ఉన్నవి మాత్రం తెలుసట· తెలంగాణా ప్రాంతంలో కేవలం 94 కాలేజీలు మాత్రమే ఉన్నట్లు వారిచ్చిన లెక్కలలో కనబడుతోంది· మరి ఆంధ్ర ప్రాంతంలో 282 కాలేజీలు వున్నాయి· హైదరాబాదును లెక్కలోకి తీసుకోవడానికి నేను సిద్ధంగా లేను· ఈ రోజు కాలేజీలను అన్నింటిని సమానంగా వాడుకుంటున్నారు· అదే లెక్క గాని వేరే లెక్క వేయవద్దు· తెలంగాణాలో కేవలం 94 కాలేజీలు మాత్రమే ఉన్నాయి· ఇది ఎంత విచారకరమైన, సిగ్గు పడాల్సిన విషయం? చెప్పాలంటే ఈ రోజు మహబూబ్‌నగర్ జిల్లాలో···· నా జిల్లాలో 6 కాలేజీలు వున్నాయి· ఈ ఆరు కాలేజీలు కలిపితే గుంటూరులో ఒక్క కాలేజీకి సమానం కాదు· వాటికి ఖర్చు పెట్టే డబ్బు, అక్కడ ఉండే భవనాలు, సదుపాయాలు ఎక్కడా వాటికీ వీటికి పోలిక ఉండదు· ఇవన్నీ కనబడవా? ఈ రిపోర్టులో చూచుకోవాల్సిన అవసరం ఉందా? ఇంతే కాకుండా ఈ ప్రైవేటు, ఎయిడెడ్ కాలేజీలు ఎన్ని ఉన్నాయి? ఇందులో చెప్పలేదు· అవెన్ని ఉన్నాయో చెప్పండి· తరువాత, హైదరాబాదులో 1956 సంవత్సరంలో హాస్పిటల్స్‌లో బెడ్ స్ట్రెంగ్త్ తెలియదన్నారు· ఈ రోజు ఇవి చెబుతున్నారు· ఆ రోజు లెక్కలు లేవా? ఆరోజు ప్రభుత్వం లేదా? ఎందుకు ఆ లెక్కలు మాకు చెప్పడం లేదు?

కప్పి పెట్టడం కాదా యిది? దాచిపెట్టాలని కాదా? ఎన్ని పెరిగాయో రిపోర్టులో లేదు· దీనిలో అదనంగా చెప్పాలంటే ఈ 35 సంవత్సరాలలో మెడికల్ మరియు హెల్త్ పైన ఈ ప్రాంతంలో ఎంత డబ్బు ఖర్చు పెట్టారు? జిల్లావారీగా,ప్రాంతీయం వారిగా చాలావరకు తృప్తి కలిగించే వారా? ఆ తప్పులన్నీ, పొరబాట్లన్నీ, పక్షపాతాలన్నీ బైటపడతాయనే ఉద్దేశంతో ఈ విషయమై ఫిగర్సు బైట పెట్టరని, వేరే విధంగా మాత్రం కాదని· ఈ సందర్భంలో ఒకటి మనవిచేయదలచుకున్నాను· ఈ తెలంగాణా ప్రాంతంలో పర్ కాపిటా ఇన్‌కమ్ ఎంతపెరిగింది? 1956లో ఎంత ఉంది· ఇది చెబుతారనుకున్నాము· ఒక్కమాట కూడ చెప్పలేదు· మరి పంట ఎంత పెరిగింది? ఎకరానికి దిగుబడి ఎంతపెరిగింది? అది కూడ చెప్పలేదు· ఖర్చు ఈ ప్రాంతంలో ఎంత పెరిగింది? లెక్కలు చెప్పడం జరగలేదు· ఇది ఎంతవరకు న్యాయం? మేజర్ ఇరిగేషను ప్రాజెక్టుల గురించి చెప్పాను· మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు తెలంగాణా ప్రాంతంలో 17 ఉన్నాయి· వీటిని గురించి పట్టించుకునే వాడు లేదు· ఈ ప్రాజెక్టులన్నీ ఎవరూ తీసుకోలేదు· అవి – లెండి ప్రాజెక్టు, సంజయ్ ప్రాజెక్టు···· చలమాలవాగు ప్రాజెక్టు, ఎర్రవాగు ప్రాజెక్టు, పాలెంవాగు ప్రాజెక్టు, మోదికుంట వాగు ప్రాజెక్టు, సుద్దవాగు ప్రాజెక్టు, కిన్నెరసాని వాగు ప్రాజెక్టు, గొల్లవాగు ప్రాజెక్టు, బూర్‌హాన్‌నూర్ ప్రాజెక్టు, బ్యారేజి పెద్దవాగు, నల్లవాగు ప్రాజెక్టు, మున్నేరు రిజర్వాయరు, సీలేరు డివిజన్ స్కీం, మురిడవాగు ప్రాజెక్టు అనికట్, కోంపల్లి లిఫ్టు ఇరిగేషను స్కీము, ఎల్లం పల్లి, వీటిని గురించి చెప్పలేదు· ఇవి మూలనపడి వున్నాయి· ఇవి గాక మైనర్ ఇరిగేషను క్రింద అధ్యక్షా, ఛీఫ్-ఇంజనీర్ మైనర్ ఇరిగేషన్ యిలా చెప్పారు· There are at 2·10
present 605 Irrigation Schemes at various stages of execution. గం·
All these schemes require an amount of Rs. 41.51 crores for completion. The ayacut benefitted on completion of the above schemes will be 25,100 hectares. During 1990-91 the total provision for Minor Irrigation Schemes under Plan is Rs. 37.50 crores. Out of this amount, Rs. 25.38 crores is towards works and the rest being for the establishment. The works include plan schemes and also aided schemes. Out of the total amount of Rs. 25.38 crores available for works an amount of Rs. 12.15 crores is available for Telangana districts. It is programmed to complete all the on-going works by June, 1992. 243 new schemes have also, so far, been identified and the detailed investigation is in progress. These schemes are expected to benefit an ayacut of about 31,400 hectares at a cost of Rs. 94 crores. A statement showing district-wise....అధ్యక్షా, ఇక ఎక్కువ సమయం తీసుకోను· మూడు నిముషాలలో ముగిస్తాను· ఈ ప్రాజెక్టుల గురించి ఏమీ చేయలేదు అధ్యక్షా· 1992 నాటికి పూర్తిచేస్తామన్నారు, వీటిని తీసుకోలేదు· ఎట్లా నమ్మకం కుదురుతుంది? అని తమద్వారా మనవిచేస్తున్నాను· ఈ 6 సూత్రాల పథకాన్ని తెచ్చిపెట్టారు· ఈ 6 సూత్రాల పథకం ఎప్పుడు వచ్చింది అనేది చాలా ముఖ్యమయిన విషయం· మీకు తెలుసు· 1972-73 సంవత్సరంలో ఆంధ్రవాళ్ళు యాజిటేషన్ చేసి ఇక్కడవుండే

రీజనల్ కమిటీ ఉండకూడదు, ముల్కి రూల్స్ కూడా ఉండకూడదు అని యాజిటేషన్ చేశారు. అప్పుడు ప్రెసిడెంట్ రూల్ విధించడం జరిగింది. ప్రెసిడెంట్ రూల్ ఉన్నా, ప్రజాప్రతినిధులను కాదని ఢిల్లీలో కూర్చొని రీజనల్ కమిటీని పక్కకు పెట్టి, ముల్కీ రూల్స్‌ను పక్కకు పెట్టి సిక్స్ పాయింట్స్ ఫార్ములా తీసుకువచ్చారు. అంటే ప్రజలకు ఏమీ సంబంధం లేదు. వచ్చిన రోజు మరి లోకల్, నాన్ లోకల్ అనే మాట లేదు. 4 సంవత్సరాల తరువాత లోకల్, నాన్ లోకల్ అని తెచ్చారు. చీటికి మాటికి సెక్రటేరియట్ లోని తెలంగాణా ఉద్యోగుల మీద కోర్టుకు వెళ్లడం జరుగుతోంది. తెలంగాణా ఎంప్లాయీస్‌కు అధికారులు అన్యాయం చేస్తే ప్రభుత్వం ఏమి చేస్తోంది. మా సెక్రటేరియట్, మా హైదరాబాదు, ఇక్కడ పుట్టి పెరిగిన వాళ్లము సెక్రటేరియట్‌కు పోతే మేము అక్కడ ఎప్పుడూ ఎరగని మనుషులు కనిపిస్తుంటే మేము ఎంత బాధపడతాము. మాకు తెలిసిన వాళ్లు సెక్రటేరియట్‌లో కనిపించకుండా పోతూ వున్నారు, ఇది మాకు చాలా బాధ కలిగిస్తున్న విషయం అని మనవిచేస్తున్నాను. ఇకపోతే, హైకోర్టు విషయానికి వస్తే ఈ రోజు హైకోర్టులో 22 మంది జడ్జిలు ఉన్నారు, తెలంగాణా ప్రాంతానికి చెందినవారు కేవలం ముగ్గురు మాత్రమే ఉన్నారు. ఇది ఎక్కడి న్యాయం అధ్యక్షా. ఇది ముఖ్యమంత్రి ప్రపోజ్ చేసి రాసి పంపితే జడ్జీలు అప్పాయింట్ అవుతారు కదా? వాళ్లు పంపలేదా? పంపితే కాలేదా? ఎందుకు ఈ అన్యాయం జరుగుతోందని అడుగుతున్నాను. ఇక అడ్వకేట్ జనరల్‌లు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ ఫారమ్ అయిన నాటి నుండి ఈనాటివారకు తీసుకుంటే ఒక్కరు కూడా తెలంగాణా వాళ్లు అడ్వకేట్ జనరల్ కాలేదు. ఎందుకు? ఎందుకు ఈ రోజువరకు ఆంధ్ర వాళ్లే వున్నారు గానీ తెలంగాణా వాళ్లు ఎందుకు రావడం లేదు. ఈ విషయాలన్నీ మాకెంత బాధ కలిగిస్తాయి అధ్యక్షా? అడ్వకేట్ జనరల్‌గా కాదు కనీసం అడిషనల్ అడ్వకేట్ జనరల్‌గా అయినా మాకిచ్చారా అంటే అది కూడా లేదంటే నా విచారం ఏ విధంగా వ్యక్తం చేయాలో తెలియడం లేదు. హైకోర్టులో ముగ్గురు రిజిస్ట్రార్‌లు ఉన్నారు. ఒక్క తెలంగాణా వారు లేరు. అందరూ ఆంధ్రులే వున్నారు. ఎట్లా భరించాలి ఇది? ఇదే కొనసాగితే మరి – ఇంటిగ్రేషన్ కోసం ప్రయత్నం చేసిన తరువాత కాలేదు. మీతో నేను మనవిచేసేది ఏమిటంటే, ఇంటిగ్రేషన్, ఇండాలంటే, మనం అంతా కలిసిమెలిసి ఉండాలంటే రీజనల్ కమిటీ కాదని అంటున్నారు. దీనిని ఇప్పుడు స్థాపించండి. దీనివలన నష్టం ఏమిటి? దీనివలన బాధ ఏమిటి? ఎందుకు ఉండకూడదు? మా ప్రాంతంలో జరిగే అభివృద్ధి మేము చూసుకునే హక్కు మాకు లేదా అని అడుగుతున్నాను. రీజనల్ కమిటీ ఎసేవరకు, అన్యాయాలను పరిశీలించడానికి ఇమీడియట్‌గా ఒక హౌస్ కమిటీ వేసి ఈ అన్యాయం సరిదిద్దడానికి అవకాశం కల్పించడానికి ప్రభుత్వం పూనుకోవాలి. ఈ విషయంలో ఒక వైట్ పేపర్‌ను యిష్యూ చేయాలని కోరుతూ, తమరు ఈ అవకాశం యిచ్చి నందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

شری محمد امان اللہ خان: ۔ یہ بڑی خوشی کی بات بھی ہے اور بڑی بدبختی کی بات بھی ہے ۔ آج آندھرا پردیش فارمیشن ہو کر ۳۴ سال کا عرصہ ہوا ہے ۔ آندھرا پردیش بنانے کی وجہ یہ تھی کہ سابقہ حیدرآباد اسٹیٹ میں کنڑی، مرہٹی، اردو اور تلگو زبان بولنے والے تھے ۔ حیدرآباد اسٹیٹ میں ایک کلچر تھا ۔ لینگویسٹک بنیاد پر سارے ہندوستان کو تقسیم کیا گیا ۔ اسی بنیاد پر آندھرا پردیش بنا ۔ آندھرا والوں کا علاقہ پہلے ٹامل ناڈو میں تھا ۔ ٹامل ناڈو والے تلگو بولنے والوں پر ظلم و زیادتی کر رہے تھے ۔ تلگو بولنے والوں کو وہاں سے نکال کر ایک اسٹیٹ بنایا گیا جس کا صدر مقام کرنول تھا ۔ گورنمنٹ آف انڈیا نے کرنول کو صدر مقام بناتے ہوئے اسکی ترقی کیلئے فوری طور پر ۳۰۰ کروڑ منظور کئے ۔ جب متحدہ وشال کی بات آئی ۔ جب تلنگانہ میں ایجیٹیشن چلا ۔ آج بھی ہمیں اچھی طرح یاد ہے ۔ ۱۹۵۲ء میں تلنگانہ والوں نے کہا کہ اِٹلی اِڈلی اِپا اور سانبر واپس جاؤ لیکن کسی طریقہ سے بھی ۱۹۵۶ء میں آندھرا پردیش کا وجود عمل میں آیا ۔ ۳۴ سال کا عرصہ ہونے کے باوجود بھی چیف منسٹر اردو نہیں سیکھ سکے ۔ بہرحال آندھرا پردیش بن کر ۳۴ سال گذرنے کے باوجود بھی چیف منسٹر کو اردو نہیں آتی ۔ بہرحال آندھرا پردیش بنکر ۳۴ سال کا عرصہ ہونے کے بعد تلنگانہ کے ساتھ کوئی انصاف نہیں ہو رہا ہے ۔ آج سے ۲۲ سال پہلے اسی ہاؤز کے اندر ایک ہنگامہ ہوا تھا ۔ ایک ایجیٹیشن چلا ۔ اسوقت کے چیف منسٹر مسٹر کے ۔ برہمانند ریڈی صاحب کا زمانہ تھا ۔ اس وقت ہاؤز کو کوئی چلا نہیں سکتا تھا ۔ اسوقت تلنگانہ پرجا سمیتی بنائی گئی تھی جس کے صدر سابقہ چیف منسٹر ڈاکٹر ایم چنا ریڈی صاحب تھے ۔ ان کی آواز تھی علیحدہ تلنگانہ ہونا چاہیئے ۔ لیکن لوگوں کو یاد ہونا چاہیئے اس وقت مجلس اتحاد المسلمین یعنی مسلمانوں نے اس ایجیٹیشن کا ساتھ نہیں دیا تھا ۔ ہم وشال آندھرا کے ساتھ رہنا ہمارا مقصد تھا ۔ یہ ایک بڑی ریاست ہے ۔ یہاں ہر ایک زبان بولی جاتی ہے ۔ مسلمانوں نے سمجھا کہ یہاں پر مسلمانوں کے مسائل زیادہ سے زیادہ حل ہونگے لیکن ۲۲ سال کا عرصہ ہوا تلنگانہ والے ناانصافی کا شکار ہر میدان میں ہوتے رہے ۔ جیسے تعلیمی حیثیت سے، میڈیکل حیثیت سے ایجوکیشن میں کالجس کے اڈمیشنوں میں الکٹریسٹی بورڈ کے اندر ۔ حیدرآباد ایک کیپٹل سٹی ہے حیدرآباد تلنگانہ کا دل ہے ۔ سارے ہندوستان کے اندر تلنگانہ کی ایک علیحدہ تہذیب تھی ۔ لیکن اسکے باوجود ۲۲ سال کا عرصہ گذرنے کے بعد بھی نئی نئی باتیں ہوتے رہے ہم خاموش بیٹھے رہے ۔ یہاں کے جو تعلیمیافتہ نوجوان ہیں انھیں ملازمتیں نہیں مل رہی ہیں ۔ ہمارے ساتھ ناانصافیاں ہو رہی ہیں ۔ اسی بنیاد پر آپ دیکھیں تو معلوم ہوگا کہ تلنگانہ کی ۱۵۹۹۲ جائیدادوں پر آندھرا والوں کا تقرر ہوگیا ۔ اس پر لوکل، نان لوکل کہہ کر ۔ آندھرا کے طلباء یہاں کے آر ایم او سے جھوٹے رہائشی سرٹیفیکیٹ لالئے اور ملازمتیں حاصل کرلئے ۔ حالانکہ وہ نیلور، گنٹور کے رہنے والے تھے ۔ جھوٹے رہائشی سرٹیفیکیٹ لاکر تقررات ہوگئے ہیں ۔ تلنگانہ والوں کے ساتھ ناانصافی کی گئی ۔ گذشتہ ۱۰ سال کے عرصہ میں ۷ ہزار سرکاری ملازمین کے تقررات ہوئے ہیں ۔ اسکے اندر ۱۰ فیصد بھی تلنگانہ والوں کے تقررات نہیں ہوئے ہیں ۔ حالانکہ بجٹ کے حساب سے پورے آندھرا پردیش کی ۴۱ فیصد آمدنی تلنگانہ والوں کی اور ۵۹ فیصد آمدنی آندھرا والوں کی ہے ۔ آمدنی کے لحاظ سے ہمارے اچھا سلوک نہیں کیا جارہا ہے ۔ شریفانہ معاہدہ میں چھ نکاتی فارمولہ کے تحت ۱:۲ ہونا چاہیئے ۔ دو آندھرا والے تو ایک تلنگانہ والے کا تقرر ہونا چاہیئے ۔ میں چیلنج کے ساتھ کہنا چاہتا ہوں کہ ضلع کارپوریشن، میونسپل کارپوریشن میں ۱۰ لاکھ ملازمین کے تقررات ہوئے اسمیں سے ۳ لاکھ ملازمین تلنگانہ کے نہیں ہیں ۔ اس لحاظ سے ملازمتوں میں ہمارے ساتھ ناانصافیاں ہو رہی ہیں ۔ ہر محکمہ میں

جیسے آر اینڈ بی کے اندر ۱۰ چیف انجنیرس ہیں ۔ اسکے اندر ایک چیف انجنیر بھی تلنگانہ کا نہیں ہے ۔ اگر ایک چیف انجنیر ہے بھی تو اسے ڈیپوٹیشن پر باہر بھیج دیئے ہیں ۔ اس لحاظ سے ایک چیف انجنیر بھی تلنگانہ کا نہیں ہے ۔ ۴۵ ایس ای ہیں اسمیں سے صرف ۵ ایس ای تلنگانہ سے تعلق رکھتے ہیں انھیں بھی سزا کے طور پر کوسٹل آندھرا میں پوسٹنگ دے دیئے ہیں ۔ آر اینڈ بی کے اندر ۴۳۲ ڈی ای ای کے پوسٹ ہیں اسمیں سے صرف ۵۹ تلنگانہ کے ہیں ۔ باقی کے آندھرا کے ہیں ۔ حال ہی میں ۳۰۰ ڈی ای ای کو ترقیاں دی گئی اس کے اندر صرف ۶۵ ڈی ای ای تلنگانہ سے تعلق رکھتے ہیں باقی آندھرا سے تعلق رکھنے والے ہیں ۔ ایسا ہر محکمہ میں چل رہا ہے ۔ ۱۹۵۶ء سے لیکر آج تک یہی ہو رہا ہے ۔ نارم کرشنا راؤ جو تلنگانہ کا سپوت ہے انھیں چیف انجنیر بنایا گیا تھا ۔ باقی نائیڈو، راؤ، سیٹھی ڈھول وغیرہ لوگ ہیں ۔ کوئی بھی تلنگانہ سے تعلق رکھنے والا چیف اگزیکٹیو انجنیر نہیں ہے ۔ ۷ ایس ای کے اندر برائے نام ایک ایس ای ہے ۔ کوئی آئی اے ایس نہیں ہے ایم ڈی نہیں ہے ۔ واٹر ورکس کے اندر دیکھیں تو معلوم ہوگا ابھی مسٹر جگپتی راؤ صاحب نے تلنگانہ کے تعلق سے تفصیلی روشنی ڈالی ہے ۔ تلنگانہ کا پانی بھی آندھرا والے پی رہے ہیں ۔ وہ شہر حیدرآباد میں آکر بس گئے ہیں ۔ یہاں کی آبادی ۱۰ لاکھ کی تھی اب یہ آبادی ۴۰ لاکھ کی ہوگئی ہے ۔ ۳۰ لاکھ کی آبادی بڑھ گئی ہے ۔ آپ لوگوں کو پانی میدک سے ہوتے ہوئے سنگور پراجکٹ سے پانی لاکر تلنگانہ والوں کا گلا گھونٹ کر آپ لوگوں کو پانی پلا رہے ہیں ۔ ۲۰ سال پہلے ایک آندولن چلائے تھے ۔ اسمبلی میں اس تعلق سے بحث بھی ہوئی تھی ۔ اس کے لئے ایک کمیٹی بھی تشکیل دی گئی تھی ۔ ۲۵ سال پہلے شہر حیدرآباد کو پانی گوداوری سے لایا جائے یا کرشنا سے لایا جائے ۔ اسکے لئے ماہرین کی ایک کمیٹی بنائی گئی تھی اس وقت ڈاکٹر ایم چنا ریڈی کو ماہرین کی کمیٹی نے مشورہ دیا تھا کہ پانی کرشنا سے ناگر جنا ساگر میں ڈالا جائے اسکے بعد وہاں سے پائپ لائین ڈالکر شہر حیدرآباد کو پانی لایا جائے ۔ دو سال کا عرصہ ہی ہوا ہے ۔

2·20 మ· శ్రీ బి· వెంకటేశ్వరరావు (మధిర):- ఎవరికి ఆసక్తి ఉన్నదో ఈ చర్చ మీద నాకు అర్థము కావడం లేదు· పాలక పక్షం నుంచి బెంచస్ కాళీ, ప్రధాన ప్రతిపక్షం నుంచి అక్కడ ఓ చిన్న గ్రూప్ మీటింగ్, ఎవరు వింటున్నట్లు, ఎవరి కోసం జరుగుతున్నట్లు, పాలక పక్షం లేదు లేదు అంటే ఇది పూర్తి అయ్యేదాకా ఇది కంటిన్యూ అవుతుంది· చెప్పండి, పట్టుమని పది మంది లేరు· ఓటింగ్ కోరితే ఎవరూ లేరు·

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్):- సెషన్ పూర్తి అయ్యేదాక ఇది కంటిన్యూ అవుతుందని అన్నారు·

شری محمد امان اللہ خان :۔ تلنگانہ کے منسٹر کچھ بھی نہیں کر سکتے۔ بہرحال شہر حیدرآباد میں پانی لانے کیلئے ٹال مٹول سے کام لیا جارہا ہے۔ آندھرا سے آکر بڑے بڑے بنگلے بنا رہے ہیں۔ شہر حیدرآباد کی ۱۰ لاکھ سے بڑھ کر ۴۰ لاکھ کی آبادی ہوگئی ہے۔ یہاں پر پانی کیلئے کتنے آندولن نہیں چلے۔ یہاں پر پہلے کانگریس پارٹی اپوزیشن میں تھی کتنے آندولن نہیں چلائے اب اقتدار مل گیا ہے۔ چنا ریڈی صاحب پانی کرشنا سے لانا چاہتے تھے جو سرپلس ( surplus ) پانی تھا۔ اسکے باوجود کوئی کام نہیں ہو رہا ہے۔ پانی لانے کیلئے پہلے بجٹ میں ۵ کروڑ روپیہ رکھے گئے تھے۔ اسکے بعد ۱۰ کروڑ روپیہ کا بجٹ رکھا گیا۔ اس کام کیلئے ۴۰۰ کروڑ روپئے کی ضرورت ہے۔ اگر ۱۰ کروڑ روپئے کا بجٹ دیں تو یہ کام ۴۰ سال میں مکمل ہوگا۔ جب شہر حیدرآباد کو پانی آئیگا۔ یہ پانی آپ کے پوتر ے پی سکینگے۔ کیونکہ یہ رفتار سے کام چلیگا تو پانی شہر کو کب آئیگا۔ قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی شہر حیدرآباد کی ترقی کیلئے جناب آنجہانی مسٹر انجیا صاحب نے بنائے تھے وہ اب ہمارے ساتھ نہیں رہے۔ یہ ایک اچھا ان کا کارنامہ تھا۔ ہر اچھے کارنامے کو ہم لوگ یاد رکھتے ہیں۔ تلگو دیشم پارٹی شہر حیدرآباد کے کلچر سے واقف نہیں تھی این ٹی راما راؤ صاحب بھی حیدرآباد کے کلچر سے واقف نہیں تھے۔ انھوں نے اس اتھارٹی کو پہلے ۱۵ کروڑ روپئے گرانٹ دیئے تھے۔ اسکے بعد ۷ کروڑ روپئے سالانہ گرانٹ دیئے تھے۔ لیکن جیسے ہی کانگریس پارٹی برسر اقتدار آئی صرف ۴۵۰۰ کروڑ روپئے گرانٹ دی وہ بھی بھیک کے طور پر ۲۵ لاکھ روپئے ۴۰ لاکھ روپئے جو وہاں کے اسٹاف کی تنخواہوں کیلئے ہی کافی ہوتے ہیں۔ سڑکوں کی کشادگی کیلئے کوئی فنڈس نہیں دیا جارہا ہے۔ چیف منسٹر شہر حیدرآباد میں رہتے ہیں وہ پرانا شہر کو جاتے ہی ہونگے۔ اگر وہ مدینہ بلڈنگ سے چندرائن گٹہ کو جائیں تو اگر انکو بی پی نہیں ہے تو ان کو بی پی چڑھ جائیگا۔ ہائپر ٹینشن کے مریض بن جائینگے۔ ٹرافک کے مسائل ہیں۔ کارپوریشن کو دیکھیں الیکٹریسٹی کو دیکھیں تو معلوم ہوگا میں کوئی علیحدہ تلنگانہ کی بات نہیں کر رہا ہوں۔ میں شہر حیدرآباد کے میونسپل کارپوریشن کی بات کر رہا ہوں۔ میں آپ کے ساتھ رہنا باعث فخر سمجھتے ہیں۔ ہمیں آپ کے چھوٹے بھائی سمجھ کر کام کیجیئے۔ ہریانہ کو گورنمنٹ آف انڈیا ہزاروں کروڑ ہا روپیہ دینا چاہتی ہے۔ آپ بھی تلنگانہ کی ترقی کیلئے ۵۰ کروڑ روپئے کا اعلان کریں اور پلان کے طور پر سالانہ ۵ کروڑ روپیہ گرانٹ دیں۔ میں شہر حیدرآباد کی ترقی اور تلنگانہ کی ترقی کے تعلق سے بات کر رہا ہوں یہاں پر ایک چھ نکاتی فارمولہ ہے ......

مسٹر اسپیکر :۔ مجھے تو معلوم ہے۔

شری محمد امان اللہ خان :۔ جس وقت شریفانہ معاہدہ ہوا تھا اسکو چھ نکاتی فارمولہ کہتے ہیں۔ اسمیں تمام گنجائش رکھی گئی تھی کہ تلنگانہ کے ساتھ ناانصافی نہیں ہوگی۔ شہر حیدرآباد کو بڑی ہوشیاری اور چالاکی سے فری زون بنا دیا گیا۔ کوئی بھی یہاں رہ سکتے ہیں کھا سکتے ہیں پی سکتے ہیں۔ تلنگانہ کے بچے پوسٹ گریجویشن نہیں کر رہے ہیں۔ عثمانیہ یونیورسٹی کے اندر جاکر دیکھیں تو معلوم ہوگا ۸۵ فیصد آندھرا کے طلباء ہیں۔ کتنے ہمارے بچے بی ایس سی کر رہے ہیں کتنے پوسٹ گریجویشن کر رہے ہیں۔ کتنے بچے آندھرا کے بی ایس سی کر رہے ہیں کتنے بچے پوسٹ گریجویشن کر رہے ہیں۔ آندھرا کے لڑکے جھوٹا رہائشی سرٹیفیکیٹ لاکر بی اے، بی کام اور بی ایس سی میں اڈمیشن لے رہے ہیں جبکہ وہ نیلور اور کڑپہ میں تعلیم حاصل کرکے یہاں آرہے ہیں۔ یہاں کے ایم آر او سے جھوٹا

سرٹیفکیٹ حاصل کرکے ایم اے اور پی ایچ ڈی میں داخلہ لے رہے ہیں ۔ ہمارے ساتھ ناانصافیاں ہورہی ہیں ۔ عثمانیہ دواخانہ ۱۹۵۶ء میں بنایا گیا ۔ ہم نے اسکی ترقی کیلئے تلگو دیشم حکومت کے زمانے میں بھی گڑبڑی کی اور کانگریس کے زمانے میں بھی ۔ یہ دواخانہ غریب لوگوں کیلئے بنایا گیا تھا یہاں پر شہر حیدرآباد میں رہنے والے نہیں آتے بلکہ آندھرا پردیش میں رہنے والے لوگ آتے ہیں اسکے علاوہ گلبرگہ اور بیدر سے بھی مریض علاج کیلئے شہر حیدرآباد آتے ہیں کتنے دواخانہ ٹیچنگ اور نان ٹیچنگ تلنگانہ میں ہیں اور کتنے آندھرا علاقہ میں ہیں ۔ تلنگانہ میں صرف دو دواخانہ ہیں ایک عثمانیہ دوسرا ورنگل میں ایک دواخانہ ہے ۔ عثمانیہ ہاسپٹل کو فنڈس نہیں دے رہے ہیں ۔ اس دواخانہ میں زندگی کو بچانے کیلئے دوا میسر نہیں ہے ۔

مسٹر اسپیکر :۔ آپ میرے ساتھ انصاف کیجئے ۔

شری محمد امان اللہ خان :۔ آپ خلل اندازی مت کیجئے نہیں تو میں بیٹھ جاؤنگا ۔

مسٹر اسپیکر :۔ غصہ میں مت آئیے ۔ میری استدعا ہے ۔

شری محمد امان اللہ خان :۔ میں کوئی نفرت پھیلانے کی بات نہیں کررہا ہوں ۔ عثمانیہ ہاسپٹل کے اندر آپ جاکر دیکھیں تو معلوم ہوگا اسکے لئے کوئی فنڈس نہیں دے رہے ہیں یہاں پر کسی قسم کی سہولتیں نہیں ہیں ۔ آپ آندھرا کے دواخانوں کو جاکر دیکھیں وہاں پر کتنی سہولتیں ہیں ۔ شہر حیدرآباد میں عثمانیہ ہاسپٹل کو عثمان علی خاں نے قائم کیا تھا اور ایک نظام آرتھوپیڈک ہاسپٹل تھا جس کو تلگو دیشم حکومت نے اسکو میڈیکل سائنس انسٹیٹوٹ بنا دیا ۔ ٹھیک ہے اسکو [illegible] کیا اسکو فنڈس دیا گیا ۔ لیکن وہاں پر ۹۹ فیصد ڈاکٹرس سے لیکر چپراسی تک آندھرا کے ہیں ۔ اگر یہ بات غلط ہے تو میں چیالنج کرنے کے لئے تیار ہوں ۔ اور میں ایم ایل اے سے استعفیٰ دینے کیلئے تیار ہوں ۔ وہاں پر تلنگانہ کے ایک ڈائرکٹر مسٹر راج ریڈی صاحب ہیں وہ کچھ بھی نہیں کرسکتے ۔ ماہرین امراض کے کوئی بھی ڈاکٹرس تلنگانہ سے تعلق رکھنے والے نہیں ہیں بلکہ سب کے سب آندھرا سے تعلق رکھنے والے ہیں جتنے بھی بڑے بڑے پوسٹ ہیں پورے کے پورے آندھرا والے ہیں ۔ کیا تلنگانہ میں قابل لوگ نہیں ہیں ۔ کیا پروفیسرس، ڈاکٹرس نہیں ہیں ۔ وہاں پر ایسے ڈاکٹرس ہیں جنھیں اردو نہیں آتی ویسے ڈاکٹرس ہیں ۔ جب کوئی غریب آدمی ڈاکٹر کے پاس جاکر کہے کہ سر میں درد ہے تو وہ ٹانگ میں درد کی دوا دیتا ہے ۔ یہ ہاسپٹل کا حال ہے ۔ الکٹریسٹی بورڈ کے اندر تقریباً سات ہزار کا عملہ ہے ۔ الکٹریسٹی بورڈ میں بڑے آفیسرس سے لیکر کلاس سوم اور چہارم میں آندھرا ہی کے لوگ ہیں ۔ سات ہزار ملازمین کے اندر صرف علاقہ تلنگانہ سے تعلق رکھنے والے ۷۰۰ ملازمین ہیں ۔ اسمیں کوئی بھی چیرمن نہیں، کوئی بھی ممبر نہیں ہے ۔ یہاں تک کہ سکریٹری بھی نہیں ہے ۔ ۱۲ سکریٹری میں تلنگانہ سے تعلق رکھنے والا ایک سکریٹری ہے ۔ نرسی ریڈی صاحب ابھی تلنگانہ کے تعلق سے اسکو میں دہرانا نہیں چاہتا ۔ شہر حیدرآباد میں لائیٹ گھنٹوں بند رہتی ہے لیکن لائیٹ منسٹر جہاں پر رہتے ہیں یعنی بیگم پیٹھ اور جہاں چیف منسٹر رہتے ہیں یعنی پنجہ گٹہ وغیرہ میں لائیٹ بند نہیں ہوتی ۔ اولڈ سٹی میں لائیٹ روزآنہ گھنٹوں بند رہتی ہے ۔ کوئلہ عادل آباد، کھمم اور کتہ گڈم جو تلنگانہ میں ہیں حاصل کرتے ہیں لیکن تھرمل پاور پراجکٹ نیلور، گنٹور، وجئے واڑہ میں قائم کرتے ہیں ۔ کوئلہ کتہ گڈم سے حاصل کرتے ہیں ۔ اس کوئلہ پر گورنمنٹ آف انڈیا کا کنٹرول ہے لیکن اسٹیٹ کا کوئی کنٹرول نہیں ہے ۔ ۱۹۵۶ء سے آج کی تاریخ تک ہمارے ساتھ ناانصافی ہورہی ہے ۔ ہر میدان میں ہمارے ساتھ ناانصافی ہو رہی ہے ۔ شریفانہ معاہدہ میں اردو کو ترقی دینا بھی تھا ۔ ۴۲ سال ہونے کے بعد بھی یہاں کے چیف منسٹر کو اردو نہیں آتی ۔

تلگو میں سیکھ رہا ہوں۔ ہم آندھرا پردیش میں رہتے ہیں یہاں کے ہر مذہب کے آدمی کو چاہیئے کہ تلگو زبان سیکھیں لیکن اردو زبان ہندوستان کو آزادی دلائی ہے۔ اردو زبان میں انگریزوں کے خلاف نعرہ "زندہ باد" چیف منسٹر زندہ باد، جنار دھن ریڈی زندہ باد۔ خود چیف منسٹر اردو نہیں سیکھتے۔ اردو سے وہ کوئی دلچسپی نہیں رکھتے۔ کوئی بھی دفاتر میں اردو میں بورڈ نہیں ہے۔ اردو مدارس میں ٹیچرس نہیں ہیں۔ خود اسمبلی کے اسٹاف میں اردو داں کتنے ہیں۔ اس لحاظ سے چھ نکاتی فارمولہ ہے۔ میں کوئی ریجنل کی بات نہیں کر رہا ہوں۔

شری محمد امان اللہ خان :۔ عثمانیہ یونیورسٹی کے اندر وائس چانسلر نہیں ہے۔ وی سی کا تقرر کرنا چاہیئے۔ یہاں پر ایک آلوین کمپنی ہے اسکی شاخیں حیدر آباد یا تلنگانہ میں ایک بھی نہیں ہے اسکی شاخیں گنٹور، نیلور وغیرہ میں ہیں۔ وہاں کی شاخوں میں نقصان آنے کی وجہ سے آلوین کمپنی کو نقصان کرا دیتے ہیں۔ نظام شوگر فیکٹری ۱۹۳۶ء میں قائم کی گئی تھی۔ آپ آج اسکو دیکھیں تو معلوم ہوگا کہ تلنگانہ کے ڈسٹرکٹ کے اندر ایک بھی برانچ نہیں ہے۔ میں یہ کہنا چاہتا ہوں کہ بعض لوگوں نے ریجنل بورڈ بنانے کیلئے کہہ رہے ہیں۔ اگر بورڈ بنانا ہی ہے تو اُسے قانونی اختیارات دینا چاہیئے۔ آندھرا ڈیولپمنٹ بورڈ، رائلسیما ڈیولپمنٹ بورڈ اور تلنگانہ ڈیولپمنٹ بورڈ ہونا چاہیئے اور انھیں قانونی اختیارات دینا چاہیئے۔ تلنگانہ کے تعلق سے ایک وائٹ پیپر شائع کرنا چاہیئے۔ تلنگانہ کمیٹی یا فورم کو ایگزیکیٹو پاور دینا چاہیئے اور اسے فنڈس بھی دینا چاہیئے۔ آندھرا پردیش کے بجٹ کے اندر ہمارا حصہ ۴۰ فیصد آمدنی کے لحاظ سے علحدہ بجٹ بنانا چاہیئے۔ آپ نے مجھے جو وقت دیا میں اسکا شکریہ ادا کرتا ہوں۔

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

శ్రీ డి· చినమల్లయ్య:– అధ్యక్షా, ఈ ప్రాంతీయ అసమానతలు ఈ రోజువి కావు· 2·40 మ·
ప్రాంతీయ అసమానతలు ఉన్నాక కూడా ప్రత్యేకంగా భాషాప్రాతిపదికగా రాష్ట్రాలుగా ఏర్పడిన నాడు ఈ ఆంధ్ర రాష్ట్రం ఏర్పడాలనే ఉద్దేశ్యంతో భారత కమ్యూనిస్టు పార్టీ అనేకమయినటువంటి పోరాటాలు చేసి ఈ ఆంధ్రదేశాన్ని ఐక్యంగా ఉంచడానికి కృషి చేసిందన్న విషయం వేరే చెప్పనక్కరలేదు· అయితే సమైక్య ఆంధ్ర రాష్ట్రంలో తెలంగాణాకు అన్యాయం జరుగుతూ ఉంటే, అక్కడ ఆంధ్ర అన్నాను కాబట్టి తెలంగాణా విషయంలో మాట్లాడకూడదనే అభిప్రాయం కూడా అభిమతం కూడా మా పార్టీది కాదు· ఎక్కడ అన్యాయం జరిగినా, అన్యాయాన్ని వెలెత్తి చూపించాలి· సౌమ్యంగా, సవరించడానికి రాష్ట్రం నలుమూలలా సమన్వయ పద్ధతులలో పరిపాలన సాగించాలి అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేయడానికి తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని ఈ సందర్భంగా ఎత్తి చూపించి వాటిని సవరించమని ప్రభుత్వాలు పాలిస్తున్న పార్టీకి చెప్పడం ఎంతయినా అవసరమని భావించి, ఈ విషయాలన్నీ నొక్కి చెప్పడం జరిగింది· ఈ ప్రాంతీయ అసమానతలు మొదలు ఉండి వున్నవి· ఈ అసమానతలను ఉండగాకూడా, ఈ అసమానతలను సవరించడానికి రాయలసీమ, తెలంగాణా, ఆంధ్ర జిల్లాలలో ఉన్న అసమానతలను ఏ విధంగా సవరించుకోవాలో సవరించుకొని సమైక్యంగా ఉండి ఈ రాష్ట్రాన్ని సమగ్రంగా పరిపాలించుకోవాలనే సదుద్దేశ్యంతో కూడుకున్న పెద్దల ఒప్పందం, శ్రీపాద ఒప్పందం ఒకటి జరిగింది· ఈ శ్రీపాద ఒప్పందం జరిగిన తరువాత 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత 1956 నుంచి

1972–73 నాటి వరకూ ఏదో ఒక విధంగా ప్రభుత్వాలు సాగుతూ వస్తావున్నది· మధ్య మధ్యలో అది ఫైవ్ పాయింట్ ఫార్ములా అయితేనేమి సిక్స్ పాయింట్ ఫార్ములా అయితేనేమి లేదా ఈ భార్గవ కమిటీ రిపోర్టు అయితేనేమి ఇంత వరకూ నా ముందు చెప్పిన పెద్దలు చాలామంది మాట్లాడారు·అటువంటి రిపోర్టులు కమిటీలను ఆధారంగా చేసుకొని నిర్ణయించు కొన్న ఒప్పందాలు ఇవన్నీ క్రమక్రమంగా పరిపాలకులు వైఫల్యం పొందుతున్నందున ఆ వైఫల్యాల పుణ్యమా అంటూ ఈ ప్రత్యేక తెలంగాణా లేదా ప్రత్యేక ఆంధ్ర ఉద్యమంలా పొక్కడం జరిగింది· వాటి పైన ఉద్యమాలు రావడం జరిగింది· మళ్లీ కలసి ఉండడం సమన్వయం చేసుకోవడానికి తిరిగి ఒప్పందం చేస్తూ ముందుకు పోతున్నాము, అయితే నా అభిప్రాయాలు ఏమంటే ఇటువంటి ఒప్పందాలన్నీ ఉల్లంఘిస్తూపోతే పరిపాలన సాగించు కుంటూ పోతే నిజంగానే ప్రజలు మనలను క్షమించరు· ప్రజలు అర్థము చేసుకుంటారు· ప్రజలు ఆలోచిస్తా ఉన్నారు· ఇది ఏదో కల్లబొల్లిమాటలుగా చెప్పి ప్రాంతాన్ని మభ్యపెడు ·తున్నారనే బాధ ఈ తెలంగాణా జిల్లాలో ఉన్న వెనకబాటుతనంలో ఉన్న వారికి వస్తుంది· ఇక్కడ అభివృద్ధి కుంటుబడిపోయినందువల్ల అభివృద్ధి పూర్తిగా పూజ్యం అయిపోయినందు వల్ల ఈ ప్రాంతంలో గందరగోళ పరిస్థితులన్నీ అక్కడ ముఖ్యమంత్రిగారిని కలవర పరుస్తున్నాయి· తెలంగాణాలో ఎన్నికయిన ఎం·ఎల్·ఏ·లను కలవరం పరుస్తున్నాయి అదే విధంగా ప్రజా ప్రతినిధులను కూడా కలవరం పెడుతున్నాయి· దానితోబాటు ఏమిటీ కలిసి ఉన్నందువల్ల సుఖం అన్న అభిప్రాయం, అభిమానమూ ప్రతివారికీ కూడా కలిగే అవకాశం వస్తున్నది· దీనికి అంతటికీ ఎవరు బాధ్యత వహించాలని అని నా అభిప్రాయం· ప్రభుత్వాలను పాలిస్తున్న పాలకుల బాధ్యతతోబాటు నిజంగానే అప్పుడప్పుడు ఎత్తి చూపించడంలో లేదా చూపడంలో లేదా చేయించడంలో మా వంతు కర్తవ్యం కూడా ఇమిడి ఉంది· కాబట్టి మా వంతు కర్తవ్య నిర్వహణకు కూడా ఎన్నో మార్లు ఎత్తి చూపించినా, అది సక్రమంగా నిర్వహించడంలో వైఫల్యం చెందినటువంటి ప్రభుత్వం గురించి బాధ పడవలసిన అవసరం వస్తుంది· ఎందుకంటే వాళ్లకు ఇవన్నీ తెలిసి ఉన్నప్పటికినీ ఇవన్నీ సవరించడానికి ఆ ప్రాంతంలో ఉండబడే పరిపాలనా విభాగంలో ఉన్న పెద్దలందరికీ ఎప్పుడూ ఏదో ఒక సతమతమయ్యే కార్యక్రమం వస్తా ఉంది· అయితే ఏమిటంటే అధికారం రాగానే, ఆ గద్దెకు ఎసరు పెట్టేవారు కొంతమంది, ఆ గద్దెలు కాపాడుకుందామనే ఆలోచనతో గద్దెపై ఉన్న వారి ఆలోచన మరొక వైపు, ఈ మధ్యన ఈ రెండిటి సందర్భంలో అసలు ఈ ప్రాంతము ఎట్లాగ అసమానతలకు లోనవుతావుంది· ఏ విధంగా డెవలప్‌మెంట్ జరుగుతాలేదని ఆలోచించ డానికి వాళ్లు మొదటకూడా ఆలోచించే పరిస్థితుల్లో లేకుండా గద్దెలకు పరిమితమయ్యే పరిస్థితి జరుగుతా ఉంది· దానిని దూరం చేసుకోవాలని, అధికార పార్టీలో ఉన్నటువంటి, అసూయత, ఏహ్యభావాన్ని తగ్గించుకొని, ఇప్పటికి అయినా తెలంగాణా ఏ విధంగా వెనకబడి ఉందో, ఆ ప్రజలు ఏ విధంగా బాధపడుతున్నారో ఆ ప్రజలకు ఉన్న కష్టాలు ఏ విధంగా ఉన్నాయో, వీటన్నిటినీ పరిశోధించి పరిశీలించి వాటిని సక్రమంగా అమలుచేసేందుకు పూనుకోవలసిన అవసరం ఎంతయినా ఉందని ఈ సందర్భంగా తమద్వారా మనవిచేస్తున్నా· ఈ సమైక్య ఆంధ్రలో ఈ తెలంగాణాకు జరుగుతున్న అన్యాయాలను పాలకులు తప్పకుండా మేము ఇచ్చిన ఈ సంధర్భాన్ని పురస్కరించుకొని పరిశోధించమని కోరుతున్నాను· ఇప్పుడు నిజంగా ముఖ్యమంత్రిగారు మాకు ఒక నోట్ ఇచ్చారు· ఆ నోట్‌లో చాలా మంది చాలా వివరణలు ఇచ్చారు· నేను ఆ వివరణలన్నింటిలో ఏకీభవిస్తూ మేము అనుకున్నాము, కానీ

ముఖ్యమంత్రి ఎందుకు ఇది ఉన్నట్లు ఒప్పుకుని ధైర్యంతో, స్వచ్ఛగా ఉన్నది ఉన్నట్లు ఒప్పుకొని ఎక్కడ అన్యాయం జరిగిందో ఆ అన్యాయానికి నిజమయిన పరిష్కారం చేయడానికి నాకు అవకాశం తీసుకొని నేను పరిష్కరిస్తాను అనే ఉద్దేశ్యంతో వారు ముందుకు వస్తారని మేమనుకున్నాం· అయితే వారు చేసినది కాకపోయినా ఇక్కడ ఉన్న అధికారులు చేసిన తప్పులయినా వారు చూసుకోకుండా మాకు ఈ లోటు అందించారంటే నిజంగా మేము బాధపడుతున్నాము· దాని కొరకు ఎటువంటి పరిశోధన లేనటువంటిది, వారు ఇచ్చినటువంటి నోటునే మా ముఖాన పంపించినందువల్ల మాకు అన్యాయం జరిగిందనే భావం ఈ సందర్భంగా చెప్పవలసి వస్తోంది· మేము అనుకొన్నది నిజంగానే తెలంగాణాకు ఉన్నటువంటి ఆదాయం ఎంత? తెలంగాణాకు బీడీ ఆకుల పరిశ్రమ మీద ఒక 60 కోట్ల ఆదాయం ఉంది, కల్లు, ఈత వృత్తి మీద ఒక 100 కోట్ల ఆదాయం ఉంది· వాణిజ్యపన్నుల మీద 100 కోట్ల ఆదాయం ఉంది· సింగరేణిపైన కొన్ని వందల ఆదాయం ఉంది· అటవీ సంపద మీద కొన్ని కోట్ల ఆదాయం ఉంది· మనం ఒక ఒప్పందం, ఈ తెలంగాణాలో వచ్చినదంతా కూడా తెలంగాణాకే ఖర్చుపెడుతూ, దానితోబాటు కేంద్ర గవర్నమెంట్ ఇచ్చేటటువంటి లేదా అంతర్జాతీయంగా వచ్చే లోన్ లేదా గ్రాంట్‌లు ఇవన్నీ కూడా జనాభా ప్రాతిపదికగా ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉంది, కాబట్టి ఆ విధానాన్ని అంతా స్ఫురించి ఒప్పందపరచి లెక్కలు ఇచ్చి మనకు అందిస్తారనే ఆశ నాకు ఉంది· కానీ తీరా చూస్తే, ఈ లెక్క ఒక్కటి కూడా నాకు కనబడడం లేదు· అయితే ఇవన్నీ ఏమి చూసినట్లు? ఎక్కడ పాతిపెట్టినట్లు· ఏమి అయిపోయినట్లనే బాధ ఉంది· ఇప్పటికయినా, ముఖ్యమంత్రిగారు చెప్పారు· రేపు నేను దీనికి ఆన్సర్ సరిఅయిన పద్ధతిలో ఇస్తానని వాగ్దానం ఇచ్చారు· ఆన్సర్ ఇస్తే, తప్పు ఇది మాలో ఉండబడే సంశయం, అనుమానం· ఇది మా నుంచి దూరం అయ్యే అవకాశం లేదు· కాబట్టి అటువంటి సరిఅయిన సమగ్రమయిన ఆన్సర్ మీకు ఇవ్వవలసిన అవసరం మీకు ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· ఈ సందర్భంగా మరి ఎప్పుడు ఏ సందర్భం చూసినా, ఉల్లంఘన చూసిననూ బడ్జెట్‌లో వైఫల్యాలు చూసినా, ఎడ్యుకేషన్ స్పెడ్ చూసినా తెలంగాణా ఆదాయం చూసినా, తెలంగాణాకు ఖర్చు ఏ విధంగా పెట్టారని చూసినా తెలంగాణా కరువు పరిస్థితులు చూసినా కానీ, రహదారులు చూసినా, ఉద్యోగాలు చూసినా, అది అంతా చూస్తే కొద్దిగా వచ్చినట్లు తెలంగాణాకు అన్యాయం జరిగిందని స్పష్టంగా కనబడతా ఉంది· ఈ విధంగా కనబడే అభిప్రాయాలను నాకన్నా ముందు మాట్లాడిన వాళ్లు, ఆ విషయాలలోకి నేనూ వెళ్లాను· నేను కూడా నాకు ఉన్న అభిప్రాయాలను ఒకటి, రెండు మాటలతో మీ ముందు పెట్టవలసిన అవసరం ఉంది· ఇప్పుడే చెప్పారు· నాకన్నా ముందు మాట్లాడిన వారు నా ముందు మాట్లాడిన వారు చెప్పారు, ప్రణాళికలలో జరిగిన అన్యాయం, ప్రజలలో ముఖ్యంగా జరిగిన అన్యాయం ఒకటి, రెండు మాటలలో చెప్పే అవసరం ఉంది· ప్రాజె 2·5
క్టులు కేటాయించడంలో జూరాల ప్రాజెక్టుకు 1987–1988లో 20, 31, 51 కోట్లు మ·
యిస్తూ నిజంగానే బాగానే కేటాయిస్తున్నారని, ఇది నిజంగా అమలు అయి తీరితే కొంత తొందరగా వేగంగా ప్రాజెక్టు పూర్తి అవుతుందని ఆశించాము· కాని తీరా ఖర్చు అయినది చూస్తే 1987–1988లో 8 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారు· దీనికి బాధ్యులు ఎవరు? ఏమిచేస్తుంది ప్రభుత్వ యంత్రాంగం· కేటాయించేటప్పుడు సగం కేటాయించారు ఖర్చు పెట్టటడం కూడా అందులో సగం ఖర్చు పెట్టే పరిస్థితికి దిగజారిపోతే దానిని కదిలించేవారు ఎవరు నడిపించేవారు· బాధ్యులు అయినటువంటి వారు లేరా అని

అనుమానం కలగడానికి ఆస్కారం ఏర్పడుతుంది. అదే విధంగా శ్రీశైలం ఎడమగట్టు కాలువ 1987-88లో నేను అప్పుడు ఇక్కడ ఉన్నాను చూశాను 100 కోట్ల రూపాయలు కేటాయించారు. చాలా ఉత్సాహం ఆనందం వెలిబుచ్చాను. 100 కోట్ల రూపాయలు అంటే ఒక శ్రీశైలం ఎడమ గట్టు కాలువకు ఇప్పుడైన విముక్తి వస్తుందని అనుకొన్నాము. దాని కొరకు ఖర్చు 8 కోట్ల రూపాయలు మాత్రమే చేశారు. అది కూడా టన్నలు లేకపోతే ఎత్తి పోతల ఇంకా మరొకటి మరొకటి అనుకొంటూ బయటపడటం చేత వేత వైఖరి అవలంబించడం కాలువలు ప్రారంభించడం మట్టి తీసి ఆ తరువాత మాట్లాడక అసలుకే సున్నా చుట్టే పరిస్థితి. పోతే శ్రీశైలం ఎడమగట్టు కాలువ పరిస్థితి ఎలాగు ముందుకు అభివృద్ధి కలుగుతుంది. దీన్ని చూస్తే స్పష్టంగా అర్థం అవుతుంది. ఈ కేటాయింపులలో ఎంత వైఫల్యం చెందారో అదే విధంగా అంత కన్నా అధమంగా రెండింతులు మూడింతలు వైఫల్యం చెందేటటువంటి యంత్రాంగం ఉంది. యంత్రాంగం వైఫల్యం ఉంది. కాంట్రాక్టర్ల వైఫల్యం కదిలించలేనటువంటి అసమర్థత అయినటువంటి ప్రభుత్వం పరిపాలన దీనిలో, చోటుచేసుకొంది. ఆ విధంగా ఆర్థిక ఇబ్బందులు ఆర్థికంగా ముందుకు పోవడానికి కావలసిన ఆటంకాలు అటువంటి దూరం చూసుకోలేకపోయింది. ప్రాజెక్టుల గురించి కొన్ని లెక్కలు నాదగ్గర ఉన్నాయి. ఇక ముందు నా వెనుక మాట్లాడేవారికి వదలిపెడతా. విద్యలో జరిగినటువంటి లోపాలను ఒకటి రెండు ఎత్తి చూపదలచుకొన్నాను. విద్యలో నా ముందు మాట్లాడి చెప్పారు. నేను లెక్కలోకి పోను నాకు అందిన సమాచారం ప్రకారం చూస్తే మొత్తం రాష్ట్రంలో 44,599 పాఠశాలలు ఉంటే తెలంగాణాలో హైదరాబాదు రాజధాన్ని వదలి చెబుతున్నాను. 12,882 పాఠశాలలు మాత్రమే ఉన్నాయి. దీనికి రెండు యింతలు కూడా మూడు ఇంతలు దీనికి అధికంగా ఆ ప్రాంతాలు అభివృద్ధి ఎందుకు అయినది అనేటటువంటి మాట చెప్పడం లేదు. ఈ ప్రాంతాలు ఎందుకు అభివృద్ధికి ఆటంకం అయిపోయింది. విద్య ఉంటే ఏవిధంగా పాఠశాలలు లేకుండా విద్య గరపడం పద్ధతి సాగుతుంది కాబట్టి దీనిని పూర్తిచేయవలసిన అవసరం ఉంది. ఈ లెక్కల ప్రకారం ఉపాధ్యాయుల సంఖ్య ఇప్పుడు నా నియోజకవర్గంలో చూసిన మాజిల్లాలో చూసిన 2 వేలు 3 వేలు ఉపాధ్యాయులు కొరత ఉన్నారు. ఉపాధ్యాయులు కొరతవల్ల స్కూలు మానివేసే విద్యార్థుల సంఖ్య చాలా ఉంది. అందుకొరకు రాష్ట్రంలో 96,031 ఉపాధ్యాయులు ఉంటే తెలంగాణాలో 23,756 మంది ఉపాధ్యాయులు ఉన్నటువంటి లెక్కలు చెబుతున్నాయి. అంటే దాదాపు మూడింట 2:1 నిష్పత్తిలో యిప్పుడు ఉపాధ్యాయులు ఉన్నారు. ఉపాధ్యాయులు లేరని స్పష్టంగా తెలుస్తుంది. ఆంధ్రలో 656 మండలాలలో 400 జూనియర్ కాలేజీలు ఉంటే తెలంగాణాలో 400 మండలాల్లో 174 జూనియర్ కాలేజీలు ఉన్నాయి. జూనియర్ కాలేజీలు తక్కువగా ఉన్నందువల్ల చదువుకొనే పరిస్థితి లేకుండా ప్రత్యేకంగా ప్రైవేటు కాలేజీలకు పంపించుకొనేటటువంటి శక్తిలేదు. అనేక మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే విద్యను మానివేసేటటువంటి ఏర్పడింది. కాబట్టి దీనిని సవరించవలసిన అవసరం ఉంది. ఆంధ్రలో 231 కాలేజీలు ఉన్నాయి. 66 డిగ్రీ కళాశాలలు తెలంగాణాలో ఉన్నాయి. అదే విధంగా డాక్టర్లు ఎంతమంది అయినారు. ఇంజనీర్లు ఎంతమంది అయినారు. అసలు కాలేజీలు లేకపోతే చదువుకొనే విద్యా అవకాశం లేకపోతే మరి ముందుకు పోయే అవకాశాలు ఎక్కడ ఉంటాయి. విశ్వవిద్యాలయాల సంగతి హైదరాబాదు రాజధాన్ని వదలివేస్తే ఒక్కటే అది కాకతీయ విశ్వవిద్యాలయం తప్ప మరొకటిలేదు. 9 జిల్లాలో ఒక విశ్వవిద్యాలయాన్ని చూస్తే

ఎలా ముందుకు పోయె అవకాశం ఉంటుంది. ఎలా అవకాశం కల్పించడం ఆలోచించే అవసరంలేదా? అదే విధంగా రాష్ట్రంలో సూపర్ పవర్ హాస్పటల్సు 29 ఉన్నాయి. హైదరాబాదు వదలివేస్తే తెలంగాణాలో ఒక్క హాస్పటల్ కూడా లేదు. అదే విధంగా 23,722 పడకలు ఉంటే తెలంగాణాలో హైదరాబాద్ విడిచి 7,747 పడకలు ఉన్నాయని చెప్పదలచుకొన్నాను. తెలంగాణా ఏరియాలో గ్రామాలలో ఎటువంటి పడకలు అభివృద్ధి చేయడం ఒకవేళ పడకలు ఉంటే నా నియోజకవర్గంలో సబ్-సెంటర్స్ హుస్నాబాదు ఏరియాలో ఒక సబ్-సెంటరు ఉంది 30 పడకలు హాస్పటల్. దానికి డాక్టరు ఉంటే మరొక డాక్టరు ఉండరు. లేడీ డాక్టరు ఉండరు. ఫుల్ సిబ్బంది ఉండరు కాంపౌండరు ఉండరు. కరెంటు ఉండదు నీరు ఉండదు ఉండి ప్రయోజనం లేకుండా ప్రమాదం ఉంది. పి.హెచ్.సి. సెంటర్స్‌లో డాక్టర్లు లేరు. డాక్టర్లను మేము భర్తీచేశామంటున్నారు. 420 డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉండే 100 డాక్టర్లను తీసుకొంటున్నామని జి.ఓ. ఇష్యూచేశారు. వందమంది డాక్టర్లలో వచ్చేవారు కొంతమంది రానివాడు కొంతమంది. దఫాదఫాలుగా అంతా తీసుకుంటాము అంటే ఒకసారి 420 మందిని తీసుకొంటే వచ్చేవాడు వస్తాడు రాని వాడు రాడు. అంతే కాకుండా 100 మంది దానికి ఏళ్ల తరబడి ఇక్కడ గ్రామాల్లో వైద్య సెంటర్సులో డాక్టర్లు లేని పరిస్థితి దాపురించింది. మనం డాక్టర్ల పోస్టులు పూర్తిచేయాలంటే ఇమీడియట్ యాక్షన్ తీసుకొని ప్రాంతం అభివృద్ధి కొరకై చేసిన కార్యక్రమం చేపట్టడం పద్ధతిలో మనం ప్రయాణం సాగించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అదే విధంగా తెలంగాణాలో కరువు పరిస్థితి ఇప్పుడే శ్రీ జగపతిరావు చెప్పారు. కరువు పరిస్థితికి వచ్చే డబ్బులను ఏమిచేశారు. ఏమి జరిగింది. కరువు పరిస్థితి ఈనాడు కరువు వుంది. సాగు కరువు ఎలాగు ఉంది. త్రాగు నీటి కరువు. అలాగే భావుల్లో నీరు లేదు మీరు ఎన్ని మోటర్లు యిచ్చినప్పటికి మోటార్లు మాడిపోతున్నాయి. బావులలో నీరు లేనందువల్ల వాటికి కట్టవలసిన బిల్లులు కట్టలేనటు వంటి దుస్థితి ఏర్పడింది. తెలంగాణాలో బావులు ఎక్కువ వున్నాయి. కరెంటు ఎక్కువ యిచ్చాము అంటే వాడు దరిద్రంపాలు అవుతున్నాడు. ఆ బావుల్లో నీరు లేనందువల్ల కరెంటు బిల్లులు కట్టలేనందువల్ల రేపు నీరు వచ్చే నాటికి వారికి కరెంటు మోటారు ఆడించకపోయె పరిస్థితి తప్ప దానివల్ల ప్రయోజనం ఉన్నటువంటిది ఏమీలేదు. బావుల్లో నీరు ఉండడానికి కావలసిన శ్రీరామ్‌సాగర్ రెండవ దశ కాని లేదా శ్రీరామ్‌సాగర్ వరద కాలువ కాని లేదా ఇచ్చంపల్లి వెంటనే తీర్మానం చేసి ఆ నీరును మెరక ప్రాంతాలకు అందిస్తామని కోరిక కాని లేకపోతే బావికి కరెంటు ఉంది అనుకొంటే ఎలా సాధ్యము అవుతుంది. ఇప్పుడు మంచి నీటి కరువు ఉంది ఆ మంచి నీటి కరువు తీర్చమని పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాము. గ్రామాలకు వెళ్లితే చుట్టేస్తున్నారు. మంచినీరు మంచినీరు అని. బోరులు వేసినా బోరు లోపలకు పోయి నీరు లేక బోరులు చెడిపోయాయి. మరి మంచినీరు కరువు విపరీతంగా కొట్టవస్తుంది. దాని కొరకు నోరుచాచి చెయ్యి చాచి హృదయం విప్పి ఎన్నోసార్లు అడిగినాము. దాన్ని పూర్తిచేయడానికి మంచినీరు తెలంగాణా ప్రాంతంలో సాధ్యము అయ్యే పరిస్థితి లేదు. రోడ్లు లేవు. పల్లెనుంచి ఇంకో పల్లెకు పోవాలంటే ఒక వంతెన లేదు రోడ్డులేదు దాని కొరకు డబ్బులు లేవు. చిన్న నీటివనరులు కొరకు ఈ నాడు ఒక కోటి 80 లక్షల రూపాయలు కేటాయించారు. వరదలకు కుంటలను వాటిని కట్టలువేసి నీరు నిలుపుకోకలిగిన పరిస్థితి లేక నీటి మట్టం లోపల పడిపోయి డబ్బులు లేక కుంటలకు గండ్లుపడి అదే విధంగా కొట్టిమిట్టాడుతుంది. మొత్తం 5 జిల్లాలో చూస్తే ఇవాళ్ల ఒక

బి.ఇడి. సీటు కావాలని వస్తే ఇటు ముస్లిములు ముస్లిములకే పరిమితమై పోతున్నాయి అంటున్నారు. క్రిష్టియన్లు క్రిష్టియన్లకే పరిమితమై పోతున్నాయి అంటున్నాయి. వెనుకబడిన కులాల వారు ఇతరత్రా ఎవరైనా బి.ఇ.డి. చదువుకొందామంటే అయ్యో బిక్షమో అన్నమో రామచంద్రా్రల బిక్షమెత్తుకొనే దుస్థితి సీటు దొరకకుండా అయోమయంలో పడి చదువు మానివేసే అవసర పరిస్థితులు బజారు తిరగవలసిన దుర్గతి ఈనాడు తెలంగాణా ప్రజలకు పట్టిందని చెప్పడంలో నేను సిగ్గుపడుతున్నాను. తలవంచు కొనే అటువంటి పరిస్థితి కూడా వస్తుంది. 5 జిల్లాలలో అదిలాబాదు, నిజామాబాదు, కరీంనగర్, వరంగల్ ఈ ప్రాంతాలలో చూస్తే ఒక్క బి.ఇడి. కాలేజీ కూడా లేదు. ఇక ఇంజనీరింగ్ కాలేజీ నేడు క్రొత్తగా యిచ్చినటువంటి కాలేజీలలోకూడా డెంటల్ కాలేజీ, వైద్య కళాశాల కరీంనగర్ తెలంగాణా ప్రాంతానికి ఆ అదృష్టంపట్టలేదని మీద్వారా మనవి చేస్తున్నాను. ఎడ్యుకేషన్ సైడు చూస్తే, కరువు సైడు చూస్తే, నీటి సైడు చూసిన ఉద్యోగుల పరిస్థితి చూసినా వేరే చెప్పనక్కరలేదు. 58 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే అందులో 40 వేల ఉద్యోగాలు ఒక్క తెలంగాణా వాళ్ళకు మరి ఈనాడు రావలసిన అటువంటి
3.00 అవసరం ఉంది. వాటిని యిప్పటివరకు భర్తీచేయలేదు. ఏదో ఒక జి.ఓ. తెస్తారు లేకపోతే
మ. ఒక స్టే తెస్తారు, అది పెండింగులో పెడతారు. అందువల్ల ఈ 40 వేల ఉద్యోగ ఖాళీలను నింపకుండా ఉన్నటువంటి పరిస్థితి ఉంది. ఆ పరిస్థితి న్యాయశాఖలో చూస్తే 74 మంది ఆంధ్ర ప్రాంతంవారు ఉంటే 10 మంది మాత్రమే తెలంగాణా వారు ఉన్నారు. పంచాయతీ రాజ్‌లో చూస్తే 167 మంది ఆంధ్ర ప్రాంతం వారు ఉంటే 47 మంది తెలంగాణావారు ఉన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ చూస్తే 100 మంది ఆంధ్ర ప్రాంతంవారు ఉంటే 21 మంది తెలంగాణావారు ఉన్నారు. హోం శాఖలో చూస్తే 133 మంది ఆంధ్ర ప్రాంతంవారు ఉంటే 42 మంది తెలంగాణావారు ఉన్నారు. ఇందులో ఎక్కడ తక్కువమంది ఉన్నారో అక్కడ సవరించవలసిన అవసరం ఉంది. ఈ సవరణచేసి బాధ నివృత్తి చేయాలి. అటు ఉద్యోగాలలో, విద్యలో అభివృద్ధి కుంటుపడిన తీరును చూసి మంచినీరు లేనటువంటివారు, రోడ్లు లేనటువంటి వారు ఈ పరిస్థితిమీద మీరు ఎందుకు నోరు విప్పడం లేదని, ఎందుకు అడగడం లేదని మమ్ముల్ని అడుగుతున్నారు, మా పార్టీని అడుగుతున్నారు. వారు అడగడమే కాదు, ఈ అన్యాయాన్ని చూస్తూ ఊరుకోడానికి మేము సిద్ధంగా లేము. కనుక ఇది వెంటనే సవరించవలసిన అవసరం ఉంది. అందువల్ల మీరు తప్పకుండా ఈ సందర్భంలో ప్రత్యేకమైన అధికారాలతో కూడినటువంటి రీజనల్ కమిటీని వేసి నష్టపరిహారంగా పరిశోధించి డబ్బు ఎలాట్‌చేసి తెలంగాణా ప్రాంతాన్ని ఇతర ప్రాంతాలతో సమానంగా డెవలప్ చేయుటకు పూనుకుంటే కొంతవరకు ఉన్నటువంటి అసమానతలు దూరం చేసే అవకాశం కలుగుతుంది. ఏ ముఖ్యమంత్రి అయినా ఒక రిపోర్టు తయారుచేసి ఆ రిపోర్టువరకే వదలి పెట్టకుండా అది చేసి చూపించాలి. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డిగారు విశ్వాశం కలిగేట్లు ఆ పద్ధతిని కలుగచేసి తెలంగాణా అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తూ ఈ విషయం మీముందు పెడుతున్నాము. మీరు దీనిని అమలుచేసి తీరవలసిన అవసరం ఉందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ (నర్సంపేట) :- అధ్యక్షా, తెలంగాణా ప్రాంతం వెనుకబడి ఉంది. దీనిని అభివృద్ధి చేయాలనే విషయంలో అన్ని పార్టీలవారం కలిసి పనిచేస్తున్నాం. అందులో

ఎవరి దృక్పథం వారిది ప్రత్యేకంగా ఉంది. నేను కూడా మా అభిప్రాయం స్పష్టంగా చెప్పవలసి ఉంటుంది. నేను 1944లో ఆంధ్ర మహాసభలో చేరాను. 1945లో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్నాను. మేము ఆంధ్రమహాసభనుంచి కమ్యూనిస్టు పార్టీలో చేరినాకనే తెలుగు వారంటే ఏమిటి, తెలుగు జాతి అంటే ఏమిటి, జాతియొక్క సమైక్యత అంటే ఏమిటి అనేది ఉగ్గుపాలతో నేర్చుకున్నాము. ఒకే బాష మాట్లాడుతూ, ఒకే రకమైన ఆచారవ్యవహారాలు కలిగి, ఒకే చరిత్ర, సంస్కృతి కలిగి, ఒకే కలిసికట్టు భూబాగంలో ఉండి, ఒకే రకమైన ఆర్థిక విధానం కలిగివుండి — ఇటువంటి విశిష్ట లక్షణాలు ఉన్నటు వంటి జాతి మన తెలుగు వాళ్లం హైదరాబాద్ క్రింద, మద్రాసు క్రింద — ఇట్లాగ చీలి ఉన్నాం. అందరం ఒకటి కవాలనే దృష్టితో చేసాము, ప్రయత్నించాము, విశాలాంధ్ర ఏర్పడింది. దానికి ఆంధ్రప్రదేశ్ పేరు పెట్టుకున్నామ్ము — విశాలాంధ్ర పేరు పెడితే కమ్యూనిస్టులకు ఆ ఘనత దక్కుతుందని అనుకున్నారు మహానుభావులు. ఏ పేరు అయితే నేమి మన తెలుగు వారందరం ఒకటి అయినామని మేము సంతోషించాము. ఆ తరువాత దాని విచ్ఛిన్నతల కోసం ఎన్ని ఉద్యమాలు వచ్చినా సమైక్యతకోసం ఎగబడ్డాము. ఇక ముందు కూడా అటువంటిది ఏమి వచ్చినా నిలబడతాము. అదే సమయంలో శ్రీ వి. గజపతి రావుగారు ఒక పత్రికా ప్రకటన చదివి వినిపించారు. గతాన్ని గురించి ఆ పత్రిక వ్రాసినది నూటికి నూరు శాతం నిజం. రేపు ఏమి జరగబోతుందో వేచి చూడవలసిందే తప్ప జోస్యం చెప్పడానికి సిద్ధంగా లేము. తెలంగాణా అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని అనుకునే వారం — మేమందరంకూడా రెండు విషయాలమీద చాలా స్పష్టంగా అనుకున్నాము. మొదటిది — ప్రత్యేక తెలంగాణా లేకపోతే ప్రత్యేక ఆంధ్ర విడిపోయేటటువంటి నినాదం కాని వాసనలు కాని సోకనీయకూడదు. రెండవది — అవకాశవాదం కోసం రేపు కేంద్ర ప్రభుత్వం వారు, రాష్ట్ర ప్రభుత్వంవారు ఏమైనా అధికార పదవులు బదలాయింపు చేయడంతో దీనిని సముద్రంలో వదలిపెట్టి ద్రోహంచేసి బైట పడకూడదు. ఈ కట్టుదిట్టాలతో సాగుతున్నాం. సమస్యను నిష్పక్షపాతంగా ఆలోచించాలి. ఆంధ్రప్రదేశ్ ఏర్పడేనాటికి ఈ కోస్తల్ జిల్లాలు ఏవైతే ఉన్నాయో అవి కాటన్‌గారి పుణ్యాన ఏర్పడిన ప్రాజెక్టులవల్ల ఆర్థికంగా అభివృద్ధి అయ్యారు. ఆర్థికాభివృద్ధితోబాటు వారికి విద్యా, విజ్ఞానాల విషయంలో, ధనం — ఇటు వంటివాటిలో అభివృద్ధి అయినారు. కనుక ఆ బేసిస్‌ను ఎవరూ కాదనడానికి వీలులేదు. అదే సమయంలో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయవలసిన బాధ్యత అన్ని రాజకీయ పక్షాలమీద ఉండటం ఒక ఎత్తు అయితే అభివృద్ధి చెందిన ప్రాంత ప్రజలమీద, నాయకుల మీద పూర్తిగా ఉంటుంది. ఇప్పుడు తెలంగాణా ప్రాంతం వెనుకబడి ఉంది. మిగిలిన, మనకు ఉన్నటువంటి ప్రాంతాలలో పోల్చి చూసినప్పుడు ఆంధ్ర ప్రాంతంలో నివశిస్తున్న ప్రజలు కాని, రాయలసీమలో నివశిస్తున్న ప్రజలు కాని — మేము నిందించడం లేదు, నిందించ వలసిన అవసరం లేదు. పైగా నైజాం నవాబుకు వ్యతిరేకంగా జరిగినటువంటి మహత్తర ఉద్యమాలలో ఆంధ్ర ప్రాంత ప్రజలు అనేక రకాలుగా సహకరించారు. ఎన్నో రకాలుగా ఇక్కడ ఉద్యమాలకు, అట్లాగే తెలుగు జాతి అభివృద్ధికి తోడ్పడ్డారు. ఆ చరిత్ర, ఆ ఘనత ఉంది. కాని పాలకులు చేసినటువంటి పని ఏమిటి? వెనుకబడిన ప్రాంతాలకు కొన్ని రక్షణలు కల్పించబడ్డాయి ఇక్కడ. మనం ఏరకంగా అయితే ఎస్.సి.లకు, ఎస్.టి.లకు, బి.సి.లకు కొన్ని రిజర్వేషన్సు కల్పిస్తూ వస్తున్నాయో అదేరకంగా ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా వెనుకబాటుతనాన్ని చూసి దీనికి కొన్ని రాజ్యాంగపరమైన రక్షణలు కల్పించబడ్డాయి.

దానినే తెలంగాణా సేఫ్‌గార్డ్సు అంటాము; పెద్ద మనుషుల ఒప్పందాలు ఉన్నాయి, సిక్సు పాయింట్సు ఫార్ములాలు ఉన్నాయి, ప్రెసిడెన్షియల్ ఆర్డర్సు ఉన్నాయి. అలాగ వగైరా, వగైరా అనేకం ఉన్నాయి. ఇన్ని ఉన్నప్పటికీ నెట్ రిజల్టు ఏమిటి అని మనం చూడవలసి ఉంది. దాదాపుగా 36 సంవత్సరాలు అవుతున్నది. ఈ 36 సంవత్సరాలలో వెనుకబాటుతనం ఇంకా వెనుకబాటుతనంగా పెరుగుతూ వచ్చిందా? విచక్షణావిచక్షణ పెరుగుతూ వచ్చిందా? లేకపోతే ఏమి అయినప్పటికీ వెనుకబాటుతనం పోయి ఏమైనా అభివృద్ధిదశకు పోయామా అంటే అభివృద్ధి దశకు పోవడమనేది జరగలేదు. జరుగకపోగా అన్యాయం ఎంత దూరం పోతున్నదంటే – వారు తెలంగాణా ప్రత్యేకమైన రాష్ట్రం కావాలనే నినాదంతో ఉన్నప్పటికీ, వెనుకబడ్డాము, వెనుకబడ్డాము అంటూ ఉంటే వెనుకబడినతనం నిజమే కాని వెనుకబడిన తనం అంటే ఎక్కడ సమైక్యతకు దెబ్బ తగులుతుందో, సమైక్యతకు నష్టం జరుగుతుందో అని మేము పడుగుకు కడుపులో పెట్టుకునో, నోరు విప్పకుండా ఉన్నాం. చివరకు మేము ఇంకొక నినాదం కూడా తీసాము. వేర తెలంగాణా కోరేది వేరే తెలంగాణా కాదు అనేంతవరకు కూడా పోయి మేము సమైక్యతకోసం నిలబడినవారం. చివరకు మాగతి ఎంతవరకు వచ్చిందంటే – జిస్కా లాఠీ ఉస్కా భైంస్ అనే రాజ్యం సాగుతున్నది. ఎవడిది నోరు ఉంటే వాడిదే దేవుడు అన్నట్లుగా గట్టిగా కొట్లాడితే వెనుకబాటు తనానికి కాస్త ముక్తి కలుగుతుంది, కొట్లాడకపోతే మనలను చూసేవాడు ఎవడూ లేడనేది మనకు స్పష్టం అవుతున్నది. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డిగారే కేవలం దీనికి బాధ్యులు అని నేను అనడం లేదు. 36 సంవత్సరాలు మీ పార్టీ అధికారంలో వుంది. మధ్యలో 7 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఉంది. కనుక ఈ మొత్తంగా చూసినప్పుడు ఈ కాంగ్రెస్ పార్టీయొక్క ప్రభుత్వ కాలంలో, 7 సంవత్సరాల తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ కాలంలో ఉన్నటువంటి డిస్‌పారిటీస్ ఏరకంగా పెరుగుతూ వచ్చాయనేది నిష్పక్షపాతంగా ఆలోచించండి. అదే సందర్భంలో మిగిలిన ప్రాంతానుంచి ఎన్నుకోబడి వచ్చినటువంటి గౌరవ సభ్యులకు నా విజ్ఞప్తి ఏమిటంటే – మా ఆంధ్రులను తిడుతున్నారనో, మా రాయలసీమ వారిని దూషిస్తున్నారో లేకపోతే ఇంకేదనో – ఆ రకమైన పాక్షిక దృష్టితో మీరు ఎట్టి పరిస్థితుల

3.10 లోనూ ఆలోచించవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. మీరంతా కలిసి చేయండి. అయ్యా మీరంత

మ. కలసి చేయండి. నేను ఉదాహరణ చెబతాను. 70 సంవత్సరాలు పాటు రష్యా మహా సామ్రాజ్యం లాగ సాగుతూ అన్ని రాష్ట్రాలకు, అన్ని జాతుల ప్రజలకు ఎక్కడా లేని విధంగా, నడుమకుని పోయే విధంగా అన్ని హక్కులతో స్వయం నిర్ణయాధికారాలు వారు చేసుకుని విధంగా యిచ్చి, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినప్పటికి చివరకు తేలినది ఏమిటయ్యా అక్కడ – మా రాష్ట్రము వెనుకబడ్డది అంటే – మా రాష్ట్రము వెనుకబడ్డది అని – మా ప్రాంతము వెనుకబడ్డది అంటే – మా ప్రాంతము వెనుకబడ్డది – అని మిగతా జాతుల జార్జియన్లకు, తుర్కిస్థాన్ వారికి, అజెబెస్థాన్ వారికి ఈ భావన వచ్చింది. కాబట్టి అధికార పార్టీ బాధ్యతతో కట్టుబడి ఉండాలి. ఒక అడుగు ముందుకు వేసుకుని రెండు అడుగులు వెనుకకు వేసుకుని నడచిన జాగా సరిగా ఉందా లేదా అని చూసుకుని సరిగా వ్యవహరించవలసిన అవసరం, ఆలోచించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. వెనుకబడ్డ ప్రాంతాల వారి మనస్తత్వాన్ని దృష్టిలో పెట్టుకుని, వారి ఆర్థిక, సాంఘిక, సామాజిక, విద్యా, వైజ్ఞానిక విషయాలను దృష్టిలో ఉంచుకుని వాళ్లను ఏదో రకంగా మీతో సమానంగా

తీసుకునిపోయే ప్రయత్నమే ఉండాలి. అంతకు మించి భిన్నంగా ప్రయత్నించితే జాతి సమైక్యతకు దెబ్బ తగిలే ప్రమాదం ఉందని నేను యిక్కడ విజ్ఞప్తి చేస్తున్నాను. సాపేక్షకంగాను, నిష్పక్షపాతంగాను ఆలోచన చేయాలని నేను కోరుతున్నాను. 6 పాయింటు ఫార్ములా నడిచిన తీరును ఎప్పుడైనా మీరు సమీక్ష చేశారా మీరు? అన్ని రంగాలలోనూ విఫలమైనదని బుక్స్ యిచ్చారు. యిక్కడ ముఖ్యమంత్రిగారికి యిచ్చారు. పార్లమెంటులో ప్రధానమంత్రిగారికి యిచ్చారు. నేను ఒక్కొక్కటి పేజీలలో ఉన్న వివరాలు చదివి వినిపించవలసిన అవసరం లేదు. తెలంగాణా ప్రాంత ప్రజల గురించి రక్షణ కోసము 6 పాయింటు ఫార్ములా పెట్టారు. ఎస్.సీ.లకు, ఎస్.టీ.లకు రక్షణ గురించి యిచ్చినట్లే – వీరికి కూడా యివ్వడం జరిగింది. తెలంగాణా ప్రాంతానికి 6 పాయింటు ఫార్ములా ప్రకారం యిచ్చినటువంటి రక్షణలు ఏ విధంగా కాజేస్తున్నారో, అతిక్రమించుతున్నారో దానిని బట్టి తెలుస్తుంది. రక్షణలు ఘోరంగా అణచి వేయబడినవి. ఆ పేరుతో యితరులు బాగుపడ్డారు. రక్షణ కల్పించవలసిన వారికి న్యాయం జరగలేదు. ఇరిగేషను విషయం చూసినప్పుడు – నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలి. రాష్ట్రాభివృద్ధి చెందాలంటే ఇరిగేషను, విద్య, వైజ్ఞానిక, కమ్యూనికేషను విషయాలు చాలా ముఖ్యమైనవి. వీటిలో రాష్ట్ర ప్రభుత్వ అనుసరించిన విధానంతో ఏమి జరిగిందనేది చెప్పాలి. 7వ పంచవర్ష ప్రణాళికలో శ్రీరాంసాగరు ప్రాజెక్టుకు 300 కోట్ల రూపాయలు కేటాయించితే 200.74 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెడితే సుమారు 100 కోట్ల రూపాయలు వేరే చోట ఖర్చు పెడితే – ఏ కారణం చేత ఈ విధంగా జరిగింది అని అడుగుతున్నాను. ఈ విధముగా అయితే ఏ విధంగా మమ్మల్ని నమ్మమంటారు? మీకు ఏవిధమైన యిబ్బంది వచ్చిందంటారు? తెలుగుగంగ ప్రాజెక్టుకు 115 కోట్ల రూపాయలు కేటాయించితే 275.70 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. గోదావరి బారాజ్‌కు 17.24 కోట్ల రూపాయలు కేటాయించితే 64.19 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. వాటికి ఎక్కువ ఖర్చు పెట్టారు. శ్రీరాంసాగరు ప్రాజెక్టును తక్కువ ఖర్చు పెట్టారు. ఈ రకంగా అనేక ప్రాజెక్టులు గురించి ఉదహరించవచ్చు. 7వ ప్రణాళికలో ఈ విధంగా జరిగింది. యిక 1990–91 సంవత్సరం వార్షిక బడ్జెట్‌లో శ్రీరాంసాగరు ప్రాజెక్టుకు 65.03 కోట్ల రూపాయలు బడ్జెట్ ఎస్టిమేట్స్ వేసి ఆ తరువాత రివైజ్డ్ ఎస్టిమేట్స్ 47.41 కోట్ల రూపాయలకు తగ్గించవలసిన అవసరం ఎందుకు వచ్చిందని అడుగుతున్నాను. తెలుగుగంగ ప్రాజెక్టుకు 58.04 కోట్ల రూపాయలు ఎస్టిమేట్ చేస్తే 68.13 కోట్ల రూపాయలకు ఎందుకు పెంచవలసి వచ్చింది? సోమశిల ప్రాజెక్టు కేటాయింపు 8.13 కోట్ల రూపాయలు నుంచి రివైజ్డ్ కేటాయింపు 13.10 కోట్ల రూపాయలు ఎందుకు చేయవలసి వచ్చిందని అడుగుతున్నాను. యింత పక్షపాతం ఎందుకు? తెలుగుగంగ ప్రాజెక్టుకు పెంచారు. ఎందుకు అంటే మద్రాసు వారు డబ్బు యిచ్చారు, వారికి నీరు యివ్వాలి కాబట్టి పెంచామని చెప్పవచ్చు. కాని యింకొక ప్రాంతానికి ఎందుకు తగ్గించాలి అని అడుగుతున్నాను. వరల్డ్ బ్యాంకు అప్పు ఇస్తున్నది. శ్రీరాంసాగర్ పెద్ద ప్రాజెక్టు కాబట్టి డబ్బు యింకా ఎక్కువ పెంచవలసి ఉంది. ఎక్కువ మంది మిత్రులు ఈ సందర్భంగా చెప్పారు. తెలంగాణాకు సంబంధించిన అధికారులు దీనికి సంబంధించిన వారు లేకపోవడమేనని. ఒక్కడే ఉన్నాడు. కాని దురదృష్టమేమో గాని రాజకీయ నాయకులు లాగ, అధికారులలో కూడా దురభిమానం కలిగిన వారు ఉండడమువలన ఈ అధికారులువలన కుట్ర జరుగుతూంది. ఈ కుట్రలతో ఈ అధికారులు జరుగబోయే కార్యక్రమాలు పట్ల

నిర్ణయాలు రోడ్డు రోలరు మాదిరిగా పాక్షిక విధానాలు తీసుకోవడం వలనే అమలు చేయవలసిన అనేక కార్యక్రమాలలో ఈ ప్రాంతాలలో అమలు కాకుండా పోతున్నవి, అవకాశం లేకుండా పోతున్నవని మనవిచేస్తున్నాను. దీనివలన ఎంతో నష్టము జరిగింది. ఆ దృష్టాంతి కాకపోతే 1975 సంవత్సరములో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ – ఈ మూడు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి వచ్చిన ఒప్పందము ప్రకారం ఇచ్చంపల్లి ప్రాజెక్టు గురించి ఒక కమిటీ వేశారు. మూడు ప్రాంతాల చీఫ్ ఇంజనీర్లను వేశారు కొన్ని సంవత్సరాలు టోకెన్ బడ్జెట్ కేటాయించడం జరిగింది. సర్వే చేశారు. తరువాత ఊరు పేరు లేకుండా పోయింది. దానికి కారణం ఏమిటి? ఎప్పుడు మాట్లాడినా పోలవరం ప్రాజెక్టు, పోలవరం ప్రాజెక్టు అని అంటారు. దాని నిర్మాణానికి ఎవరమూ వ్యతిరేకంకాదు. అంతకన్నా పైన ఉన్న ప్రాజెక్టులు మరచిపోవలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది? ఇచ్చంపల్లి, ఎల్లం పల్లి బ్యాలెన్సింగు రిజర్వాయరు, కుంటల ప్రాజెక్టు, ప్రాణహిత ప్రాజెక్టు, పెనుగంగ ప్రాజెక్టులు మాట ఎందుకు మరచిపోయారు. ఎంతసేపూ – పోలవరం ప్రాజెక్టు, పోలవరం ప్రాజెక్టు అని అంటూ ఉంటారు. అధ్యక్షా, ఒక బాధాకరమైన విషయం సభ దృష్టికి తీసుకుని వస్తున్నాను. కొంతమంది నాయకులునా మీద ఉండే వ్యక్తిగత విశ్వాసంతో మనస్సు యిచ్చి చెప్పారు – ఒక అవగాహన పని చేస్తూందని చెప్పారు. కృష్ణా నదీ నీరు మొత్తానికి మొత్తమే ఆంధ్ర ప్రాంతానికి, గోదావరి నీరు మాత్రము తెలంగాణాకు ఉపయోగించవచ్చునని. చివరకు గోదావరి నీరు మొత్తం ఇతర ప్రాంతాలకు మళ్ళించి తెలంగాణా ప్రాంతానికి నష్టము కలిగించే విధంగా అన్ని రకాల ఆలోచన చేస్తున్నారు. ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి బ్యాలెన్సింగు రిజర్వాయరు, ప్రాణహిత ప్రాజెక్టు, కుంటల ప్రాజెక్టు, పెనుగంగ ప్రాజెక్టు – యివన్నీ మరచిపోవడం అంటే ఉద్దేశ్యపూర్వకంగా తెలంగాణా ప్రాంతానికి గోదావరి నీరు దక్కకుండా చేయడానికి చేసేటటువంటి కుటిల బుద్ధి అని చెప్పక తప్పదు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు టన్నల్ ద్వారా చేసే దాని గురించి ఒక బాధ్యత కలిగిన ఇంజనీరు, చాలా ఉన్నత స్థాయిలో ఉన్నటువంటి ఇంజనీరు, ఆనాడు ప్రభుత్వానికి ఎంతో ఆప్యాయతగా ఉన్నటువంటి ఇంజనీరు, కేంద్రములోనికి పోయిన తరువాత యిది పొలిటికల్ ప్రాజెక్టు, యిది అయ్యేది కాదని చెప్పారు. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సుందరయ్యగారు మా పార్టీ నాయకుడుగా ఉన్నప్పుడు నేను ఉప నాయకుడుగా ఉండేవాడిని. ప్రతి మీటింగుకు నేను కూడా వెళ్ళే వాడిని వారితో పాటుగా. ఒక మీగింగులో చెన్నారెడ్డిగారు చెప్పింది ఏమిటంటే రైట్ బ్యాంకు కెనాల్, లెఫ్ట్ బ్యాంకు కెనాల్ రెండింటి కూడా పర్మిషను తీసుకుని వస్తున్నామని చెప్పి లెఫ్ట్ బ్యాంకు కెనాల్ లేదు, రైట్ బ్యాంకు కెనాల్ రెగ్యులేటరుతో సహా వారేపోయి తీసుకుని వచ్చారు. అంజయ్యగారి టైములో ఇట్లాగ జరిగిందని ఎత్తి చూపితే అప్పటి ఇంజనీరు, వస్తుంది, వస్తుంది అని చెబుతూ ఉండేవారు. ఆ రకంగానే సాగుతూ వచ్చింది. రాజకీయ నాయకులకు ఎంత దురభిమానం, ప్రాంతీయ అభిమానం ఉందో అంతకన్నా ఎక్కువ దురభిమానం, ప్రాంతీయ అభిమానం ఉన్న అధికారులవలన యిటువంటి కుట్రలవలన ఈ ప్రాంతాలు యింత తీవ్రంగా వెనుకబడితనాన్ని కలిగి ఉన్నాయి. 35 మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు ఉంటే – 15 డివిజన్లకు – 4 డివిజన్లే ఉన్నాయి. వాటికి యింజనీరింగు స్టాఫ్ లేదు. మైనరు ఇరిగేషను ప్రాజెక్టుకు 38 డివిజన్లు ఉండవలసి ఉంటే 11 డివిజన్లు మాత్రమే వున్నాయి. ఎందుకండి ఈ రకంగా స్టాఫ్ తక్కువ, డబ్బు తక్కువ అని అడుగుతున్నాను. యింత పక్షపాతంతో ఎంత దూరము పోతాము ఈ రకంగాను. ఆంధ్రప్రదేశ్ ఏర్పడక పూర్వం హైదరాబాదుకు స్వతసిద్ధమైన

వనరుల ఉండేవి. బొగ్గు, నీరు, అప్పటికి కనిపెట్ట లేదు కాని గ్యాస్ పడే ప్రాంతాలు కూడా ఉండేవి. 1959 నాటికి రాష్ట్రంలో నాలుగు వంతులలో మూడవవంతు కేవలం తెలంగాణా ప్రాంతములో ఉత్పత్తి అయ్యేది. అప్పుడు సర్‌ప్లస్‌లో ఉండేది. ఆనాటి తెలంగాణా హద్దు – అక్కడనుంచి చెప్పడానికి వీలు లేని క్రింది స్థాయికి దించారు. ఇతర ప్రాంతాలలో ఎలక్ట్రిసిటీ థర్మల్ పెంచారు. కృష్ణా నది మీద కట్టవలసిన హైడ్రో ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టులు అవతలి వైపు కట్టారు. ఇవతల వైపు పండబెట్టారు. అనేక విషయాలలో అనేక రకాలుగా అన్యాయాలు, అక్రమాలు చేస్తూ వచ్చారు. దీనికి పరిష్కారం ఏమిటి? ఇప్పటికి జరిగిన నష్టము జరిగింది. ఇప్పుడు మనం కూడా వెనువెంటనే అన్నీ కూడా తీసుకోలేము. తెలంగాణా లెజిస్లేటర్సు అంతా కలసి మెమోరాండము యిచ్చాము. అందులో ఉన్న డిమాండ్సు చదువుతాను. దయచేసి మాకు అనుమతి యివ్వాలి.

1. We request the Prime Minister to appoint a Commission consisting of economists and administrators to assess the damage done to the Telangana region since 6th Plan period till this date and publish a white paper within six months.

2. Based on the levels of economic development we request the Government to provide economic assistance of Rs. 2,000 crores over and above the 8th Plan share for the accelerated progress of the backward region in spending in the various sectors in which gap is heavy.

3. We request restoration of the Regional Committee with all the statutory powers to plan and monitor our own resources and also to over-see employment and promotions of Telangana Services.

4. We request the State and the Central Governments to improve educational and health services in Rural Telangana by establishing new institutions with Government expenditure. At present, the educational facilities in technical and non-technical fields are closed to Rural Telangana students and they are not having any facilities. We suggest establishment of (2) new Universities, atleast (50) Degree Colleges, (50) Junior Colleges, (50) I.T.Is. and Polytechnic Schools and 1,000 primary schools in the Telangana area.

5. We request the State and the Central Governments to take up at least 5 to 9 pending major projects and at least, 12 out of 37 pending medium projects which are kept in abeyance since the last 30 years.

6. We request early clearance of Bheema, Srisailam Left Canal, Sriramsagar Phase-II and S.R.S.P. High Level Flood Flow Canal.

7. We also request to take up Ichampally, Yethampally, Kuntala, Lower Pranahitha etc., projects.

8. We request the State and the Central Governments for speedy completion of all on-going projects.

9. We request the State and the Central Governments to immediately take up Krishna Water Supply Scheme to the Capital City and earmark Rs. 500 crores in the 8th Plan and reduce pressure on Singur Dam to give succour to the tormented farmers of Medak and Nizamabad districts.

10. We request the allotment of sufficient funds for improving amenities in the Capital City and also to provide funds for Municipalities in the Telangana districts.

11. We request allotment of at least Rs. 500 crores for Protected Water Supply Schemes for 11,000 Telangana villages which are not having any water facilities now.

12. We request the Central Government to sanction Railway line to Karimnagar district and provide at least Rs. 500 crores in the 8th Plan.

13. We request protection of employment and promotions to Telangana employees in the Capital City as well as in the Telangana districts at various levels.

14. We request a Monitoring Cell at the Centre to watch the implementation of economic programmes planned for Telangana.

3·20 ఇవన్నీ సబబైన కోరికలు· దయచేసి పాలకపక్షము వారు, అధికారులు, ఇతర ప్రాంతాల
సా· వారు కాస్త జాగ్రత్తగా నిష్పక్షపాతముగా చూడాలి· మరొక విషయం ఏమంటే, ఏవరయినా కంట్రాక్టర్లుగా వచ్చేసరికి, చాలా మంది కంట్రాక్టర్లు మా దగ్గరకు వచ్చి ఏమి చెప్పారంటే, తెలంగాణా కంట్రాక్టర్లు ఒక్కరూ బ్రతికేట్లు లేదు· అంతా కోస్తా జిల్లాల కంట్రాక్టర్లే తెలంగాణా ప్రాంతమంతా నిండిపోతున్నారు· ప్రతి సంవత్సరము స్థానికులకు కంట్రాక్ట్లు దొరకక నానా ఇబ్బందులు పడుతూ, అటు ఉద్యోగాలు లేకుండా అంతా అక్కడే ఆంధ్ర ప్రాంతము నుండి వచ్చిన వాళ్ళు చూసేసుకుంటున్నారు· నేను ఈ వేదరికంద్వారా కేవలం ప్రభుత్వానికి,. పాలకపక్షానికి, అధికారులకేకాకుండా, కాస్త అభివృద్ధి చెందిన కోస్తా జిల్లాల నుండి వచ్చిన వారికి నా విజ్ఞప్తి ఏమిటంటే స్థానికులను చిన్న చూపు, నిర్లక్ష భావంతో చూస్తున్నారనే మనస్తత్వం కలిగించకుండా చూడాలని మనవిచేస్తున్నాను· అదే విధంగా చేతిలో వుండేవరకు స్థానికులను అణచివేసే పద్ధతిలో పోకండి·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, నేను ఎక్కువ సమయం తీసుకోను· నన్ను మధ్యలో ఆపుచేయడానికి ప్రయత్నించవద్దని ముందు మనవిచేసుకొంటున్నాను· తెలంగాణాకు సంబంధించిన చర్చ ఈ రోజు వచ్చినప్పుడు మూడు ప్రాంతాల అభివృద్ధిని గురించి కొన్ని లెక్కలు ముఖ్యమంత్రిగారు ఇచ్చారు· ఈ లెక్కలు ఏ రకంగాను రాష్ట్రాభివృద్ధికి ఈ సూచనలు ఉపయోగించుకోవడానికి ఉపయోగపడకపోగా, ఎవరిది ఎంత, ఎవరిది ఎంత అని, మరీ కాస్త తగాదా పెట్టడానికి వుండే పద్ధతిలో వుంది· ఈ లెక్కలు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడే విధంగా లేవని మనవిచేస్తున్నాను· జాతీయ స్థాయిలోనే మన రాష్ట్రము చాలా వెనుకబడి వుంది· ఇతర దేశాలతో పోల్చి చూస్తే, మన రాష్ట్రము ఏరకంగా అభివృద్ధి చెందిందో గణాంక వివరాలు ఇచ్చి, ఈ ప్రభుత్వము పేర్కొన్నట్లయితే, మన రాష్ట్రము జాతీయ

స్థూల ఉత్పత్తిలో ఎక్కడవున్నామో విశ్లేకరించినట్లయితే మన రాష్ట్రము, మన రాష్ట్రము యొక్క ఆర్థిక పరిస్థితి విశ్లేసించి చర్చించడానికి ఉపయోగపడేది. కారణము ఏమైనా, ఆంధ్రప్రదేశ్ కారణాంతరాలవల్ల, మూడు భాగాలుగా విభజింపబడింది. కొంత తెలంగాణా, కొంత ఉత్తర ఇండియా, మహారాష్ట్ర కర్నాటక ప్రాంతాలకు పోయింది. మన దేశ జాతీయోద్యమ సందర్భములో మన రాష్ట్రాలన్నీ బాషాప్రయుక్త రాష్ట్రాలుగా ఏర్పడి, ఆ రకంగా ముక్క ముక్కలుగా విడిపోయిన తెలుగు జాతి ఒకటయింది. ఆంధ్ర దేశములో అనేక ఖనిజాలున్నాయి. నీటివనరులున్నాయి. వీటన్నిటినీ సద్వినియోగము చేయడం ద్వారా, రాష్ట్రాన్ని మూడు పువ్వులు, ఆరు కాయలుగా అభివృద్ధి చేయవలసిన బాధ్యత వుంది. మన రాష్ట్రములో భౌతిక సంపద, నీటి సంపద ఇతర చోట్లకు పోల్చి చూస్తే, మనది చాలా ఎక్కువ. దురదృష్టవశాత్తు, 45 సంవత్సరాల పాటు ఈ దేశాన్ని పరిపాలించిన కాంగ్రెసు పాలకులు బాధ్యతవహించవలెనని కోరుతున్నాను. ఈవాళ తెలంగాణా రాయలసీమ, ఆంధ్ర అనే పద్ధతిలో చర్చించి వెనకబాటు తనాన్ని దృష్టియందుంచుకొని, రాష్ట్రము మూడు ముక్కలై, చాలా అభివృద్ధి సాధించేదశ ఎటో పోయి, వెనుకబడిన ప్రాంతాభివృద్ధి అనే పేరుతో బయల్దేరి ఈ రాష్ట్రాన్ని ముక్క చెక్కలు చేసుకొనే దిశకు పరిస్థితి వచ్చింది. ఇది వరకు మూడుసారులు ఉద్యమాలు వచ్చాయి. రాష్ట్రము ఎంతో మూల్యము చెల్లించవలసిన పరిస్థితి వచ్చింది. ఎంతో నష్టపోయింది. కొన్ని వందల కోట్ల ఆస్థి నష్టమైంది. దీనికి వందల మంది అమాయకుల నిండుప్రాణాలు పోగొట్టుకొనే పరిస్థితి ఏర్పడింది. దీనికి కారణం మొదట మనవిచేసినట్లుగా, ఈ దేశాన్ని పరిపాలించిన కాంగ్రెసు అని చెప్పాలి. తమరు మా రెస్క్యూకు రావలెనని కోరుతున్నాను. ఈవాళ మంత్రులు ఎవరు వచ్చారనేది ప్రశ్న కాదు. మంత్రులు – తెలంగాణాలో చెన్నారెడ్డిగారు రెండుసారులు వచ్చిన దానిలో కలుపుకుంటే ఐదుగురు ముఖ్యమంత్రులు తెలంగాణానుండి, ఆంధ్రలో నలుగురు ముఖ్య మంత్రులు, రాయలసీమలో ఇద్దరు ముఖ్యమంత్రులు ఏమి సాధించారు? రాయలసీమను ఉద్ధరించారా? ఆంధ్రను ఉద్ధరించారా? తెలంగాణాను ఉద్ధరించారా? దేన్ని ఉద్ధరించారు? దేన్నీ ఉద్ధరించలేదు. ఏ మంత్రి వచ్చినా – తెల్లరాయి అయినా, నల్లరాయి అయినా పళ్లు వూడకొట్టుకొనుటకు ఏదయినా ఒకటేనన్నట్లుగా, ఏ మంత్రులుద్ధరించారు? అందు వల్ల ఎంతమంది ముఖ్యమంత్రులు అనేదానిని గురించి చర్చించిన దానివల్ల ఉపయోగము లేదని మనవిచేస్తున్నాను. ఎవరెవరు ముఖ్యమంత్రులనేదానిలోకి వారి పేర్ల గురించి నేను చెప్పదలచుకోలేదు. ఈ రాష్ట్రము ఏర్పడి ఏర్పడగానే ఏ ప్రాంతములో అభివృద్ధి వెనుకబడి వుందో ఆ వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయవలసిన ప్రప్రథమైన కర్తవ్యము. ప్రజల చేత ఎన్నుకోబడిన ఆ ప్రభుత్వానిది. దాన్ని విస్మరించారు. దాన్ని విస్మరించి, నాయకత్వములో సిగపట్ల గుద్దులాటలు ఎక్కువయ్యాయి. ఏ రాజకీయ నాయకుడికి ఎప్పుడు నిరుద్యోగము ఏర్పడుతుందో, ఆ రాజకీయ నాయకుడియొక్క నిరుద్యోగ పరిష్కారము కోసము ఈ రీజనల్ సెంటిమెంట్స్ తీసుకొని వచ్చి, ఈ రాష్ట్రాన్ని విచ్ఛిన్నము చేసే ఉద్యమాలకు కారకులవుతున్నారని నేను చెప్పక తప్పదు....

(ఇంటరప్షన్స్)

ఇప్పుడు ఎవరి కోసము ఈ ఉద్యమం వచ్చిందనేది ఇప్పుడు అధికారంలో వున్న జనార్ధన రెడ్డిగారు చెప్పాలి. వెనుకబడినటువంటి ప్రాంతాల అభివృద్ధి ప్రప్రథమ ప్రయారిటీ ఇచ్చి

అభివృద్ధి చేయకపోయినందువల్లనే ఈ రీజినల్ సెంటిమెంట్స్ తల ఎత్తడానికి ఉపయోగ పడ్డాయి అని మనవిచేస్తున్నాను. దీనిని ఖచ్చితంగా నిరుద్యోగులైన రాజకీయ నాయకులు తన స్వార్థ ప్రయోజనాలకోసం దీనిని ఉపయోగించుకుంటున్నారు అనే యదార్థము నేను చెప్పక తప్పదు. చూడండి, దయచేసి మీరు. ఆంధ్ర ప్రాంతంలో ప్రాజెక్టుకు ఏమిటి? ఏ ప్రాజెక్టులు? అక్కడ ఉన్నటువంటి ధవళేశ్వరము, కృష్ణా, ఎన్ని జిల్లాలకు ఉపయోగ పడుతుంది. గుంటూరు జిల్లాలో మెరక ప్రాంతాలు కొన్ని ఉన్నాయి వాటికి ఉపయోగ పడదు. కృష్ణా జిల్లాలో సగభాగానికే రెండు పంతులకే ఉపయోగ పడుతుంది, ఒక పంతుకి ఉపయోగపడదు పశ్చిమగోదావరి జిల్లాలో సగభాగానికి ఉపయోగపడదు. తూర్పుగోదావరి జిల్లాలో ఇంతకన్న వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయి. నాలుగు పాక్షికంగా నాలుగు జిల్లాలకు అదీ కాటన్ మహాశయుడు కట్టిన ప్రాజెక్టులు కావడంవల్ల.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- తెలంగాణా ప్రాంతం నుంచి మాట్లాడకుండా కృష్ణా గుంటూరు ప్రకాశం జిల్లాలకు ఎంతో అన్యాయం జరిగిందని ఆ ప్రాంతం వెనుకబడి ఉందని అంటున్నారు, మీరు తెలంగాణా ప్రాంత సమస్యలను గురించి మాట్లాడుతున్నారా లేకపోతే ఆంధ్ర ప్రాంతం గురించి మాట్లాడుతున్నారా తెలియచేయమని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఆయన మాట్లాడేది తెలుగే, నేను మాట్లాడేది తెలుగే. మనిద్దరం కలిసి ఒకే రాష్ట్రములో వున్నాము. ఈ ఒకే రాష్ట్రములో ఉన్నప్పుడు మరి ఇంతకు ముందు మాట్లాడిన సభ్యులు అనేక సమస్యలను తడిమినప్పుడు అనుమానం రాని గౌరవనీయ సభ్యులకు ఇప్పుడు నేను మాట్లాడేప్పుడే అనుమానం రావడం చాల విచిత్రంగా ఉంది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి అనే చర్చించితే బాగుండేదని నా అభిప్రాయం ఇట్లా మూడు రీజయన్సు అని కాకుండా. అది వదలిపెట్టి మూడు రీజియన్సు పేరుతో తెలంగాణా, రాయలసీమ, ఆంధ్ర అనే చర్చ తీసుకురావడమే శుద్ధ తప్పు. ఇది ఏవిధంగాను కూడ సరి అయినది కాదని నేను మనవిచేస్తున్నాను. ఇకపోతే రెండవ విషయం ఏమిటంటే శ్రీకాకుళం జిల్లా ఉంది. వంశధార రెండవ దశ ఏమైంది? విశాఖపట్టణం ఉంది. తూర్పుగోదావరి జిల్లా నుంచి ఏడులక్షల ఎకరాలకు ఉపయోగపడే పోలవరం ప్రాజెక్టు ఉంది. ఏమయింది? అందుకని తెలంగాణాకు చూసినట్లయితే ఆనాడు ఉన్నటువంటి ఫ్యూడల్ ప్రభుత్వం హైదరాబాదు సిటీ బాగుచేయడానికే ఉపయోగపెట్టింది. ఆనాడు ఉన్నటువంటి ప్రభుత్వం తెలంగాణాని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది అధ్యక్షా. ఆ తరువాత వచ్చినటువంటి కాంగ్రెస్ వారు కూడ ఈ వెనుకబడినటువంటి ప్రాంతాలలో వారు సీత కన్ను పడిన పాప ఫలితంగానే ఈ ఏర్పాటు ఉద్యమాలకు తోడ్పడినాయి. అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలో చెప్పుకోతగ్గటువంటి కీలకమైనటువంటి ప్రాజెక్టు ఏమీ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఏడు సంవత్సరాలు మినహాయిస్తే 45 సంవత్సరాలలో కాంగ్రెసు చరిత్రలో ఒక ఏడు సంవత్సరాలలో మినహాయిస్తే, మొత్తం అంతా కూడ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది అధ్యక్షా. శ్రీరామసాగర్ ప్రాజెక్టు వుంది. 16 లక్షల ఎకరాలకు ఉద్దేశించబడిన ప్రాజెక్టు రెండు దశలలో, మొట్టమొదట పది లక్షలు 20 వేల ఎకరాలు, రెండవ దశలో ఆరు లక్షల ఎకరాలు, మొత్తం 16 లక్షలు. ఈ 16 లక్షలలో 6 లక్షల 20 వేల ఎకరాలు సేద్యము అవుతుంది మొదటి దశలో అని ఉద్దేశించబడినా 3 లక్షలకే పరిమితం అయింది. 16 లక్షల ప్రాజెక్టు.

3 లక్షలకే, వరుసగా అనావృష్టికి గురిఅవుతున్న కరీంనగర్ జిల్లా వగైరా అనేక జిల్లాలు. ఎందుకు పరిమితమయింది. అదే విధంగా ఎస్.ఎల్.బి.సి. ఉంది. మూడు లక్షల ఎకరాలు నల్గొండ జిల్లాలో మరుభూములుగా ఉన్నటువంటి భూములు వారు పూర్తిగా సేద్యములోకి రావడానికి అవకాశం ఉన్నటువంటి ఎస్.ఎల్.బి.సి. ఉంది. ఈ ఎస్.ఎల్.బి.సి.ని గురించి మీరు ఏమిటి చేశారు? దీనిని గురించి మీరు చేసింది ఏమిటి? అందుకని నేను మనవిచేసేది, ఆనాడు తెలుగుదేశంలో ఉన్నటువంటి, ఈ ఎస్.ఎల్.బి.సి.కి సంబంధించినంతవరకు తెలుగు దేశం ప్రభుత్వం ఒక ప్రాథమిక సర్వే చేసింది. సర్వే చేసి కనీసం వారు ఏమి చేశారు అంటే మేము ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్ళ ఇస్తూ టన్నెల్ సంగతి పరిశీలిస్తాము అన్నారు. దీని కోసం 80 కోట్లు ఖర్చు పెట్టారు. వారు ఏడు సంవత్సరాలనుంచి, మీరు వచ్చిన తరువాత చేసినదేమిటి? దానికి అడ్డము తలిగింది కాంగ్రెస్ వారు. టన్నెలా, ఎత్తిపోతలా? ఈ తగాదాతో మీరు ఏమి చేశారు? వచ్చాక మీరు ఏమి ఏమి ఖర్చుపెట్టారు? దానిని వాళ్ళ కాలవలు త్రవ్వితే మీరు వచ్చినతరువాత ఏమిటి అంటే ఇప్పుడు గ్లోబల్ టెండర్సు పిలుస్తున్నారు. ఎందుకు? టన్నెలు త్రవ్వడానికి కాదు. ఏది ఫీజిబుల్ కాదు. టన్నెలు ఫీజుబులా? ఎత్తి పోతలు ఫీజుబులా? అని. మూడు సంవత్సరాలు అయింది. 7 సంవత్సరాలు వారు 50 కోట్లు ఖర్చు పెట్టారు. ఒక తట్టమట్టి త్రవ్వారా? అని నేను అడుగుతున్నాను. చెప్పండి. దానికి మీ కాంగ్రెస్ పాలన కాదా కారణం? అంతేకాదు శ్రీరామసాగర్ రెండవ దశ ప్రాజెక్టు లేదు అన్నారు వారు ఉంది మేము ప్లానులో పెట్టకుండా చేస్తాము అన్నారు. శ్రీరాంసాగర్ రెండవ దశకి 450 కోట్లు అవుతాయని దాని అంచనా. పది లక్షలు కేటాయించారు. 450 కోట్లు. అహో ఏమని ఆ కేటాయింపులు? ఏ రకము అభివృద్ధి ఇది? అధ్యక్షా ఈ మొదటి దశకి 51 కోట్లు కేటాయించారు, ఈ ఏడు అధ్యక్షా. 51 కోట్లు కేటాయించి దాంట్లో ఖర్చు పెట్టింది ఏడున్నర కోట్లు మొదట జూన్ నెలలో. మిగతా లక్షలు ఫిబ్రవరికి అయిపోతాయా? ఈ డిసెంబరు, మే తో ఈ మొదటి దశ పూర్తి అవుతుందా? మీ ప్రేమ ఎక్కడ? అంతే కాదు అధ్యక్షా, జూరాల ప్రాజెక్టుకి సంబంధించి నంతవరకు మహబూబ్‌నగర్ జిల్లాలో అధ్యక్షా. దీనికి మొత్తం, జూరాల ప్రాజెక్టు చాల కీలకమైన ప్రాజెక్టు. లక్షా, రెండువేల ఐదు వందల ఎకరాలు రెండు కాలువల ద్వారా అది అవుతుంది. దీన్ని కేంద్ర జలవిద్యుత్ కమీషన్ 12.4.1988 మే లో 39వ సమావేశంలో సాంకేతిక అర్థికరంగాలలో తరచు అనావృష్టి పీడిత ప్రాంతం అయినటువంటి ఈ మహబూబ్ నగర్ జిల్లాకు కీలకమైన ప్రాజెక్టు అని మంజూరు ఇచ్చారు. మొత్తం 275 కోట్ల రూపాయలు ఖర్చు అంచనా వేశారు. 1981లో ప్రారంభం చేశారు. 5 సంవత్సరాలలో పూర్తి కావాలి అన్నారు. ఇప్పటికి 11 సంవత్సరాలు అయింది. వచ్చే సంవత్సరం 45 వేల ఎకరాలకు ఇస్తాము అన్నారు. ఏ రకమైన అభివృద్ధి? వేర్పాటు ఉద్యమాలకు తోడ్పాటు ఇస్తుందా, లేదా అని నేను అడుగుతున్నాను. దానికి ఈ సంవత్సరం 30 కోట్ల రూపాయలు కేటాయించి ఈ జూన్ నెల వచ్చేప్పటికి మూడున్నర కోట్లు ఖర్చు పెట్టారు. మీరు కేటాయించిన డబ్బులు అయినా మీరు నిజంగా ఖర్చు పెడతారా అని అడుగుతున్నాను. అందుకని ఏరకమైన ఇది వస్తుంది? అది ఎంతో కీలకమైనటువంటి ప్రాజెక్టు మహబూబ్ నగర్ జిల్లాలో. ఇకపోతే రాయలసీమ, రాయలసీమ అంటున్నాము. రాయలు ఏలిన సీమ రతనాల సీమ పాట పాడిస్తున్నాము. ఏమిటి. ఆ రతనాల సీమ. తెలుగుగంగ, అది ఎవరు ప్రారంభం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉపయోగించింది.

మనం వచ్చిన తరువాత ఏమిటి మొదలు పెట్టాము. అసలు దానికి పర్మిషన్ ఇచ్చామా? గాలేరు – నగరి 1296 కోట్లు కేటాయించారు? మీరు ఈ సంవత్సరం ఖర్చు పెట్టింది ఎంత? పది కోట్లు. ఏమి మీరు ఖర్చు పెట్టింది? మద్రాసు గవర్నమెంటు ఇస్తే పెట్టారు ఆ ఖర్చు, లేకపోతే అదనంగా మీరు ఇచ్చింది ఏమీ లేదు. అనంతపురానికి 1100 కోట్లు ఇచ్చారు. కాగితము మీద ప్రకటనే. పని జరగలేదు. కాబట్టి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి అనేది పెట్టి చర్చించినట్లయితే ఈ సమస్యకు న్యాయం జరిగేది. ఈ సమస్యకి న్యాయాన్ని వదిలిపెట్టేసి మనం పరుగెత్తి ఈ రాష్ట్రం ముక్కలు అయితే బాగుపడుతుంది అనుకుంటున్నాము అని నేను మనవిచేస్తున్నాను. ఈవేళ శ్రీశైలం ప్రాజెక్టు ఉంది.
3.40 శ్రీశైలం ఉమ్మడిగా ఉండడం వల్లనే మనం కట్టుకోగలిగాము. ఈవేళ హైడల్ ప్రాజక్టు
సా. గానే కాకుండా ఆనాడు కట్టడం వల్ల ఈవేళ దానిని ఎస్.ఎల్.బి.సి.గా అటు శ్రీశైలం కుడి కాలువ అని దానిని ఉపయోగించేలా చూస్తున్నాము. ఈవేళ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునాది వేసి మూడు లక్షలపైన ఇస్తున్నాము అంటే సమైక్యంగా ఉండడం వల్లనే. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఉంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కట్టారు వందల కోట్లు పెట్టి, మీరు ఇవ్వలేదు. అది కూడా సమైక్యంగా ఉండడం వల్లనే. నేను ఇక్కడ మనవి చేయదలచుకొన్నాను. ఇక్కడ ఉన్న భౌతిక వనరులను అక్కడ ఉన్న భౌతిక వనరులను వినియోగించుకొని రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలి. ఎక్కడ వెనుకబడిన ప్రాంతము ఉంటే అక్కడ దానికి టాప్ ప్రయారిటీ ఇవ్వాలి. అది మీరు మరచిపోయి ప్రాంతీయ ఉద్యమాలకు కారకురాలు అవుతోంది కాంగ్రెస్ ప్రభుత్వం అని నేను మనవిచేయదలచుకొన్నాను.

(ఇంటరప్షన్స్)

ఆ భావన మాకు లేదు. మీరు అధ్యక్షులు మీకు ఆ రకమైన మోటివ్స్ అంటగట్టం.

మిస్టర్ స్పీకర్:– మీరు అన్నది వినలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ప్రత్యేక భావాలు వస్తున్నాయి ప్రత్యేక భావాలను అధిగమించడానికి మీరు సెంట్రల్ పాయింటు కాబట్టి మీరు డిస్టర్బ్ కావడానికి వీలులేదు. ఎవరినీ రానివ్వకుండా మీరు వినండి.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఇక నిరుద్యోగం చూసుకుందాము. ఇక్కడా అక్కడా కలిపితే మనము ఎక్కడ ఉన్నాము. 27 లక్షలని గత సంవత్సరం చెప్పుకున్నారు. ఇప్పుడు 30 లక్షలు దేశం మొత్తం మీద నాలుగు కోట్లు ఉన్నారు. అక్కడా అడుక్కు తినే వాడే, ఇక్కడా అడుక్కు తినేవాడే, ఈనాడు ఉద్యోగాలు లేవు. దీనిలో కూడా, ఈ ఉద్యోగ బృందాలలో కూడా బ్యూరోక్రటిక్ యంత్రాంగము, తెలంగాణా వాడు కానీ, రాయలసీమ వాడు కానీ, అదే విధంగా ఆంధ్ర వాడు కాని వీరందరిది ఒకే జాతి బ్యూరోక్రటిక్ యంత్రాంగము. దానిలో నేను విభజన చూడడం లేదు. బ్యూరోక్రటిక్స్ వారి పదవుల కోసం వారు కూడా చీలికలు తీసుకువచ్చి పెడుతున్నారు. నేను మనవిచేసేది ఏమిటంటే విద్య, వైద్య రంగము ఉంది. ఈ వైద్యం చూసినట్లయితే, జాతీయ స్థాయిలో చూసినట్లయితే మనము చాలా వెనుకబడి ఉన్నాము. ఆ లెక్కలు హెల్త్ మినిస్టర్ మా రోశయ్యగారు ఇస్తే బాగా

ఉండేది. జాతీయస్థాయిలో చూస్తే మనము చాలా వెనుకబడి ఉన్నామని చెప్పవలసిన అవసరం ఉంది. అట్లాగే విద్యారంగము ఉంది. విద్యారంగాన్ని చూసినట్లయితే జాతీయస్థాయిలో 50, 51 శాతం ఉంటే మన రాష్ట్రం కేవలం 37 శాతం మాత్రమే. అది కూడా హైదరాబాదు మినహాయిస్తే తెలంగాణాలో 31 శాతం. ఈ 31 శాతానికి కారణం నేను మనవిచేసేది ఏమిటంటే ఎక్కడయితే వెనుకబడి ఉన్నామో దానిని బాగుచేయాలనే మనస్తత్వం, చిత్తశుద్ధి లోపమే కారణాలు. వైద్యరంగములో కాని విద్యారంగములో కాని ఏ రంగములో చూచి నప్పటికి కూడా హైదరాబాదును మినహాయించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఆనాటి ఫ్యూడల్ ప్రభుత్వాలు కూడా కేవలం హైదరాబాదులోనే అన్నీ చేయడం జరిగింది కాబట్టి హైదరాబాదును వైద్యంనుంచి విద్యనుంచి మినహాయించి చూడాలి. విద్యుచ్ఛక్తికి సంబంధించి నంతవరకు తెలుగుదేశం ప్రభుత్వము ఉన్నప్పుడు సంవత్సరానికి లక్ష కనక్షన్స్ ఇస్తా వోయారు ధైర్యం చేసి. మీరు వచ్చిన ఈ మూడు సంవత్సరాలలో ఏమి చేశారు. అంతకు ముందు మొత్తం అన్ని సంవత్సరాలకు కలిపి 5 లక్షలు కనక్షన్స్ ఉంటే వారు ఉన్న ఏడు సంవత్సరాలలో 10 లక్షలు చేశారు. నేను చెప్పేవి మీ ప్రభుత్వ లెక్కలే. మీరు వచ్చిన మూడు సంవత్సరాలలో ఏమి చేశారు అంటే 50 వేలు. అంటే మనము ఎటు పోతున్నామని నేను అడుగుతూ దానికి కారణం మీ ప్రభుత్వం కాదా? మీ అసమర్థత కాదా? వెనుకబడిన ప్రాంతాన్ని బాగుచేయాలని మీకు చిత్తశుద్ధి లేకపోవడమే. ఈ రకమైన విభేదాలు ఉంటే కాని రాజకీయ నిరుద్యోగం పరిష్కారం చేసుకోడానికి మీకు ఉపయోగపడదు. లేకపోతే ఎందుకు ఆ వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయలేదని నేను అడుగుతున్నాను. ఇక వైద్యరంగములో జాతీయ స్థాయిలో చూస్తే పడకల సంఖ్య కాని, మందుల సంఖ్య కాని చూస్తే మన రాష్ట్రం వెనుకబడి ఉంది. అన్నీ ఉన్నాయి అల్లుడి నోట్లో శని అన్నట్లు మన రాష్ట్రములో కావలసిన వనరులు, భౌతిక వనరులు ఉన్నాయి, అనేక మైన్స్ ఉన్నాయి కీలక పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి. నదీ జలాలు ఉన్నాయి. ఈ నదీ జలాలను మనము వేర్పాటు వాదానికి దారితీసే పద్ధతిలో దానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ఇక్కడ సింగూరు ప్రాజక్టు ఒకటి కట్టాము హైదరాబాదుకు నీరు ఇవ్వడానికి అనేటటువంటి పేరుతో దానిని నిజాంసాగర్ ఫీడ్ చేయడానికి. అక్కడ ఉన్న ప్రజలు గోల పెడుతున్నారు; నా జిల్లాలో ఉన్న నీటిని తీసుకుపోతున్నారని మెదక్ వారు. సింగూరుతో సమస్య పరిష్కారం కాక కృష్ణా జలాలు తెచ్చుకుంటున్నాము. ఇచ్ఛంపల్లి ప్రాజక్టు ఇది కరువు ప్రాంతమైనటువంటి తెలంగాణా ప్రాంతానికి కీలకమైనటువంటిది. మనకు ఐకమత్యం లేదు; ఏ పార్టీ ఉన్నా. తెలంగాణా ప్రాంతములో లక్షలాది ఎకరాలకు ఉపయోగపడే ప్రాజెక్టు ఇది. ఎక్కడ ఉన్నాము? మనము ఏనాడో సర్వే చేశాము. ఎందుకు చేపట్టలేదు? జాతీయ ప్రాజక్టుగా సమర్థించి రాబట్టుకోవాలి. మనకు ఎన్ని విభేదాలు ఉన్నా అన్ని పార్టీలు కలిసి కేంద్రము నుంచి రాబట్టుకోవాలి. తమిళనాడు గవర్నమెంటు ఆ పనిచేసింది, మహారాష్ట్ర గవర్నమెంటు ఆ పని చేసింది, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ పనిచేస్తున్నాయి. మనదగ్గర ఇక్కడ అధికారములో ఉన్నటువంటి కాంగ్రెస్ వారికి ఆ పని లేదు సిగపట్లు, గుద్దులాటలు తప్ప; అధికారం కోసం చొక్కాలు చింపుకోవడం తప్ప. ఉన్నట్లయితే అవసరమైనటువంటి నిధులు రాబట్టి మనము బాగుచేసుకొనే వారము. జాతీయ ప్రాజెక్టుగా మనము దానిని గుర్తించేటట్లు చేసుకున్నట్లయితే దానివల్ల లాభం అది ఒకటి. అలాగే పోలవరం. ఈ రెండు కూడా జాతీయ ప్రాజక్టులుగా చేపట్టడానికి అవసరం ఉందని చెప్పి మనము చెప్పవలసిన అవసరం

ఉందని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా ఎలకేటెడ్ వాటర్‌ను కూడా, కేటాయించినటువంటి జలాలను కూడా ఉపయోగించుకోవడం లేదు. నేను ఇందాక జూరాల గురించి చెప్పినప్పుడు చెప్పడం మరచిపోయాను. జూరాలకు 17.84 టి.ఎం.సి. జల విద్యుత్ కమీషన్ వారు ఏర్పాటుచేస్తే కేవలం మనము చేసేది 10 టి.ఎం.సి. వాటర్ మాత్రమే. ఈ ప్రాంతీయ విభేదాలకు దారితీసే పద్ధతిలో మనము చేస్తున్నాము. అందుకని నేను సవినయంగా మనవి చేస్తున్నాను గౌరవసభ్యులందరికి. ఇది చిత్తశుద్ధి ఉన్నటువంటి గవర్నమెంటు కాదు. జనగామ్ ఉంది, కరీంనగర్ ఉంది. వరద వాటికి ఇందిరాగాంధీ వచ్చి పాపం సర్వే చేసి పునాది రాయి వేసి మంజూరుచేస్తాను అంటే – ఆమె పేరు చెప్పి ఓట్లు అడుక్కోవచ్చు కానీ, ఆమె చేపట్టిన పథకాలను అమలుచేసే దానికి వీరికి చిత్తశుద్ధి లేదు. అందువల్లనే ఈ రకమైన వేర్పాటు వాదాలు తలెత్తడానికి దోహదపడుతున్నాయని నేను మరొకసారి సవినయంగా మనవిచేస్తున్నాను. మనము వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవడానికి తోడ్పడాలి, తోడ్పడాలి అంటూ రాష్ట్ర ప్రజలందరినీ ఉమ్మడిగా కదిలించాలి. ఈ పనులకు డబ్బు కావాలి ఎటూ భిక్షా పాత్ర భిక్షం ఎత్తుకుంటూ మనకు ప్రపంచ బ్యాంకు ఉంది కదా! మేము కావాలంటే మార్గాలు చెపుతాము. మేము ఆనాటి నుంచి చెపుతున్నాము, ఇప్పుడూ చెపుతున్నాము. నల్లడబ్బును బయటకు లాగండి, ఉన్న వాడి మీద పన్ను వేయండి. ప్రాజక్టులు కడుతున్నాము అంటే, దానికి అవకాశం కలిగిస్తే ప్రజలు మనకు డబ్బు ఇస్తారు. ఆ పద్ధతులలో వెనుకబడిన ప్రాంతాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి మనము ప్రయారిటీ ఇచ్చి పూనుకుంటే కాని ఈ రాష్ట్రాభివృద్ధి జరగదు. అలా చేస్తే ఈ రాష్ట్రానికి లాభం జరుగుతుందని సవినయంగా నేను మనవిచేస్తున్నాను. మనకు ఏమీ మిగల లేదు. మనము తెలుగు భాష, తెలుగు భాష అంటున్నాము కాని తెలుగు ఎక్కడా మిగలలేదు. అక్కడ కాని, ఇక్కడ కాని, అటు బ్రిటీష్, ఇక్కడ నిజాం ప్రభువు. మనము హైదరాబాదులో ఫలానా వారి ఇల్లెక్కడ అంటే ఆంధ్రనుంచి వచ్చిన వాడు ఏమంటాడు అంటే – స్ట్రెయిట్‌గా వెళ్లి టర్నింగ్ దగ్గర టర్న్ అయితే నెక్స్ట్ హవుస్ అదేనండి అంటాడు. అందులో ఏమి తెలుగు ఉందో నాకు తెలియదు. హైదరాబాదు వాడిని ఫలానా వారి ఇల్లెక్కడ అంటే సీదా పోయి మోడ్ కాడ ముడాయిస్తే బాజు మకాన్ అదే అంటాడు. ఈ పరిస్థితులలో ఉంది మన తెలుగు. అయ్యా, ఆఖరి మాట చెపుతాను. మన తెలుగు భాష ఉన్నతమైంది, తెలుగు రాష్ట్రం సమైక్యంగా వుండవలసిన అవసరం ఉంది.

"తరిపి వెన్నల అణి ముత్యాల జిలుగు
పునుగు జువ్వాజి ఆమని పూల వలపు
మురళి రవళులు కస్తూరి పరిమళములు
కలిసి ఏర్పడె సుమ్మ మా తెలుగు బాష".

ఇలాంటి మన తెలుగుకూ, తెలుగు జాతికీ అవమానం జరకుక్కండా కాపాడుకోవాలి. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి ఇలాంటి ధోరణులను అరికట్టాలి. ఆ వైపునుంచి ప్రభుత్వం చేసేట్టు చూడాలి. అందుకోసం ఉద్యమాలు రావాలని నేను మనవిచేస్తూ ఈ రాష్ట్ర సమైక్యతను, సమగ్రతను కాపాడాలని కోరుతున్నాను. ఇక ఈ సందర్భంగా మరో విషయం మనవిచేయదలచుకొన్నాను. తెలంగాణాలో ఒకే ఒక్క మిల్క్ ప్రొడ్యూసర్స్ కోఆపరేటివ్ సొసైటీ ఉంది, దానికి మదర్ సొసైటీ అంటూ లేదు. రంగారెడ్డి

జిల్లాలోని హాయత్‌నగర్‌లో వున్న మదర్ డ్కెరీకి ఈ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాన్ని ఎలాట్ చేయాలని కోరుతున్నాను· ఇక నేను మనవిచేసేది ఏమిటంటే రాష్ట్ర సమైక్యత కోసం మనందరం విబేధాలు విస్మరించి పోరాడదాం· ఇచ్ఛంపల్లి, పోలవరం ప్రాజెక్టులను తప్పని సరిగా జాతీయ ప్రాజెక్టులుగా చేసేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని అర్థిద్దాం· మొత్తం జాతి సమైక్యతను కాపాడేందుకు వెనుకబడినతనాన్ని పోగొడదాము· అధిక వనరులను సమకూర్చుకొని రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని అందరికీ సవినయంగా మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవుతీసుకొంటున్నాను·

శ్రీ ఎం· కోదండారెడ్డి:– అధ్యక్షా, పెద్దలు బోడేపూడి వెంకటేశ్వరరావుగారు చాలా అనుభవస్తులు· వారు మాట్లాడేటప్పుడు ఒక మాట అన్నారు· తెలంగాణా లెజిస్లేటర్స్ ఫోరం కన్వీనర్‌గా జానారెడ్డిగారు అన్ని పార్టీలకు చెందిన శాసనసభ్యులను తీసుకొని ఇక్కడ ముఖ్యమంత్రిగారిని, కేంద్రంలో ప్రధానమంత్రిగారినీ కలవడం జరిగింది· సమైక్య రాష్ట్రం వుండాలనీ, ఇది అధికారం కోసం కాదనీ జానారెడ్డిగారు మాట్లాడేటప్పుడు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది· ఇది తప్పుగా భావించరాదని పెద్దలు వెంకటేశ్వరరావుగారికి మనవిచేస్తున్నాను· శాసనసభలో పొద్దుటినుంచీ మాట్లాడిన వారంతా ఇదే అభిప్రాయంతో ఉన్నారు·

మిస్టర్ స్పీకర్:– ప్రతి సభ్యుడు అరగంట, అరగంట మాట్లాడితే రాత్రి 12 గంటలు అయ్యేటట్టు ఉంది· 35 మందిలో ముగ్గురుకూడా అయినట్టులేదు· The discussion on the developmental activities in Telangana will continue on 15.9.92 after the Question Hour. The discussion on the developmental activities in Rayalaseema will be taken up on 16.9.92. The discussion on the problems of Minorities will be taken up on Monday, i.e., on 14.9.92.

**అనధికార తీర్మానము : "ఫాస్ఫేటు, పొటాష్ ఎరువుల ధరలను 25·8·92 తేదీకి ముందున్న రేట్ల ప్రకారమే వుంచవలసినదిగా భారత ప్రభుత్వాన్ని కోరుటకు ఈ సభ తీర్మానిస్తున్నది".**

Sri M. Raghuma Reddy to move the non-official resolution.

Sri M. Raghuma Reddy:- Sir, let me explain, Sir. అధ్యక్షా, తమతో ఇదివరకే మనవిచేశాము· ఈ దేశం వ్యవసాయక దేశం· నూటికి 80 మంది వ్యవసాయం మీద ఆధారపడి వున్నారు· ఈ దేశంలో 140 మిలియన్ హెక్టార్లలో సాగుబడి చేస్తుంటే; దాంట్లో 60 మిలియన్ హెక్టార్లు వర్షాధారం మీద వున్నది· దేశంలో జనాభా పెరుగుతున్న యీ పరిస్థితుల్లో అందుకు అనుగుణంగా ఉత్పత్తి పెంచాలని 1950-51లో అనేకమైన తిండిగింజలకు ఇతర దేశాల మీద ఆధారపడాల్సివచ్చేది· ఎప్పుడూ దిగుమతి చేసుకునే పరిస్థితి వుండేది· ఆ రోజు పెద్దలు ఆలోచన చేసి, ప్రణాళికలు చేసి, ప్లానింగు 4·00 సా·

కమీషన్ ఏర్పాటుచేసి ఆహారోత్పత్తిని పెంచాలని, సెల్ఫ్ సఫిసియెన్సీ కావాలని, స్వయం సమృద్ధి కావాలనే ఉద్దేశ్యంతో 'హరిత విప్లవం' తీసుకురావడం జరిగింది. దానితో మన భూమిని వినియోగించడానికి ముఖ్యమైన ఇన్‌పుట్స్ నీరు, ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ యీ మూడు యిచ్చి తద్వారా అధికోత్పత్తి సాధించడానికి నిర్ణయించారు. ఆ రోజు నుంచి 142 మిలియన్ హెక్టార్స్ మరియు 60 మిలియన్ హెక్టార్లలో వరి, గోధుమ, ఆయిల్ సీడ్స్, పల్‌సెస్, చెరుకు యిలాంటి ముఖ్యమైన పంటలను, కమర్షియల్ క్రాప్స్‌ను వేసి ఉత్పత్తిని పెంచడం జరిగింది. దానికి అనుగుణంగానే యీ రాష్ట్రంలో వుండే 82 లక్షల 31 వేల హోల్డింగ్స్ యీ రాష్ట్రంలో వుంటే దానిలో 44 లక్షల 66 వేలు మార్జినల్ ఫార్మర్స్ వున్నారు. 17 లక్షల 14 వేలు స్మాల్ ఫార్మర్స్ వుంటె, వీరందరికి కేవలం 25 శాతం మాత్రం ఎక్కువ భూమిగలవారు వున్నారు. మిగతా వారు సన్నకారు, చిన్నకారు రైతులు 75 శాతం వుంటె, 20 వేల రైతులు దగ్గర 70 శాతం భూమి వున్నది. యీ పరిస్థితులను దృష్టిలోవుంచుకొని ఉత్పత్తిని పెంచాలని తీసుకున్న నిర్ణయంలో ప్రధానంగా కావలసింది ఫెర్టిలైజర్. భూమిలో వున్న అభివృద్ధి ఎలిమెంట్సును దృష్టిలో ఉంచుకుని, సబ్‌స్టిట్యూట్ చేసి – నైట్రోజన్, ఫాస్ఫాటిక్, ఫాస్ఫేట్ కావాలి. వాటి ద్వారా మన దేశంలో ఉత్పత్తిని పెంచుతూ వచ్చాము. విదేశాలనుంచి కూడా ఫెర్టిలైజర్స్‌ను దిగుమతి చేసుకున్నాము. అటువంటి పరిస్థితుల్లో పెరగాలి. 132 లక్షల టన్నుల ఆహారోత్పత్తి యీ రాష్ట్రానికి కావాలి. 138 మిలియన్ టన్నుల ఉత్పత్తి కావాలి. జనాభా పెరుగుతున్నది. సంవత్సరానికి రెండున్నర పర్సెంట్ పెరగాలి. ఫెర్టిలైజర్స్ ధరలు పెరగడంవల్ల 3 పర్సెంటు తగ్గింది. యీ సంవత్సరం కూడా తగ్గింది.

మిస్టర్ స్పీకర్:– రెజల్యూషన్ మూవ్ చేయండి....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సి.ఎం.గారు ఒప్పుకుంటె అయిపోతుంది.

మిస్టర్ స్పీకర్:– లెట్ హిం మూవ్ ది రెజల్యూషన్....

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– కాబట్టి, మన ఉత్పత్తి పెరగాలంటే, ఫెర్టిలైజర్స్ మనం అందుబాటులో వుంచాలి. మామూలు ధరలకు కావాలి. కాబట్టి, 25న కేంద్ర ప్రభుత్వం ఏది అయితే డీ కంట్రోలు చేసిందో – ఫాస్ఫేట్, ఫాస్ఫేటిక్ ఫెర్టిలైజర్స్ ధరలు అధికంగా పెరిగాయి. వాటిని తగ్గించాలని యీ హౌసు నుంచి ఒక రెజల్యూషన్ మూవ్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించి డీకంట్రోలు ఫెర్టిలైజర్‌ను కంట్రోలు చేయాలని మీ అనుమతితో మూవ్ చేస్తున్నాను.

Sir, I beg to move:

"This House resolves to request the Government of India to maintain the prices of phosphatic and potassic fertilizers at the rates prevailing prior to 25.8.1992."

ధరలను 25.8.92 తేదీకి ముందున్న రేట్ల ప్రకారమే వుంచవలసినదిగా భారత ప్రభుత్వాన్ని కోరుటకు ఈ సభ తీర్మానిస్తున్నది.

Mr. Speaker:- Resolution moved.

(Pause)

Sri M. Raghuma Reddy:- Sir, let me explain me point, Sir.... కాబట్టి, ఈ రెజల్యూషన్ పట్టుదలకు పోకుండా యిది రైతుల సమస్య దేశ రైతుల సమస్య కాబట్టి, యీ శాసనసభకు మనమందరం ఫార్మర్స్ కమ్యూనిటీ కనుక, రైతాంగం మీద ప్రేమ వున్నది కాబట్టి మీరందరూ దయచేసి, ఈ హౌసుకు అప్పీలు చేస్తున్నాను - లీడర్ ఆఫ్ ది హౌస్‌కు అప్పీలు చేస్తున్నాను. దీన్ని యూనానిమస్‌గా పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలి. అందరు సహకరించవలసిందిగా అభ్యర్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావుగారూ, మీరు అన్నట్లు యిది మూవ్ చేయడానికి ముందు - మీరు ఒక మాట అన్నారు. మీరు అయినా దీనికి ఒప్పుకోవచ్చు. పాసు చేయ వచ్చు అన్నారు కదా గవర్నమెంటు కూడా ముందుకు రావచ్చు. So, I am asking the Government whether is it prepared to bring a Resolution?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- స్పీకర్ సార్, గౌరవ సభ్యులు వారి అభిప్రాయాలను విన్న తరువాత, ఎందుకంటె, గౌరవ సభ్యులు కొన్ని విషయాలు తెలుసుకోవలసి ఉంది. వారి దృష్టికి రావలసి వున్నది. ఏ ఫెర్టిలైజర్‌ను డి కంట్రోలు చేసిందో అది జాయింటు పార్లమెంటరీ కమిటీ, అన్ని పార్టీల వారు కలిసి తీసుకున్న నిర్ణయం అనేది గౌరవ సభ్యులు తెలుసుకోవాలి. అంతేకాకుండా, ఫెర్టిలైజర్స్‌ను డి కంట్రోలు చేయడం ద్వారా కొన్ని కొన్ని ఫెర్టిలైజర్స్‌ను ముఖ్యంగా నైట్రోజియన్ ఎరువును కాస్టు తగ్గించినందుకు కేంద్ర ప్రభుత్వాన్ని అప్రిషియేట్ చేయవలసిన అవసరం కూడా వున్నది. ఫుడ్ గ్రైన్స్‌యొక్క మినిమమ్ సపోర్టు ప్రైసెస్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. కాబట్టి, వాటిని గురించి కూడా మనం ప్రభుత్వాన్ని అభినందించవలసి వుంటుంది. యివన్నీ దృష్టిలో పెట్టుకుని గౌరవ సభ్యులు వారు ప్రతిపాదించిన నాన్ అఫిషియల్ రెజుల్యూషన్‌లో కొంత మాడిఫికేషన్ చేసి మీరు అనుమతి యిస్తే - if you permit me, I want to move a Resolution and I request all the Members to consider it and pass it unanimously.

Sri P. Ashoka Gajapathi Raju (Vizianagaram):- Sir, one point....

Mr. Speaker:- If you agree it is alright. If you do not agree....

Sri P. Ashoka Gajapathi Raju:- We welcome the change of heart. If there is a Resolution which will reflect with a request for reduction in prices of phosphatic and potassium fertilizers, we have no objection.

 అనధికార తీర్మానము : ఫాస్ఫేటు, పొటాష్ ఎరువుల ధరలను 25.8.92 తేదీకి ముందున్న రేట్ల ప్రకారమే వుంచవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరుటకు ఈ సభ తీర్మానిస్తున్నది.

Mr. Speaker:- Let us see.

(Interruptions)

మీరు టైమ్ యివ్వకుండా మాట్లాడితే ఎట్లా?....

Sri V. Rambhupal Chowdary:- Sir, I beg to move:

"While welcoming the prompt action taken by the Government of India for increase of the procurement support prices of agricultural commodities, this House resolves to convey to the Government of India its appreciation of the steps taken to reduce the prices of Nitrogenous fertilizers.

This House further resolves to convey to the Government of India the fact that some sections of the farmers in Andhra Pradesh are affected by the de-control of phosphatic and pottassium fertilizers and in the light of this, they may again consider this issue."

Mr. Speaker:- Resolution moved.

(Pause)

(Interruptions)

Sri M. Raghuma Reddy:- No. We do not agree....

(Interruptions)

మిస్టర్ స్పీకర్:- యు డోంట్ హియర్ ది సజెషన్స్....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- మన వారియొక్క అల్టిమేట్ అబ్జెక్టు ఏమిటంటె, కేంద్ర ప్రభుత్వానికి ఎరువుల ధరలు పెంపుదల విషయంలో పున:పరిశీలించుకుని తగ్గించి, సక్రమంగా రైతులకు అందించబడే విషయంలో మన అందరియొక్క బాధ్యత. ఏడు ఏళ్ళుగా ఇక్కడ తెలుగుదేశం పార్టీ....

(ఇంటరప్షన్)

ఏడు ఏళ్ళ యీ రాష్ట్రాన్ని పరిపాలించినప్పుడు, ఇక్కడ ఏమో వీరు పరిపాలించారు; అక్కడేమో కాంగ్రెసు పార్టీ పరిపాలించింది. ఎన్నో రెజల్యూషన్స్ *** పాసుచేసుకోవడం జరిగింది. మేము ఎన్నోసార్లు చెప్పాము. ఇది పద్ధతి కాదని; శాసనసభలో మేము వద్దు అన్నాము. అనవసరంగా సెంటర్‌తో కన్‌ఫ్రంటేషన్ వద్దు, యిది కాన్‌స్టిట్యూషన్‌కు విరుద్ధంగా వుంటుంది చెప్పడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

***Expunged as ordered by the Chair.

Mr. Speker:- Let him say.

Sri D.K. Samarasimha Redy:- This is going to reflect the Centre-State relations. Earlier, with their wisdom, whether there was strength in the wisdom or hallowness in their political wisdom, they were bent upon passing all types of Resolutions.

(Interruptions)

They cannot expect similar type of things by the Congress Government here. We have got some responsibilities. We have to maintain the Centre-State relations. 4·10 సా·

మిస్టర్ స్పీకర్:- రిజల్యూషన్ విషయంలో నో డిస్కషన్·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, క్లారిఫికేషన్····

మిస్టర్ స్పీకర్:- నో క్లారిఫికేషన్స్· రిజల్యూషన్స్ మూవ్ చేయండి·

శ్రీ ఎం· రఘుమారెడ్డి:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్·

మిస్టర్ స్పీకర్:- ఏడెనిమిది మంది లేచి ఒకసారి మాట్లాడతారు· ఎవరికి యివ్వాలి పర్మిషన్? Ask them to sit and then raise a point of order. It does not look nice.

శ్రీ ఎం· రఘుమారెడ్డి:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు కూడా అవకాశం యివ్వకపోతే ఎలా? అధ్యక్షా, మంత్రివర్యులు మాట్లాడుతూ ఏడు సంవత్సరాలు యిక్కడ అధికారంలో వున్నప్పుడు, కేంద్రంలో వేరే గవర్నమెంట్ వుంది కాబట్టి *** రిజల్యూషన్స్ చేసారని అనడం హౌస్‌ను కించపరచే విధంగా వుంది· ఇది హౌస్ డిగ్నిటీకి సంబంధించిన విషయం· ఈ విధంగా మాట్లాడడం మంచిది కాదు· ఇది ఆగస్ట్ హౌస్‌ను కించపరచే విధంగా వుంది· ఏ ప్రభుత్వం ఎక్కడ వున్నా, సెంట్రల్‌లో వేరే ప్రభుత్వం వున్నా యూనానిమస్‌గా హౌస్ రిజల్యూషన్ చేసినప్పుడు, మెజారిటీ నిర్ణయం తీసుకున్నప్పుడు, ప్రజాప్రతినిధులుగా రిజల్యూషన్ చేసినప్పుడు, మంత్రిగారు *** అనే మాట వాడడం హౌస్‌ను కించపరచే విధంగా వుంది· మీరు ఈ విషయంలో రూలింగ్ యివ్వాలి·

శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, రామారావుగారు చెప్పినట్లు రిజల్యూషన్‌ను వారినే మూవ్ చేయండని అన్నాము· భేదాభిప్రాయంతో కాకుండా యూనానిమస్‌గా పాస్ చేయాలనే ఉద్దేశ్యంతో ఫాస్ఫేటిక్, నైట్రోజన్ ఎరువుల విషయంలో రికన్సిడర్ చేయండని

---

***Expunged as ordered by the Chair.

అనధికార తీర్మానము . ఫాస్ఫేటు, పొటాష్ ఎరువుల ధరలను 25.8.92 తేదీకి ముందున్న రేట్ల ప్రకారమే వుంచవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరుటకు ఈ సభ తీర్మానిస్తున్నది.

వారిని రిక్వెస్టు చేయడం జరిగింది ప్రొక్యూర్‌మెంట్ పెంచిన దానికి ఒకమాట. మా బాధ్యత కూడా యిక్కడ వుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ వున్నా మనం రైతులకు సహాయం చేస్తూ ఒక యాక్సెప్టబుల్ రిజల్యూషన్ గురించి ప్రయత్నం చేశాము. నేను మనవిచేస్తున్నాను కావాలంటే రిజల్యూషన్ విషయంలో వారితో, అందరితో మాట్లాడి అగ్రీడ్ రిజల్యూషన్ తీసుకు రండి. మాకు అభ్యంతరం లేదు.

శ్రీ పి. అశోకగజపతిరాజు.– అధ్యక్షా, హౌస్‌ను 5 నిముషాలు ఎడ్జర్న్‌చేసి రివ్యూ చేస్తే, మాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:– అన్ని పార్టీల వారితో, రామారావుగారితో మాట్లాడండి. అగ్రీడ్ రిజల్యూషన్ తీసుకురండి. నాకేమీ అభ్యంతరం లేదు. The only thing is, we should not put the Government of India in a bad position.

Mr. Speaker:- It is a very good thing.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– అధ్యక్షా, సమరసింహారెడ్డిగారు మాట్లాడిన విషయంలో మీ రూలింగ్ ఏమిటి? వారు హౌస్‌ను కించపరచే విధంగా మాట్లాడారు.

మిస్టర్ స్పీకర్:– ఎంతోమంది ఎన్నో రకాలుగా కించపరుస్తున్నారు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– ఇది రికార్డ్సులోకి పోయింది. మీరు రూలింగ్ యివ్వండి.

మిస్టర్ స్పీకర్:– ఒక సభ్యుని గురించి ఒక మాట వస్తే, మొత్తం హౌస్ ఎడ్జర్న్ చేసే పరిస్థితి రావడం పనికి రాదు అనేది రూలింగ్. Let us complete the subject and then the ruling.

Now the House is adjourned for ten minutes.

(The House then adjourned at 4.12 p.m.)

(సభ తిరిగి సాయంత్రం గం 5.00 లకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

అనధికార తీర్మానం : "ఫాస్ఫేటు, పొటాష్ ఎరువుల ధరలను 25.8.92 తేదీకి ముందున్న రేట్ల ప్రకారమే వుంచవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరుటకు ఈ సభ తీర్మానిస్తున్నది"

Sri Ch. Rambhupal Chowdary:- Sir, the Government is coming out with an official resolution. I reques Sri M. Raghuma Reddy and other Hon. Members to withdraw their non-official

అనధికార తీర్మానము . ఫాస్ఫేటు, పొటాష్ ఎరువుల ధరలను 25.8.92 తేదీకి ముందున్న రేట్ల ప్రకారమే వుంచవలసినదిగా భారత ప్రభుత్వాన్ని కోరుటకు ఈ సభ తీర్మానిస్తున్నది.

resolution so that the Government can move an official resolution.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం 25వ తేదీన పొటాషియం అండ్ ఫాస్ఫరస్ ఎరువులకు డీకంట్రోల్ విధానం పెట్టినందువల్ల ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయి. నూటికి నూరు శాతం పెరగడంవల్ల రాష్ట్రంలో రైతాంగం ఇబ్బందులపాలవడం జరుగుతుంది. కరువుకాటకాలు ఉన్న ఈ రోజులలో ఈ ధరల పెరుగుదల రైతులు భరించలేని స్థితిలో వున్నారు కనుక ఆంధ్రప్రదేశ్‌లోని రైతులను దృష్టిలో పెట్టుకుని తప్పనిసరిగా ఎరువుల ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగాము. యూనానిమస్ రెజల్యూషన్ రావాలని మొదట లీడర్ ఆఫ్ ది హవుస్‌ని రిక్వెస్ట్ చేశాము. లీడర్ ఆఫ్ ది హవుస్ మొదట ఒప్పుకోకుండా ఉన్నందున ఆరు గంటల ధర్నా ఫలితంగా మీరు నాన్ అఫీషియల్ రెజల్యూషన్‌కు అవకాశం ఇచ్చారు. ధన్యవాదాలు. రైతుల సంక్షేమ కోసం, మేమూ, ఇతర ప్రతిపక్షాల వారు ముందుకు వచ్చి నాన్ అఫిషియల్ రెజల్యూషన్ పెట్టడం జరిగింది. ఇప్పుడైనా ప్రభుత్వం ముందుకు వచ్చి అఫిషియల్ రెజల్యూషన్ పెడతామంటున్నారు కనుక మా రెజల్యూషన్‌ను విత్‌డ్రా చేసుకునేందుకు అభ్యంతరం లేదు. రైతుల శ్రేయస్సును వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మంచి భావనతో అధికార పక్షమే రెజల్యూషన్ పెడతామంటున్నారు కనుక మా రెజల్యూషన్‌ను విత్‌డ్రా చేసుకుంటున్నాము.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అఫిషియల్ రెజల్యూషన్ తీసుకురావడం జరిగింది. The Government is more concerned with the problems of farmers.

Sir, I-beg to move:

"That this House resolves to convey to the Government of India the fact that farmers are affected by the de-control of Phosphatic and Pottassium fertilisers resulting in a price hike of inputs for the farmers and in the light of this we urge the Government of India to reconsider."

"Further, this House conveys to the Government of India its appreciation of the steps taken to reduce the prices of Nitrogenous fertilisers."

Mr. Speaker:- Motion moved.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మేము డివిజన్ కోరుతున్నాము. మేము అంగీకరించడం లేదు. జె.పి.సి. ఒప్పుకుంది అన్నారు. జె.పి.సి.లో కూడా మా పార్టీ ఒప్పుకోలేదు. మీ ఛేంబర్స్‌లో కూడా చెప్పాము. మేము అబ్జెక్ట్ చేశాము. మా పార్టీ సభ్యులందరం లేము. ఇద్దరమే ఉన్నాము. అయినా డివిజన్ కోరుతున్నాము.

మిస్టర్ స్పీకర్:- డివిజన్‌కు తరువాత చూద్దాము· ముందు ఓటింగ్ కానివ్వండి· Now the question is:

"That this House resolves to convey to the Government of India the fact that farmers are affected by the de-control of Phosphatic and Potassium fertilisers resulting in a price hike of inputs for the farmers and in the light of this we urge the Government of India to reconsider."

"Further, this House conveys to the Government of India its appreciation of the steps taken to reduce the prices of Nitrogenous fertilizers."

Sri Ch. Vidyasagar Rao:- Sir, we are oppossing this. As far as our Party is concerned, only two Members are present. We are opposing it and let it go on record.

The Motion was adopted and the Resolution was adopted.

Sri V. Rambhupal Chodary:- Sir, I may be given permission to move one more official resolution and I request the Hon. Members to pass this resolution also. Sir, I beg to move:

"That this House places on record its appreciation for increasing the minimum support price of agricultural commodities as announced by the Government of India, which goes to the benefit of the farming community.

Mr. Speaker:- Motion moved.

శ్రీ ఎం· రఘుమారెడ్డి:- మా అభిప్రాయం చెప్పనివ్వండి· ఈ రాష్ట్రంలో ఫెర్టిలైజర్స్‌కు నూటికి నూరు శాతం ధరలు పెంచారు· కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ పెరిగింది· గ్రామాలలో లేబర్ ఛార్జెస్ బాగా పెరిగాయి· ఫెర్టిలైజర్స్ ధరలు పెరిగాయి· ధరలు పెరిగాయి· కరువు కాటకాల వలనే చాలా ఇబ్బందులు రైతులు ఎదుర్కొంటున్నారు· పండవలసినంత పంట పండడం లేదు· ఇరిగేషన్‌కు ఎంత ఖర్చవుతున్నదో ఆ మేరకు కూడా రావడం లేదు· కల్టివేషన్ కాస్ట్ మూడు రెట్లు పెరిగింది· లేబర్ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది· రైతులకు ఏ పరిస్థితులలోనూ గిట్టుబాటు ధర రావడం లేదు· పట్టణాలకు వలసపోయే పరిస్థితి ఉంది· గత సంవత్సరమే 30 శాతం పెంచారు· ఈ సారి 100 శాతం పెరిగింది· కరెంటు ఛార్జెస్ పెరిగాయి· వాటర్ ఛార్జెస్ పెరిగాయి· ఇవన్నీ దృష్టిలోపెట్టుకుంటే పెంచిన రేటు చాలా తక్కువ అని మనవిచేస్తున్నాను· పెంచినది 15 శాతం నుండి 16 శాతం వరకే ఉంది· 130 శాతం ఫెర్టిలైజర్స్ మీద, 30 శాతం మిగతా వాటి మీద ధరలు పెంచినప్పుడు, రైతులకు నిజంగా న్యాయం జరగాలంటే ఇప్పుడున్న పరిస్థితులలో నా ఉద్దేశం ప్రకారం 15 - 16 శాతం కాకుండా 30 నుంచి 35 శాతం గిట్టుబాటు ధర పెంచినప్పుడే న్యాయం జరిగినట్లు· ఈ విధంగా రికమెండ్ చేయాలని మా తరఫున నేను ఎమెండ్‌మెంటు మూవ్

చేస్తున్నాను. దయచేసి దీనిని సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపుదాము. దయచేసి మంత్రిగారు నేను మూవ్ చేసిన ఎమెండ్‌మెంట్‌ను ఒప్పుకోవాలి. సా

Mr. Speaker:- Now the amendment does not come.... What do you say then?

Sri V. Rambhupal Chowdary:- Mr. Speaker Sir, it is a minimum support price fixed by the Government of India....

Mr. Speaker:- Now the question is whether the resolution may be adopted.

(Pause)

Mr. Speaker:- The resolution is adopted. I am asked regarding the ruling.... *** అన్న పదం డిలేట్ చేస్తున్నాను.

The House is adjourned to meet at 8.30 a.m. on Monday, the 14th September, 1992. I thank you very much.

(The House then adjourned at 5.11 p.m. till 8.30 a.m. Monday, the 14th September, 1992).

పేజి నెం.


(2) 1992, ఆంధ్రప్రదేశ్ వైద్య విధానపరిషత్తు (సవరణ) బిల్లు. .. 248

(ప్రవేశపెట్టబడినది)

7. 1992-93 సం.నకు బడ్జెటు గ్రాంట్లకొరకు అభ్యర్థన .. 248

(1) అభ్యర్థన నెం. XII - పోలీసు పరిపాలన
అభ్యర్థన నెం. XIII - జైళ్ల నిర్వహణ
అభ్యర్థన నెం. XVI - అగ్నిమాపకశాఖ

(2) అభ్యర్థన నెం. III - న్యాయ పరిపాలన

(3) అభ్యర్థన నెం. X - ట్రెజరీ లెక్కలు, యితర ఆర్థిక సర్వీసులు.
అభ్యర్థన నెం. XVII - పింఛనులు
అభ్యర్థన నెం. L - ప్రభుత్వ ఉద్యోగులకు రుణాలు, యితర వివిధ రుణాలు.

(4) అభ్యర్థన నెం. XIV - ముద్రణ, స్టేషనరీ

(ప్రతిపాదింపబడినది).

8. సభా కార్యక్రమము. .. 263

9. లఘుచర్చ:
- తెలంగాణాలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ. .. 265

10. అనధికార తీర్మానము:
-"ఫాస్ఫేటు, పొటాష్ ఎరువుల ధరలను 25-8-92 తేదీకి ముందున్న రేట్లప్రకారమే వుంచవలసిందిగా భారతప్రభుత్వాన్ని కోరుటకు యీ సభ తీర్మానిస్తున్నది." .. 351